ఈనాడు
అమరావతి

ఆదివారం 7 జనవరి 2018 | 24 పేజీలు

వివాదాల కొలువుకు
ఇక సెలవు

- ఈవోగా వచ్చినప్పటి నుంచి ఇదే పంథా
- టిక్కెట్లు సహా సేవల ధరలు ఏడాదిలో రెట్టింపు
- ఎట్టకేలకు సూర్యకుమారిపై వేటు



ఈనాడు, విజయవాడ

రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద దేవాలయమైన విజయవాడ దుర్గగుడి కార్యనిర్వహణాధికారి సూర్యకుమారిని బదిలీ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గత నెల 26న అర్ధరాత్రి పూజలు జరిగాయనే విషయంలో తలెత్తిన వివాదం నేపథ్యంలో పరిపాలన పరమైన వైఫల్యాలకు బాధ్యత ఈవోదేనని స్పష్టం చేస్తూ బదిలీ వేటు వేశారు. అత్యంత ప్రతిష్ఠాత్మకమైన దుర్గగుడికి తొలిసారిగా ప్రభుత్వం ఐఏఎస్ అధికారి సూర్యకుమారిని ఈవోగా నియమించింది. 2016 జులైలో సూర్యకుమారి గత కృష్ణా పుష్కరాలకు ముందు ఆలయ ఈవోగా బాధ్యతలు చేపట్టారు. సరిగ్గా ఏడాదిన్నర (మిగతా 23లో)



సూరంపల్లి పారిశ్రామికవాడలో అగ్ని ప్రమాదం

- ❖ ఎగజిమ్మిన బాయిలర్ మంటలు
- ❖ ఇద్దరి మృతి
- ❖ ఏడుగురికి గాయాలు

వివరాలు 23లో



శ్రీలక్ష్మీ శ్రీనివాస వాసవీ సేవా సమితి ఆధ్వర్యంలో పటమట రైతుబజార్ వద్ద నిర్వహిస్తున్న శ్రీవారి నిత్యోత్సవాల్లో భాగంగా శనివారం పుష్పయాగం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన శోభాయాత్రలో మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

వివరాలు 5లో

వాతావరణంలో మార్పులతో నీటి కొరత

సుభాష్ పాలేకర్ - 2లో

అందమైన పిల్లులు.. అదరగొట్టే హొయలు

మధ్యపేజీల్లో

ఈనాడు క్లాసిఫైడ్స్
14 TO 17 & 20, 21 పేజీల్లో

దళితులపై దాడులు నిరోధించడంలో విఫలం

గాంధీనగర్ (విజయవాడ) న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఇటీవల కాలంలో దళితులపై దాడులు ఆందోళన కలిగిస్తున్నాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు. దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శనివారం విజయవాడ ప్రెస్ క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దళితులపై దాడులు నిరోధించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైనట్లు పేర్కొన్నారు. ఇటీవల కర్నూలు జిల్లా రుద్రవరంలో దళితులపై అమానుషంగా ప్రవర్తించిన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. బీఆర్ అంబేడ్కర్ విగ్రహ ప్రతిష్ఠకు అడ్డుకోవడం సరికాదన్నారు. బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ ఛైర్మన్ కారెం శివాజీకి అద్దె ఇల్లు దొరకలేదనే వార్తలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని రామకృష్ణ డిమాండ్ చేశారు. దళితులపై దాడులకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సమితి రాష్ట్ర అధ్యక్షుడు జె.వి.ప్రభాకరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సమితి నాయకులు కె.సుబ్బారావు, బుట్టి రాయప్ప తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రామకృష్ణ

విదేశాలకు తపాలా పార్సిల్ సేవలు

కాళేశ్వరరావు మార్కెట్, న్యూస్‌టుడే: తపాలా శాఖ సేవలు విస్తృత పరిచేందుకు, ప్రజలకు మరింత చేరువయ్యేందుకు విదేశాలకు పార్శిల్ సేవలు ప్రారంభించినట్లు సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్ విజయవాడ డివిజన్ కె.సంతోష్‌నేతా తెలిపారు. శనివారం విజయవాడ పాతబస్తీలోని తపాలా ప్రధాన కార్యాలయంలో ఆయన ఇంటర్నేషనల్ ట్రాక్డ్ ప్యాకెట్/పార్శిల్ సర్వీస్ (ఐటీపీఎస్) పోస్టర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ తపాలా దినోత్సవం సందర్భంగా గత ఏడాది అక్టోబర్ 9న కేంద్ర మంత్రి మనోజ్ సిన్హా ఐటీపీఎస్ సేవలు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సేవలు ఆస్ట్రేలియా, కంబోడియా, హంకాంగ్, ఇండోనేషియా జపాన్, మలేషియా, న్యూజిలాండ్, ఫిలిప్పీన్స్, సింగపూర్, సౌత్ కొరియా, థాయిలాండ్, వియత్నాం దేశాల్లో మాత్రమే అందుబాటులో ఉన్నాయని చెప్పారు. 100 గ్రాముల నుంచి 2 కేజీల వరకు పార్శిళ్లు పంపవచ్చని తెలిపారు. మొబైల్ ట్రాకింగ్ ద్వారా పార్శిల్ వివరాలు తెలుసుకోవచ్చన్నారు. సేవా లోపం జరిగితే నష్ట పరిహారం అందించే అవకాశం ఉందన్నారు. ఛార్జీల వివరాలు... ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లకు 100 గ్రాములకు రూ.330, ఆపైన ప్రతి 100 గ్రాములకు రూ.45 చొప్పున వసూలు చేస్తారు. మిగతా 10 దేశాలకు 100 గ్రాములకు రూ.310, ఆపైన 100 గ్రాములకు రూ.25 చొప్పున రుసుం చెల్లించాలని తెలిపారు. ఎక్కువ మొత్తంలో పార్శిళ్లు పంపించాలంటే రాయితీ సౌకర్యం కూడా ఉందని, అటువంటి వారు చంద్రమౌళీపురంలోని ఇంటర్నేషనల్ బుకింగ్ కౌంటర్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. విజయవాడ నగరంలోని 11 పోస్టాఫీస్‌ల్లో, 5 వాణిజ్య కేంద్రాల్లో ప్రచార బ్యానర్లను ఏర్పాటు చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో సీనియర్ పోస్టుమాస్టర్ కె. కనకరత్నారావు, డిప్యూటీ పోస్టుమాస్టర్ చంద్రశేఖర్, బి. శ్రీనివాసరావు, జి. రాఘవయ్య పాల్గొన్నారు.



బ్యానర్ విడుదల చేస్తున్న సంతోష్‌నేతా

వాతావరణంలో మార్పులతో నీటికొరత

- పెరుగుతున్న ఉష్ణోగ్రతలు ప్రమాదాలకు సంకేతం
- ఐదెంచల విధానంతో 90శాతం నీటిపొదుపు
- కరవు జిల్లాలకు పండ్లతోటల సాగు అనుకూలం

ఈనాడు-అమరావతి: భూమి ఉష్ణోగ్రతలు పెరగడంతో మంచు పర్వతాలు కరిగిపోతున్నాయని, రుతుపవనాల క్రమం, వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటున్నాయని ప్రకృతిసేద్య పితామహుడు సుభాష్ పాలేకర్ పేర్కొన్నారు. ఈ మార్పులు భూమిపై సమస్త జీవజాలాన్ని ప్రభావితం చేస్తున్నాయని, భవిష్యత్తులో తీవ్రమైన నీటికొరత వచ్చే అవకాశముందని స్పష్టం చేశారు. మూడో ప్రపంచయుద్ధమంటూ వస్తే నీటికొరత వల్లే వస్తుందని అభిప్రాయపడ్డారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదురుగా నిర్వహిస్తున్న రైతు శిక్షణ శిబిరంలో ఆరవరోజు శనివారం పలు అంశాలపై రైతులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఒక్క ఏడాదిలోనే 3600 కోట్ల మెట్రిక్ టన్నుల హరితవాయువులు విడుదలయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. రానున్న 20ఏళ్లలో ఉష్ణోగ్రతలు 1.5 సెంటీగ్రేడులు పెరిగితే సముద్రనీటిమట్టాలు పెరిగి తీరంలోని ప్రధాన పట్టణాలన్నీ మునిగిపోతాయన్నారు. ప్రకృతిసేద్యంలో పదిశాతం నీటితోనే పంటలు పండించవచ్చని, ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతున్న హరిత గృహ వాయువులకు పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రకృతిసేద్యంలో పదిశాతం నీటితోనే పంటలు ఎలా పండించాలో రైతులకు వివరించారు.



ప్రకృతి సేద్యంపై వివరిస్తున్న పాలేకర్, హాజరైన రైతులు

ఐదెంచల విధానంతో కరవు దూరం

ప్రకృతి వ్యవసాయంలో ఐదంచెల విధానంలో పంటలు సాగుచేయడం ద్వారా రాయలసీమ ప్రాంతంలో కరవు దూరమై పచ్చదనంతో కళకళలాడుతుందని సుభాష్ పాలేకర్ ఉద్ఘాటించారు. తొలుత మామిడి, చింత వంటి పెద్దవృక్షాలు, వాటి కింద బత్తాయి, కాఫీ, కోకో, కమలా వంటి పండ్ల జాతుల తోటలు, వాటి కింద దానిమ్మ, సీతాఫలం వంటి పొదజాతి మొక్కలుంటాయి. నాలుగవస్థాయిలో కందులు, పసుపు, మిరప వంటి పంటలు వేస్తారు. ఐదోస్థాయిలో నేలను సంపూర్ణంగా కప్పిఉంచే ఉలవలు, తీగజాతి పంటలను వేయాలని సూచించారు. ఈ విధానంలో వివిధ మొక్కల ఆకులు భూమిలోనే కలిపేయడం ద్వారా నీటిపొదుపు సాధ్యమవుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కరవు బారిన పడుతున్న రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఈపద్ధతిని అనుసరించాలని సూచించారు. ఇప్పటినుంచి రాష్ట్రంలో సాగుచేసే పండ్లతోటలన్నీ ఈవిధానాన్ని అనుసరిస్తే ఆశించిన ఫలితాలు వస్తాయన్నారు. మనదేశంలో నేలలో 0.2శాతం కర్బనం మాత్రమే ఉందని. మన నేలలు సస్యశ్యామలం కావాలంటే 10:1 నిష్పత్తిలో కర్బనం, నత్రజని అవసరం. అందుకు జీవనద్రవ్యం తయారీనే ఏకైక మార్గమని సూచించారు. వాతావరణంలో గాలిలో తేమ సమృద్ధిగా ఉంది. ఇది వర్షాకాలంలో ఎక్కువగానూ, వేసవికాలంలో తక్కువగానూ ఉంటుంది. గాలిలోని తేమను వినియోగించుకుంటూ నేలలోని జలాశయం నుంచి కేశాకర్షణ శక్తి ద్వారా నీటిని వేర్లకు అందుబాటులో ఉంచుతూ సాగుచేయడం ప్రకృతి వ్యవసాయంలోనే సాధ్యమవుతుందని వివరించారు. నేలలో జీవనద్రవ్యం ద్వారా నీటినిల్వ సామర్థ్యాన్ని పెంచి 90శాతం నీటిని ఆదా చేస్తూ నికర ఆదాయాన్ని, అధికదిగుబడులను సాధించవచ్చని రైతులకు తెలియజేశారు.

రైతుల సేవలో వలంటీర్లు

రాష్ట్రంలోని 13జిల్లాలతోపాటు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన రైతులకు అసౌకర్యం కలగకుండా అన్నివేళలా అందుబాటులో ఉంటూ వలంటీర్లు సేవలు అందిస్తున్నారు. రాష్ట్రంలోని నాలుగు స్వచ్ఛందసేవా సంస్థల సభ్యులు కోవెల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శిక్షణకు వచ్చిన రైతులకు సేవలు అందిస్తున్నాయి. జట్టు (విజయనగరం), స్వీప్(శ్రీకాకుళం), స్వాధికార్(శ్రీకాకుళం), ఓంప్లిస్(కర్నూలు) స్వచ్ఛందసంస్థల నుంచి సభ్యులు వచ్చారు. మొత్తం 210 మంది బృందంలో 65మంది మహిళా వలంటీర్లు సైతం ఉన్నారు. వీరంతా 12 బృందాలుగా విడిపోయి ఉదయం 5గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు విడతల వారీగా సేవలు అందిస్తున్నారు. శిక్షణ ప్రాంగణం పనివాళ్లతో శుభ్రం చేయించడం, ఆహారపదార్థాలు తయారీలో సహకారం, రైతులు వరుసలో ఉండి ఆహారపదార్థాలు తీసుకునేలా క్రమబద్ధీకరించడం, రైతుల వసతి ప్రాంగణంలో నిత్యం శుభ్రం చేయించడం, వేదిక వద్దకు ఇతరులు రాకుండా కట్టడి చేయడం, జాతీయ రహదారి దాటే క్రమంలో ప్రమాదాలు జరగకుండా చూడటం, రాత్రివేళ రైతుల బృంద చర్చల్లో పాల్గొనేలా చేయడంలో సేవలు అందిస్తున్నారు. వేలమంది రైతులు ఒకే చోట ఆరురోజులుగా ఉంటున్నా పారిశుద్ధ్యం సమస్య తలెత్తకుండా చూస్తున్నారు. రైతులకు అవసరమైన తాగునీరు పలుచోట్ల ఏర్పాటుచేసి అందజేస్తున్నారు. శిక్షణ జరుగుతున్న సమయంలో రైతులు బయటికి వెళ్లకుండా వారికి అక్కడికే తాగునీరు సరఫరా చేయడం, శిక్షణ సమయంలో రైతులు బయట తిరగకుండా చూడటం, క్రమశిక్షణ పాటించేలా చూస్తున్నారు. ఇందులో సేవ చేయడానికి వచ్చిన సభ్యులంతా ప్రకృతి వ్యవసాయం చేస్తున్న కుటుంబసభ్యుల నుంచి వచ్చిన వారే.

200 మంది వ్యవసాయ సిబ్బంది సేవలు: జిల్లాలో రైతుల శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తుండటంతో జిల్లా వ్యవసాయశాఖ డీడీఏలు, ఏడీఏలు, ఏవోలు, ఎంపీఈవోలు, ఆత్మ ఆధ్వర్యంలోని బీటీఎమ్, ఏటీఎమ్, పీపీపీలు 200మంది రైతులకు సేవలు అందిస్తున్నారు. మహిళారైతులకు అందుబాటులో ఉంటూ వారికి వసతి సౌకర్యాలు, నిత్యం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వసతి గృహాల నుంచి తీసుకురావడం తిరిగి రాత్రి తీసుకెళ్లడం, ఆహారం పంపిణీ తదితర అంశాలను మహిళా ఉద్యోగులు చూస్తున్నారు. డీడీఏ రామలింగయ్య ఉదయం నుంచి రాత్రి వరకు శిక్షణ ప్రాంగణంలోనే ఉంటూ అన్ని పనులను పర్యవేక్షిస్తున్నారు. యంత్రాంగం మొత్తానికి రోజువారీగా విధులు కేటాయించడం వారంతా సక్రమంగా పనిచేసేలా చేయడం, వివిధ కమిటీలతో రోజువారీగా సమీక్షిస్తున్నారు. సోమవారం సాయంత్రంతో శిక్షణ ముగుస్తున్నందున వివిధ జిల్లాల రైతులను తీసుకెళ్లడానికి సంబంధిత జిల్లాల నుంచి వచ్చే బస్సులకు పార్కింగ్, రైతులు వెళ్లేటప్పుడు వారికి ఇవ్వాల్సిన సామగ్రి తదితర అంశాలపై శనివారం అధికారులతో సమావేశమై పలువురికి బాధ్యతలు అప్పగించారు.

ఉద్యమిస్తేనే బడ్జెట్‌లో వాటా

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే : రాష్ట్రాలతో పాటు కేంద్రంలోను ఆర్థిక బడ్జెట్‌లో వాటా కోసం దళితులు, గిరిజనులు ఉద్యమిస్తేనే ప్రభుత్వాలు నిధులు కేటాయిస్తాయని దళిత మానవ హక్కుల పోరాట సమితి జాతీయ కన్వీనర్ పాల్ దివాకర్ అన్నారు. శనివారం గుంటూరు బ్రాడీపేటలోని మహిమ గార్డెన్స్‌లో ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక- దళిత బహుజనలు అభివృద్ధిపై రాష్ట్రస్థాయి రౌంట్ టేబుల్ సమావేశం దళిత బహుజన రీసెర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన పాల్ దివాకర్ మాట్లాడుతూ బడ్జెట్‌లో వాటా తమ హక్కుగా దళితులు, గిరిజనులు జిల్లా స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఉద్యమించాలన్నారు. దేశంలో షెడ్యూల్డ్ కులాలు, తెగల అభివృద్ధికి 2013లో తీసుకొచ్చిన ఉప ప్రణాళిక చట్టానికి పాలకుల నిర్లిప్తతే శాపమైందని దివాకర్ అన్నారు. దళిత, గిరిజనుల అభివృద్ధిలో ఇతర సామాజిక వర్గాల మధ్య ఉన్న అంతరాలను అధ్యయనం చేసి విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించి అమలు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రణాళిక సంఘం స్థానంలో తీసుకొచ్చిన నీతి ఆయోగ్ ప్రణాళిక, ప్రణాళికేతర బడ్జెట్‌లను కలిపి వేయడంతో బలహీన వర్గాలకు అన్యాయం జరుగుతుందన్నారు. ఉప ప్రణాళిక నిధులను నేరుగా ఎస్సీ, ట్రైకార్ కార్పొరేషన్లకు కేటాయించినపుడే అభివృద్ధి సాధిస్తారన్నారు. శాసన మండలి విప్ డొక్కా మాణిక్యవరప్రసాద్ మాట్లాడుతూ ఉప ప్రణాళిక చట్టం సాధనకు ప్రజా సంఘాలతో పాటు దళిత, గిరిజన ప్రజాప్రతినిధులు పోరాడి సాధించిన స్ఫూర్తితోనే నిధుల ఖర్చుకు కూడా సమన్వయంతో పని చేయాలన్నారు. చట్టానికి పదేళ్ల కాల పరిమితిని తొలగించేలా చూస్తామని హామీ ఇచ్చారు. డీబీఆర్‌సీ రాష్ట్ర కార్యదర్శి దేవకుమార్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక అమలు, ఆయా వర్గాల అభివృద్ధికి శిక్షణ తరగతులు నిర్వహిస్తామని వివరించారు. అనంతరం 11 అంశాలపై చర్చించి తీర్మానాలను ఆమోదించారు. ప్రభుత్వం వీటిని అమలు చేసేలా ఎవరికి వారు కృషి చేయాలని నాయకులు నిర్ణయించారు. సమావేశంలో ప్రజా పర్యవేక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ బోస్, వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బాలు, మేడ్ రాష్ట్ర అధ్యక్షుడు దేవపాల్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జాతీయ కన్వీనర్ పాల్ దివాకర్

ఇందిరాసాగర్ పూర్తి చేయాలనే పాదయాత్ర

గన్నవరం, న్యూస్‌టుడే : కాంగ్రెస్ మానస పుత్రిక ఇందిరా సాగర్ పథకాన్ని పూర్తి చేసేలా ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావడానికి పాదయాత్ర చేపడుతున్నట్లు ఏపీసీసీ అధ్యక్షుడు ఎన్.రఘువీరారెడ్డి అన్నారు. దవళేశ్వరం నుంచి పాదయాత్ర ప్రారంభించడానికి వెళుతూ గన్నవరంలోని మూడు బొమ్మల కూడలిలో శనివారం ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఆంధ్రాకు జీవనాడి పోలవరం పథకాన్ని నాటి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. కుడి, ఎడమ కాలువలను పూర్తి చేసిందని చెప్పారు. జాతీయ హోదా తీసుకువచ్చేందుకు ప్రయత్నించారని చెప్పారు. ఈ పథకానికి ఇందిరా సాగర్ అని పేరు పెట్టినా అలా పిలవటంలేదని ఆవేదన వ్యక్తంచేశారు. దీనిని పూర్తిచేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తాత్సారం చేస్తున్నాయని విమర్శించారు. గతంలో 9 ఏళ్లపాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబునాయుడి నోటి నుంచి పోలవరం అనే మాట రాలేదని, ఇప్పుడుమాత్రం నా జీవితాశయం అని చెబుతున్నారని పేర్కొన్నారు. రూ.16 వేల కోట్ల బడ్జెట్‌ను రూ.55 వేల కోట్లకు పెంచారని, ఇప్పటికీ పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. ఆ వేలకోట్లలో వాటాలు సరిగా కుదరకే తెదేపా, భాజపా నేతలు ఒకరిమీద మరొకరు నెపం వేసుకుంటున్నారని ఆరోపించారు. నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులు, ప్రజల పక్షాన నిలిచి పథకం పూర్తిచేసేందుకే కాంగ్రెస్ పాదయాత్ర చేపడుతుందని చెప్పారు. ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. న్యాయవాదులు విజయకుమార్, జెట్టి రవికుమార్‌లకు కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఏపీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు సుంకర పద్మశ్రీ సభకు సారథ్యం వహించారు. పీసీసీ అధికార ప్రతినిధి వింతా సంజీవరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు ధనేకుల మురళీమోహన్, ఉపాధ్యక్షుడు చలమలశెట్టి రమేష్‌బాబు, రాష్ట్ర కిసాన్ సెల్ కన్వీనర్ కొమ్మినేని మల్లికార్జునరావు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దిరెడ్డి ప్రదీప్, గన్నవరం పట్టణ అధ్యక్షుడు పాగోలు సురేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న రఘువీరారెడ్డి

అశ్వమేధ మహాయజ్ఞంలో వేద ఘోష



వేదఘోష చేస్తున్న మహాపండితులు, ఆచార్యులు



కార్యక్రమానికి హాజరైన మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

పాల్గొన్న వేలమంది భక్తులు

మంగళగిరి, న్యూస్‌టుడే: ఆచార్య నాగర్జునుడు నడయాడిన నేలపై అఖిల విశ్వగాయత్రీ పరివార్ దక్షిణ ప్రాంత విభాగ్ చేపట్టిన అశ్వమేధ గాయత్రీ మహాయజ్ఞం శనివారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. వేకువజాము నుంచే భక్తులు మహాయజ్ఞంలో పాల్గొనేందుకు బారులు తీరారు. విశాలమైన ఆవరణలో ఏర్పాటు చేసి యజ్ఞకుండముల వద్ద కూర్చున్నారు. నిర్వాహకులు ప్రత్యేక పాస్‌ల ద్వారా ముఖ్యులు, అతిముఖ్యులతో తొలిరోజు మహాయజ్ఞం ప్రారంభింపచేశారు. పండిట్ శ్రీరామచంద్ర ఆచార్య ప్రధాన ప్రవచనంతో కార్యక్రమం ప్రారంభమైంది. భక్తులు తీసుకువచ్చిన మంగళ కలశయాత్రలోని కలశాలను ఆవరణలో ఉంచారు. ప్రత్యేకంగా రూపొందించిన హోమకుండముల వద్ద భక్తులు ఆశీనులయ్యేలా ఏర్పాట్లు చేశారు. దేవపూజనంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. విఘ్నేశ్వరారాధనతో 11 మంది దేవతలను ఆహ్వానిస్తూ వేదమంత్రాలు ఉచ్ఛరించారు. గాయత్రీ మాత చిత్రపటాన్ని ప్రతి హోమకుండము వద్ద ఉంచి భక్తులతో పుష్పాలతో పూజలు చేయించారు. నవగ్రహ పూజల తర్వాత అశ్వమేధ గాయత్రీ మహా యజ్ఞం ప్రారంభమైంది. మధ్యాహ్నం వరకు మహాయజ్ఞం కొనసాగింది. రాష్ట్రంతో పాటు దేశంలోని అన్నిరాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు, విదేశీ భక్తులు అశ్వమేధ గాయత్రీ మహాయజ్ఞంలో పాల్గొన్నారు.

ఇక్కడ యజ్ఞం ప్రజల అదృష్టం: మంత్రి ప్రత్తిపాటి

రాష్ట్రం సుసంపన్నంగా ఉండాలని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి సర్వశక్తులు వృద్ధిచెందాలని మంగళగిరిలో అశ్వమేధ గాయత్రీ మహాయజ్ఞం నిర్వహించటం ఆనందనంగా ఉందని పౌరసరఫరాలశాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శాంతికుంజ్, హరిద్వార్ నుంచి వచ్చి మహాయజ్ఞం నిర్వహించటం ఈప్రాంత ప్రజల అదృష్టమని అన్నారు. వేదికపైకి వెళ్లి అఖిల విశ్వగాయత్రీ పరివార్ ప్రముఖుల ఆశీర్వచనాలు అందుకున్నారు. గుంటూరు మిర్చియార్డు ఛైర్మన్ మన్నవ సుబ్బారావు కార్యక్రమానికి విచ్చేశారు.

ఉచితంగా పూజా సామగ్రి సరఫరా.. మహాయజ్ఞంలో పాల్గొన్న భక్తులకు అఖిల విశ్వగాయత్రీ పరివార్ స్వచ్ఛంద సేవకులు పూజా సామగ్రి, మహాయజ్ఞం నిర్వహణకు కావాల్సిన సామగ్రిని ఉచితంగా అందజేశారు. గాయత్రీ మంత్రోచ్ఛరణతో ఆవరణ మార్మోగింది. హిందీలో జరిగిన ప్రముఖుల ఉపన్యాసాలను గాయత్రీ పరివార్ దక్షిణ భారత విభాగ్ ప్రముఖురాలు ప్రశాంతి తెలుగులోకి అనువదించారు.



మహాయజ్ఞంలో పాల్గొన్న భక్తులు

రుచికరమైన వంటకాలు.. మహాయజ్ఞంలో పాల్గొన్న దంపతులు, యజ్ఞం చూడటానికి వచ్చిన స్థానికులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన భోజనశాలలో రుచికరమైన వంటకాలను వడ్డించారు. ఉత్తరాది నుంచి వచ్చిన వారికి రోటి, దక్షిణ భారతం నుంచి వచ్చిన వారికి పసందైన భోజనాలు వడ్డించారు.

ప్రత్యేకంగా బందోబస్తు ఏర్పాట్లు.. గుంటూరు అర్బన్ ఎస్పీ విజయరావు ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేశారు. స్థానిక డీఎస్పీ రామాంజనేయులు పర్యవేక్షిస్తున్నారు. గుంటూరు ఆర్డీవో శ్రీనివాసరావు ఏర్పాట్లు పరిశీలించారు. అఖిల విశ్వగాయత్రీ పరివార్, శాంతికుంజ్, హరిద్వార్ తదితర ప్రాంతాల నుంచి వచ్చిన వారితో పాటు స్థానికులు వలంటీర్లుగా సేవలందిస్తున్నారు.


మేధ.. ప్రజ్ఞా బుద్ధులకు ప్రతీక - పండిట్ శ్రీరామచంద్ర ఆచార్య

మంగళగిరి, న్యూస్‌టుడే: మేధ ప్రజ్ఞాబుద్ధులకు ప్రతీక అని అఖిల విశ్వగాయత్రీ పరివార్ ప్రముఖ్ పండిట్ శ్రీరామచంద్ర ఆచార్య తెలిపారు. గుంటూరు జిల్లా మంగళగిరి సమీపంలోని ఎన్.ఆర్.ఐ. మెడికల్ కళాశాల ఆవరణలో నిర్వహిస్తున్న అశ్వమేధ గాయత్రీ మహాయజ్ఞంలో భాగంగా దేవపూజనం, విశిష్ట ఉద్బోధన చేశారు. అశ్వమేధ గాయత్రీ మహాయజ్ఞంలో పాల్గొన్న దేశ, విదేశీ భక్తులు ఆయన ముఖ్య ఉపన్యాసాన్ని శ్రద్ధగా ఆలకించారు.

అక్కడ అంతా గోప్యమే..!

- రహస్యంగా కులపతి, ఉప కులపతుల రాకపోకలు
- ట్రిపుల్‌ఐటీ స్నాతకోత్సవంపై అత్యుత్సాహం

నూజివీడు, న్యూస్‌టుడే : రాష్ట్రం ప్రభుత్వం పారదర్శక పాలన అంటుంటే.. రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయ పరిధిలోని నూజివీడు ట్రిపుల్‌ఐటీ మాత్రం వాటికి దూరంగా ఉంది. విశ్వవిద్యాలయ కులపతి రాజ్‌రెడ్డి, ఉపకులపతి రామచంద్రరాజు ట్రిపుల్‌ఐటీని సందర్శించిన ప్రతిసారి గోప్యంగా ఉంచుతున్నారు. తాజాగా వీరిద్దరు ఈ నెల 4, 5 తేదీల్లో ప్రాంగణంలోనే ఉన్నారు. యాజమాన్యం మాత్రం వారి పర్యటనను అత్యంత గోప్యంగా ఉంచింది. విద్యార్థుల ఆత్మహత్యలు, సిబ్బంది మధ్య పొరపొచ్చాలు, మెస్‌లోని సమస్యలు, విద్యా ప్రగతిలో వెనుకబాటు తదితరాలను మీడియా ప్రస్తావిస్తే.. ఆయా విషయాలు కులపతికి తెలుస్తాయనే ఇలా చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో వచ్చినప్పుడు 'సార్ బిజీగా ఉన్నారు. తర్వాత కలుస్తామన్నారు' అని చెప్పి పంపించివేశారు. ఈ సారి కూడా ఆయన మీడియాను కలవకుండానే వెళ్లారు. కులపతి ఉండేది అమెరికాలో. అక్కడి నుంచే ఆయన స్కైప్ కాల్ ద్వారా ఇక్కడి పరిస్థితిని పర్యవేక్షిస్తారు. ఇక్కడి విభేదాలు, సమస్యలు, లోసుగులు ఆయన దృష్టికి వెళ్లడం లేదు.



ఆర్జీయూకేటీ కులపతి రాజ్‌రెడ్డి

స్నాతకోత్సవం వాయిదా.. ఈ ఏడాది ట్రిపుల్‌ఐటీ స్నాతకోత్సవ విషయంలో అధికారులు అత్యుత్సాహం కనబరిచారు. తొలుత ఈ నెల 5వ తేదీన నిర్వహిస్తామని ప్రకటించారు. ముఖ్యమంత్రి రాక ఖరారు కాకపోవడంతో 6వ తేదీ అనుకున్నారు. సీఎం రారని తెలిసినా టెంట్లు, ఇతర ఏర్పాట్లు చేసేశారు. చివరికు ఆయన పర్యటన ఖరారు కాకపోవడంతో వాటనన్నింటినీ తొలగించేశారు. సభకు ఏర్పాట్లకు సుమారు రూ. 30 లక్షలకు పైగా ఒప్పందం ఉందని చెబుతున్నారు. అయితే ఈ సొమ్ము మాటేమిటి? అదీ కాక స్నాతకోత్సవం సందర్భంగా పట్టాలు అందుకునే విద్యార్థులకు సమాచారం ఇచ్చారు. దీంతో దూర ప్రాంతాల్లో ఉన్నవారు తమ తల్లిదండ్రులతో కలిసి ఇక్కడికి వచ్చారు. తీరా కార్యక్రమం వాయిదా పడిందని తెలియడంతో ఉసూరు మంటూ వెనుతిరిగారు. ఉపకులపతి విజయవాడలో ఉంటారు. ఆయనకు ముఖ్యమంత్రి వస్తారో లేదో తెలియదా..? ఆయనకు తెలియకుండానే ఇక్కడి అధికారులు ఏర్పాట్లు చేశారా? చేస్తే ఉపకులపతి, డైరెక్టర్ల మధ్య సఖ్యత లేదనేది స్పష్టమవుతోంది.

సంక్రాంతి తర్వాత స్నాతకోత్సవం.. స్నాతకోత్సవం, కులపతి పర్యటనపై ట్రిపుల్‌ఐటీ డైరెక్టర్ ఆచార్య వీరంకి వెంకటదాసును వివరణ కోరగా.. 'ముఖ్యమంత్రి రానున్న నేపథ్యంలో పర్యటన ఖరారు కాకపోవడంతో స్నాతకోత్సవం వాయిదా పడింది. సంక్రాంతి తర్వాత ఉంటుంది. మీడియాకు సమాచారం ఇద్దామని అనగా ఈ సారి వచ్చినపుడు కలుస్తానని ఉపకులపతి అన్నారని' తెలిపారు.







పచ్చజెండా ఊపండి

రైల్వే మాజీ సైనిక ఉద్యోగులు



గుంటుపల్లిలోని రైల్వే వేగన్ వర్క్‌షాప్

విన్నపాలు వినవలె..

రక్షణ దళాల్లో విధుల నిర్వహించినపుడు పొందిన వేతనాలను పరిగణలోనికి తీసుకుని ఉద్యోగ విరమణ చేసి, ఇతర ప్రభుత్వ ఉద్యోగాల్లో చేరగానే ఆ వేతనాలనే కొనసాగించాలని అఖిల భారత రైల్వే మాజీ సైనిక ఉద్యోగులు కోరుతున్నారు. వారి డిమాండ్లు వారి మాటల్లోనే.. 'రక్షణ దళాల్లో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన అనంతరం ఇతర ప్రభుత్వ ఉద్యోగాల్లో చేరినా వేతనాల విషయంలో ఆయా శాఖల అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. రక్షణ దళాల్లో చేసిన సర్వీస్‌ని పరిగణలోకి తీసుకుని రాయితీలు, కాంప్లిమెంటరీ పాస్ ఇవ్వాలి. 2007లో రైల్వే బోర్డు మాజీ సైనికులకు వయో సడలింపు సదుపాయం కల్పించాలని జారీ చేసిన ఆదేశాలను తక్షణం అమలు చేయాలి. గ్రూప్ సి గ్రేడ్ల వారీగా పదోన్నతిలో రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలి. మాజీ జవాన్లకు ఉద్దేశించిన గ్రూప్-సి ఖాళీలను రైల్వే నిబంధనల ప్రకారం భర్తీ చేయాలి. ఆయా డిమాండ్లను అమలు చేస్తే రైల్వేలో విధులు నిర్వహిస్తున్న దాదాపు 30 వేల మందితో పాటు ఇతర ప్రభుత్వ శాఖల్లో పనిచేసే మరో 25 వేల మందికి ప్రయోజనం కలుగుతుంది. ఇన్ని వేల మందికి ప్రయోజనం ఉండటంతో ఇటీవల దిల్లీలో నిర్వహించిన కార్మిక సాక్షర కార్యక్రమానికి ఎన్‌ఎఫ్ఐఆర్ (నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ రైల్వేమెన్) కూడా మద్దతు తెలిపింది' అని వివరించారు. ఈ సందర్భంగా రైల్వే శాఖకు, మినిస్ట్రీస్ ఆఫ్ డిఫెన్స్‌కు తమ డిమాండ్లను తెలియజేసినట్లు ఎన్‌ఎఫ్ఐఆర్ ప్రధాన కార్యదర్శి ఎం. రాఘవయ్య, వ్యాగన్ వర్క్‌షాపు డివిజన్ అధ్యక్షుడు ఎస్వీ సాంబశివరావు, రైల్వే మాజీ సైనిక ఉద్యోగుల సంక్షేమ సంఘ సభ్యులు తెలిపారు. కేంద్ర పాలకులు, ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరుతున్నారు.

- ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే

ఉద్యోగి సోపానం

ఉద్యోగుల సర్వీసు ఇబ్బందులు, సృజనాత్మక ఆవిష్కరణలు, ప్రతిభాపాటవాలకు అద్దం పడుతుంది ఈ పేజీ.. ఉద్యోగులకు ప్రయోజనం చేకూర్చి, ఆసక్తి కలిగించే ఏ అంశాన్నైనా మాతో పంచుకోవచ్చు. అర్హత ఉంటే ప్రచురిస్తాం

మా వాట్సప్ నెంబరు :
99668 09399

ఇటు చూడండి.. అవగాహన పెంచుకోండి

ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్లలో సమస్త సమాచారం

ఉద్యోగులు.. ఉపాధ్యాయులకూ అవసరమే



ప్రస్తుతం ప్రభుత్వ సేవల్లో సాంకేతికతదే కీలక పాత్ర. అంతా డిజిటల్ మయం అవుతోంది. ప్రజా ప్రయోజనం.. సత్వర పౌర సేవలతో పాటు.. పాలనాపరమైన అంశాలపై గతంలో ఉన్నతాధికారులు జారీ చేసే ఉత్తర్వులు ఆయా శాఖల ఉద్యోగులు... ఉపాధ్యాయ వర్గాలు తెలిసే సరికి కొన్ని రోజుల సమయం పట్టేది. ఇప్పుడలా కాదు ఉత్తర్వు విడుదలైన కొన్ని నిమిషాల వ్యవధిలో అందరి చేతికి చేరిపోతోంది. స్మార్ట్‌ఫోన్లతో వాటిని డౌన్‌లోడ్ చేసుకుంటున్నారు. తాము పనిచేసే శాఖతోపాటు ప్రభుత్వ పాలనపై అవగాహన పెంపొందించుకునేందుకు కొన్ని అధికారిక వెబ్‌సైట్లను ఉద్యోగులందరూ చూడాల్సిన పరిస్థితి ప్రస్తుతముంది. కీలక వెబ్‌సైట్లు...అందులో వివరాలు మీ కోసం.

సత్తెనపల్లి, న్యూస్‌టుడే

ప్రభుత్వ నిర్ణయాలు.. ఉన్నత స్థాయి ఒప్పందాలు.. నవ్యనగరి అభివృద్ధి ప్రణాళికలు.. ఎంఓయులు.. కీలక సమావేశాలు.. ఉద్యోగుల కోసం తీసుకునే నిర్ణయాలను ఎప్పటికప్పుడు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఏపీ.జీఓవీ.ఇన్. వెబ్‌సైట్‌లో పొందుపరుస్తున్నారు. గూగుల్ సెర్చ్ ఇంజిన్‌లో ఆ వెబ్‌సైట్ నమోదు చేసిన వెంటనే అన్ని వివరాలు ప్రత్యక్షమవుతాయి. వీక్షకులు తమకు కావాల్సిన సమాచారాన్ని దాని ద్వారా పొందవచ్చు. విధానపరమైన నిర్ణయాలపై అవగాహన.. సమకాలీన అంశాలు.. ప్రభుత్వ ప్రాధాన్యతలు ఈ వెబ్‌సైట్ ద్వారా తెలిసిపోతాయి.

కీలక శాఖల వివరాలు

ప్రభుత్వంలో ఉండే కీలక శాఖలు 29 వరకు ఉన్నాయి. విద్య, వైద్యం, యువజన సంక్షేమం, సాంఘిక సంక్షేమం, రెవెన్యూ, పంచాయతీరాజ్.. తదితర శాఖల సేవల వివరాలను ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్. డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.జీఓవీ.ఇన్/డిపార్ట్‌మెంట్/ఆర్గనైజేషన్స్-2 ద్వారా తెలుసుకోవచ్చు. ఆ వెబ్‌సైట్ నమోదు చేసిన వెంటనే ఎడమ వైపు ప్రభుత్వ శాఖలు.. కుడివైపు తాజా నిర్ణయాలు కనిపిస్తుంటాయి. ఉద్యోగులు వారి శాఖలతో పాటు ఇతర శాఖల అంశాల్ని కూడా తెలుసుకోవచ్చు.

కొత్త జీఓ కోసం

ఏ నిమిషానికి ఏ కొత్త ఉత్తర్వు(జీఓ) వస్తుందో తెలియని పరిస్థితి ప్రస్తుతముంది. ఈ తరుణంలో ఎప్పటికప్పుడు కొత్త జీఓల వివరాల్ని తెలుసుకునేందుకు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఏపీఆన్‌లైన్.జీఓవీ.ఇన్ వెబ్‌సైట్ చూడాలి. ఈ లింకు నమోదు చేసిన వెంటనే కుడివైపుకు ఫర్ న్యూ జీఓస్ అని కనిపిస్తుంది. అక్కడ క్లిక్‌చేస్తే నూతన ఉత్తర్వులు ప్రత్యక్షమవుతాయి. అన్ని ప్రభుత్వ శాఖల జీఓలు ఇందులో ఉంటాయి. వాటిని ఎవరైనా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.



ఆర్థిక అంశాలకు సంబంధించిన వెబ్‌సైట్

ఆర్థిక అంశాలపై...

జీతభత్యాలు.. పాలనాపరమైన అంశాలకు సంబంధించిన నిధుల విషయమై ఆర్థిక శాఖ విధానాలను తెలుసుకోవాల్సిందే. రాష్ట్ర ఆర్థిక శాఖకు సంబంధించిన సమగ్ర సమాచారం డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఏపీ ఫైనాన్స్.జీఓవీ.ఇన్‌లో పొందుపరుస్తున్నారు. పీఆర్‌సీ బకాయిలు.. నూతన డీఏ.. వివిధ అలవెన్సులకు నిధుల విడుదల అంశాలతో పాటు ఏఏ బిల్లులకు ఫ్రీజింగ్ ఉందనే వివరాలు సైతం ఇందులో ఉంటాయి. శాఖల వారీగా బడ్జెట్ కేటాయింపులు.. ఆర్థికపరమైన నిర్ణయాల వివరాలను సైతం తెలుసుకోవచ్చు. కావాల్సిన జీఓలు.. ఇతర సమాచారాన్ని పొందవచ్చు.

సమస్త సమాచారానికీ ఒకటే...

అంతర్జాతీయ, జాతీయ స్థాయి ప్రజాప్రతినిధులు, సంస్థల నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయానా నిర్వహిస్తున్న సీఎం కోర్ డ్యాష్ బోర్డుకు ప్రశంసలు అందుతున్నాయి. అంతటి సమాచారం ఆ వెబ్‌సైట్‌లో ఉంది. కోర్.ఏపీ.జీఓవీ.ఇన్ క్లిక్‌చేస్తే చాలు అన్ని ప్రభుత్వశాఖలతో పాటు 47 కీలక అంశాలకు సంబంధించి వివరాలన్ని ప్రత్యక్షమవుతాయి. జన్మభూమితో పాటు ప్రజా సమస్యల పరిష్కార వేదిక వివరాల్ని తెలుసుకోవచ్చు. 1100 నెంబరుకు సంబంధించిన విషయాలు ఉంటాయి.

అరవైలోనూ జోష్!

- జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రతిభ
- భారతీయ రైల్వేల్లో ఆర్‌పీఎఫ్ నుంచి తొలిసారి అవార్డు




క్రీడా మైదానంలో జోషి

ద్వితీయ స్థానం పొందినట్లు ఇచ్చిన ధ్రువీకరణ పత్రం

గుంటూరు రైల్వే, న్యూస్‌టుడే

గుంటూరు రైల్వే డివిజన్‌లో డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్‌గా పనిచేస్తున్న ఎం.ఎన్.జోషి నాలుగు జిల్లాల పరిధిలోని రైల్వే ఆస్తుల పరిరక్షణలో కీలకంగా వ్యవహరించే రైల్వే రక్షక దళానికి (ఆర్‌పీఎఫ్) అధిపతి. ఆ విధులు నిర్వహిస్తునే బ్యాడ్మింటన్ క్రీడపై పట్టు సాధించారు. ఇటీవలే కేరళ రాష్ట్రంలోని కొచ్చిలో ఆల్ ఇండియా పోలీస్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో వెటరన్ విభాగంలో సింగిల్స్‌లో ద్వితీయ స్థానం సాధించారు. అరవై ఏళ్ల వయసులోనూ పోరాడి సత్తా చాటారు. భారతీయ రైల్వేల్లో ఆర్‌పీఎఫ్ నుంచి అవార్డు సాధించిన మొదటి అధికారిగా గుర్తింపు తెచ్చుకున్నట్లు వివరించారు. ఆ విజయ రహస్యం వివరాలు అతని మాటల్లోనే...

ఆత్మవిశ్వాసం అవసరం.. 'మాది కర్నాటక రాష్ట్రం హుబ్లీ. 1982లో రైల్వే రక్షక దళంలో సబ్ ఇన్‌స్పెక్టరుగా చేరే నాటికి బ్యాడ్మింటన్‌పై పెద్దగా పట్టు సాధించలేకపోయా. శారీరక దారుఢ్యం పెంచుకునేందుకు ఈ క్రీడను ఎంచుకున్నా. ఏమాత్రం అవకాశం దొరికినా సాధన చేశా. కానీ ఏదైనా సాధించాలని గట్టిగా అనుకుంటే ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. ఆ మేరకు రైల్వే అధికారులకు నిర్వహించిన పలు పోటీల్లో బహుమతులు సాధించా. కానీ జాతీయ స్థాయిలో నిర్వహించిన పోటీల్లో విజయం సాధించలేకపోయా. ఓడినప్పుడల్లా విజయం సాధించాలనే కసి పెంచుకున్నా. త్వరలో ఉద్యోగ విరమణ చేయబోతున్నా. ఇదే చివరి అవకాశం అని కొచ్చిలో జరిగిన పోటీల్లో ఆడా. సింగిల్స్‌లో ద్వితీయ స్థానం, డబుల్స్‌లో తృతీయ స్థానం సాధించడం సంతోషంగా ఉంది' అని వివరించారు. ఆటలకు సమయం లేదని చాలామంది చెబుతుంటారని... అది సరికాదని, మనకు ఇష్టమైన పనులు చేయడానికి దొరికే సమయం.. ఆటలకు ఎందుకు దొరకదని ప్రశ్నిస్తున్నారు. తాను కొర్రలతో చేసిన ఆహార పదార్థాలను ఎక్కువగా తీసుకుంటానని, అందులో ప్రోటీన్లు ఎక్కువగా ఉండి ఆరోగ్యానికి మేలు చేస్తాయని వివరించారు.

ప్రతిభకు ప్రోత్సాహం


విద్యార్థినికి ఉపకార వేతనం అందిస్తున్న సంస్థ సభ్యులు, అతిథులు

కుల, మత విచక్షణ లేకుండా విద్యార్థుల చదువుకు ప్రోత్సాహాన్ని అందించి వారిలో ప్రతిభను వెలికి తీయడానికి రెండు దశాబ్దాలుగా సేవలు అందిస్తోంది కాపు అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్(కోపా). ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో పనిచేస్తున్న అధికారులు, న్యాయవాదులు, వైద్యులు, ఇంజినీర్లు తదితరులు సభ్యులుగా ఉన్నారు. సంస్థ అధ్యక్షుడిగా డాక్టర్ దవులూరు కైలాసరావు, కార్యదర్శిగా దుట్టా రమేష్‌కుమార్, గౌరవాధ్యక్షుడిగా వైద్యుడు బల్లెం నాగేశ్వరరావు వ్యవహరిస్తున్నారు.

1977లో... 1977లో డాక్టర్ బల్లెం నాగేశ్వరరావు సారథ్యంలో 8 మంది సభ్యులతో సేవా కార్యక్రమాలు ప్రారంభించారు. ఇప్పటివరకు 4 వేల మంది విద్యార్థులకు రూ.80 లక్షల వరకూ సహాయం అందించారు. ప్రస్తుతం 110 మంది సభ్యులున్నారు. ఒక్కో సభ్యులు రూ.5 వేలు చెల్లించి సభ్యత్వం చెల్లించాలి. ఆ విధంగా సంస్థకు రూ. 35 లక్షల వరకు మూలధనం పోగు చేశారు.

సహాయం ఎలా.. ఏటా పత్రికల్లో ప్రకటన ఇస్తారు. అప్పుడు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి. ఇంటర్ నుంచి వైద్య విద్య వరకు చదివే విద్యార్థులను ఎంపిక చేసి డిసెంబరులో ఉపకార వేతనాలు ఇస్తారు. విద్యార్థి తరగతిని బట్టి రూ.3500 నుంచి రూ.5 వేల వరకు నగదు ప్రోత్సాహం అందిస్తారు. ఈ ఏడాది 250 మందికి సహాయం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సంస్థలో రాజకీయ నాయకులకు భాగస్వామ్యం లేదని స్పష్టం చేశారు. 'ఈ ఏడాది రూ.10 లక్షల సహాయం అందించాం. సంస్థ నుంచి సహాయం పొందిన విద్యార్థులు పలువురు ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడి తమవంతు సహాయం అందిస్తున్నార'ని అధ్యక్షుడు కైలాసరావు తెలిపారు. కార్యదర్శి రమేష్‌కుమార్ మాట్లాడుతూ' ఏ ఏడాది పేద విద్యార్థులకు ఉచిత వసతి గృహ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించాం. సహాయం మాత్రం కుల, మత, వర్ణ బేధాలు లేకుండా చేస్తాం' అని వివరించారు.

- సత్యనారాయణపురం(విజయవాడ),న్యూస్‌టుడే

పుష్పశోభితం.. నయనానందకరం

ఘనంగా శ్రీనివాసునికి పుష్పయాగం


పూజలు చేస్తున్న అర్చకులు




పూలబుట్టలతో ప్రదర్శగా వస్తున్న మహిళలు

పటమట (విజయవాడ), న్యూస్‌టుడే: పటమట రైతుబజార్ వద్ద శ్రీలక్ష్మీ శ్రీనివాస వాసవీ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీవారి నిత్యోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారికి వైభవంగా పుష్పయాగాన్ని నిర్వహించారు. శ్రీనివాసునికి ఎనిమిది టన్నుల పుష్పాలతో అభిషేకం చేశారు. తొలుత ఉత్సవమూర్తులకు సహస్రధారాభిషేకం నిర్వహించి రుత్విక్కులు విష్ణుగాయత్రి మంత్రంతో, బిల్వదళాలతో 108 పర్యాయాలు హోమం చేశారు. శ్రీవారి విగ్రహ పాదాల నుంచి హృదయం వరకు పుష్పాలతో మునిగేవరకు యాగం నిర్వహించారు. మల్లెలు, మందారాలు, చామంతులు, జాజులు, సంపెగలు, కనకాంబరాలు ఇలా వివిధ రకాల పూలతో నయనశోభితంగా అభిషేకించారు.

ఆకట్టుకున్న శోభాయాత్ర..

పుష్పయాగానికి ముందు నిర్వహించిన శోభాయాత్ర అందరినీ ఆకట్టుకుంది. గురునానక్ కాలనీ నుంచి మంగళవాయిద్యాలతో శాస్త్రీయ బద్ధంగా ఎనిమిది టన్నుల పుష్పాలతో కూడిన బుట్టలను పెద్దసంఖ్యలో మహిళలు గోవింద నామస్మరణ చేస్తూ శోభాయాత్రగా నిత్యోత్సవాల వేదిక వద్దకు తీసుకువచ్చారు. శ్రీ శారద నృత్య కళా పీఠం నాట్యాచార్య ఎ.సంతోష్ శిష్య బృందం కూచిపూడి నృత్యాలతో ఆకట్టుకున్నారు.


శోభాయాత్రలో కళాకారుల ప్రదర్శన

కిటకిటలాడిన ప్రాంగణం..

పుష్పాలంకృతుడైన శ్రీవెంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు శనివారం భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ప్రాంగణమంతా కిటకిటలాడింది. స్వామి దర్శనం అనంతరం అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అన్నప్రసాద ప్రాంగణం కూడా భక్తులతో కిక్కిరిసింది. నిత్యోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న ఆయుర్హోమానికి శనివారం అర్చకులు, వేద పండితులు మహాపూర్ణాహుతి నిర్వహించారు. పద్దెనిమిది రకాల ద్రవ్యాలను అగ్నికి సమర్పించారు. అనంతరం కమిటీ సభ్యులు దూపగుంట్ల శ్రీనివాస్, గరిమెళ్ల నానయ్య చౌదరి, మామిడి కృష్ణారావు, ఉదయగిరి శ్రీనివాస్, గొల్ల శ్రీధర్, రెడ్డి ఉమామహేశ్వర గుప్తా, కమిటీ సభ్యులను అర్చకులు ఆశీర్వదించి సత్కరించారు.

నేడు శ్రీవారి దర్శనం..

భక్తుల కోరిక మేరకు శ్రీవారి నిత్యోత్సవాలను ఆదివారం ఒక రోజు పొడిగించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదివారం సెలవు రోజు కావడంతో ఎక్కువ మంది భక్తులు స్వామివారిని దర్శించుకునే అవకాశం ఉండడంతో, పూజలను యథావిధిగా నిర్వహించి, శ్రీవారి కల్యాణం జరుపుతున్నారు. భక్తులు ఉదయం 6 గంటల నుంచే వచ్చి పేర్లు నమోదు చేసుకుని కల్యాణంలో పాల్గొనవచ్చని నిర్వాహకులు పేర్కొన్నారు.

అయిదో విడత జన్మభూమి అర్జీల పరిష్కారంలో ముందంజ

విజయవాడ సబ్‌కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రస్తుత 5వ విడత జన్మభూమి-మా ఊరు గ్రామ సభల్లో దాఖలు అవుతున్న అర్జీలకు తక్షణ పరిష్కారం చూపడంలో రాష్ట్ర స్థాయిలో కృష్ణా జిల్లా ముందంజలో ఉన్నట్టు కలెక్టరు బి.లక్ష్మీకాంతం తెలిపారు. నగరంలోని తమ విడిది కార్యాలయం నుంచి శనివారం నిర్వహించిన టెలీ కాన్ఫరెన్సులో కలెక్టరు మాట్లాడుతూ, జన్మభూమి సభల్లో నాలుగు రోజుల్లో మొత్తం 67,351 వినతులు అందగా, వీటిలో 51,216 (77 శాతం) వినతులను పరిష్కరించి రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉన్నట్టు పేర్కొన్నారు.

మీసేవ కేంద్రాల నిర్వహణకు 154 మంది ఎంపిక

విజయవాడ సబ్‌కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో నూతనంగా మీసేవ కేంద్రాలను ఏర్పాటు చేసుకునే నిమిత్తం ఇటీవల నిర్వహించిన నైపుణ్య పరీక్షలో అర్హులైన 154 మందిని ఎంపిక చేసినట్లు జిల్లా సంయుక్త కలెక్టరు విజయకృష్ణన్ శనివారం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. వివరాలు తమ వెబ్‌సైట్‌లో ఉంచామని, మీ సేవ కేంద్రాలను ఏర్పాటు చేసుకునే నిమిత్తం ఎంపికైన అభ్యర్థులు కృష్ణా సమన్వయకర్త, శ్రీవెన్ ఇన్ఫో చరవాణి నంబరు: 8978900232లో సంప్రదించాలని సూచించారు.

ఎన్‌సీసీ అధికారుల సమస్యల పరిష్కారానికి కృషి

ఏపీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్

గాంధీనగర్ (విజయవాడ) న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా ఎన్‌సీసీ అధికారుల సమస్యలు పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని ఏపీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్ అన్నారు. శనివారం గాంధీనగర్‌లోని ఎన్జీఓ హోమ్‌లో జరిగిన సర్వసభ్య సమావేశంలో 2018 క్యాలెండర్‌ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మూడేళ్లుగా ఎన్‌సీసీ అధికారులకు గౌరవవేతనం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని త్వరలోనే వేతనాలు ఇచ్చేందుకు ప్రభుత్వం అంగీకరించిందన్నారు. రానున్న రోజుల్లో ఎన్‌సీసీ విభాగాలను బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఎన్‌సీసీ కార్యాలయాల్లో సిబ్బంది కొరతను అధిగమించేందుకు నూతన నియామకాలు చేపట్టాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్‌సీసీ అధికారుల బదిలీల విషయంలో విశేష కృషి చేసి విజయం సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఎం.కొండలరావు, ప్రధాన కార్యదర్శి కె.సురేంద్రనాథ్, ఉపాధ్యక్షులు ఎం.శ్రీనగేష్, బి.శ్రీనివాసరావు,. ఎస్.కె.మన్‌హర్, సహాయ కార్యదర్శి పి.సురేష్‌నాయక్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ని ఆవిష్కరిస్తున్న విద్యాసాగర్, ఉద్యోగులు

బ్రాయిలర్ ధరలు

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర 86 రిటైల్ ధర - 108, చికెన్ విత్ స్కిన్ - 157, చికెన్ స్కిన్‌లెస్ - 178
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం ధర - 88, 95, 105 చికెన్ విత్ స్కిన్- 170, చికెన్ స్కిన్‌లెస్- 180

నెక్ కోడిగ్రుడ్ల ధర

★ విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.96 పైII. నెక్ విజయవాడ ఆఫీస్ Ph: 0866 - 6582559.

గన్నవరం

సినిమాలు

శ్రీవెంకటేశ్వర - **2 కంట్రీస్**
శాంతి - **ఒక్క క్షణం**
జంక్షన్‌లో కృష్ణా : **2 కంట్రీస్**
కె.యస్. టాకీస్ : **ఎంసీఏ**

గ్యాస్ సమాచారం

గన్నవరం హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 6న నమోదు చేసుకున్న వారికి 8న సరఫరా చేస్తారు. ఆన్‌లైన్ విధానంలో నమోదు చేసుకునే వారు 96660 23456కు ఫోన్ చేయాలి.

నేటి జన్మభూమి గ్రామసభలు

హనుమాన్‌జంక్షన్ గ్రామీణం, న్యూస్‌టుడే : బాపులపాడు మండలంలో ఆదివారం రెండు గ్రామాల్లో జన్మభూమి సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కేశవరెడ్డి తెలిపారు. ఉదయం బిళ్లనపల్లిలో, మధ్యాహ్నం శేరీనరసన్నపాలెంలో ఉంటాయని తెలిపారు. ప్రజల సమస్యలపై అర్జీల స్వీకరణ, కొత్త రేషన్‌కార్డులు పంపిణీ చేస్తామని చెప్పారు.

ప్రత్యామ్నాయం చూపలేమా..?

- పాఠశాలలే వేదికలు
- జన్మభూమితో సహా అన్నీ అక్కడే
- గ్రామ పంచాయతీలకు స్థలాభావం

హనుమాన్‌జంక్షన్ గ్రామీణం, న్యూస్‌టుడే

ప్రస్తుత ప్రభుత్వ హయాంలో జన్మభూమి, మీ ఇంటికి-మీ భూమి, అంతకుముందు రచ్చబండ ఇలా కార్యక్రమేదైనా, ఉద్దేశం ఏమైనా సరే గ్రామసభల నిర్వహణకు పలుచోట్ల సర్కారీ బడులే వేదికగా ఎంచుకుంటున్నారు. గన్నవరం నియోజకవర్గంలోని మూడు ప్రధాన మండలాల్లో 75 పంచాయతీలు ఉన్నాయి. ప్రస్తుతం జరుగుతున్న జన్మభూమి గ్రామ సభలకు 20 గ్రామాల్లో పాఠశాలల్లోనే నిర్వహిస్తున్నారు. బాపులపాడు మండలంలో తొమ్మిది గ్రామాల్లో, ఉంగుటూరు మండలంలో ఎనిమిది గ్రామాల్లో, గన్నవరం మండలంలో మూడు గ్రామాల్లో పాఠశాలలే వేదికలుగా నిలిచాయి.

పాఠశాలలు.. సరస్వతీ నిలయాలుగా శోభిల్లుతూ, కుల, మత, రాజకీయాలకతీతంగా విద్యాబుద్ధులు నేర్పేవి. ఇలాంటి చోట రాజకీయాలు పూర్తి దూరంగా ఉండాలి. కానీ పంచాయతీల్లో స్థలాభావం, అందరికీ అనుకూలంగా ఉంటుందనే భావనతో చాలా గ్రామాల్లో పాఠశాలలే, అధికారిక సభలు, సమావేశాలు, ఇతరత్రా కార్యక్రమాలకు వేదికగా నిలుస్తున్నాయి. దీనివల్ల ఆయా సమయాల్లో తరగతుల నిర్వహణకు ఆటంకం ఏర్పడుతోంది. విద్యార్థులపై వివిధ రకాల ప్రభావాలకు కారణమవుతున్నాయి. దీనిని నివారించే దిశగా అధికార యంత్రాంగం ప్రత్యామ్నాయ చర్యలకు ప్రాధాన్యమివ్వాల్సిన ఆవశ్యకత నెలకొంది.

ఇవిగో ఉదాహరణలు

- బాపులపాడు మండలంలో జన్మభూమి గ్రామసభల మొదటి రోజైన ఈ నెల రెండో తేదీన మల్లవల్లి, రేమల్లెలో సభలు నిర్వహించారు. ఈ రెండూ పాఠశాలల్లోనే జరిగాయి. ఉపాధ్యాయులు తరగతుల నిర్వహణకు మొగ్గు చూపినా, రోజూవారీ విధంగా కొనసాగించలేకపోయారు.
- ఉంగుటూరు మండలం ఆత్కూరులో శుక్రవారం నిర్వహించిన గ్రామసభకు జడ్పీ ఉన్నత పాఠశాల వేదికగా నిలిచింది. ఇక్కడ ఇళ్ల స్థలాల వ్యవహారమై రసాబాస నెలకొంది. అరుపులు, నిలదీతలతో గందరగోళం ఏర్పడింది.



రేమల్లె మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో..

- బాపులపాడు మండలం కానుమోలులో శుక్రవారం నిర్వహించిన సభకు తరగతి గదుల్ని ఆనుకునే వేదిక ఏర్పాటు చేశారు. బోధన అంతంమాత్రంగానే సాగింది. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. వీటిని తిలకించేందుకు విద్యార్థులంతా ఉత్సాహం చూపారు.
- **మండల కేంద్రాల్లోనూ..:** నియోజకవర్గ కేంద్రమైన గన్నవరం, మండల కేంద్రమైన బాపులపాడులోనూ గ్రామసభల నిర్వహణ దాదాపు జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలోనే జరుగుతున్నాయి. వందల సంఖ్యలో విద్యార్థులుండే ఇక్కడ.. ఎంతోకొంత రాజకీయ నేపథ్యంలో చదువుతోనూ, విద్యార్థులకు ఏమాత్రం సంబంధంలేని కార్యక్రమాలు జరుగుతుండటం వల్ల ఇబ్బందికర పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయి. ఒక పక్క తరగతులు కొనసాగుతుంటే, మరోపక్క సభలు నడిపిస్తున్నారు. మైకులు, స్పీకర్లలో కార్యక్రమానికి సంబంధించిన పాటలు, నాయకులు, అధికారుల ప్రసంగాలతో పాటు, ఒక్కోసారి వివాదాల వల్ల గందరగోళం ఏర్పడుతుంది. ఫలితంగా సజావుగా తరగతులు నిర్వహించలేని పరిస్థితులు నెలకొంటున్నాయి.
- **దృష్టి పెట్టాలి :** వాస్తవానికి గ్రామానికి సంబంధించిన అధికారిక కార్యక్రమేదైనా పంచాయతీ కార్యాలయంలోనే జరపాలి. కానీ స్థలాబావం వల్ల దశాబ్దాల తరబడి ఇలా పాఠశాలల్లోనే నడిపించుకుంటూ వచ్చేస్తున్నారు. పూర్వం నిర్మించిన పంచాయతీ భవనాలు ఇరుగ్గా ఉండటం, సభలు, సమావేశాలకు అనువైన ఖాళీ స్థలం నామమాత్రంగా లేకపోవడం దీనికి కారణంగా కన్పిస్తోంది. ప్రస్తుతం చాలాచోట్ల పంచాయతీలకు నూతన భనాలు నిర్మిస్తున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 11 భవనాలు మంజూరయ్యాయి. ఈ నేపథ్యంలో విశాలమైన స్థలం ఎంపిక చేసుకుని వీటిని నిర్మిస్తే, భవిష్యత్తులో ఈ తరహా ఇబ్బందులు తలెత్తవు. ఇప్పటికే భవనాలు నిర్మించిన గ్రామాల్లో 10 నుంచి 20 సెంట్ల స్థల సేకరణ జరిపి సామాజిక భవనం నిర్మిస్తే అన్నింటికీ ఉపయుక్తంగా ఉంటుంది. ఈ దిశగా అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి పెట్టాల్సి ఉంది.



మల్లవల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో జన్మభూమి గ్రామసభ (దాచిన చిత్రం)



కానుమోలు జడ్పీ ఉన్నత పాఠశాలలో కిటికీల్లోంచి సభను తిలకిస్తున్న విద్యార్థులు

'నిజాయతీ అధికారులపై నిందలు తగదు'

ప్రసాదంపాడు(విజయవాడ గ్రామీణం), న్యూస్‌టుడే : నిజాయతీ గల అధికారులపై నిందలు మోపి ఇళ్లకు పంపిస్తున్నారని అరుణాచలం అన్నపూర్ణ ఆశ్రమం పీఠాధిపతి శివానంద లహరి పేర్కొన్నారు. ప్రసాదంపాడులోని అమ్మవారి పీఠంలో శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అసలు దుర్గగుడిలో ఎలాంటి పూజలు జరగలేదని, భక్తులు అపోహ పడొద్దని సూచించారు. అందరూ కుట్రపన్ని దుర్గగుడి ఈవో సూర్యకుమారిపై వదంతుల్లో ఇరికించారన్నారు. పాలకవర్గం ఆలయ కీర్తిని పెంచాలి గాని అపకీర్తి తలపెట్టే పనులు చేయకూడదని హితవుపలికారు. ఈవో నిజాయతీగా ఉండటంతోనే ఆమెను అడ్డు తొలగించుకోవటానికే ఇలాంటి పనులు చేస్తున్నారని ఆరోపించారు. టిక్కెట్ రీసైక్లింగ్ వంటి విధానాలను ఆమె అడ్డుకున్నారని, అక్రమ సంపాదనకు ఈవో అడ్డుగా ఉందని ఇలాంటి చర్యలు చేపట్టారని పేర్కొన్నారు. విదేశీయులు సైతం మన హైందవ సంప్రదాయాన్ని గౌరవిస్తుంటే.. మనం మాత్రం మన పరువును బజారుకు ఈడ్చుతున్నామని పేర్కొన్నారు. ఇలాంటి విధానాలకు స్వస్తి చెప్పాలని హితవు పలికారు. ఈ తరుణంలో భక్తులు ఈవో సూర్యకుమారికి అండగా నిలవాలని ఆయన కోరారు.

సమాచార వాహిని

మార్గదర్శి గవర్నరుపేట శాఖలో చిట్ గ్రూపుల వివరాలివి

విజయవాడ : మార్గదర్శి చిట్‌ఫండ్, అమ్మన్న ఎస్టేట్స్, మ్యూజియం రోడ్డు, గవర్నర్‌పేట, విజయవాడ-2 శాఖలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న చిట్‌గ్రూపుల వివరాలు ఇలా ఉన్నాయి. అదనపు సమాచారం కొరకు K.కృష్ణమోహన్, సీనియర్ బ్రాంచి మేనేజర్‌ను సంప్రదించవచ్చు.

ఫోన్ నెంబర్లు : 0866-2433270, 2432870, 2435270, 2435280

సెల్ నెంబరు : 80082 23481

క్రమ సంఖ్య	నెలసరి వాయిదా	నెలలు	చిట్ విలువ
1.	1,00,000	50	50,00,000
2.	1,00,000	40	40,00,000
3.	1,00,000	30	30,00,000
4.	75,000	40	30,00,000
5.	50,000	50	25,00,000
6.	50,000	40	20,00,000
7.	20,000	50	10,00,000
8.	25,000	40	10,00,000
9.	40,000	25	10,00,000
10.	30,000	30	9,00,000
11.	15,000	40	6,00,000
12.	20,,000	25	5,00,000
13.	12,500	40	5,00,000
14.	10,000	50	5,00,000
15.	10,000	30	3,00,000
16.	6,000	50	3,00,000
17.	10,000	25	2,50,000
18.	5,000	40	2,00,000
19.	4,000	25	1,00,000
20.	2,500	40	1.00,000
21	1,250	40	50,000

వేకెంట్ చిట్‌లు కావలసినవారు బ్రాంచి మేనేజరును సంప్రదించగలరు.

ప్రతిక్షణం విలువైనదే..!

గన్నవరం, న్యూస్‌టుడే : పదో తరగతి విద్యార్థికి ప్రతి క్షణం విలువైనదేనని ఆర్జేడీ డి.దేవానందరెడ్డి అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అసెంబ్లీ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్జేడీ ప్రసంగిస్తూ.. గతంలో ప్రభుత్వ పాఠశాలల కంటే ఇప్పటి పరిస్థితి మెరుగుపడిందని అన్నారు. విద్యాశాఖ ద్వారా ప్రభుత్వం అనేక పథకాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. దాతల ద్వారా మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు చెప్పారు. ఏకాగ్రతగా చదివి ప్రతిభకు పదును పెట్టుకోవాలని సూచించారు. తాను ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్నట్లు వెల్లడించారు. అప్పట్లో ఇలాంటి పరిస్థితులు లేవని తెలిపారు. పదో తరగతి విద్యార్థులు కష్టపడాలని, ప్రతి క్షణం వారికి విలువైనదేనని పేర్కొన్నారు. చదువుపైనే శ్రద్ధ వహించాలని హితవుపలికారు. ఉపాధ్యాయులు నూరుశాతం ఉత్తీర్ణత సాధనకు కృషిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు జేవీడీవీ ప్రసాద్, సిబ్బంది కార్యదర్శి ఎన్.శేఖర్, పీడీ సీహెచ్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న ఆర్జేడీ దేవానందరెడ్డి

'పది' ఫలితాలపై శ్రద్ధ పెట్టండి

కానుమోలు(హనుమాన్‌జంక్షన్ గ్రామీణం), న్యూస్‌టుడే : పదో తరగతి కామన్ పరీక్షలకు సమయం సమీపిస్తున్న నేపథ్యంలో ఉపాధ్యాయులు మరింత శ్రద్ధ వహించాలని డీవైఈవో రవిసాగర్ సూచించారు. శనివారం కానుమోలు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో, ఆయన ఆధ్వర్యంలోని బృందం వార్షిక తనిఖీ నిర్వహించింది. పాఠశాల నిర్వహణ, పాఠ్యాంశాల పూర్తిపై సంతృప్తి వ్యక్తం చేశారు. పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించేందుకు మరింత కృషి చేయాలని సూచించారు. బాగా వెనకబడిన విద్యార్థుల్ని ఉపాధ్యాయులు దత్తత తీసుకుని, వారు ఉత్తీర్ణులయ్యేలా బాధ్యత వహించాలన్నారు. వివిధ అంశాలపై ఉపాధ్యాయులకు సూచనలిచ్చారు. ప్రధానోపాధ్యాయులు ఎన్.లూథర్ పాల్ పాల్గొన్నారు.

సంక్రాంతి.. సంప్రదాయ పండుగ

నిడమానూరు(విజయవాడ గ్రామీణం), న్యూస్‌టుడే : సంక్రాంతి నెలలో ఇంటి ముందు ముగ్గులు వేసి అందంగా అలంకరించడం భారతీయ సంప్రదాయమని దిల్లీ పబ్లిక్ పాఠశాల డీన్ యస్.బి.రావు అన్నారు. దిల్లీ పబ్లిక్ పాఠశాలలో శనివారం ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంక్రాంతి హిందువుల పండుగలలో ప్రముఖమైనదని చెప్పారు. అందరికీ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రాథమిక స్థాయి విద్యార్థుల తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. లక్ష్మీదేవి, డూడూ బసవన్న, చెరకులు, గాలిపటాలు వంటి పలు రకాల రంగవల్లులు ఆకట్టుకున్నాయి. ప్రధానోపాధ్యాయులు జి.మాల, ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.



సంక్రాంతి ముగ్గు వేస్తున్న ఓ విద్యార్థి తల్లి

గన్నవరం

విద్యార్థుల శ్రమదానం

పెరికీడు(హనుమాన్‌జంక్షన్ గ్రామీణం), న్యూస్‌టుడే : పెరికీడు శ్రీచింతా సీతయ్య జూనియర్ కళాశాలకు చెందిన జాతీయ సేవా పథకం(ఎన్‌ఎస్‌ఎస్) విద్యార్థులు జన్మభూమి కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛభారత్ నిర్వహిస్తున్నారు. శనివారం పెరికీడులో బహిరంగ స్థలాలు, రహదారులు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల వద్ద పరిసరాలను శుభ్రం చేశారు. ప్రిన్సిపల్ మహేష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కార వేదిక 'జన్మభూమి'



బడ్డీ కొట్టులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వంశీ తదితరులు



చంద్రన్న బీమా, ఉపకార వేతనాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, ఆళ్ల

ప్రసాదంపాడు, ఎనికేపాడు (విజయవాడ గ్రామీణం), న్యూస్‌టుడే : పేదల కష్టాలు తీర్చేందుకు జన్మభూమి కార్యక్రమం ఒక వేదికగా మారిందని ఎమ్మెల్యే వంశీ అన్నారు. శనివారం ప్రసాదంపాడులో జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. పలువురికి పింఛన్లు మంజూరు చేశారు. పలు వ్యాధులతో బాధపడుతున్న వారికి ఎమ్మెల్యే తన సొంత నిధులు రూ.15,000 అందజేశారు. దళితవాడలో ప్రజలు తమ సమస్యలు వివరించారు. ఫ్లోరైడ్ నీరు తాగుతున్నామని, రోడ్లు, డ్రైనేజీలు అధ్వానంగా ఉన్నాయని, వర్షపు నీరు, మురుగు నీరు రోడ్ల మీద పారుతోందని ఆవేదన వ్యక్తంచేశారు. మద్యం దుకాణం వారు భయాదోళనలకు గురిచేస్తున్నారని వాపోయారు. ఎమ్మెల్యేతోపాటు ఉప సర్పంచి కొమ్మా కోట్లు అధ్వర్యంలో వృద్ధులు, పేదలు, వికలాంగులకు 7 బడ్డీ కొట్లు, 3 రిక్షాలు, 2 టిఫిన్ బండ్లు, 8 తోపుడు బండ్లు పంపిణీ చేశారు. ప్రజలకు భోజన వసతి కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె.అనురాధ, తహసీల్దార్ రవీంద్రరావు, ఎంపీపీ జగన్మోహనరావు, జడ్పీటీసీ కె.అంజనీ కుమారి, సర్పంచి ఈ.నళిని, కార్యదర్శి సుబ్బారావు, ప్రత్యేక అధికారి సోమేశ్వరరావు, సీడీపీవో ప్రాజెక్టు మేనేజర్ బి.ఉమాదేవి, రామవరప్పాడు ఉప సర్పంచి కొల్లా ఆనంద్, చెన్ను కమల్ రాజ్, కె.ఆంజనేయులు, జి.నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

★ ఎనికేపాడు గ్రామంలోనూ జన్మభూమి కార్యక్రమం జోరుగా సాగింది. ఎమ్మెల్యే వికలాంగులు, వృద్ధులకు పింఛన్లు మంజూరు చేస్తామన్నారు. ప్రజలు ఇళ్ల స్థలాల కోసం పెద్ద ఎత్తున అర్జీలు చేసుకున్నారు. సర్పంచి వి.కోటేశ్వరరావు, ఉప సర్పంచి చిన్నబాబు, కార్యదర్శి బి.శ్రీనివాసరావు, తెదేపా గ్రామ అధ్యక్షుడు కోనేరు సుబ్బారావు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

రంగన్నగూడెం, వేలేరు, రామన్నగూడెం, కె.సీతారాంపురం(హనుమాన్‌జంక్షన్ గ్రామీణం), న్యూస్‌టుడే : పేదరికమే ప్రామాణికంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందేలా చూడటమే తెదేపా ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ తుమ్మల కోమలి పేర్కొన్నారు. రాజకీయాలకతీతంగా సామాజిక పింఛన్లు, రేషన్‌కార్డులు, పక్కా గృహాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. శనివారం మండలంలో రంగన్నగూడెం, వేలేరు, రామన్నగూడెం, కె.సీతారాంపురం గ్రామాల్లో జన్మభూమి-మాఊరు గ్రామ సభలు నిర్వహించారు. ఆయా సభల్లో ఎంపీపీ మాట్లాడుతూ.. చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమం ప్రధాన అంశాలుగా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. రాష్ట్ర జలవనరుల శాఖ అపెక్స్ కమిటీ సభ్యుడు ఆళ్ల గోపాలకృష్ణ మాట్లాడుతూ.. ప్రస్తుత తెదేపా హయాంలో గ్రామాల రూపురేఖలే మారిపోయేలా అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. కేవలం రంగన్నగూడెంలోనే ఈ మూడేళ్లలో రూ.అయిదు కోట్లకు పైగా పనులు చేపట్టడం ఇందుకు నిదర్శనమన్నారు. రంగన్నగూడెం గ్రామాభివృద్ధి సంఘం తరపున గర్భిణీలకు సామూహిక సీమంతాలు చేసి సారె పంపిణీ చేశారు. వేలేరు సభలో మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ, తహసీల్దార్ గోపాలకృష్ణ, సర్పంచి బాణావతుల కుమారి, గ్రామాభివృద్ధి కమిటీ ఛైర్మన్ వేములపల్లి శ్రీనివాసరావుతో కలిసి కొత్త రేషన్‌కార్డులు, చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. నాలుగు గ్రామాల్లోనూ సభలు ప్రశాంతంగా సాగాయి. ప్రజలు వివిధ సమస్యలపై అర్జీలు సమర్పించారు. సర్పంచులు నత్తా ప్రసన్నరావు, డీకొల్లు రమేష్, చొదిమెళ్ల భాగ్యం, ఎంపీడీవో కేశవరెడ్డి, తెదేపా మండల ప్రధాన కార్యదర్శి చెన్నుబోయిన శివయ్య, ఉపాధ్యక్షుడు చొదిమెళ్ల దానియేలు, జన్మభూమి కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సదస్సును సద్వినియోగం చేసుకోండి

కేసరపల్లి (గన్నవరం), న్యూస్‌టుడే : ప్రభుత్వ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జన్మభూమి కార్యక్రమ నియోజకవర్గ పరిశీలకులు, ఐఏఎస్ అధికారి ఉషాకుమారి పిలుపునిచ్చారు. కేసరపల్లిలో శనివారం జన్మభూమి గ్రామసభ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. అర్హులైన వారికి పథకాలను చేర్చాలని కోరారు. విజయవాడ డీసీపీ గజరావు భూపాల్ మాట్లాడుతూ.. సంక్రాంతి పండగ నేపథ్యంలో జూద కార్యక్రమాలను అరికడతామని చెప్పారు. కోడి పందేలను ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతించేదిలేదని స్పష్టం చేశారు. గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు. సీమ రేగు సాగుచేసి అధిక దిగుబడులు సాధించిన రైతు నరేంద్రను సన్మానించారు. చిన్నారుల నృత్య ప్రదర్శనలు అలరించాయి. వీరికి పుణ్యాచారిటీస్ కార్యదర్శి జాస్తి విజయభూషణ్‌కుమార్ నగదు పురస్కారం అందించారు. రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానులను, బీమా పరిహారం అందజేశారు. మండల ప్రత్యేక అధికారి ఎ.సుధాకర్, ఏఎంసీ ఛైర్మన్ పొట్లూరి బసవరావు, జడ్పీటీసీ మరీదు లక్ష్మీదుర్గ, ఎంపీపీ పట్రా కవిత, సర్పంచి కాలగడ్డ శివనాగరాజకుమారి, మాజీ ఎమ్మెల్యే మూల్పూరి బాలకృష్ణారావు, తహసీల్దారు మాధురి, ఏసీపీ వి.విజయభాస్కర్, ఎంపీడివో వై.ఇందిరా ప్రియదర్శిని, కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



సామూహిక సీమంతంలో అధికారులు, ప్రజాప్రతినిధులు

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

పెద్దఆవుటపల్లి(ఉంగుటూరు), న్యూస్‌టుడే : మండలంలో చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారిపై శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకున్న ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. ఎస్సై సుబ్రహ్మణ్యం తెలిపిన వివరాల మేరకు.. గన్నవరం మండలం చిక్కవరం గ్రామానికి చెందిన వి.సునీల్(25) పెద్దఆవుటపల్లిలో ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. శుక్రవారం రాత్రి విధులు ముగించుకుని ద్విచక్రవాహనంపై పెద్ద ఆవుటపల్లిలో జాతీయ రహదారి దాటుతున్నాడు. ఏలూరు వైపు నుంచి గన్నవరం వైపు వెళుతున్న ఓ ప్రైవేటు ట్రావెల్ బస్సు అతనిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సునీల్ అక్కడికక్కడే మృతిచెందాడు. సునీల్‌కు ఏడాదిన్నర క్రితమే వివాహమైంది. ఆయనకు భార్య ఉన్నారు. శవపరీక్షల కోసం మృతదేహాన్ని గన్నవరం ఆసుపత్రికి తరలించారు. శనివారం కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

అభాగ్యులను ఆదుకోవాలి

చిన్నఆవుటపల్లి (గన్నవరం), న్యూస్‌టుడే : పేదలు, అభాగ్యులను ఆదుకోవాలని గన్నవరం ప్రభుత్వ ఆస్పత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ మన్నే సుందరరావు అన్నారు. చిన్నఆవుటపల్లిలోని రామాలయం వద్ద శనివారం వృద్ధులు, అభాగ్యులు, వితంతవులు 30 మందికి దుప్పట్లు, ప్రతి ఒక్కరికీ రూ.200 నగదు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పెద్దఆవుటపల్లి గ్రామానికి చెందిన బోయపాటి వెంకట సుబ్బయ్య, వెంకటసుబ్బమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు సీతారామాంజనేయులు, శ్రీమన్నారాయణ సౌజన్యంతో పంపిణీ చేశారు.

సకాలంలో సీఎం సహాయ నిధి

గన్నవరం: పేద వర్గాలకు సీఎం సహాయ నిధి సకాలంలో తీసుకువచ్చేందుకు ఎమ్మెల్యే వంశీ కృషి చేస్తున్నట్లు ఎంపీపీ పట్రా కవిత, జడ్పీటీసీ మరీదు లక్ష్మీదుర్గ తెలిపారు. బుద్ధవరం గ్రామానికి చెందిన కర్నాటి శోభనాద్రి కుమారుడు సుబ్బారావుకు రూ. 2.50 లక్షలు మంజూరు చేయించారు. శనివారం వారు లబ్ధిదారు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు చెల్లి నాగరాజు, సీనియర్ తెదేపా నాయకులు గుర్రం చంచయ్య, బెజవాడ కోటేశ్వరావు పాల్గొన్నారు. అలాగే సూరంపల్లి గ్రామానికి చెందిన గెడ్డేటి కోటేశ్వరరావు కుమారుడు నాగరాజుకు రూ.1.50 లక్షల సీఎం సహాయ నిధి చెక్కును సర్పంచి దేవరపల్లి కోటేశ్వరరావు చేతుల మీదుగా అందజేశారు. ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు తాడిగడప రవిబాబు, తెలుగు యువత మండల అధ్యక్షుడు బండ్లమూడి ఆంజనేయప్రసాద్ పాల్గొన్నారు.

గూడవల్లి(విజయవాడ గ్రామీణం): గూడవల్లి గ్రామానికి చెందిన బలసింగ్ పద్మ అనే మహిళ వైద్యం కోసం భాజపా మండల అధ్యక్షుడు కె.శ్రీనివాసుని ఆశ్రయించారు. ఆయన సీఎం సహాయ నిధి నుంచి రూ.15,000 మంజూరు చేయించారు. సంబంధిత పత్రాలను శనివారం ఆమెకు అందజేశారు. భాజపా కార్యదర్శి ఎన్.మోహన్, గౌరీ శంకర్‌వర్మ, టి.దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక నైపుణ్యం అవసరం

నున్న(విజయవాడ గ్రామీణ), న్యూస్‌టుడే : చదువుతోపాటు విద్యార్థులు తయారీ, సాంకేతిక రంగంలో నైపుణ్యం సాధించాలని నున్న వికాస్ కళాశాల ప్రిన్సిపాల్ టి.రామారావు అన్నారు. కళాశాలలో రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఈ నెల 2వ తేదీ నుంచి నిర్వహిస్తున్న అవగాహన, శిక్షణ కార్యక్రమాలు శనివారం ముగిశాయి. నిర్వాహకులు కె.వెంకట మోహనరావు పరీక్షలు ఏర్పాటుచేసి, ప్రతిభ చాటిన వారికి ధ్రువీకరణ పత్రాలు అందించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ఛైర్మన్ ఎన్.సత్యనారాయణరెడ్డి, శిక్షణ అధికారి, ఎస్.కిశోర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రను జయప్రదం చేయండి

నున్న(విజయవాడ గ్రామీణ), న్యూస్‌టుడే : పోలవరం కోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 7,8,9 తేదీల్లో ధవళేశ్వరం నుంచి నిర్వహించే పాదయాత్రను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కర్రె విజయకుమార్ కోరారు. శనివారం దీనికి సంబంధించిన గోడపత్రాలను నున్నలో ఆవిష్కరించారు. పథకాన్ని పూర్తిచేయాలని, నిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు గోవిందు నాగబాబు, లేళ్ల శ్రీనివాసరావు, పరసా చిట్టిబాబు, కొమరవల్లి ఏసుదాసు తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

నిడమానూరు(విజయవాడ గ్రామీణం) : చట్టాలపై అందరూ అవగాహన కలిగి ఉండాలని 4వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ఇందిరా ప్రియదర్శిని అన్నారు. శనివారం నిడమానూరు నెహ్రూనగర్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ప్రియదర్శిని మాట్లాడుతూ.. నిరక్షరాస్యతను అలుసుగా తీసుకుని వడ్డీ వ్యాపారులు ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. అందరూ ప్రాథమిక విద్య పూర్తి చేయాలన్నారు. చట్టాలపై అవగాహన పెంచుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో న్యాయవాది శీలం రంగారావు, పటమట ఎస్సై సుధాకర్, ఇతర అధికారలు పాల్గొన్నారు.

విద్యార్థులు సంపూర్ణ మానవులు కావాలి

తేలప్రోలు(హనుమాన్‌జంక్షన్), న్యూస్‌టుడే : విద్యార్థులను సంపూర్ణ వ్యక్తిత్వం గలవారిగా తీర్చిదిద్దే లక్ష్యంతో యువజనోత్సవాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఉషారామ ఇంజినీరింగ్ కళాశాల ఛైర్మన్ సుంకర రామబ్రహ్మం చెప్పారు. కళాశాలలో నిర్వహిస్తున్న రెండు రోజుల యువజనోత్సవాలు 'యువర్‌ఫెస్ట్-2018' శనివారం ముగిశాయి. విజేతలకు బహుమతులు అందించారు. ఐటీ విద్యార్థి మహ్మద్ ఖుద్దూస్ చేసిన 'ఇంజినీర్ కా మహాసంగ్రామ్' ప్రథమస్థానంలో నిలిచింది. విఘ్నేష్, జాహ్నవి ప్రయోగాలు రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి. విజేతలకు వరుసగా రూ.50,000, రూ.25,000, రూ.25,000 నగదు బహుమతులు అందజేశారు. యువకుల్లో సమగ్ర వ్యక్తిత్వ సౌందర్యం కోసం నిర్వహించే 'మిస్టర్ పర్‌ఫెక్ట్' విజేతగా బి.దివ్యరాజా గెలుపొందారు. తెలుగువెలుగు, స్పాట్ ఫొటోగ్రఫీ, షార్ట్‌ఫిల్మ్, పాటలు, నృత్యాలు తదితర విభాగాల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. అమ్మాయిల విభాగంలో నిర్వహించిన 'తెలుగమ్మాయి' పోటీల్లో వి.మానస, ఎ.నిత్య సహస్ర, పి.మానుష మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. కళాశాల డైరెక్టరు డా.కె.రాజశేఖరరావు, ప్రిన్సిపల్ డా.జీవీకేయస్వీ ప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ డా.మధన్ మోహన్, యువర్ ఫెస్ట్ కన్వీనర్ వై.వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



తెలుగమ్మాయి పోటీల్లో యువతులు

ఆత్మగౌరవంతో జీవిద్దాం

హనుమాన్‌జంక్షన్ గ్రామీణం, న్యూస్‌టుడే : జిల్లాను వంద శాతం బహిర్భూమి రహితంగా తీర్చిదిద్దాలనే సంకల్పంలో అందరూ భాగస్వాములు కావాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లో బహిర్భూమి దురలవాటుని మాని, ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు ఉపయోగించాలని సూచించారు. ఆత్మగౌరవ దీక్షలో భాగంగా 19వ రోజైన శనివారం మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో చెంబుకు శవయాత్ర నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ, ఆరోగ్య సిబ్బంది చెంబుని ప్రదర్శనగా తీసుకువెళ్లి గోతిలో పూడ్చిపెట్టారు. ఎ.సీతారాంపురం, రేమల్లె, బొమ్ములూరు, తదితర గ్రామాల్లో దీనిని ఒక ఉత్సవంలా నిర్వహించారు.

పచ్చదనం కోసం మొక్కలు నాటాలి

పొట్టిపాడు, వేంపాడు, పాణుకుమాడు(ఉంగుటూరు), న్యూస్‌టుడే : పరిసరాల పచ్చదనానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసికట్టుగా పనిచేయాలని మధిరపాడు సర్పంచి తుమ్మల మోహన రూప అన్నారు. శనివారం మండలంలో మధిరపాడు, పొట్టిపాడు, వేంపాడు, పాణుకుమాడు గ్రామాల్లో జన్మభూమి మా ఊరు గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వాతావరణంలో కాలుష్య నివారణకు మొక్కలు నాటాలని సూచించారు. సభకు వచ్చిన అధికారులు, ప్రజా ప్రతినిధులకు ఆమె మొక్కలు పంపిణీ చేశారు. ఎంపీపీ ఇందిర మాట్లాడుతూ.. మధిరపాడులో ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వం భూసేకరణ చేసిందని చెప్పారు. ఇంత వరకు సమస్యకు పరిష్కారం కాలేదని చెప్పగా ఎంపీడీవో శివప్రసాద్ స్పందించారు. సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని పేర్కొన్నారు. ఆయా సభల్లో మండల ప్రత్యేక అధికారి యుగంధర్, తహసీల్దార్ ముత్యాల శ్రీనివాస్, ఈవోపీఆర్డీ నరసింహారావు, తుమ్మల జగదీష్ పాల్గొన్నారు.

విద్యతోనే చక్కటి భవిత

గన్నవరం, న్యూస్‌టుడే : విద్యతోనే పిల్లల భవితవ్యం మారుతుందని ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీ అన్నారు. కేసరపల్లి గ్రామానికి చెందిన జొన్నకూటి ఆదియ్య కుమార్తె అంజలి కళాశాల ఫీజు కోసం ఆయన సొంత నిధులు రూ.5 వేలు శనివారం అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. చదువుతోనే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని చెప్పారు. పొట్లూరి బసవరావు, లక్ష్మీదుర్గ, జాస్తి విజయ భూషణకుమార్, చింతా జ్ఞానేష్, పొంగులేటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



భారత విదేశాంగ శాఖ నూతన కార్యదర్శిగా విజయ్ కేశవ్ గోఖలే నియమితులయ్యారు. 2018 జనవరి 28 న పదవీ విరమణ పొందనున్న ఎస్. జై శంకర్ స్థానంలో ఈయన బాధ్యతలు చేపడతారు. 2017 లో భారత్-చైనా నడుమ డోక్లామ్‌లో 73 రోజులపాటు చోటు చేసుకున్న సైనిక ప్రతిష్టంభనను చర్చల ద్వారా పరిష్కరించడంలో కీలకపాత్ర పోషించిన విజయ్ ఈ పదవిలో రెండేళ్ల పాటు ఉంటారు.

ప్రతిభ

పౌరసత్వం పొందిన తొలి రోబో..?

కరెంట్ అఫైర్స్

1. 2018 జనవరి 1 న ఏ రెండు దేశాలు ఆయా దేశాల్లోని అణుకేంద్రాలు, వాటికి సంబంధించిన సమాచారాన్ని పరస్పరం మార్పిడి చేసుకున్నాయి? (ఈ రెండు దేశాల్లోని అణుకేంద్రాలపై పరస్పర దాడుల నిషేధ ఒప్పందం 1988 డిసెంబరు 31 న జరగ్గా, 1991 జనవరి 27 నుంచి అమల్లోకి వచ్చింది. దీని ప్రకారం ప్రతి ఏడాదీ జనవరి 1 న అణుకేంద్రాలు, సంబంధిత అంశాల సమాచారాన్ని మార్చుకుంటారు.)
ఎ) ఉత్తర కొరియా - దక్షిణ కొరియా
బి) ఇజ్రాయెల్ - పాలస్తీనా
సి) ఇరాన్ - ఇరాక్ డి) భారత్ - పాకిస్థాన్

2. దేశ ప్రజలకు ఇచ్చిన నూతన సంవత్సర సందేశంలో 'అణ్వాయుధాలు ప్రయోగించే మీట ఎల్లప్పుడూ నా టేబుల్ పైనే ఉంటుంది' అని వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన వ్యక్తి ఎవరు?
ఎ) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్
బి) ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్
సి) ఇరాన్ అధ్యక్షుడు హసన్ రౌహనీ
డి) దక్షిణ కొరియా అధ్యక్షుడు మూన్‌జేఇన్

3. భారత్, మొజాంబిక్‌లలో లభ్యమయ్యే బొగ్గు నుంచి మిథనాల్ తయారీకి ఉన్న అవకాశాలపై అధ్యయనానికి కేంద్ర ఉక్కుశాఖ ఎవరి నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది? (ఇది 60 రోజుల్లోపు నివేదిక అందించాల్సి ఉంటుంది).
ఎ) నీతి ఆయోగ్ సభ్యుడు వి.కె. సారస్వత్
బి) విశాఖ ఉక్కు సీఎండీ పి. మధుసూధన్
సి) పారిశ్రామికవేత్త సజ్జన్ జిందాల్
డి) రిలయన్స్ అధినేత ముఖేశ్ అంబానీ

4. ప్రకృతి సేద్యంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారుగా ఇటీవల ఎవరు నియమితులయ్యారు? (2017 డిసెంబరు 31 నుంచి తొమ్మిది రోజులపాటు గుంటూరు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సమీపంలో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు.)
ఎ) రాజేంద్రసింగ్ బి) సుభాష్ పాలేకర్
సి) బిందేశ్వర్ పాఠక్ డి) ఎం.ఎస్. స్వామినాథన్

5. 29 వ విజయవాడ పుస్తక మహోత్సవాన్ని 2018 జనవరి 1 న విజయవాడ స్వరాజ్య మైదానంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎవరితో కలసి ప్రారంభించారు? (మాతృభాషను కాపాడుకునేందుకు 2018 ని 'తెలుగు భాష పరిరక్షణ' సంవత్సరంగా ఈ సందర్భంగా చంద్రబాబు ప్రకటించారు.)
ఎ) నరేంద్ర మోదీ బి) ఎం. వెంకయ్యనాయుడు
సి) రామ్‌నాథ్ కోవింద్ డి) సుష్మా స్వరాజ్

6. ప్రతిష్టాత్మక దేశవాళీ క్రికెట్ ఛాంపియన్‌షిప్ రంజీ ట్రోఫీని 2018 జనవరి 1 న ఏ జట్టు నెగ్గింది? (ఇండోర్‌లో జరిగిన ఫైనల్లో 9 వికెట్ల తేడాతో ఏడుసార్లు రంజీ ఛాంపియన్ దిల్లీపై ఘనవిజయం సాధించింది. ఈ జట్టు ఈ ట్రోఫీ గెలవడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ జట్టు కెప్టెన్‌గా ఫైజ్ ఫజల్ వ్యవహరించాడు.)
ఎ) బరోడా బి) బెంగాల్ సి) ఝార్ఖండ్ డి) విదర్భ



జైరాం ఠాకూర్ హిమాచల్‌ప్రదేశ్ 14 వ ముఖ్యమంత్రిగా 2017 డిసెంబరు 27 న ప్రమాణ స్వీకారం చేశారు. సిమ్లాలోని ప్రసిద్ధ రిడ్జి మైదానంలో ఈ కార్యక్రమం జరిగింది. గవర్నర్ ఆచార్య దేవవ్రత్ తొలుత ముఖ్యమంత్రితో, ఆ తర్వాత 11 మంది మంత్రులతో ప్రమాణం చేయించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

7. 78 వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనను (నుమాయిష్ - 2018) 2018 జనవరి 1 న హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఎవరు ప్రారంభించారు?
ఎ) తెలంగాణ ఉపముఖ్యమంత్రి మహమూద్ అలీ
బి) తెలంగాణ ఆర్థికమంత్రి, ఎగ్జిబిషన్ సొసైటీ అధ్యక్షుడు ఈటల రాజేందర్
సి) తెలంగాణ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి
డి) పై ముగ్గురూ



8. ఏ రాష్ట్రంలోని ఉత్తర కాశీ జిల్లాలోని మట్లి అనే గ్రామంలో ఐటీబీపీ అధికారులు, వారి కుటుంబ సభ్యులతో కలసి హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ 2017 డిసెంబరు 31 న నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు? (చైనాకు సరిహద్దున ఉన్న నెలాంగ్ లోయలో 11,700 అడుగుల ఎత్తున ఉన్న ఈ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు మైనస్ 15 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోతుంటాయి. ఇక్కడ పర్యటించిన తొలి హోంమంత్రిగా రాజ్‌నాథ్ వార్తల్లో నిలిచారు)
ఎ) జమ్మూ కశ్మీర్ బి) హిమాచల్ ప్రదేశ్
సి) సిక్కిం డి) ఉత్తరాఖండ్

9. ఆంధ్రప్రదేశ్ నూతన డీజీపీగా ఎం. మాలకొండయ్య మంగళగిరిలోని ఏపీ పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏ రోజున బాధ్యతలు తీసుకున్నారు? (ఎన్. సాంబశివ రావు స్థానంలో ఈయన బాధ్యతలు స్వీకరించారు.)
ఎ) 2017 డిసెంబరు 30 బి) 2017 డిసెంబరు 31
సి) 2018 జనవరి 1 డి) 2018 జనవరి 2

10. ఆకర్షణీయ నగరాల కార్యక్రమం కింద 60 నగరాలకు విడుదల చేసిన రూ. 9,860 కోట్లలో ఎంత శాతం మేర మాత్రమే ఖర్చయినట్లు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ వెల్లడించింది?
ఎ) 7% బి) 17% సి) 27% డి) 37%

11. ఇటీవల ఏ ఐఐటీలో నిర్వహించిన టెక్‌ఫెస్ట్ 2017 లో ప్రపంచంలోనే మొదటి పౌరసత్వం పొందిన రోబో 'సోఫియా' ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది? (సోఫియా తొలిసారిగా మన దేశానికి వచ్చింది. అత్యాధునిక పరిజ్ఞానం, కృత్రిమ మేధస్సును ఉపయోగించి హాంకాంగ్‌లోని హన్సన్ రోబోటిక్స్ లిమిటెడ్ సంస్థ తయారు చేసిన సోఫియాకు సౌదీ అరేబియా పౌరసత్వం ప్రసాదించింది).
ఎ) ఐఐటీ మద్రాస్ బి) ఐఐటీ ఖరగ్‌పూర్
సి) ఐఐటీ బాంబే డి) ఐఐటీ కాన్పూర్

12. తెలంగాణలో 2016 లో పోలిస్తే 2017 లో నేరాలు ఎంత శాతం పెరిగినట్లు డీజీపీ ఎం. మహేందర్ రెడ్డి వెల్లడించారు?
ఎ) 10.93% బి) 12.93%
సి) 14.93% డి) 16.93%

13. అధికార పత్రాలను సభలో ప్రవేశపెట్టేటప్పుడు 'అర్థిస్తున్నా' (ఐ బెగ్) అనే పదాన్ని వాడొద్దంటూ ఇటీవల ఎవరు కేంద్ర మంత్రులకు సూచించారు?
ఎ) రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్
బి) లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్
సి) రాజ్యసభ ఛైర్మన్ ఎం. వెంకయ్య నాయుడు
డి) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

మీ అభిప్రాయాలు పంపాల్సిన మెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net

14. దివ్యాంగులను సాధారణ వ్యక్తులు వివాహం చేసుకుంటే ప్రస్తుతం ఇస్తున్న రూ. 50 వేల ప్రోత్సాహాన్ని తెలంగాణ ప్రభుత్వం ఎంతకు పెంచింది?
ఎ) రూ. 75 వేలు బి) రూ. లక్ష
సి) రూ. 1.5 లక్షలు డి) రూ. 2 లక్షలు

15. తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం 2018 జనవరి 2 న ఏర్పాటు చేసింది. దీనికి ఛైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు? (ఛైర్మన్‌తో పాటు అయిదుగురు సభ్యులుగా నియమితులయ్యారు)
ఎ) బోయిళ్ల విద్యాసాగర్ బి) చిలకమర్రి నర్సింహ
సి) ఎర్రోళ్ల శ్రీనివాస్ డి) సుంకపాక దేవయ్య

16. ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించ తలపెట్టిన 105 వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ సమావేశాలను అనివార్య కారణాల వల్ల రద్దు చేసిన ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్ (ఇస్కా) తిరిగి వాటిని 2018 మార్చిలో ఏ నగరంలో నిర్వహించాలని నిర్ణయించింది?
ఎ) ఇంఫాల్ బి) ఇటానగర్
సి) కోహిమా డి) గువహటి

17. ప్రస్తుతం అమెరికాలో కొనసాగుతున్న గూగుల్ ఎక్స్ తొలిసారిగా అమెరికా వెలుపల భారత్‌లోని ఏ నగరంలో తమ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది? (విప్లవాత్మక పరిజ్ఞానాలను అందుబాటులోకి తేవాలనే ప్రధాన లక్ష్యంతో ఈ సంస్థ పరిశోధనలు చేస్తుంటుంది. ఇప్పటికే ఈ సంస్థ ప్రాజెక్ట్ లూన్, ప్రాజెక్ట్ మకాని, ప్రాజెక్ట్ వింగ్, ప్రాజెక్ట్ ఫాగ్‌హార్న్ పేరిట పలు పరిశోధనలు చేపట్టింది.)
ఎ) ముంబయి బి) బెంగళూరు
సి) విశాఖపట్నం డి) హైదరాబాద్

18. 2016 తో పోలిస్తే 2017 లో ఆంధ్రప్రదేశ్‌లో నేరాలు ఎంత శాతం పెరిగినట్లు 2017 వార్షిక నేరగణాంక నివేదిక వెల్లడించింది?
ఎ) 12.73% బి) 16.73%
సి) 20.73% డి) 24.73%

19. 2017 డిసెంబరు 25 న దేశంలోనే తొలి ఏసీ సబర్బన్ రైలును ఏ నగరంలోని బొరివిలి - చర్చిగేట్ స్టేషన్ల మధ్య ప్రారంభించారు?
ఎ) దిల్లీ బి) బెంగళూరు
సి) చెన్నై డి) ముంబయి

20. 15 ఏళ్ల తర్వాత రాజ్యసభలో ఏ రోజున ప్రశ్నోత్తరాల సమయంలో ప్రశ్నోత్తరాల జాబితాలోని అన్ని ప్రశ్నలు అడిగే అవకాశం దక్కింది? (చివరిసారి 2002 లో జరిగిన 197 వ సమావేశంలో ప్రశ్నోత్తరాల జాబితాలోని అన్ని ప్రశ్నలను సభలో ప్రస్తావించే అవకాశం దక్కింది. అప్పట్లో ప్రశ్నలు వేసిన 20 మందిలో 10 మంది హాజరుకాకపోవడంతో అది సాధ్యమైంది. కానీ తాజాగా సభలో కొందరు సభ్యులు హాజరు కాకపోయినా వారి స్థానంలో మరికొందరికి అవకాశం కల్పించి మొత్తం 18 మందితో మాట్లాడించారు.)
ఎ) 2018 జనవరి 1 బి) 2018 జనవరి 2
సి) 2018 జనవరి 3 డి) 2018 జనవరి 4

జవాబులు

1–డి	6–డి	11–సి	16–ఎ
2–బి	7–డి	12–బి	17–సి
3–ఎ	8–డి	13–సి	18–డి
4–బి	9–బి	14–బి	19–డి
5–బి	10–ఎ	15–సి	20–బి



రచయిత
సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

వ్యవసాయానికి నిరంతర ఉచిత విద్యుత్

- తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం 23 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు 24 గంటలపాటు నిరంతరాయంగా నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించే కార్యక్రమాన్ని 2017 డిసెంబరు 31 అర్ధరాత్రి 12 : 01 గంటలకు ప్రారంభించారు.
- 2014 జూన్ 2 న తెలంగాణ అవతరించే నాటికి రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 6,573 మెగా వాట్లు. 2018 జనవరి 1 నాటికి అందుబాటులోకి వచ్చిన విద్యుత్ 14,913 యూనిట్లు.
- వ్యవసాయానికి 24 గంటల సరఫరా చేయడంతోపాటు రాష్ట్రంలోని అన్ని రంగాలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడానికి గడిచిన మూడున్నరేళ్ల కాలంలో విద్యుత్ సంస్థలు రూ. 12,316 కోట్ల వ్యయంతో పంపిణీ, సరఫరా వ్యవస్థలను పటిష్ఠం చేశాయి. 514 కొత్త సబ్‌స్టేషన్లు, 1724 కొత్త పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, 19,514 కిలోమీటర్ల కొత్త లైన్లు నిర్మించాయి.
- ఆర్థిక ప్రగతికి సూచికగా పేర్కొనే తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ రాష్ట్రం దేశ సగటును మించింది. తెలంగాణ ఏర్పడే నాటికి తలసరి విద్యుత్ వినియోగం 1200 యూనిట్లు. నేడు 1505 కు పెరిగింది.
- తెలంగాణ విద్యుత్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ మంత్రి జి. జగదీష్ రెడ్డి. తెలంగాణ ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ దేవులపల్లి ప్రభాకరరావు.

అయిదో విడత 'జన్మభూమి - మా ఊరు'

- 5 వ విడత 'జన్మభూమి - మా ఊరు' కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకాశం జిల్లా దర్శిలో 2018 జనవరి 2 న ప్రారంభించారు. జనవరి 11 వరకూ ఈ కార్యక్రమం కొనసాగనుంది.
- జన్మభూమి కార్యక్రమాన్ని గతంలో కంటే భిన్నంగా రోజుకో అంశం చొప్పున 9 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు.
- మొదటి రోజు సంక్షేమం - సంతృప్తి, రెండో రోజు ఆరోగ్యం - ఆనందం, మూడో రోజు స్వచ్ఛాంధ్ర ప్రదేశ్, నాలుగో రోజు విద్య - వికాసం, అయిదో రోజు మౌలిక సదుపాయాలు, ఆరో రోజు సహజ వనరులు - అభివృద్ధి, ఏడో రోజు వ్యవసాయ, అనుబంధ రంగాల అభివృద్ధి, ఎనిమిదో రోజు సుపరిపాలన - టెక్నాలజీ వినియోగం, తొమ్మిదో రోజు విజన్ స్వర్ణాంధ్రప్రదేశ్ - పేదరికంపై గెలుపు అనే అంశాల పేరిట 'జన్మభూమి - మా ఊరు'ను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కార్యక్రమం చివరి రోజు జనవరి 11 న 'ఆనంద లహరి'ని నిర్వహించాలని నిర్ణయించింది.
- ఈ ఏడాది ఉగాది నుంచి పెళ్లికానుక పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ప్రకటించారు. ఎస్టీలకు రూ. 50 వేలు, ఎస్సీలకు రూ. 40 వేలు, బీసీలకు రూ. 30 వేలు చొప్పున పెళ్లి సమయంలో వారి ఖాతాల్లో జమ చేస్తామని ముఖ్యమంత్రి తన ప్రసంగంలో పేర్కొన్నారు. 2018 లో రాష్ట్రంలో లక్ష పెళ్లిళ్లకు సాయం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు.
- పాఠశాల విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా రూ. 1617 కోట్లతో ఉపకార వేతనాలు అందిస్తున్నామని, కొత్తగా 1.50 లక్షల మందికి రేషన్ కార్డులు అందిస్తున్నామని, 19 లక్షల ఇళ్ల నిర్మాణం జరుగుతోందని సీఎం తన ప్రసంగంలో వెల్లడించారు.
- రాష్ట్రవ్యాప్తంగా 5 వేల వర్చువల్ తరగతులు ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా చంద్రబాబు తెలిపారు.

Ajay Viswanaduni

Q: Sir, we are chatting in English as per our knowledge. But while talking to others (Directly) in English, the flow is missing. So how to resolve this one?

A: What is important is practice. The more you speak in English wrongly or rightly, without any fear of making mistakes, your English will improve. Don't be afraid of making mistakes; through mistakes we learn. Avoid fear. Whenever you have an opportunity, speak only in English. Language is mostly a matter of practice. Secondly, listen to English news telecasts every day. Read the newspaper every day. This will help you a lot.

Sanyasirao

Q: Sir, I want to know about tenses. How can we find out whether it is a present, past or future?

A: Am, is, are, verbs like go (with I, we, you and they) and goes (with he, she and it), do, does, have, has, verbs beginning with have / has are all present tense forms.

Was / were, verbs like went, sang, liked, did, had, verbs beginning with had are all past tense forms.

All verbs beginning with shall / will are future tense forms.

ప్రతిభ

స్పోకెన్ ఇంగ్లిష్ పాత సంచికల కోసం చూడండి.. www.eenadupratibha.net

SPOKEN ENGLISH
ఆంగ్లభాషణ 973

'Leaps and bounds' means...?



P.V. Madhu

Q: Dear Educator, please clarify the following doubts of English grammar.

i) Does communication mean good speaking skills ONLY? or ALSO includes good skills of reading, writing, expressing, listening, smiling, friendly & encouraging nodding?

A: Communication skills mean, not only good speaking skills, but also communicating your ideas in writing too, and sometimes by signs and gestures. It also includes listening skills.

Q: i) Leaps and bounds ii) Far and wide - వీటికి అర్థం ఏమిటి?

A: i) Make progress very quickly

ii) Over a large area. Eg: His name spread far and wide.

K. Eswaraiah, Guntakal

Q: Sir, please translate the following sentences into Telugu.

1. What is the aim of the land for run.
2. Then what should be the choice for India.
3. I am going fight to the last.
4. I will stick that last.
5. Get tuffs get going.
6. Hard to be parted form.
7. The law is what matters.
8. Father figure. 9. Hands in gloves
10. Get yourself tested
11. He can't see wood for the trees.
12. He took me off to the school.

A: 1) దీని సందర్భం తెలిస్తే తప్ప అర్థం తెలియదు.
2) అప్పుడు భారత్ దేన్ని ఎంచుకోవాలి?
3) చివరిదాకా పోరాడతాను.
4) దాన్ని నేను చివర అంటిస్తాను.
5) ఇది 'Get tough, get going' = 'నిక్కచ్చిగా ఉండి పని కానివ్వు', కానీ సందర్భం తెలిస్తే తప్ప దీని అర్థం సరిగా చెప్పలేం.
6) విడిపోవడం కష్టంగా ఉంటుంది.
7) చట్టం ముఖ్యం. 8) తండ్రిలాంటి వాడు
9) ఒకరితో ఒకరు చేతులు కలపడం, మంచి/ చెడు చేసేందుకు
10) పరీక్ష చేయించుకో
11) చిన్నచిన్న విషయాలను మాత్రమే అర్థం చేసుకుని, పెద్ద విషయాలు పట్టించుకోకపోవడం
12) నన్నతడు బడికి తీసుకెళ్లాడు.

Q: Sir, please translate the following into English.

1. ఈ సిమెంటులో జీవం ఉంది.
2. ఆడపిల్ల చదువు అవనికి వెలుగు.
3. ప్రకృతి వ్యవసాయం (సుభాష్ పాలేకర్ అనే శాస్త్రవేత్త దీని గురించి ప్రచారం చేస్తుంటారు)
4. ఒక్కడే, మంజునాథుడొక్కడే.
5. కల్లంలో కన్నీటి వాన. 6. వాస్తవంలోకి వెలుగు కల.
7. కత్తులు దూసిన పుంజులు 8. రాజకీయ క్రినీడలు.
9. నాన్నకు ప్రేమతో 10. చెమటలు పట్టించాడు.
11. నేను వాళ్లతో అగ్రిమెంట్ రాయించుకున్నాను.
12. నౌకను నావికా దళాధికారి జల ప్రవేశం చేయించారు.

A: 1) This cement has life in it.
2) A woman's education lights up the world.
3) Agriculture without the use of fertilizers / Organic agriculture.
4) There is only one god, that is Manjunath.
5) Rain of tears in the agricultural field.
6) I don't understand the meaning of it. Perhaps the translation is, 'The dream of light in reality'.
7) No correct translation for it.
8) Political shadows
9) To dad with love
10) He made me sweat with fear
11) I had them write the agreement.
12) The navy chief launched the ship.

VOCABULARY



1. Passionate = Showing or caused by strong feelings (భావోద్వేగంతో ఉన్న).

Eg: The speaker made a passionate request to the listeners not to yield to corruption.

★ Passionate X Apathetic / indifferent (శ్రద్ధ లేని/ అనాసక్తిగా ఉన్న).

Eg: Some leaders are apathetic/indifferent to people's welfare.

2. Sumptuous = Expensive and of high quality (చాలా ఖరీదైన/ ఉత్తమ శ్రేణికి చెందిన)

Eg: They served us a sumptuous meal.

★ Sumptuous X Economical (పొదుపైన).

Eg: In spite of their wealth, they are very economical.

3. Scandal = An immoral action causing public anger (ప్రజలకు కోపం కలిగించే అవినీతికరమైన పని).

Eg: Most of our ministers are involved in scandals.

★ Scandal X honour (గౌరవం)

4. Degraded = Show disrespect to someone (ఎవరినైనా కించపరిచే).

Eg: Because of his corrupt practices he has been degraded from his respectable position.

★ Degraded X Elevate / promote (ఎత్తయిన స్థానంలో ఉంచు/ ఉన్నతీకరించు).

Eg: Because of his honesty he has been elevated to a higher position.

5. Antidote = A medicine which acts against poison (విషానికి విరుగుడు).

Eg: This will act as an antidote to the poison she has taken.

★ Antidote X venom / poison. (విషం)

Eg: He has taken poison to commit suicide.

G. Nageswara Rao

Q: Most of the times while listening English news/ conversation on radio, I have observed, 'I would say' or 'I would recommend' what is the meaning of 'I would' in the context?

A: 1) Here, 'would' means wish. I would say = I wish to say.

Q: a) Minister said last year he would construct a club in the town, but not yet constructed.

b) Minister said last year he will construct a club in the town, but not yet constructed.

- Which sentence is correct?


A: Yes, if the work is not completed till now, we can use will, but would is always better. 'I will say' refers to the future = I am going to say in future.

Syed Azeez

Q: Sir, please explain correct usage of this words: Could, would, has, had, been, might, should, have.

A: 'Could' expresses ability to do something in the past. Eg: I could understand what he said yesterday = I was able to understand what he said yesterday. However, 'could' means to be able to do something in the past, but did not do it.

'Would' is often used as the past tense of will. Eg: He says he will do it (Present tense). He said he would do it (in the past). Would has



other meanings too. 'Would' sometimes means 'wish'. Eg: I would (wish) rather go than stay here. 'Would' also means preference. It has other meanings too.

'Has' means to own / possess something, and 'has' is always used with he, she and it, whereas 'have' is used with I, we, you, and they. Eg: a) He/ she has a lot of property. Eg: b) The car (it) has four wheels. 'Had' is the past form of have/ has. They had a lot of property (in the past). He had a car (in the past).

'Been' is not used independently. It is used as, have been, has been, and had been. I/ we/ you/ they have been, and he/ she/ it has been means that I/ we/ you/ they have been, and he/she/it has been at some place or in some position starting from sometime in the past and are there till now or even now.

'Should' = must. He should do it = He must do it (duty / compulsion / necessity).

Srinu Saibaba

Q: Sir, please let me know the meaning of the following words.

i) Somebody else ii) Someone else

iii) In some way or the other

iv) In spite of (eg: In spite of initiate stringent action on corruption somebody else are catching somewhere else).

A: i) Somebody else = ii) someone else = some other person. Eg: He did not do it, but somebody else/ someone else did it.

iii) In some way or the other = in any way.

iv) In spite of = despite. (though / but).

Eg: In spite of his wealth, he does not spend much = He is rich, <u>but</u> he does not spend much.

★ Though very strict action is taken, some people continue to be corrupt.

Kantipudi Kameswara Rao

Q: Respected sir, please let me know whether the following sentence is correct or not.

He saw a young lady of <u>no more</u> than 17.

A: The sentence is correct, though he saw a young lady of not more than 17 is better. However, till the age of 18, girls are called girls and not ladies.



Writer

- M. Suresan

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...

స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to:
pratibhadesk@eenadu.net


టాస్ వేస్తున్న కామినేని ఆస్పత్రి సీఓఓ శ్రీనివాస్

ఉత్కంఠ పోరు!

నారాయణ విద్యా సంస్థల సహకారంతో కానూరు వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో జరుగుతున్న స్ప్రైట్ ఈసీసీ కప్ -2017 మ్యాచ్‌లు చివరి దశకు చేరుకున్నాయి. క్రీడాకారులు నువ్వా? నేనా? అన్నరీతిలో తలపడుతున్నారు. శనివారం సీనియర్స్ విభాగంలో జరిగిన సెమీస్ మ్యాచ్‌లు రసవత్తరంగా సాగాయి. ఆంధ్రా లయోల, పీబీ సిద్ధార్థ జట్లు విజయం సాధించి ఫైనల్‌లోకి అడుగుపెట్టాయి. పీబీ సిద్ధార్థ, ధనేకుల ఇంజినీరింగ్ కళాశాలల జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌కి కామినేని హాస్పిటల్స్ సీఓఓ శ్రీనివాస్ టాస్ వేశారు. అనంతరం ఆయన ఇరు జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.

– న్యూస్‌టుడే, కానూరు

సీనియర్స్ విభాగంలో ఫైనల్స్‌కి చేరిన ఆంధ్రా లయోల, పీబీ సిద్ధార్థ జట్లు

ఉత్సాహభరితంగా స్ప్రైట్ ఈసీసీ కప్-2017 పోటీలు

నేడు తుది సమరం

నేడు ఫైనల్స్

ఆదివారం వీఆర్ సిద్ధార్థ మైదానంలో జూనియర్స్, సీనియర్స్ జట్ల నడుమ ఫైనల్స్ మ్యాచ్‌లు జరగనున్నాయి. జూనియర్స్‌లో కేబీఎన్, రాజీవ్‌గాంధీ ట్రిపుల్‌ఐటీ జట్లు, సీనియర్స్ విభాగంలో పీబీ సిద్ధార్థ, లయోల జట్లు తలపడనున్నాయి. ఇందులో విజేతలు కృష్ణా జిల్లా స్ప్రైట్ ఈసీసీ కప్-2017 ఛాంపియన్స్‌గా అవతరిస్తాయి. అనంతరం రీజనల్స్ మ్యాచ్‌లకు అర్హత సాధిస్తారు.

సత్తాచాటిన పీబీ సిద్ధార్థ


సురేష్


విజయానందంలో పీబీ సిద్ధార్థ జట్టు

సీనియర్స్ విభాగంలో జరిగిన మొదటి సెమీ ఫైనల్‌లో పీబీ సిద్ధార్థ జట్టు.. ధనేకుల ఇంజినీరింగ్ కళాశాల జట్టుపై 11 పరుగుల తేడాతో విజయం సాధించి ఫైనల్స్‌లోకి ప్రవేశించింది. టాస్ గెలిచి పీబీ సిద్ధార్థ జట్టు మొదట బ్యాటింగ్ ఎంపిక చేసుకొని నిర్ణీత 10 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 72 పరుగులు చేసింది. ఆ జట్టులో సురేష్ 11 బంతుల్లో ఒక సిక్సర్, రెండు ఫోర్లతో 21, ఉమా 13 బంతుల్లో రెండు ఫోర్లతో 17, అజయ్ 13 బంతుల్లో రెండు ఫోర్లతో 15 పరుగులు చేసి జట్టుకు మంచి స్కోరు అందించారు. ధనేకుల బౌలర్లలో రఘు రెండు, వంశీ, అజయ్‌లు చెరో వికెట్ తీశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ధనేకుల జట్టు 10 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 60 పరుగులు చేసి పరాజయం పాలైంది. ఈ జట్టులో మణికంఠ ఒక్కడే కొంతసేపు పోరాడి 14 బంతుల్లో ఒక ఫోర్‌తో 17 పరుగులు చేశాడు. పీబీ బౌలర్లలో ఏసుబాబు, మురళీ, హరినాథ్ ఒక్కో వికెట్ తీశారు. సురేష్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు ప్రకటించారు.

హోరాహోరీ పోరులో ఆంధ్రా లయోల విజయం


షాన్‌వాజ్


గెలుపొందిన ఆంధ్రా లయోల జట్టు

సీనియర్స్ విభాగంలో జరిగిన రెండో సెమీ ఫైనల్స్‌లో ఆంధ్రా లయోల డిగ్రీ కళాశాల జట్టు.. కేబీఎన్ డిగ్రీ కళాశాల జట్టుపై 4 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్ చివరి వరకు నువ్వా? నేనా? అన్నట్టుగా సాగింది. టాస్ గెలిచి లయోల జట్టు మొదట బ్యాటింగ్ ఎంపిక చేసుకొని నిర్ణీత 10 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 66 పరుగులు చేసింది. ఆ జట్టులో షాన్‌వాజ్ 11 బంతుల్లో ఒక ఫోర్‌తో 13, ఆక్మల్ 9 బంతుల్లో 12 పరుగులు చేశారు. కేబీఎన్ బౌలర్లు సూర్యకుమార్ 3 వికెట్లు తీయగా.. మధుకల్యాణ్, త్రిశేఖర్‌రెడ్డిలు చెరో వికెట్ తీశారు. అనంతరం బరిలో దిగిన కేబీఎన్ జట్టు ధాటిగా బ్యాటింగ్ ప్రారంభించంది. ఆ జట్టులో సూర్యకుమార్ 27 బంతుల్లో 31 పరుగులు(2 ఫోర్లు, 1 సిక్సర్)తో చెలరేగిపోయాడు. మరో బ్యాట్స్‌మెన్ 15 బంతుల్లో 13 పరుగులు చేశాడు. చివరి ఓవర్‌లో 6 బంతులకు 10 పరుగులు చేయాల్సి ఉండగా ఆ జట్టు కేవలం 6 పరుగులు చేసింది. దీంతో కేబీఎన్ నాలుగు పరుగుల తేడాతో పరాజయం పాలైయింది. ఆ జట్టు 10 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 62 పరుగులు చేసింది. లయోల బౌలర్లు షాన్‌వాజ్ 2 వికెట్లు, స్వర్ణ 1 వికెట్ తీశారు. షాన్‌వాజ్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు ప్రకటించారు.

కళాంజలి బంగారు నెక్లెస్ విజేత సాయిసహస్ర


లక్కీడ్రా తీస్తున్న వీసీ దుర్గాభవానీ


వి.సాయిసహస్ర

తిరుపతి(ఎస్‌బీఐకాలనీ), న్యూస్‌టుడే: భారతీయ మహిళల సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా. . నిత్యం నూతన ఒరవడులతో మగువల అందాన్ని రెట్టింపుచేసే వస్త్రాలను అందించే కళాంజలి.. నాణ్యతతోపాటు, తక్కువ ధరలకే వస్త్రాలను అందించడం అభినందనీయమని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య దుర్గాభవానీ అన్నారు. తిరుపతి-రేణిగుంట రోడ్డులోని కళాంజలి షోరూమ్‌లో 'మా బంగారు కళాంజలి మహోత్సవం' లక్కీడ్రాను శనివారం ఆమె తీశారు. విజయవాడ కళాంజలి షోరూమ్‌లో గత 31వ తేదీన వస్త్రాలను కొనుగోలు చేసిన వి.సాయిసహస్ర కూపన్ నెం.00300 విజేతగా నిలిచి రూ.3.60 లక్షల విలువైన బంగారు నెక్లెస్‌ను గెలుచుకుంది. విజేతకు వీసీ స్వయంగా ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో 'ఈనాడు' తిరుపతి యూనిట్ ఇన్‌ఛార్జి టి.శ్రీనివాసులు, మార్గదర్శి తిరుపతి మేనేజర్ సి.కేశవులు నాయుడు, మయూరి మేనేజర్ రమేష్, ప్రియాఫుడ్స్ మేనేజర్ గిరిధర్, కళాంజలి అధికార ప్రతినిధులు పి.శేఖర్, కె.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యత లేని వృత్తి విద్యా కోర్సులతో కష్టాలు



మాట్లాడుతున్న మయూక్ బిశ్వాస్

అజిత్‌సింగ్‌నగర్ (విజయవాడ), న్యూస్‌టుడే : దేశంలో నాణ్యత లేని వృత్తి విద్యా కోర్సులు నేర్పుతున్నారని, చివరకు ప్రభుత్వం కూడా విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపుల్లో కోతలు విధిస్తుండడంతో కష్టాలు తప్పడం లేదని అఖిల భారత పీఎస్ఎన్ కన్వీనర్ మయూక్ బిశ్వాస్ తెలిపారు. ప్రొఫెషనల్ స్టూడెంట్ నెట్‌వర్క్ (పీఎస్ఎన్) రాష్ట్ర కన్వెన్షన్ కార్యక్రమం శనివారం గవర్నర్‌పేట ఎం.బి.విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం రూ. 36వేల కోట్లు విద్యారంగానికి ఖర్చు పెట్టినట్లు చెబుతున్నారని.. 1936లో ఏర్పడిన ప్లానింగ్ కమిషన్‌ను రద్దు చేసి దాని స్థానంలో నీతి అయోగ్‌ను తీసుకొచ్చి ఏం సాధించారో సమాధానం చెప్పాలన్నారు. ఐఐటీల్లో కూడా మౌలిక సదుపాయాలు లేవని ఆరోపించారు. ఏటా లక్షలాది మంది ప్రతిభ కలిగిన విద్యార్థులు చదువు పూర్తి చేసుకుని బయటకు వస్తుంటే వారందరికీ ఉపాధి చూపడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఈదర శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి మూడు విజయాలు అవసరమని, వ్యక్తిగత, కుటుంబ, సామాజిక విజయాలు జీవితంలో ఎంతో ముఖ్యమన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ అఖిల భారత ఉపాధ్యక్షుడు ఎస్.నూర్‌మహ్మద్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి వై.రాము, రాష్ట్ర అధ్యక్షులు కె.రమేష్, ఉపాధ్యక్షులు ఎ.అశోక్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.కోటి, ఎం.సోమేశ్వరరావు, నాయకులు అనిల్, సూర్య, సాయి తదితరులున్నారు.

ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ల అమలుకు చట్టం చేయాలి

గాంధీనగర్ (విజయవాడ): రాజ్యాంగ బద్ధంగా రిజర్వేషన్లు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లకు వెంటనే చట్టం చేయాలని ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ల సాధన సమితి జాతీయ అధ్యక్షుడు ఎల్.జైబాబు డిమాండ్ చేశారు. శనివారం ప్రెస్ క్లబ్‌లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ పెట్టుబడిదారులు పరిశ్రమలు, సంస్థల్లో రిజర్వేషన్లను వ్యతిరేకించడం సరికాదన్నారు. వచ్చే కేంద్ర బడ్జెట్‌లో అన్ని సామాజికవర్గాల కార్పొరేషన్లు ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ. మైనారిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేల్పుల రవి మాట్లాడుతూ అణగారిన సామాజికవర్గాల అభివృద్ధిపై ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఏపీ రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.శేషగిరిరావు మాట్లాడుతూ రాష్ట్రంలో సామాజికవర్గాల మధ్య వివాదాలు రేకెత్తిస్తూ ఓటు బ్యాంకును చీల్చి పాలన సాగించడం విచారకరమన్నారు. ఈ నెల 22న కర్నూలు, 25న శ్రీకాకుళం జిల్లాల్లో సదస్సులు నిర్వహించాలని సమాశంలో తీర్మానించారు. వివిధ సంఘాల నాయకులు పెద్ది కృష్ణ, కళ్యాణి, పి.వెంకట్రావు, జి.ఎ.వి.ప్రసాద్, పల్లెబాబు, రాజేశ్వరావు, కర్రా బుజ్జి, గ్రేటర్ రాజధాని జిల్లా అధ్యక్షుడు రాబేటి రంగా, పి.నాగేశ్వరరావు, మురళీ, మందా రాజేష్, నాగళ్ల చిన్నా పాల్గొన్నారు.

'గజల్ శ్రీనివాస్‌ను కఠినంగా శిక్షించాలి'

గవర్నర్‌పేట (విజయవాడ): రేడియో జాకీగా పనిచేస్తున్న యువతిపై లైంగిక వేధింపులకు పాల్పడిన గజల్ శ్రీనివాస్‌ను కఠినంగా శిక్షించాలని శ్రామిక మహిళా రాష్ట్ర సమన్వయకమిటీ (సీఐటీయూ), అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) డిమాండ్ చేశాయి. శనివారం గవర్నర్‌పేటలోని యు.టి.ఎఫ్. హాలులో సమావేశం నిర్వహించి సాక్ష్యాధారాలతో సహా పట్టుబడిన గజల్ శ్రీనివాస్‌ను కఠినంగా శిక్షించాలని తీర్మానించారు. ఐద్వా ఈస్ట్ కార్యదర్శి లక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో శ్రామిక మహిళ రాష్ట్ర నాయకురాలు కె.స్వరూపరాణి తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో తమ ప్రతిభతో ముందుకు దూసుకుపోతున్నారన్నారు. అయితే పని ప్రదేశాలు, పాఠశాలలు, కళాశాలల వద్ద మహిళలకు భద్రత కరవైందన్నారు. సమస్య నివారణకు చర్యలు చేపట్టకపోగా ఆడవాళ్లు వేసుకునే దుస్తులు, ప్రవర్తన, విశృంఖలత వలనే మహిళలపై లైంగిక దాడి జరుగుతోందంటూ ప్రకటనలు ఇవ్వడం సహేతుకం కాదన్నారు. 2013లో వచ్చిన లైంగిక వేధింపుల నిరోధక చట్టాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. లైంగిక వేధింపులకు పాల్పడిన గజల్ శ్రీనివాస్‌ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి పద్మ, సూర్యారావు, పి.భారతి, ఎస్.కె.మున్నీ, ముజఫర్ అహ్మద్ పాల్గొన్నారు.

పుస్తకం.. విజ్ఞాన సర్వస్వం!


విజయవాడలో సందడిగా పుస్తక మహోత్సవం

ఈనాడు, అమరావతి

చిన్నా పెద్దా, యువత, వృద్ధులు, విద్యార్థులు, అధ్యాపకులు... ఒకరేమిటి సమాజంలోని ప్రతి వ్యక్తీ పుస్తకాన్ని అక్కున చేర్చుకున్నారు. ఆత్మీయనేస్తంగా, తమలో ఒకడిగా పొదివిపట్టుకున్నారు. మా మార్గం, ధైర్యం నీవేనంటూ విజ్ఞానప్రపంచానికి దారులు తీశారు. మొత్తంగా విజయవాడ పుస్తకప్రియులు మరోసారి తమ ప్రత్యేకతను, పుస్తకం పట్ల తమ ఆసక్తిని ప్రకటించారు. అనేక సంస్థలకు శనివారం సెలవు కావటంతో విజయవాడ స్వరాజ్యమైదానంలో జరుగుతున్న పుస్తక మహోత్సవం సందర్శకులతో కిటకిటలాడింది. విజయవాడ పుస్తక మహోత్సవం శనివారంతో ఆరో రోజు ముగిసింది. సాయంత్రం వేళ పుస్తక ప్రియులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. ఈ ఏడాది వీబీఎఫ్ ఆధ్వర్యంలో చిన్నారుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పిల్లల పుస్తక ప్రపంచం ఆకట్టుకుంటోంది. కథలు, కవితలు, బొమ్మల పుస్తకాలను పిల్లలు వచ్చి చదువుకునేలా వందల సంఖ్యలో అందుబాటులో ఉంచారు.



పుస్తకం: తలదించి నను చూడు తలెత్తుకునేలా చేస్తా...



ఇంకా 5 రోజులు

హాస్యం మరింతగా పండాలి



ప్రసంగిస్తున్న రచయిత సుబ్రమణ్యబట్టు

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: హాస్యం సర్వజనామోదమైన ప్రక్రియ అని, హాస్య సంభాషణ కన్నా హాస్యరచన చాలా క్లిష్టమైందని విఖ్యాత రచయిత పన్నాల సుబ్రహ్మణ్యభట్టు అన్నారు. సి.వి.సాహిత్యవేదికపై శనివారం 'నవ్వుల పందిరి' పేరుతో తెలుగుసాహిత్యంలో హాస్యం అంశంపై ప్రసంగ సదస్సు జరిగింది. కార్యక్రమంలో సుబ్రహ్మణ్యభట్టు కీలకోపన్యాసం చేస్తూ కథలు, ప్రసంగాల్లో హాస్యం తగినంత ఉందని, కానీ నవలా ప్రక్రియలో హాస్యం ఇంకా మొగ్గదశలోనే ఉందన్నారు. రచయిత శ్రీరమణ మాట్లాడుతూ హాస్యంలేని జీవితాన్ని ఊహించటం కష్టమన్నారు. ఆకాశవాణి విజయవాడ కేంద్రం విశ్రాంత సంచాలకురాలు ముంజులూరి కృష్ణకుమారి సమన్వయపరచిన ఈ కార్యక్రమంలో రచయితలు గుండు సుబ్రహ్మణ్యదీక్షితులు, జి.లక్ష్మి, సింధుమాధురి, డాక్టర్ సత్రీ, డాక్టర్ రెంటాల వేంకటేశ్వరరావు, గోవిందరాజు మాధురి, ములుగు కమలాకాంత్ పలు అంశాలపై హాస్యపూరితమైన ప్రసంగాలు చేశారు.

పుస్తకమహోత్సవంలో నేడు

స్వరాజ్యమైదానంలో జరుగుతున్న 29వ విజయవాడ పుస్తకమహోత్సవంలో ■ మధ్యాహ్నం గం.3ల నుంచి 'నవల - విమర్శ' అంశంపై ప్రసంగ సదస్సు ■ సాయంత్రం గం.6లకు దేవీప్రసాద్ ఛటోపాధ్యాయ శతజయంతి సభ. ■ రాత్రి గం.7లకు ప్రజాశక్తి బుక్‌హౌస్ ప్రచురణల ఆవిష్కరణ ■ రాత్రి గం.8లకు కేంద్రీయ హిందీ సమితి సభ్యులు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ ప్రచురణల ఆవిష్కరణ ■ అబ్దుల్ కలాం ప్రతిభ వేదికపై 'నన్ను ప్రభావితం చేసిన పుస్తకం' అంశంపై ప్రముఖుల ప్రసంగాలు

మాండలిక కవిత్వానికి ప్రతీక 'ముసిబాస'



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మాల్యాద్రి, విజయభాస్కర్, ఖాదర్‌మోహియుద్దీన్

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: పల్లెజనుల భాషతో, మాండలికాలకు కవిత్వంలో చోటుకల్పించి, ఉత్తమ కవిత్వాన్ని వెలువరించిన కవి జి.వి.రత్నాకర్ అని పలువురు వక్తలు కొనియాడారు. పుస్తకమహోత్సవ ప్రాంగణంలోని అబ్దుల్ కలామ్ ప్రతిభవేదికపై శనివారం జరిగిన కార్యక్రమంలో రత్నాకర్ రచించిన 'ముసిబాస' పుస్తకాన్ని శాసనమండలి మాజీ సభ్యులు ఎం.వి.ఎస్.శర్మ ఆవిష్కరించారు. కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న సాహితీవేత్త చల్లపల్లి స్వరూపరాణి మాట్లాడుతూ మానవసంబంధాలు, ఆత్మీయతలను కవి హృదయంగమంగా వర్ణించారన్నారు. ఎం.ఎల్.సి. బొడ్డు నాగేశ్వరరావు, వరప్రసాద్, లక్ష్మయ్య, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఇదే వేదికపై జరిగిన సదస్సులో 'విద్యార్థుల ఆత్మహత్యలు' అనే అంశంపై శాసనమండలి సభ్యులు బొడ్డు నాగేశ్వరరావు విశ్లేషణాత్మక ప్రసంగం చేశారు.

తెలుగులో ప్రపంచ స్థాయి పుస్తకాలు



ఆణిముత్యాల్లాంటి తెలుగు పుస్తకాలను పరిశీలిస్తున్న పుస్తకప్రియులు

సూర్యారావుపేట (విజయవాడ), న్యూస్‌టుడే: ఎవరెస్ట్ పర్వతాన్ని మొట్టమొదట ఎక్కిన వారిలో ఒకరు తేన్సింగ్ నార్గే. క్యాన్సర్ చికిత్స పరిశోధనలో నోబెల్ బహుమతి పొందిన మహిళ మేరీ క్యూరీ.. ప్రపంచ ప్రఖ్యాత గణితశాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్. న్యూటన్, స్టీఫెన్ హాకింగ్... .ఇలా ప్రపంచ ప్రఖ్యాతి పొందిన ఇలాంటి మహానుభావుల గురించి తెలుసుకోవాలనుకుంటారు. అయితే ఇతర భాషల్లో ఉన్న వీరి చరిత్ర తెలుగువారికి పూర్తిగా తెలియకపోవచ్చు. ఇలాంటి వారి గొప్ప గొప్ప జీవితచరిత్రలను తెలుగువారికి అందుబాటులోకి తెచ్చారు హైదరాబాద్‌కు చెందిన ప్రచురణకర్తలు 'పీకాక్ క్లాసిక్స్'. ప్రపంచ స్థాయి పుస్తకాలను తెలుగువారికి అందించాలన్న లక్ష్యంతో 12 ఏళ్ల కిందట ఏర్పడిన ఈ సంస్థ ఇప్పటికి 110 రకాల పుస్తకాలను ప్రచురించి తెలుగువారికి అందుబాటులోకి తెచ్చింది. దేశ, విదేశీ భాషల్లో పేరొందిన పుస్తకాలను తెలుగులోకి అనువదించి పుస్తకప్రియులకు అందిస్తున్నారు పుస్తక మహోత్సవ ప్రాంగణంలోని 92వ స్టాల్‌లోని 'పీకాక్ క్లాసిక్స్'. **పిల్లలు, పెద్దల కోసం ఆణిముత్యాలెన్నో...** పుస్తకప్రియుల మది దోచే పుస్తకాలు ఇక్కడ కోకొల్లలు. భారతీయ అత్యుత్తమ పుస్తకాలతో పాటు విజ్ఞానశాస్త్రం, బౌద్ధసాహిత్యం, పురాణసాహిత్యం, కథ, బాలసాహిత్యంపై పదుల సంఖ్యలో పుస్తకాలు ఉంచారు. సింద్‌బాద్ సాహసయాత్రలు వంటి సాహసపుస్తకాలే కాకుండా ప్రపంచ ప్రఖ్యాత వ్యక్తులు న్యూటన్, మేరీ క్యూరీ, తేన్సింగ్ నార్గే, శాస్త్రవేత్తలు శ్రీనివాసరామానుజన్ జీవితచరిత్రలను పుస్తకప్రియుల కోసం ఉంచారు. ఇవి కాక స్టీఫెన్ హాకింగ్ కాలబిలాలూ, పిల్ల విశ్వాలూ పుస్తకం, కాలం కథ తదితర పుస్తకాలతో పాటు పీకాక్ క్లాసిక్స్ మొట్టమొదటి పుస్తకం 'ప్లేటో' పుస్తకప్రియుల కోసం సిద్ధంగా ఉంచారు.

ఆకట్టుకుంటున్న భారతీయ సాహిత్యం.. ప్రపంచస్థాయి సాహిత్యానికి భారతదేశం కేంద్రం. భారతీయ కథలు అంటే అందరూ ఆసక్తి చూపుతారు. పోతన రాసిన భాగవతం, పంచతంత్రం, కాళిదాసు కతలు, జానపద కథామృతం వంటి భారతీయ సాహిత్య కథల పుస్తకాలు ఉన్నాయి. పుస్తకప్రియుల కోసం 30 శాతం తగ్గింపు ఇస్తోంది పీకాక్ క్లాసిక్స్.

పుస్తకం వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతుంది

- చాగంటి కోటేశ్వరరావు



ప్రవచనాల పుస్తకాలను ఆవిష్కరిస్తున్న హైకోర్టు జడ్జి విజయలక్ష్మి, చాగంటి కోటేశ్వరరావు, మండలి బుద్ధప్రసాద్, విజయకుమార్


విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: పుస్తకం మనిషికి ఉత్తమ సంస్కారాన్ని అందించి, అతడి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతుందని, అందుకే పుస్తకాన్ని ప్రతి మనిషి తమ జీవితంలో భాగం చేసుకోవాలని విఖ్యాత ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు అన్నారు. స్వరాజ్యమైదానంలో జరుగుతున్న పుస్తకమహోత్సవ ప్రాంగణంలోని సి.వి.సాహిత్యవేదికపై శనివారం జరిగిన కార్యక్రమంలో ఎమెస్కో పబ్లిషర్స్ ప్రచురించిన పలు పుస్తకాల ఆవిష్కరణ సభ జరిగింది. చాగంటి కోటేశ్వరరావు రుక్మిణీ కల్యాణం, పంచనదుల ప్రాశస్త్యం, మహేశ్వరవైభవం, శ్రీ అరుణాచల వైభవం, శ్రీ రామాయణం - ధర్మం, శ్రీ లలితా సహస్రనామ స్తోత్రం అంశాలపై చేసిన ప్రవచనాలను ఎమెస్కో సంస్థ పుస్తకాలుగా ప్రచురించింది. వీటిని శనివారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ఆవిష్కరించారు. అనంతరం, చాగంటి ప్రవచనం చేస్తూ విద్య మనిషికి కొత్త రూపాన్ని ఇస్తుందన్నారు. బాగా చదువుకున్న వ్యక్తికి అప్రయత్నంగా నమస్కారం చేస్తామని, ఇది కేవలం పుస్తక పఠనం ద్వారా అందిన గౌరవం మాత్రమేనన్నారు. భౌతిక అందం నాశనమైపోతుంది గానీ, విద్యా ద్వారా వచ్చిన అలౌకిక ఆనందం శాశ్వతంగా ఉంటుందన్నారు. పుస్తక పఠనంతో మంచి ఆలోచనలు కలిగి, తద్వారా మంచి ప్రవర్తనకు మార్గం ఏర్పడుతుందన్నారు. పుస్తక పఠనం వల్ల ఉద్యోగాలు అదుపులో ఉంటాయన్నారు. మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ చాగంటి ప్రవచనాల ద్వారా వేల సంఖ్యలో ప్రజలు తమ వ్యక్తిత్వాలను తీర్చిదిద్దుకున్నారని కొనియాడారు. ఎన్నో కుటుంబాలు చాగంటిని గురువుగా, దైవంగా భావిస్తాయన్నారు. హైకోర్టు న్యాయమూర్తి విజయలక్ష్మి మాట్లాడుతూ చాగంటి ప్రవచనాలు సమాజంలో ధార్మిక ఉద్యమం తీసుకువచ్చాయన్నారు. ఎమెస్కో అధినేత దూపాటి విజయ్‌కుమార్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఆలోచింపజేస్తోన్న.. అలరు



ఒత్తిడిలేని విద్యావిధానంపై కార్టూన్ల రూపంలో ప్రదర్శన

ఈనాడు, విజయవాడ: ప్రస్తుత విద్యావిధానం విద్యార్థులపై ఎలా ఒత్తిడి పెంచుతోందనే విషయాన్ని ఎత్తిచూపుతూ.. అలరు ప్రచురణల పేరుతో పుస్తక ప్రదర్శనలో ఏర్పాటు చేసిన 56, 57 స్టాల్ ఆకట్టుకుంటోంది. విద్యార్థులకు ఒత్తిడి లేని విద్యను అందిస్తే వారు అద్భుతాలను సృష్టిస్తారంటూ.. ఉన్నతమైన విద్యా విధానం ఎలా ఉంటుందనేది తెలియజేస్తూ ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. దీపా మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్‌కు చెందిన అభ్యాస విద్యాలయం ఆధ్వర్యంలో దీనిని నెలకొల్పారు. ఏటా ఉత్తమ విద్యకు సంబంధించి ఏం చేయాలనే అంశంపై అలరు స్టాల్ తల్లిదండ్రులకు దిశానిర్దేశం చేస్తుంటుంది. గత ఏడాది పిల్లలకు ఆటలు, పాటలు, క్రాఫ్ట్స్ ఎందుకనేది వివరిస్తూ స్టాల్‌లో ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ప్రత్యేకంగా ఎందుకు? పేరుతో ఓ పుస్తకాన్ని కూడా ప్రచురించారు. ఆటల వల్ల ఏం ప్రయోజనం, పాటల వల్ల ఏంటి, క్రాఫ్ట్స్‌తో వచ్చే ప్రయోజనాలేంటనేది ఈ పుస్తకంలో వివరించారు. ఈ ఏడాది ఏర్పాటు చేసిన స్టాల్‌లో దానికి కొనసాగింపుగా ఎలా? అనే పుస్తకాన్ని ప్రచురించారు. ఆటలు, పాటలు ఎందుకనేది చెప్పారు.. కానీ.. ఎలా సాధ్యపడుతుందని చాలామంది తల్లిదండ్రులు అడగడంతోనే కొనసాగింపుగా ఈసారి ఎలా అనే పుస్తకాన్ని సిద్ధం చేసినట్టు నిర్వాహకులు కృష్ణ వెల్లడించారు. ఒత్తిడితో కూడిన పాఠశాలల విద్యా విధానంలో విద్యార్థులు ఎలా ఇబ్బంది పడుతున్నారనేది చలోక్తిగా కార్టూన్‌ల రూపంలో ఈ పుస్తకంలో పొందుపరిచారు. చిన్నారులు తయారుచేసిన క్రాఫ్ట్ వర్క్స్‌ను కూడా ప్రదర్శనకు ఉంచారు. పాఠశాలల్లో విద్యార్థులకు సంఖ్యకు తగ్గట్టుగా మూత్రశాలలు, మరుగుదొడ్లు ఉండడం లేదు. దీనిపై.. టాయ్‌లెట్ల ముందు బారులు తీరి విద్యార్థులు ఉండగా, ఇక్కడ ఉండే కంటే సాయంత్రం ఇంటికి వెళ్లి పోసుకోవచ్చంటూ ఓ విద్యార్థి వ్యంగ్యంగా అనేలా వేసిన కార్టూన్ ఆలోచింపజేస్తోంది. ఇలా.. హోంవర్కులు, స్కూల్ బ్యాగుల బరువు, ఆటస్థలాలు లేకపోవడం, గంటల తరబడి పాఠశాల గదిలో కదలకుండా కూర్చుని ఉండడం, ప్రయోగ పూర్వకంగా విద్యను అందించకపోవడం వంటి అన్ని అంశాలపైనా కార్టూన్‌ల రూపంలో వివరించారు.



తిరుపతమ్మ ఆలయానికి విద్యుద్దీపాలంకరణ

రమణీయం... రంగుల ఉత్సవం

- ❖ పెనుగంచిప్రోలు, జగ్గయ్యపేటతో పాటు నాలుగు గ్రామాల్లో భారీ జాతర
- ❖ రేపట్నుంచి ప్రారంభం కానున్న ఉత్సవం

తిరుపతమ్మ అమ్మవారి రంగుల ఉత్సవానికి రంగం సిద్ధమైంది. రెండేళ్లకోసారి అత్యంత వైభవంగా నిర్వహించే ఉత్సవం గ్రామ దేవతల సంప్రదాయానికి మచ్చుతునకలా నిలుస్తోంది. ఈనెల ఎనిమిదో తేదీ (సోమవారం) నుంచి రంగుల ఉత్సవం ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రత్యేక కథనం.


పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే

తిరుపతమ్మ అమ్మవారి రంగుల ఉత్సవం వచ్చిందంటే పెనుగంచిప్రోలు, జగ్గయ్యపేట పరిసర గ్రామాల ప్రజలకు పెద్ద పండగ. తిరుపతమ్మ, గోపయ్య స్వామి వార్లతో పాటు ఆలయంలో అమ్మవారికి పరివారంగా ఉన్న సహ దేవతలు ఉన్నఊరు అంకమ్మ, వినుకొండ అంకమ్మ, చంద్రమ్మ, మల్లయ్య, పెద్దమ్మ అమ్మవారు, మద్దిరావమ్మ, గుర్రం విగ్రహాలతో పాటు తిరుపతమ్మ, గోపయ్య ఉత్సవ మూర్తులు మొత్తంగా 11 విగ్రహాలు జగ్గయ్యపేట తరలి వెళ్తాయి. జగ్గయ్యపేటలో 20 రోజుల పాటు విగ్రహాలకు రంగుల కార్యక్రమం జరగనుంది. అనంతరం తిరిగి పెనుగంచిప్రోలు తరలివచ్చే కార్యక్రమం అత్యంత రమణీయంగా సాగనుంది. అమ్మవారి పరివారంలో శక్తి స్వరూపిణి అంకమ్మ తల్లికి భక్తులు మొక్కులు చెల్లిస్తారు.

వెళ్లేటప్పుడు ఎడ్లబళ్లు.. వచ్చేటప్పుడు పల్లకీలు : పెనుగంచిప్రోలులోని రంగుల విడిది మండపం నుంచి విగ్రహాలను లాటరీలో ఎంపిక చేసిన రైతుల ఎడ్లబళ్లపై జగ్గయ్యపేట తీసుకెళ్తారు. బళ్లను విద్యుద్దీపాలతో అలంకరిస్తారు. ఒక్కో బండికి రైతులు సొంతంగా రూ.లక్ష వరకు వెచ్చిస్తున్నారు. రాత్రి 10 గంటలకు విగ్రహాలను బళ్లపై ఉంచి భక్తజన సమూహం నడుమ వేడుకగా ముందుకు కదులుతాయి. మక్కపేట, చిల్లకల్లు గ్రామాల మీదుగా తెల్లవారేసరికి జగ్గయ్యపేటలోని రంగుబజార్‌కు చేరుకుంటాయి. తిరుగు ప్రయాణంలో విగ్రహాలను అందంగా తయారు చేసిన పల్లకీల్లో పెనుగంచిప్రోలు తీసుకొస్తారు. 8 పల్లకీలపై 11 విగ్రహాలను ఉంచి పెనుగంచిప్రోలు తీసుకొస్తారు. పెనుగంచిప్రోలుకు చెందిన ఐదు, అనిగండ్లపాడు, సుబ్బాయిగూడెం, ముండ్లపాడు గ్రామాలకు చెందిన మూడు పల్లకీల్లో విగ్రహాలను ఉంచుతారు. పల్లకీలను రజకులు భుజాలపై మోసుకుంటూ చిల్లకల్లు, భీమవరం, లింగగూడెం మీదుగా పెనుగంచిప్రోలులోని రంగుల విడిది మండపంలో దించుతారు. అక్కడ విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం దేవస్థానానికి చెందిన రథంపై ఉంచి ఊరేగింపుగా ఆలయానికి తీసుకొస్తారు.

ఉత్సవంలో ముఖ్యమైన ఘట్టాలు

- **8న** పెనుగంచిప్రోలులోని అమ్మవారి ఆలయం నుంచి విగ్రహాలు బయలుదేరుతాయి.
- **30న** జగ్గయ్యపేట నుంచి తిరుగు ప్రయాణం
- **31న** పెనుగంచిప్రోలు చేరనున్న విగ్రహాలు
- **1న** తిరుపతమ్మ, గోపయ్య స్వాముల కల్యాణం



ఎడ్లబళ్లపై తరలుతున్న విగ్రహాలు (పాత చిత్రం)

భక్తుల సహకారంతోనే విజయవంతం



అత్యంత వైభవంగా జరిగే ఉత్సవాన్ని విజయవంతం చేయడంలో భక్తులే కీలకం. సుమారు నెల రోజుల పాటు సాగే జాతరలో దేవస్థానం యంత్రాంగంతో పాటు, అన్ని శాఖల అధికారులు భాగస్వాములుగా ఉంటారు. గతంలో కంటే మరింత వైభవంగా ఉత్సవాన్ని నిర్వర్తించేందుకు దేవస్థానం తరఫున అన్ని చర్యలు తీసుకుంటున్నాం.

– కర్ల వెంకటనారాయణ, ఆలయ ఛైర్మన్

పక్కాగా ఏర్పాట్లు చేస్తున్నాం



అమ్మవారి రంగుల ఉత్సవం 31వ తేదీ వరకు జరుగుతుంది. వచ్చే నెల ఒకటో తేదీన నిర్వహించనున్న అమ్మవారి కల్యాణోత్సవంతో పెద్ద తిరునాళ్లు మొదలవుతాయి. ఉత్సవాల్లో ఇబ్బందులు తలెత్తకుండా పక్కాగా ఏర్పాట్లు చేస్తున్నాం. రూ. 40 లక్షల అంచనాలతో పనులు చేపట్టాం. భక్తులకు అన్ని వసతులు కల్పిస్తాం.

– ఎం.రఘునాథ్, ఆలయ ప్రధాన అధికారి



ఏదుగుబొదుగు లేని ఉద్యోగాలు.. ఆపై భద్రతలేని కొలువులు.. తుమ్మితే ఊడిపోయే ఉద్యోగాల్లో ఎన్నాళ్లు పనిచేయగలమని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న అనేక మంది ఉపాధ్యాయులు ప్రస్తుతం ఉన్న ఫళంగా తమ ఉద్యోగాలకు రాజీనామా చేసి బయటకు వస్తున్నారు. వీరంతా డీఎస్సీ పరీక్షకు సెమీ ఫైనల్‌గా భావించే ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) రాయటంపై దృష్టిని కేంద్రీకరించారు. ఈ పరిణామంతో ప్రైవేటు, కార్పొరేట్ విద్యాలయాలు టీచర్ల కొరతతో విలవిల్లాడుతున్నాయి. మరోవైపు డీఎస్సీ పోటీ పరీక్షకు శిక్షణ ఇచ్చే కోచింగ్ కేంద్రాలు రద్దీగా మారాయి. కృష్ణా-గుంటూరు జిల్లాల్లో నెలకొన్న ఈ పరిణామంపై ప్రత్యేక కథనం.

సర్కారు కొలువుపై.. ఆశలు





ఈనాడు-అమరావతి


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 14 వేల పైచిలుకు ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేయడానికి సిద్ధమవుతోంది. ఇప్పటికే పరీక్ష నిర్వహణను ఏపీపీఎస్సీకి ఇవ్వాలని నిర్ణయించటం, అందుకు సంబంధించిన సిలబస్ కూర్పుపై అటు ఏపీపీఎస్సీ, ఇటు పాఠశాల విద్యాశాఖ వర్గాలు దృష్టి సారించాయి. వచ్చే విద్యా సంవత్సరం పాఠశాలల పునఃప్రారంభం నాటికే కొత్త ఉపాధ్యాయుల నియామక ప్రక్రియను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుని ఇప్పటికే ఉపాధ్యాయ అర్హత పరీక్ష నిర్వహణకు షెడ్యూల్ జారీ చేసింది. ఈ పరీక్ష వచ్చే నెలలో జరగనుంది. ఈ వ్యవధి తక్కువగా ఉండటం.. మరోవైపు సార్వత్రిక ఎన్నికలకు ముందు నిర్వహించే డీఎస్సీ కావటంతో విపరీతమైన పోటీ ఉంటుందని ఆ పోటీలో నెగ్గుకు రావాలంటే ప్రణాళికా బద్ధంగా చదవాలని ఎవరికివారు తొలుత తాము పనిచేసే ప్రైవేటు పాఠశాలల కొలువులను తృణప్రాయంగా వదులుకుని, ఈ పరీక్షలకు సన్నద్ధత కావటంపై దృష్టి పెట్టారు. ఇంతకు ముందే డీఎడ్, బీఈడీ వంటి ఉపాధ్యాయ శిక్షణ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థుల్లో చాలా మంది ప్రస్తుతం టెట్ పరీక్షను ఉత్తీర్ణులు కావటం, ఆపై ఇందులో ఎక్కువ మార్కులు సాధించటంపై కుస్తీలు పడుతున్నారు.

టెట్ మార్కులకు వెయిటేజీ.. >>>

డీఎస్సీలో టెట్‌లో వచ్చిన మార్కులు గరిష్ఠంగా 20 శాతం వెయిటేజీ తీసుకుంటారు. దీంతో టెట్ పరీక్షే చాలా ప్రాధాన్యమైందని దీనిలో ఎన్ని ఎక్కువ మార్కులు సాధిస్తే అంతమంచిదని ఆమేరకు డీఎస్సీలో తాము ముందంజలో ఉంటామని ఎవరికి వారు టెట్ పరీక్షను తీవ్రంగా పరిగణిస్తున్నారు. తెలుగు, ఆంగ్లం, సైకాలజీతో పాటు ఆయా మెథడాలజీలకు సంబంధించిన అంశాలను పరిగణనలోకి తీసుకుని టెట్ పరీక్ష ఉంటుంది. దీంతో ఒకవైపు టెట్ పరీక్ష నిర్వహణకు సమయం తక్కువగా ఉండటం.. మరోవైపు విపరీతమైన పోటీ ఉంటుంది. ఈ దృష్ట్యా అహోరాత్రులు శ్రమిస్తే తప్ప టెట్‌తో పాటు డీఎస్సీలో మార్కులు సాధించటం సాధ్యపడదని ఎవరికి వారు ప్రైవేటు పాఠశాలలకు లీవులు పెట్టడం, రాజీనామాలు చేసి వెళ్లిపోవటం తమకు ఇబ్బందికరంగా మారిందని గుంటూరు నగరంలోని ఓ ప్రముఖ విద్యాసంస్థ కరస్పాండెంట్ ఒకరు వివరించారు. ఈ పరిస్థితుల్లో కనీసం బోధనానుభవం లేని ఉపాధ్యాయులు కూడా తమకు లభ్యం కావటం లేదని ఓ ప్రైవేటు ట్యుటోరియల్ నిర్వాహకొకరు తెలిపారు. మరో 70 రోజుల్లో పదోతరగతి పబ్లిక్ పరీక్షలు రాబోతున్నాయి. దీంతో ఎవరికైనా ఇది కీలకసమయం. ఈ పరిస్థితిని ఎలా అధిగమించాలో తెలియక ప్రైవేటు విద్యాలయాల నిర్వాహకులు తలలు పట్టుకుంటున్నాయి. ఒడీఎడ్, బీఎడ్ శిక్షణ కళాశాలల్లో పనిచేసే అధ్యాపకులు కూడా వాటికి ఎగనామం పెట్టి డీఎస్సీ పరీక్షపై దృష్టిపెట్టారు. ఒకసారి టెట్‌లో అర్హత సాధిస్తే గరిష్ఠంగా ఏడేళ్ల వరకు డీఎస్సీ పరీక్షకు హాజరు కావచ్చునే నిబంధన నిరుద్యోగులకు ఊరట కల్పిస్తోంది.



రెండు జిల్లాల్లో 1286 ఉద్యోగాలు..



కృష్ణాజిల్లాలో 379, గుంటూరు జిల్లాలో 907 పోస్టులు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. రెండు జిల్లాల్లో కలిపి 1286 పోస్టులు ఉన్నాయి. దీంతో పోటీ తీవ్రంగా ఉంది. రాష్ట్రంలోనే అత్యధికంగా గుంటూరు జిల్లాలో 56 బీఎడ్, 72 డీఈడీ కళాశాలలు ఉండగా కృష్ణాజిల్లాలో 27 బీఈడీ, 20 డీఈడీ కళాశాలలు నెలకొన్నాయి. రెండు జిల్లాల్లో ఈ పరీక్ష రాయటానికి అన్ని అర్హతలు కలిగిన వారు ఏడెనిమిది వేల మంది ఉంటారని అంచనా.

పాఠ్యపుస్తకాలకు డిమాండు...



టెట్ అర్హత పరీక్షలో 3 నుంచి 10వ తరగతి వరకు అన్ని సబ్జెక్టులను కవర్ చేస్తూ పరీక్ష నిర్వహణ ఉంటుంది. దీంతో పాఠశాల విద్యార్థుల పాఠ్యపుస్తకాలకు ఎక్కడ లేని డిమాండ్ ఏర్పడింది. ఈ పుస్తకాల కోసం విజయవాడ, గుంటూరుల్లోని పుస్తక విక్రేతలను ఆశ్రయిస్తున్నారు. ప్రభుత్వం, తెలుగు ఆకాడమీ పుస్తక విక్రేతలు రెండు నగరాల్లో సుమారు 300 మందికి పైగా ఉన్నారు. వీరికి ఫోన్లు చేసి తమకు పలానా పుస్తకం కావాలని దాన్ని ఎన్ని రోజులో తెచ్చి పెడతారని ఫోన్లలోనే అడిగి బుకింగ్ చేసుకుంటున్నారు. కొందరైతే పాఠశాలలకు వెళ్లి ఏమైనా పాతపుస్తకాలు ఉంటే ఇవ్వాలని సర్కారీ ఉపాధ్యాయులను ఆశ్రయిస్తున్నారు. కొన్ని పోటీ పరీక్షల కేంద్రాలు అయితే ఏకంగా ఆపుస్తకాలను కూడా తామే ఇస్తామని ఫీజులు వాటితో కలిపి వసూలు చేస్తున్నాయి. సగటున ఒక్కో కేంద్రం కేవలం టెట్‌కు మాత్రమే శిక్షణ ఇవ్వటానికి రూ.3 వేల నుంచి 10 వేల దాకా డిమాండ్ చేస్తున్నాయి. మరికొన్ని టెట్, డీఎస్సీకి రెంటికీ కలిపి రూ.15 వేలు ఇవ్వాలని కోరుతున్నారు. విజయవాడలోని బందరురోడ్డు, బెంజిసర్కిల్, కేదారేశ్వరపేట, చిట్టినగర్ ప్రాంతాలతో పాటు అవనిగడ్డ, మచిలీపట్నం ప్రాంతాల్లో శిక్షణ లభిస్తుండగా గుంటూరులో బ్రాడీపేట, నరసరావుపేట, తెనాలి కేంద్రాలుగా ఈ శిక్షణ కేంద్రాలు ఉన్నాయి.





ప్రాంగణ ఎంపికలకు హాజరైన విద్యార్థులు



ర్యాంకులూ... చూస్తారు

- ➻ ప్రాంగణ ఎంపికల్లో ఎంసెట్‌కు ప్రాధాన్యం
- ➻ విభిన్న ఆలోచనలకు బహుళజాతి సంస్థల శ్రీకారం

పొన్నూరు, న్యూస్‌టుడే

కాలం మారుతోంది.. నైపుణ్యాల్లో ప్రావీణ్యానికి బహుళ జాతి కంపెనీలు ప్రాధాన్యమిస్తున్నాయి. దీంతోపాటే అభ్యర్థుల ఎంసెట్ ర్యాంకులపై కూడా దృష్టిసారిస్తూ కొన్ని విభిన్న ఆలోచనలకు శ్రీకారం చుట్టాయి. సాధారణంగా ఇంజినీరింగ్ విద్యలో ప్రవేశించేందుకు విద్యార్థులు ఎంసెట్ పరీక్షకు హాజరవుతున్నారు. ఆ పరీక్ష ఇంజినీరింగ్ విద్యకే కాకుండా ప్రస్తుతం ఆ ర్యాంకును బట్టి కొన్ని కంపెనీలు ప్రాంగణ ఎంపికలకు ఆహ్వానిస్తున్నాయి. భవిష్యత్తులో ఎంసెట్ ర్యాంకు కూడా ప్రాంగణ ఎంపికల్లో కీలక పాత్ర పోషిస్తుందని..దానికనుగుణంగా విద్యార్థులు ముందస్తుగా మేల్కోవాలని నిపుణులు సూచిస్తున్నారు. పోటీతత్వం పెరిగిపోవడంతో భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఆది నుంచే అన్ని అంశాల్లో రాణించలేని పక్షంలో సువర్ణ అవకాశం కోల్పోయే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

❖ గుంటూరు కృష్ణా జిల్లాలో జేఎన్‌టీయూ పరిధిలో 103 ఇంజినీరింగ్ కళాశాలలు ఉన్నాయి. ఆయా కళాశాలల్లో సుమారు 4 లక్షల మందికి పైగా విద్యార్థులు ఉన్నట్లు కళాశాల వర్గాలు పేర్కొంటున్నాయి.

ఇంటర్ విద్యార్థులూ పారాహుషార్




❖ బహుళజాతి సంస్థల్లో ప్రాంగణ ఎంపికల ప్రక్రియ గతంలో కంటే ప్రస్తుతం కొంత మందకొడిగా కొనసాగుతోంది. ఈ తరుణంలో ఎంసెట్లో 25 వేల లోపు ర్యాంకులు సాధించిన విద్యార్థులను కొన్ని సంస్థలు ప్రాంగణ ఎంపికలకు ఇటీవల ఆహ్వానించాయి. అందుకు ఉదాహరణ కంట్రోల్ ఎస్, బీటీ కనెక్ట్ తదితర కంపెనీలతో పాటు జేఎన్‌టీయూ(కాకినాడ) పరిధిలోని ఇంజినీరింగ్ కళాశాలల్లో నల్‌సాఫ్ట్ సంస్థలు సైతం ఇలాంటి ప్రాంగణ ఎంపికలు నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు కళాశాల నిపుణులు వెల్లడించారు.

❖ ఇంజినీరింగ్ విద్యలో నైపుణ్యం పెంపొందించుకోవడంతో పాటు ఇంటర్, ఎంసెట్‌లో సాధించిన ర్యాంకులను పరిగణనలోకి తీసుకుంటున్నారని చెబుతున్నారు. 6 సంవత్సరాలపాటు విద్యార్థి నడవడికను పరిగణనలోకి తీసుకోవడం, బహుళజాతి సంస్థల ముఖ్య ఉద్దేశమని పేర్కొంటున్నారు.

> ‘విద్యార్థులు ఎంసెట్ పరీక్షను తేలిగ్గా తీసుకోవద్దని.. మంచి ర్యాంకు సాధిస్తే భవిష్యత్తులో మెరుగైన అవకాశాలు సాధించడానికి దోహదపడుతుందని నిపుణులు సూచిస్తున్నారు. ఇంటర్లో 90 శాతం మార్కులు సాధించిన చాలా మంది విద్యార్థులు ఎంసెట్లో మాత్రం లక్షల్లో ర్యాంకులు పొందిన వారున్నారు. ఇంజినీరింగ్ కళాశాలను ఎంపిక చేసుకునే ప్రక్రియపై దృష్టి సారిస్తున్నారే తప్ప ఎంసెట్లో అతి తక్కువ ర్యాంకు సాధించే దిశగా అడుగులు వేయాలని నిపుణులు పేర్కొంటున్నారు.’

సంస్థలకు అనుగుణంగా నడుచుకోవాలి



బహుళజాతి సంస్థలు ఆశిస్తున్న విధంగా విద్యార్థులు సిద్ధమై ఉండాలి. ప్రస్తుతం కొన్ని కంపెనీలు ఎంసెట్ ర్యాంకును ఆధారం చేసుకొని కూడా ప్రాంగణ ఎంపికలకు పిలుస్తున్నాయి. పదో తరగతి, ఇంటర్, ఇలా ఏ విద్య అయినా సరే తేలికగా తీసుకోవద్దు. ప్రతి తరగతిలోనూ మంచి ఫలితాలు సాధిస్తేనే భవిష్యత్తులో ఉపాధి అవకాశాలు సొంతమవుతాయి.

– జి. లలిత, ఉపాధి కల్పనాధికారి, విజ్ఞాన్ లారా ఇంజినీరింగ్ కళాశాల

ఇటీవలే ప్రాంగణ ఎంపికలకు హాజరయ్యాను





తొలిసారిగా ఎంసెట్ ర్యాంకు ఆధారంగా కంట్రోల్ ఎస్ కంపెనీ ప్రాంగణ ఎంపికలకు ఆహ్వానించింది. 25వేల లోపు ర్యాంకులు వచ్చిన విద్యార్థులకు అవకాశం ఇచ్చారు. ఇలా ఆహ్వానించడం కూడా మంచి పరిణామమే. విద్యలో పురోగతి సాధించిన విద్యార్థులకు వెసులుబాటు కలుగుతుంది. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఇంటర్ విద్యార్థులు ఎంసెట్ పరీక్షలను సైతం తేలికగా తీసుకోవద్దు.

– కె.సాయిమౌనిక, ఈసీఈ విద్యార్థిని











అందమైన పిల్లులు.. అదరగొట్టే హొయలు

ఎంజీరోడ్డులోని పీవీపీమాల్‌లో శనివారం నిర్వహించిన పిల్లుల ఫ్యాషన్ షో అందరినీ ఆకట్టుకుంది. వివిధ రకాల జాతులకు చెందిన పిల్లులకు యజమానులు అందమైన దుస్తులు వేసి, ఆభరణాలతో అలంకరించి తీసుకొచ్చారు. ఆరు నెలల నుంచి ఆరు సంవత్సరాల లోపు వయస్సు ఉన్న పిల్లులు పాల్గొన్నాయి. ప్రదర్శనలో పాల్గొనడానికి వచ్చిన వారు వాటితో సెల్ఫీలు దిగి సందడి చేశారు.

– లబ్బీపేట (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే



ఫ్యాషన్ షోలో పాల్గొనేందుకు పిల్లులను తీసుకొచ్చిన పెంపకందార్లు

EENADU CLASSIFIEDS

THE EENADU WAY CLASSIFIEDS

అమరావతి

ఆదివారం 7 జనవరి 2018

INDEX



ప్రముఖ కంపెనీకి చెందిన శ్రీగంధం, మలబారువేప, తైవాన్‌జామ లభించును. మా ప్రత్యేకత 2 సం॥ సర్వీసు & రీప్లేస్‌మెంట్ ✆ 81850 37777, 97055 99599.

శ్రీనివాసా ఫ్లోర్‌మిల్: మినుములు, కందులు, శనగలు పొట్టు తీసి ఆడబడును. NTR సర్కిల్, పటమట, VJA. ✆ 93939 31929, 73064 41554.



2015 మోడల్, 12 సీట్లు గల మంచి రన్నింగ్ కండీషన్‌లో ఉన్న ఐచర్ ఏసి బస్సు అమ్మకమునకు కలదు. సంప్ర: 93462 27282, 95733 38995.



VEHICLES FOR SALE

Capital Cars- Used Cars: Fortuner-14, Innova-13,14, S.Cross-15, Verna-13, 14, Etios-12,15, Rapid-14, Vento-11, 12, Brio-12, Micra-15, Eeco-13, Santro-8, 14, Wagonr-8, Lawra-8, Fabia-11, Alto-9,10, Honda City -7,13, Cruze-10, Fluence-11, Centiny Hospital Back Side, Layola Gardens, VJA ✆ 98663 34595, 93499 95999.

Sale-A Brand New-2016 Model Eicher Body Type Bag Cement Vehicles-Reg. In Andhra Pradesh. Ct: 9912395688

TATA Indigo ECS 2011 & 2012 Model for Sale. ✆ 95531 16789, 93989 89197.

TATA MARCOPOLO 42 Seaters School Buses 2010- 6,25,000/-. 2012- 8,75,000/-. 2013- 9,75,000/-. 2014- 11,00,000/-, 2015- Eicher Skyline 12,50,000/-. 75% Finance. ✆ 95333 31111.

Swift VDI 2013 Dec Regd. Blazing Red Fully Loaded Show Room Maintained No Brokers Plz. Ph: 70320 50999, 98481 04861.

2012 Verna, White 65000 KM ★ 2010 Fortuner Silver are for Sale. Contact: ✆ 99632 05555.

1) **Tata** Indica CR4eV2 Good Condition, 2014 Model, White Colour, 2) Eicher Jumbo 20.16, Good & Excellent Condition are for Sale. Interest Person Can Send their Offer to prabirbanik@sugunafoods.co.in Ph: 7680901127, 040-30923000



ప్రకాశం జిల్లాలోని ఒక ప్రముఖ స్కూలు నందు 2014 మోడల్ రన్నింగ్ కండీషన్ గల 36 సీట్ల టాటా మార్కోపోలో స్కూలు బస్సు అమ్మబడును. Cont: 9642164119, 9666042243.



చంటి కార్స్ - మా వద్ద అన్నిరకముల కార్లు అమ్మబడును & కొనబడును. బ్యాంక్/ప్రైవేట్ ఫైనాన్స్ సౌకర్యం కలదు. మెట్రో దగ్గర, మొగల్‌రాజపురం, విజయవాడ. ✆ 98664 47090, 98665 57090.

2013 Renault Scala, 2015 Renault Fluence మంచి రన్నింగ్ కండీషన్‌తో అమ్మకమునకు కలవు సంప్ర: ✆ 94924 46969.


VEHICLES WANTED

TEN TYRES Rockbody 2014-17 Tippers-6 Leaseకి కావలెను. 6 Units 2016-17 Model 5 Tippers Earth workకి కావలెను. 200 మెషిన్ కావలెను. ✆ 96427 71999.

లాంగ్ చాచిస్ (32 అడుగుల బాడీ) గల 10 టైర్ల లారీలు కావలెను. ✆ 99669 37369, 93921 21613.

DRIVING SCHOOLS


అమ్ములు స్కూటీ డ్రైవింగ్ స్కూల్. 2 +4 వీలర్ నేర్పించబడును. Swift Dezire A/C కార్లలో మీ ఇంటివద్దనే డ్రైవింగ్ నేర్పించబడును. ✆ 93939 37780, 98853 65786.





ఇబ్రహీంపట్నం హోటల్ పలగానిలో గ్రౌండ్‌ఫ్లోర్‌లో ఫాస్ట్‌ఫుడ్ సెంటర్, 1st ఫ్లోర్‌లో ఫ్యామిలీ రెస్టారెంట్ విత్ ఫర్నీచర్‌తో లీజుకు ఇవ్వబడును. 8000 S.Ft ✆ 98481 14848.

WANTED DEALERS / AGENTS





Garuda Mart India is Looking District wise Districtbutors for LED TVS and e-Cycles Cont: 9108046836 www.garudamartindia.com

Wanted Dealers for Automobile Equipment (for Mileage) Neoplatron India Pvt. Ltd. Contact Ph: 7337441146.

Wanted Distributors For New Andhra Coffee Industrial Leading in Hyderabad Since-25 Years ✆ 9394957575/ 9394930008

Wanted Distributors. ప్రముఖ కూల్‌డ్రింక్స్ పంపిణీ చేయుటకు పట్టణముల వారీగా/ ఏరియాల వారీగా డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. ✆ 8125787353, 9849777717.

BUSINESS OFFER

షేర్ మార్కెట్: నాలెడ్జ్: షేర్స్, ఫ్యూచర్స్, ఆప్షన్స్, కరెన్సీ, కమొడిటీస్ 10 రోజులలో ట్రైనింగ్ ఇవ్వబడును. Fundamental & Technical Analysis Material ఇవ్వబడును. ఫీజు: 1500/- Opportunity for New Franchisees. సంప్ర॥ శ్రీమన్నారాయణ కన్సల్టెన్సీ. ✆ 9440190971.

గొప్ప బిజినెస్ ఆఫర్: చాయ్ బాబు చాయ్ కంపెనీకి డిస్ట్రిబ్యూటర్స్ & టీస్టాల్స్ కొరకు సంప్ర॥ ✆ 93935 25252, 99855 55532, 70137 14142, 90141 42345.

Work With Global Garner App In Your Home Town & Earn Monthly Income. Contact: 9100050814

Wanted Finance for well Established Organization in Hyderabad for Monthly Interest Basis ✆ 9581435689/ 9441395689.

Free Distribution & Dealership Opportunity to Setup Showroom for High Speed Electric 2 & 3Wheeler Vehicles with Caiman Auto Ltd. Avail. 50% Credit on Stock Limited Offer, ✆ 7799992221, 9515171816

Are You a B.Com/ M.Com/ MBA Graduate, Want to Earn 50,000+ PM by starting an Accounts Institute in your Area. ✆ 7095888895.

Are You Looking for Investors to Develop your Business we will do Agents also Contact Call: 8838928406

Bosch కంపెనీ కొరకు కృష్ణాజిల్లా ఏరియాల వారీగా ఫ్రాంచైజీస్ కొరకు సంప్రదించగలరు. ✆ 94405 36040, 92914 48899.

శ్రీ అన్నయ్ క్యాండిల్స్ ట్రైనింగ్ ఉచితం కొవ్వొత్తులు చేస్తూ రోజూ మంచి ఆదాయం. అచ్చు, మైనము మేమే ఇస్తాము. No Charges. 09791195576, 097908 52975.

మంచి ఆదాయం సంపాదించండి. కాగితం ప్లేట్లు/ కప్పులు తయారీ ద్వారా తిరిగి కొనుగోలు. ముడి పదార్థం ఉచితం. కొత్త సంవత్సరం డిస్కౌంట్ అందుబాటులో ఉంది. వాసు ఎంటర్‌ప్రైజెస్. ✆ 8587844784, 9899108864.

2 లక్షల పెట్టుబడితో మీ ఆఫీసు/ఇంటివద్దే కోల్డ్ ప్రెస్డ్ టెక్నాలజీ(మెషినరీ) ద్వారా అన్నిరకాల వంటనూనెలు తయారుచేసి మాకు రెగ్యులర్‌గా సప్లైచేయడానికి స్త్రీ/పురుష జాబ్‌వర్క్ కాంట్రాక్టర్లు/బిజినెస్ అసోసియేట్స్ కావలెను. ఫిక్స్‌డ్ జీతం+ మేకింగ్ ఛార్జెస్ ఇవ్వబడును. సంప్ర: 7993981306/ 9885494846/ 9493967959/ 9493966328.

రూ. 6000/- లతో టూర్ బుక్ చేసుకొని పార్ట్/ఫుల్ టైంగా 2 బుకింగ్స్ చేయడం ద్వారా ఆదాయాన్ని బహుమతులను సాలరీని మరియు ఉచిత విమాన టికెట్లను పొందండి. 7731022365/9290121453.

సోయా మిల్క్, పన్నీర్ తయారీ ట్రైనింగ్ ఇవ్వబడును మరియు మిషనరీస్ సప్లై చేయబడును. సంప్ర: 73968 71871, 93947 71871. Web: www.hindustansoya.org

కార్తికేయ ఏజెన్సీస్, ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే హ్యాండ్ మౌల్డింగ్ & హైడ్రాలిక్ మిషన్లు కలవు. ముడిసరుకు మేమే ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. RJY., ✆ 94918 55236, 94914 57236.

సొంతంగా ఫైర్ & సేఫ్టీ ఇనిస్టిట్యూట్ పెట్టాలనుకునేవారికి మంచి అవకాశం తక్కువ ధరకే ఫ్రాంచైజీ లైసెన్స్, సపోర్ట్ ఇవ్వబడును. ✆ 9666696796 / 9666696085.

కాంట్రాక్టర్లకు శదవకావశం తార్ అమ్మబడును. BULK మరియు Drums శ్రీసిద్దివిఘ్నేశ్వర రూరల్‌గోడౌన్స్ వేజెండ్ల తెనాలి గుంటూరు రోడ్. ✆ 98484 98629, 99516 03997.

ఫ్రాంచైజీ అవకాశం. బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, లోకల్‌జాబ్స్ వంటి సర్వీసులు అందించే కన్సల్టెన్సీ సంస్థకి జిల్లా వ్యాప్తంగా ఫ్రాంచైజీ/ఏజెంట్స్ కావలెను. పెట్టుబడి మీ పరిచయాలే. నవీన్. ✆ 98855 39115.

7 సం॥ల నుండి మంచి రన్నింగ్ కండీషన్‌లో మంచి సెంటర్‌లో గల చెరుకురసం (Kool Kane) షాపులు అమ్మబడును. (అబ్రాడ్ వెళ్ళుచున్నందున) ✆ 92467 80922.

మా కంపెనీనందు నిరుద్యోగులకు, వ్యాపారస్థులకు, రిటైర్డ్ ఎంప్లాయీస్‌కు పార్ట్/ ఫుల్ టైమ్ అవకాశం కలదు. Qul: ఇంటర్/ డిగ్రీ. ✆ 94901 95323.

FOR SALE

జి.కొండూరులో మంచి రన్నింగ్‌లో ఉన్న స్వామి థియేటర్ (సినిమా హాలు) 4840 చ.గ.లు. అమ్మకానికి కలదు. ✆ 98497 21897, 95537 77999.

విజయవాడలో మంచి రన్నింగ్‌లో ఉన్న బ్యూటీపార్లర్ మరియు టైలరింగ్ షాపు అమ్మబడును. ✆ 93935 03669, 99856 42806.

PACKERS & MOVERS

వెంకటాపురం(మోపిదేవి), న్యూస్‌టుడే: వెంకటాపురం పంచాయతీ జన్మభూమి కమిటీ నియమించేముందు తమను సంప్రదించలేదని, దీనికి నిరసనగా జన్మభూమిని బహిష్కరిస్తున్నామని తెదేపాకి చెందిన సర్పంచి తుమ్మా వెంకటలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు తుమ్మా నాగలక్ష్మి మండల ప్రత్యేకాధికారి సలీంకు పత్రాలు ఇచ్చి సమావేశాన్ని బహిష్కరించారు. తొలుత సర్పంచి తుమ్మా వెంకటలక్ష్మి అధ్యక్షత వహించాల్సిందిగా ఆమెను వేదికపైకి పిలిచారు. తర్వాత ఎంపీటీసీ సభ్యురాలు వచ్చి ఆశీనులై కొద్ది నిమిషాల్లోనే గ్రామ ప్రథమ పౌరురాలైన తనకు కమిటీ నియామకం గురించి సంప్రదించకుండా ఏకపక్షంగా నియమించినట్లు తెలపగా, ఆమెతో పాటు ఎంపీటీసీ సభ్యురాలు కూడా జత కలిసింది. మినుములు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటుచేయాలని రైతులు పలువురు కోరారు. ఎన్‌టీఆర్ కాలనీగా గుర్తించిన లేఅవుట్‌లో మొత్తం 107 ప్లాట్లు ఉండగా అందులో 82మందికి మాత్రమే కేటాయించి, మిగిలినవి లబ్ధిదారులను గుర్తించి గృహాలు మంజూరు చేయాలని పేదలు సలీంను కోరారు. తహసీల్దార్ విమలకుమారి, ఎంపీడీవో స్వర్ణభారతి, గృహనిర్మాణ సంస్థ డీఈ భానోజీరావు, మండల జన్మభూమి కమిటీ సభ్యులు నడకుదుటి జనార్దనరావు, రావినాగేశ్వరరావు, కోనేరు వెంకట సుబ్బారావు పాల్గొన్నారు.

మోదుమూడి(అవనిగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: మోదుమూడిలోని మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల ఆవరణలో సర్పంచి తోట వెంకట నాగలక్ష్మి అధ్యక్షతన శనివారం నిర్వహించిన గ్రామసభ రసాభాసగా సాగింది. జన్మభూమి కమిటీ సభ్యులు, ఎంపీటీసీ సభ్యుడు గాజుల మురళీకృష్ణ, మండల ప్రత్యేకాధికారి తాళ్లూరి మోహనరావు రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేస్తున్న పలు కార్యక్రమాలను ప్రస్తావిస్తుండగా రైతులు పెద్దఎత్తున అడ్డుతగిలారు.



రైతుకు రాయితీపై రొటోవేటర్ అందిస్తున్న వెంకటమణి



మాట్లాడుతున్న ఏఎంసీ చైర్మన్ చౌదరిబాబు



విద్యార్థుల ప్రదర్శనలు తిలకిస్తున్న ప్రత్యేకాధికారి, ప్రజాప్రతినిధులు

పంటకు గిట్టుబాటు ధర కల్పించలేని ప్రభుత్వం రైతులకు ఏదో చేస్తుందని మీరు చెప్పడం, మేము వినడం పరిపాటిగా మారిందని వాగ్వాదానికి దిగారు. మండల తెదేపా అధ్యక్షుడు బచ్చు వెంకటనాథ్‌ప్రసాద్ సర్దిచెప్పడానికి ప్రయత్నించినా శాంతించలేదు. రుణమాఫీపై విమర్శించారు. మహిళలు స్వయం సహాయ బృందాలకు పావలా వడ్డీ రావడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. కొద్దిసేపు రసాభాసగా సాగింది. అనంతరం తహసీల్దార్ ఆశయ్య గ్రామంలో కొత్తగా రేషన్ కార్డులు పంపిణీ చేశారు. చంద్రన్న సంక్రాంతి కానుకలను లబ్ధిదారలకు అందించారు. పాఠశాల ఆవరణలో అతివలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ముగ్గురు గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఆధునిక వ్యవసాయ పద్ధతులపైన, యాంత్రీకరణ పైన ప్రదర్శన నిర్వహించారు.

❖ ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించారు. ఎంపీడీవో సునీతాశర్మ, మండల ప్రత్యేకాధికారి మోహనరావు, ఈవో పాలేశ్వరరావు, సీడీపీవో గుణపద్మావతి, ఎమ్మీవో శివశంకరావు, ఏవో శుభహారికతోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

అవనిగడ్డ, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రధానోపాధ్యాయిని పద్మారాణి ఆధ్వర్యంలో ఫిజికల్ డైరెక్టర్ గోపాల్, పీఈటీ భానుప్రకాశ్ కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, సాఫ్టబాల్ పోటీలు నిర్వహించారు. విజేతలకు అవనిగడ్డలో ఈనెల 11న గ్రామసభలో బహుమతి ప్రదానం చేస్తారని చెప్పారు.

పెదప్రోలు(మోపిదేవి), న్యూస్‌టుడే: పెదప్రోలులో ఆదివారం నిర్వహించే గ్రామసభలో కలెక్టర్ లక్ష్మీకాంతం పాల్గొంటారనే సమాచారంతో పక్కా ఏర్పాట్లు చేస్తున్నారు. పంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించే ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తోపాటు ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్ పాల్గొంటారని అధికారులు తెలిపారు.

మెరకనపల్లి(మోపిదేవి) : మెరకనపల్లి పంచాయతీ పరిధిలోని ప్రజల ప్రధాన సమస్య అయిన రహదారి అభివృద్ధికి ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్ తీసుకున్న చొరవ కారణంగా నిధులు మంజూర య్యాయని సర్పంచి శోభిల సీత, తెదేపా గ్రామ అధ్యక్షుడు యర్రంశెట్టి సుబ్బారావు పేర్కొన్నారు. రైతులకు రాయితీపై వ్యవసాయ యంత్రపరికరాలు, చంద్రన్న సంకాంత్రి కానుకలు, కొత్తగా మంజూరైన పింఛన్లు, రేషన్‌కార్డులు, పట్టాదార్ పాస్‌పుస్తకాలు, డ్వాక్రా రుణాలు, విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించారు.

వి.రుద్రవరం(ఘంటసాల), న్యూస్‌టుడే: వి.రుద్రవరం-చిలకలపూడి గ్రామాల్లో మొవ్వ ఏఎంసీఛైర్మన్ తుమ్మల చౌదరిబాబు పాల్గొన్నారు. వి.రుద్రవరంలో దాతలు, గ్రామస్థుల సహకారంతో రూ. 15లక్షల నిధులతో కొత్త పంచాయతీ భవనాన్ని నిర్మిస్తుండటం అభినందనీయమన్నారు. చంద్రన్న సంక్రాంతి కానుకలను, విద్యార్థులకు చంద్రన్న ఉపకారవేతన ధ్రువపత్రాలను అందచేశారు. జడ్పీటీసీ సభ్యురాలు వరలక్ష్మి, సర్పంచి తూము రామారావు, ఎంపీడీవో రామ్‌కుమార్, నోడల్‌అధికారుల బృందం పాల్గొన్నారు.

❖ అంతర్గత రహదారుల అభివృద్ధితోపాటు చిలకలపూడిలో ప్రాథమికపాఠశాలను పునఃప్రారంభించాలని గ్రామస్థులు కోరారు. మండల ప్రత్యేకాధికారి నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్యను పెంచితే వచ్చే విద్యాసంవత్సరం నుంచి పాఠశాల పునః ప్రారంభానికి కృషి చేస్తామన్నారు. ఎంపీపీ అందే సూర్యభవాని, సర్పంచులు కొణతం రామయ్య, సాయివెంకటరమణ, రాంబాబు పాల్గొన్నారు.

మంగళాపురం(చల్లపల్లి), న్యూస్‌టుడే: మంగళాపురంలో నియోజకవర్గ ప్రత్యేకాధకారి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ గ్రామ, మండలస్థాయిలో గుర్తించిన సమస్యలను జిల్లాఅధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. చల్లపల్లి డీసీఛైర్మన్, ఎంపీటీసీ నిడమానూరి దిలీప్ కుమార్ మాట్లాడుతూ అంతర్గత రహదారుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. మండల ప్రత్యేక అధికారి పి.సురేష్, ఎంపీపీ యార్లగడ్డ సోమశేఖరప్రసాద్, సర్పంచి నీలా గౌతమి, తహసీల్దార్ బి.భిక్షారావు, ఎంపీడీవో పి.వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు చేశారు.

10లోపు మంచినీటి చెరువులు నింపుకోవాలి

నాగాయలంక, న్యూస్‌టుడే: ఈనెల 10 నుంచి పంట కాల్వలకు నీటి సరఫరా నిలిపివేయనున్నందున దివి ప్రాంతంలోని నాగాయలంక, కోడూరు, అవనిగడ్డ మండలాల్లోని మంచినీటి చెరువులను నీటితో నింపుకోవాలని నీటిపారుదల శాఖ ఏఈ పి.వెంకటేశ్వరరావు పంచాయతీలకు సూచించారు. ఈనెల 10తో నీటి విడుదల నిలిపివేసిన తరువాత గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా, పశువులకు నీటి సమస్య ఉర్పడకుండా పంచాయతీలు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం కాల్వలు కట్టివేస్తే మళ్లీ వేసవి వరకు పంట కాల్వల ద్వారా నీరు అందుబాటులో ఉండదనే విషయాన్ని గుర్తించి పంచాయతీలు తగు ఏర్పాట్లు చేసుకొని వెంటనే కాలువలు నింపుకోవాలని సూచించారు.

21 నుంచి కార్తికేయుని వార్షిక కల్యాణ బ్రహ్మోత్సవాలు



ఆహ్వానపత్రికలను ఆవిష్కరిస్తున్న ఆలయ ఏసీ శారదాకుమారి

మోపిదేవి,న్యూస్‌టుడే: శ్రీవల్లీదేవసేనా సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్షిక కల్యాణ బ్రహ్మోత్సవాలు ఈనెల 21 నుంచి 25 వరకు నిర్వహించనున్నట్లు ఆలయ సహాయ కమిషనర్ ఎం.శారదాకుమారి శనివారం పేర్కొన్నారు. ఈమేరకు ముద్రిత ఆహ్వాన పత్రికలు, గోడపత్రికలను కార్యాలయంలో ఆవిష్కరించారు. ప్రారంభరోజైన 21న స్వామివారి పెండ్లికుమారుని ఉత్సవం, 22న రాత్రికి దేవాలయ కల్యాణమండపంలో స్వామివారి కల్యాణోత్సవం, 23న రాత్రికి రథోత్సవం, 24న వసంతోత్సవం, అవభృథస్నానోత్సవం, ముగింపు రోజైన 25న పవళింపు సేవ,ద్వాదశ ప్రదక్షిణలు నిర్వహిస్తామన్నారు.

డిజిటల్ తరగతులతో సాంకేతిక అభివృద్ధి

కొడాలి(ఘంటసాల), న్యూస్‌టుడే: డిజిటల్ తరగతులతో జడ్పీపాఠశాలలో విద్యార్థులకు మరింత సాంకేతిక అభివృద్ధి సాధించవచ్చని జడ్పీటీసీ సభ్యురాలు తుమ్మల వరలక్ష్మి తెలిపారు. శనివారం కొడాలి జడ్పీపాఠశాలలో డిజిటల్ తరగతులను ఆమె ప్రారంభించారు.

ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్ల సేవలు ప్రశంసనీయం

చల్లపల్లి, న్యూస్‌టుడే: ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్ల సేవలు ప్రశంసనీయమని స్వచ్ఛచల్లపల్లి రథసారథులు డాక్టర్ డీఆర్కేప్రసాద్, డాక్టర్ పద్మావతి పేర్కొన్నారు. చల్లపల్లి వివేకానంద డిగ్రీకళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ప్రత్యేక సేవాశిబిరంలో భాగంగా మేకావారిపాలెం, పాగోలు గ్రామాల్లో వలంటీర్లు సేవలందిస్తున్నారు. శనివారం పాగోలు రోడ్డులో పిచ్చిమొక్కలు తొలగించి రహదారులను శుభ్రపరిచారు. ప్రిన్సిపల్ ఎ.కోటేశ్వరరావు, ప్రాతూరి శాస్త్రి, రావెళ్ల శివరామకృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

శ్రమదానం...

అవనిగడ్డ : ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు శనివారం పంచాయతీ శివారు వసుమట్ల వద్ద రహదారి అంచుల్లోని పిచ్చిమొక్కలను తొలగించారు. బాలికలు పులిగడ్డ-మోపిదేవి మధ్య వసుమట్ల కృష్ణానది వంతెనపై పేరుకుపోయిన ఇసుక, మట్టిని తొలగించారు. అటుగా వస్తున్న ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ వలంటీర్ల సేవలను అభినందించారు. ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యేశ్వరరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

మీసేవా నిర్వాహకులకు వీసీ

కోడూరు, న్యూస్‌టుడే: గ్రామాల్లో కొనసాగుతున్న జన్మభూమి గ్రామసభల్లో దాఖలవుతున్న అర్జీలను మీసేవా కేంద్రాల ద్వారా ఆన్‌లైన్ చేయాలనే అధికారుల ఆదేశాలతో కోడూరులోని తహసీల్దార్ కార్యాలయంలో శనివారం రాష్ట్ర సచివాలయం నుంచి కలెక్టర్ వీసీ నిర్వహించారు. ఏరోజు అర్జీలను ఆరోజే ఆన్‌లైన్ చేయాలని తహసీల్దార్లలకు సూచించారు. కొత్తగా కార్డుల కోసం దరఖాస్తు చేసుకునేవారు, మీసేవా కేంద్రాల్లో తమ అర్జీలను చేసుకోవచ్చని, వాటిపై మీసేవా నిర్వాహకులకు అవగాహన కల్పించారు. ఉప తహసీల్దార్ శ్రీధర్ పాల్గొన్నారు.

గుడివాడ

నేడు గుడ్లవల్లేరులో 5కె రన్ పోటీలు

గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే: గుడ్లవల్లేరులో ఆదివారం ఉదయం 5కె రన్ పోటీలను నిర్వహించనున్నట్లు కార్యదర్శి జీటీవీ రమణ తెలిపారు. స్థానిక జీఈసీలో విద్యార్థులు, మండల అధికార సిబ్బంది మొత్తం కలిసి ఈ 5కె రన్ పోటీలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ఉచిత మధుమేహ వైద్య శిబిరం నేడు

గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే: స్థానిక లయన్స్ సేవాభవన్‌లో ఆదివారం ఉచిత మధుమేహ వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు లయన్స్ ప్రతినిధి మూల్పూరి సుధాకర్ వెల్లడించారు. రోగులకు ఉచిత పరీక్షలు, మందులు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక జన్మభూమి



మాట్లాడుతున్న మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

గుడివాడ, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. గుడివాడ పట్టణం పదో వార్డులో జరిగిన జన్మభూమి గ్రామసభలో ఆయన మాట్లాడారు. రాష్ట్రం రెవెన్యూ లోటులో ఉన్నా పేదల సంక్షేమం కోసం సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ప్రతి పేదవాడు పండగ చేసుకోవాలనే తలంపుతో చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి రావి వెంకటేశ్వరరావు నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కష్టపడుతున్నారని తెలిపారు. అభివృద్ధికి నిధులు కావాలని పట్టుపట్టి సాధించుకుంటున్నారని పేర్కొన్నారు. అటువంటి రావిని ఆదరిస్తే నియోజకవర్గం మరింత అభివృద్ధి సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు, తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి రావి వెంకటేశ్వరరావు, తూర్పుకృష్ణా డెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ గుత్తా శివరామకృష్ణ (చంటి) మున్సిపల్ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, ఆర్డీవో ఎం. చక్రపాణి, అర్బన్ బ్యాంక్ ఛైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య (బాబ్జీ),డీఎస్పీ పి.మహేశ్, కౌన్సిలరు అజీమున్నీసా, నాయకులు షేక్ సర్కార్, వివిధశాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

రెండు గ్రామాల్లో జన్మభూమి మా ఊరు గ్రామసభలు

శేరిగొల్వేపల్లి (గుడివాడరూరల్), న్యూస్‌టుడే: గుడివాడ మండలంలోని శేరిగొల్వేపల్లి, గుంటాకోడూరు గ్రామాల్లో శనివారం ఐదో విడత జన్మభూమి మా ఊరు గ్రామ సభలు జరిగాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న తూర్పు కృష్ణా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ గుత్తా శివరామకృష్ణ (చంటి) మాట్లాడుతూ గ్రామీణులు జన్మభూమి గ్రామ సభలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ పాలన మరింత సులభతరం చేసేందుకు ఈ కార్యక్రమాలు చక్కటి వేదికన్నారు. నోడల్ అధికారి ఉషాకుమారి, మండల ప్రత్యేకాధికారి కృపావరం, సర్పంచి ఏసుబాబు, తెదేపా మండలాధ్యక్షుడు వాసే మురళీ, ఎంపీడీవో కె.జ్యోతి, తహసీల్దార్ అబ్దుల్ రెహ్మాన్ మస్తాన్, గ్రామస్థులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు అండగా నిలుద్దాం...

మామిడికోళ్ల(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: రాష్ట్రానికి నేడు సమర్థ నాయకత్వం కావాలని, అందుకే సీఎం చంద్రబాబుకు ప్రజలంతా మద్దతుగా నిలవాలని జడ్పీ ఉపాధ్యక్షురాలు శాయన పుష్పావతి పేర్కొన్నారు. శనివారం మండలంలోని మామిడికోళ్లలో నిర్వహించిన జన్మభూమి-మా ఊరు గ్రామ సభలో ఆమె మాట్లాడారు. సమస్యలను లిఖిత పూర్వకంగా అందిస్తే అన్నీ పరిష్కారమవుతాయన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. సర్పంచి కాటూరి సాగర్‌బాబు, తోట రాధిక, మల్లి తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు ఆటల పోటీలు

గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే: స్థానిక పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై శనివారం చిన్నారులకు పలు పోటీలు నిర్వహించారు. జన్మభూమి



చిన్నారుల అభినయాలు

సందర్భంగా ప్రతి పంచాయతీ వద్ద రోజుకో అంశంపై కార్యక్రమాలు నిర్వహించాలనే ఆదేశాల నేపథ్యంలో నోడల్ అధికారిణి చాపరాల కృష్ణలక్ష్మీ, కార్యదర్శి రమణల పర్యవేక్షణలో అంగన్‌వాడీ చిన్నారులకు ఫ్యాన్సీడ్రస్ పోటీలు, వారితో పాటలు, నృత్యాలను అభినయించారు. హైస్కూల్ విద్యార్థులకు లెమన్‌స్పూన్ రన్నింగ్ తదితర పోటీలను జరిపారు.

నేడు జన్మభూమి సభలున్న గ్రామాల్లో పాఠశాలలు

అంగలూరు (గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: ఆదివారం సెలవు దినమైనా జన్మభూమి-మా ఊరు గ్రామసభలు నిర్వహించనున్న మండలంలోని వడ్లమన్నాడు, అంగలూరు గ్రామాల్లోని పాఠశాలలను నిర్వహించాలని ఎంఈవో భవిరి శంకర్‌నాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ గ్రామాల్లోని అన్ని పాఠశాలలను ఉపాధ్యాయులు తెరిచి మధ్యాహ్న భోజనం నిర్వహించాలని స్పష్టం చేశారు.



చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న

చంద్రన్న బీమా కొండంత ఆసరా

గుడివాడ: చంద్రన్న బీమా పేదోడికి కొండంత ఆసరా అని, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారు అసంఘటిత రంగ కార్మికులు విధిగా ఏడాదికి రూ.15 చెల్లించి ఈ సౌలభ్యం పొందాలని కోరారు. శనివారం 9, 10, 27, 28 వార్డుల్లో నిర్వహించిన జన్మభూమి వార్డు సభల్లో ఆయన ప్రసంగించారు. చంద్రన్న బీమా పథకం కింద సభ్యులుగా చేరితే వారి ఇంట్లో 9వ తరగతి నుంచి ఇంటర్ ఐటీఐ వరకు చదివే పిల్లలు ఇద్దరుంటే వారికి నెలకు రూ.1200 చొప్పున ఉపకార వేతనం లభిస్తుందని పేర్కొన్నారు. మున్సిపల్ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, తెదేపా ఇన్‌ఛార్జి రావి వెంకటేశ్వరరావు సహకారంతో పట్టణాన్ని శరవేగంగా అభివృద్ధి చేస్తున్నారని ప్రశంసించారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుక కింద నిత్యావసర సరకులతో కూడిన కిట్లు పంపిణీ చేశారు. గర్భిణులకు శ్రీమంతాలు నిర్వహించి ఆశీర్వదించారు. చిన్నారులకు బోగి పండ్లు పోశారు. మహిళలు వేసిన వివిధ రకాల ముగ్గులను పరిశీలించి అభినందించారు. కార్యక్రమంలో ఆర్డీవో ఎం.చక్రపాణి, తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ గుత్తా శివరామకృష్ణ (చంటి), తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు జీవీ రాఘవేంద్రరావు, ఫ్లోర్ లీడరు లింగంప్రసాద్, కౌన్సిలర్లు పొట్లూరి వెంకటకృష్ణారావు, కిలిమి వెంకటరెడ్డి, డీఈ పాత్రుడు, టీపీవో శేషగిరిరావు, అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి కృషి

చేదుర్తిపాడు (నందివాడ), న్యూస్‌టుడే: దళిత, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పని చేస్తున్నారని గుడివాడ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఆరెకపూడి రామశాస్త్రులు పేర్కొన్నారు. ఇన్‌ఛార్జి ఎంపీడీవో నాగిరెడ్డి అధ్యక్షతన చేదుర్తిపాడులోను, తహసీల్దార్ శ్రీనివాస నాయక్ అధ్యక్షతన ఒద్దులమెరకలో శనివారం జన్మభూమి-మా ఊరు గ్రామసభలను నిర్వహించారు. చేదుర్తిపాడులో పలువురు రైతులకు ఈ-పాస్ పుస్తకాలు, చంద్రన్న సంక్రాంతి కానుకలను అధికారులతో కలిసి రామశాస్త్రులు అందజేశారు. ఒద్దులమెరకలో కొందరు రైతులకు రుణమాఫీ పత్రాలతో పాటు, ఈ-పాస్ పుస్తకాలను రైతులకు ప్రత్యేకాధికారి శ్రీమన్నారాయణ, తహసీల్దార్ శ్రీనివాస నాయక్, ఇతర అధికారులతో కలిసి అందజేశారు. ఈ గ్రామసభల్లో ఆయా గ్రామాల సర్పంచులు బొల్లం దేవకరుణమ్మ, సత్యనారాయణ, ఎంఈవో బోస్, ఏఎస్‌వో ప్రసాద్, మాజీ సర్పంచులు కృష్ణారావు, డొక్కు రామారావు, అన్నిశాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



రుణమాఫీ పత్రాన్ని అందజేస్తున్న రామశాస్త్రులు, ప్రత్యేకాధికారి శ్రీమన్నారాయణ

చెంబు చచ్చింది... ఆత్మగౌరవం బతికింది



చెంబుకు కట్టిన పాడెని మోస్తున్న రావి, బాబ్జి తదితరులు

దోకిపర్రు (గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: చెంబు చచ్చింది.. ఆత్మగౌరవం బతికింది.. అంటూ మండలంలోని దోకిపర్రులో చెంబుకు శవయాత్ర నిర్వహించారు. పాడిపై చెంబును ఉంచి తెదేపా నియోజవర్గ ఇన్‌ఛార్జి రావి వెంకటేశ్వరరావు, అర్బన్ బ్యాంకు ఛైర్మన్ పిన్నమనేని బాబ్జి, ఎన్ఆర్‌జీఎస్ రాష్ట్ర కమిటీ డైరెక్టర్ వీరంకి గురుమూర్తి, ఎంఈవో భవిరి శంకర్‌నాథ్, కార్యదర్శి జీటీవీ రమణలు చెంబుకు శవయాత్ర నిర్వహించారు. అనంతరం చెంబును గొయ్యి తీసి పాతి పెట్టారు. ఈ సందర్భంగా రావి మాట్లాడుతూ ప్రతి మహిళా ఆత్మగౌరవాన్ని కోల్పోకుండా ఉండేందుకై ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మాణం చేయాలన్న లక్ష్య సాధనకు చేరువవుతున్నామని చెప్పారు. బహిరంగ మలమూత్ర విసర్జనను అరికట్టాలని కోరారు.

పుట్టగుంట (నందివాడ): చెంబులతో బహిర్భూమికి వెళ్లే అలవాట్లను చంపి(మాని), ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డి కట్టుకుని వాటిని వినియోగించడం ద్వారా ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకోవాలని పుట్టగుంట జడ్పీ ఉన్నత పాఠశాల సముదాయ ఛైర్మన్ నళినీకుమారి కోరారు. చెంబును చంపండి-ఆత్మ గౌరవాన్ని నిలబెట్టండని నినాదాలిస్తూ చెంబు శవయాత్రను విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు గ్రామ పుర వీధుల్లో శనివారం మధ్యాహ్నం నిర్వహించారు.

పాఠశాలల్లో క్రీడాపోటీలు

పుట్టగుంట(నందివాడ), న్యూస్‌టుడే: ఆత్మగౌరవ దీక్షల్లో భాగంగా శనివారం అన్నిపాఠశాలల్లో విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలను నిర్వహించారు. కొన్నిచోట్ల ఉపాధ్యాయులు కూడా పాలుపంచుకున్నారు. పుట్టగుంటలో బాలికలతో కలిసి ఉపాధ్యాయినులు తొక్కుడు బిళ్ల, తాడాట మ్యూజికల్ కుర్చీల ఆటల్లో పాలుపంచుకోగా, చినలింగాలలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఆశక్తి ఉన్న గ్రామస్థులను కూడా పిలిపించి కబడ్డీ, పరుగు పందెలాను హెచ్‌ఎం బుచ్చియ్యబాబు, ఉపాధ్యాయులు నిర్వహించారు. వెన్ననపూడి, తమిరిశ జడ్పీఉన్నత పాఠశాలతో పాటు, పోలుకొండ, రుద్రపాక, ఎల్ఎన్ పురంలోనూ క్రీడాపోటీలు జరిగాయి. ఈ పోటీల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో పాటు, ఎస్ఎంసీ సభ్యులు కూడా హాజరయ్యారు.



చెంబు శవయాత్రను మేళతాళాలతో నిర్వహిస్తున్న విద్యార్థులు



విద్యార్థులతో కలిసి ఆటలాడుతున్న పుట్టగుంట పాఠశాల ఉపాధ్యాయినులు

ధర వరలు

గుడివాడ: రైతుబజారులో కూరగాయలు ధరలు : టమోట 10, వంకాయ 14, బెండ 18, పచ్చిమిర్చి 18, బీర 26, క్యాబేజి 14, క్యారెటు 42, దొండ 20, కాకర 20, బంగాళదుంప 12, ఉల్లిపాయ 41, గోరుచిక్కుడు 20, చిక్కుడు 28, దోస 18, చేమదుంప 30, కంద 20, బీటురూటు 22, కీర దోస 12, బీన్స్ 32, క్యాప్సికం 42 ఏమైనా సమస్యలు ఉంటే రైతుబజారు ఎస్టేటు ఆఫీసర్ సెల్‌నెంబరు 99482 05654, 73311 82249కు కాల్ చేసి సంప్రదించవచ్చు.

సినిమాలు

గుడివాడ భాస్కర్ 70 ఎంఎం: ఒక్క క్షణం, **భాస్కర్ 35ఎంఎం:** ఎంసీఏ, **శ్రీ బ్రహ్మ:** 2 కంట్రీస్, **శ్రీరామ్:** సారథి, **శ్రీ లక్ష్మి:** జుమాంజి, **బాలాజీ :** ఖాకీ, **జి3 సింధూర :** ఎంసీఏ, **బొమ్మరిల్లు :** హలో , **బొమ్మరిల్లు మినీ :** అడ్వెంచర్

గుడివాడ

విశ్వభారతి హమ్మింగ్ బర్డ్స్‌లో సంక్రాంతి సంబరాలు

గుడివాడ: విశ్వభారతి హమ్మింగ్ బర్డ్స్ చిన్నారులు శనివారం ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. పిల్లలు వినాయక, గోదాదేవి, విష్ణు మహేశ్వరుల వేషధారణలతో కోలాటాలు ఆడారు. భోగి మంటలు, గంగిరెద్దుల సన్నాయి వాయిద్యాలతో ఉల్లాసంగా వేడుకలు నిర్వహించారు. విద్యా సంస్థల అధినేత పొట్లూరి శ్రీమన్నారాయణ, ప్రిన్సిపల్ జి.రాధలు చిన్నారులకు భోగిపండ్లు పోసి వారిని ఆశీర్వదించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.



వివిధ వేషధారణలతో ఉన్న చిన్నారులను ఆశీర్వదిస్తూ ప్రసంగిస్తున్న విశ్వభారతి విద్యా సంస్థల అధినేత పొట్లూరి శ్రీమన్నారాయణ

ఘనంగా శ్రీత్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలు

గుడివాడ: ఉపద్రష్ట ఫౌండేషన్, శ్రీత్యాగ బ్రహ్మ వైభవ ప్రకాశ సభ సంయుక్త ఆధ్వర్యంలో ఉపద్రష్ట సత్రంలో శనివారం శ్రీత్యాగరాజస్వామి 171వ ఆరాధన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సప్తగిరి సంగీత విద్వన్మణి మల్లాది సూరిబాబు, సంగీత విద్వాంసులు డీవీ మోహన్‌కృష్ణ, పాలపర్తి నాగేశ్వరరావు, శ్రీత్యాగరాజ స్వామి ఘణరాగ పంచరత్నకృతుల బృంద గానం ఆలపించగా సంగీత విద్యార్థులు అనుసరించారు. గురజ ద్రోణేంద్ర ఫణికుమార్ వేణువు, ఇల పావులూరి పినాకపాణిలు మృదంగ వాయిద్య సహకారం అందించారు. కళాకారులు సతీశ్‌బాబు, పోపూరి శ్యామ్‌సుందర్, వి.రఘునాథ్‌లు త్యాగరాజస్వామి రచనలను గానం చేశారు. అనంతరం మల్లాది సూరిబాబును డాక్టర్ వై.రమాప్రభ, డీవీ మోహన్‌కృష్ణను బ్రాహ్మణ కార్పొరేషన్ నియోజకవర్గ కన్వీనర్ దింట్యాల రాంబాబులు ఘనంగా సత్కరించారు. కౌన్సిలర్ పద్మావతి, ఉపద్రష్ట ఫౌండేషన్ ఛైర్మన్ రామస్వామి శాస్త్రి పాల్గొన్నారు.



డీవీ మోహన్‌కృష్ణను సత్కరిస్తున్న దింట్యాల రాంబాబు

'పంచాయతీ' భవనం పనులు ప్రారంభం

పెంజెంద్ర (గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: మండలంలోని పెంజెంద్రలో శనివారం నూతన పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. సర్పంచి బొప్పన పద్మజ పనులకు పూజాదికాలు చేశారు.

అలరించిన శ్రీకృష్ణ తులాభారం నాటకం

గుడివాడ, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో శ్రీరాజరాజేశ్వరి నాట్య మండలి ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి కొలుసు సుబ్బారావు ఫంక్షన్ హాలులో నిర్వహించిన శ్రీకృష్ణ తులాభారం పౌరాణిక నాటకం అభిమానులను అలరించింది. శ్రీకృష్ణ పాత్రధారి ఎంవీ ఆదినారాయణ యాదవ్, సత్యభామ పాత్రధారి బెల్లపు నాగలక్ష్మిలు తమ నటనతో సభికులను ఆశ్చర్య చకితులను చేశారు. తొలుత కళాకారుల సంక్షేమ సంఘం నాయకుడు భాగవతుల కోదండపాణి ఉమామహేశ్వరి దంపతులు జ్యోతి ప్రజ్వలన చేయగా సంఘం గౌరవాధ్యక్షుడు నెరుసు చింతయ్య కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ అధినేత యార్లగడ్డ వెంకటేశ్వరరావు, కళాభిమానులు నెరుసు శేషగిరిరావు, బెల్లం కొండ ఏడుకొండలు, ఏవీ రంగారావు, అడ్డాడ దుర్గా నాగేశ్వరరావు, చలమలశెట్టి గాంధీ తదితరులు పాల్గొన్నారు.



శ్రీకృష్ణుడు, సత్యభామ పాత్రల్లో ఆదినారాయణ, నాగలక్ష్మిలు

19, 20, 21 తేదీల్లో సీపీఎం తూర్పు కృష్ణా జిల్లా మహాసభలు

గుడివాడ, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలు చేసే నిమిత్తం 19, 20, 21 తేదీల్లో సీపీఎం తూర్పు కృష్ణా జిల్లా మహాసభ నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నట్లు సీపీఎం తూర్పుకృష్ణా ప్రధాన కార్యదర్శి ఆర్.రఘు తెలిపారు. శనివారం సుందరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ మహాసభల్లో కమిటీ నూతన కార్యవర్గ ఎన్నికలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యుడు వై.నరసంహారావు, ఏరియా కార్యదర్శి ఆర్‌సీపీరెడ్డి, వ్యకాస తూర్పు కృష్ణా కార్యదర్శి మురాల రాజేశ్, సీఐటీయూ డివిజన్ కార్యదర్శి కె.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లయన్స్ క్లబ్ శతజయంతి ఉత్సవాలు

గుడివాడ, న్యూస్‌టుడే: లయన్స్ పితామహుడు మెల్విన్ జోన్స్ జయంతిని పురస్కరించుని లయన్స్ క్లబ్ ఆఫ్ గుడివాడ ఆధ్వర్యంలో బేతవోలు శాంతి వృద్ధాశ్రమంలో లయన్స్ క్లబ్ శతజయంతి ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. లయన్స్ జిల్లా గవర్నర్ పిలుపు మేరకు పట్టణంలో ఎనిమిది రోజుల పాటు అన్నదానం నిర్వహించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా బేతవోలు శాంతి వృద్ధాశ్రమంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని లయన్స్ మల్టిపుల్ పూర్వ గవర్నర్ డాక్టర్ పొట్లూరి గంగాధరరావు ప్రారంభించారు. ప్రాంతీయ ఆరోగ్య కేంద్రం, హోమియో వైద్యశాల, ప్రణవాశ్రమం కరుణాపీఠం, మమత వృద్ధాశ్రమం తదితర ప్రాంతాల్లో మిగిలిన ఏడు రోజులు అన్నదానం నిర్వహించనున్నట్లు లయన్స్ అధ్యక్ష, కార్యదర్శులు జేవీ రమణమూర్తి, డి.శివన్నారాయణలు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ రీజనల్ నాయకులు ఏకేజీ చటర్జీ, ఏవీ రంగారావు, రమణారావు, బొర్రా కృష్ణమోహన్‌రావు, అబ్దుల్ రహీం, పి.సతీశ్, ఎ.అప్పారావు, యలమర్తి వెంకటకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

జీఈసీ విద్యార్థుల శ్రమదానం

కౌతవరం (గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: మండలంలోని కౌతవరంలో శనివారం గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు శ్రమదానం నిర్వహించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో హైస్కూల్ ఆవరణను, సొసైటీ ఆవరణలో పిచ్చిమొక్కలు తొలగించి శుభ్రం చేశారు. హైస్కూల్ రహదారిలో బ్లీచింగ్ చల్లారు.

కబడ్డీ, వాలీబాల్ పోటీలు ప్రారంభం

గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన గుడ్లవల్లేరులో శనివారం కబడ్డీ, వాలీబాల్ పోటీలను నిర్వహించారు. రెండు రోజుల పాటు గ్రామ స్థాయిలో జరిగే ఈ పోటీలను స్థానిక ఎస్ఈఆర్ఎం హైస్కూల్ ప్రాంగణంలో చేపట్టారు. ప్రారంభ కార్యక్రమంలో పాల్గొని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి రావి వెంకటేశ్వరరావు వాలీబాల్ ఆడారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన 5 వాలీబాల్ జట్లు, 6 కబడ్డీ జట్లు, హైస్కూల్ స్థాయిలో 3 కబడ్డీ జట్లు పాల్గొన్నాయి. ఆదివారం ఫైనల్స్ నిర్వహిస్తామని కార్యదర్శి జీటీవీ రమణ వెల్లడించారు. కార్యక్రమంలో తెదేపా నేతలు కొసరాజు బాపయ్యచౌదరి, జంగం మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కొలుసు వీర్రాజు మెమోరియల్ షటిల్ టోర్నీ...

గుడివాడ, న్యూస్‌టుడే: ఆర్టీసీ విశ్రాంత డీఎం కొలుసు వీర్రాజు స్మారక షటిల్ పోటీలు శుక్రవారం రాత్రి నాగవరప్పాడులోని కొలుసు వీర్రాజు ప్రాంగణంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని గుడివాడ ఆర్టీసీ డిపో మేనేజరు బాలాజీ దయాల్, రాష్ట్ర బీసీ నాయకుడు కొలుసు రాజాలు ప్రారంభించారు.

ఒద్దులమెరకలో రచ్చబండ దిమ్మె ఏర్పాటు

ఒద్దులమెరక (నందివాడ), న్యూస్‌టుడే: ప్రజలంతా ఒకచోట చేరి సమస్యలను చర్చించుకునేందుకు వీలుగా ఒద్దులమెరక గ్రామ కూడలిలో మాజీ సర్పంచి డొక్కు రామారావు కుటుంబం రచ్చబండ దిమ్మెను ఏర్పాటు చేశారు. తల్లి సీతామహాలక్ష్మి(కరుణ కుమారి) జ్ఞాపకార్థం తమ కుటుంబం రూ. 40వేలతో పెద్ద దిమ్మెను గ్రామకూడలిలో కట్టించినట్లు మాజీ సర్పంచి తెలిపారు.

జగ్గయ్యపేట



జగ్గయ్యపేట 13వ వార్డు సభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే తాతయ్య. చిత్రంలో మున్సిపల్ ఛైర్మన్ చిన్నా తదితరులు



జగ్గయ్యపేటలో గర్భిణులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే తాతయ్య

అందరికీ ఆనందం, ఆరోగ్యం, సంక్షేమం



జగ్గయ్యపేటలో చిన్నారులపై భోగిపళ్లు పోస్తున్న ఎమ్మెల్యే తాతయ్య

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: అన్ని వర్గాల ప్రజలకు ఆనందం, ఆరోగ్యం, సంక్షేమం సమానంగా అందేలా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య అన్నారు. జన్మభూమి కార్యక్రమాన్ని దీనికి వేదికగా చేసుకుని ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. పట్టణంలోని 13 వార్డులో కౌన్సిలర్ జాన్‌బాషా అధ్యక్షతన శనివారం జన్మభూమి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పనులను వివరించారు. మున్సిపల్ ఛైర్మన్ ఇంటూరి చిన్నా మాట్లాడుతూ 5వ విడత జన్మభూమిని నిర్వహిస్తున్న ప్రభుత్వం గతంలో వచ్చిన అర్జీలన్నిటికీ న్యాయం చేయాలన్నారు. అర్జీదారులకు ఫలితం అందకపోతే వెంటనే కారణాలు చెప్పే జవాబుదారీతనాన్ని కూడా ప్రభుత్వం అమలు చేయాలని సూచించారు. కమిషనర్ పి.రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో నాయకులు, అధికారులు కలిసి రేషన్‌కార్డులు, చంద్రన్న బీమా బాండ్లు, చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. బాలలకు భోగిపళ్లు పోసి అన్నప్రాసన నిర్వహించారు.

ఉద్వేగంగా మొదలై...హాస్యోక్తులతో పూర్తై..

8, 9 వార్డుల్లో రక్షిత నీటి సరఫరా కోసం ఏర్పాటు చేసిన అనధికార కుళాయిల తొలగింపు విషయమై 14వ వార్డు సభ వద్ద ఛైర్మన్ ఇంటూరి చిన్నా, తెదేపా నాయకుల మధ్య ఉద్వేగంగా మొదలైన చర్చ అనంతరం హాస్యోక్తులతో ముగిసింది. తెదేపా నాయకులు శుక్రవారం ప్రారంభించిన కుళాయిలను శనివారం ఉదయం తొలగించడంపై తెదేపా నాయకులు మేకా వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ సైదులు ఆక్షేపించారు. వాటని అనధికారికంగా ఏర్పాటు చేశారని, త్వరలోనే అధికారికంగా వేయిస్తామని చిన్నా తెలిపారు. దీనిపై వాదోపవాదాలు జరిగినా చివరకు ప్రజాప్రయోజనం కోసం సమన్వయంతో ముందుకు వెళ్లాలని ఛలోక్తులతో ఇరుపక్షాల నాయకులు ముగించారు. ముసిని రాజ్యలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన సభలో అధికారులు, నాయకులు స్థానిక సమస్యలపై చర్చించారు. 15 వార్డులో కౌన్సిలర్ కర్నాటి భూలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన సభలో సంక్షేమ పథకాలు పంపిణీ, అర్జీల స్వీకరణ, ప్రతిజ్ఞా కార్యక్రమాలు నిర్వహించారు. 4, 5 వార్డుల హ్యాబిటేషన్ అధికారులు ఆంజనేయులు ప్రసాద్, అంగన్‌వాడీ వర్కర్లు మహాలక్ష్మి గుర్రాల మరియమ్మ ఆధ్వర్యంలో ముగ్గులు, కబడ్డీ తదితర పోటీలు నిర్వహించారు. 8,7 వార్డుల కౌన్సిలర్లు ఇంటూరి హైమావతి, మారిశెట్టి లలిత ఆధ్వర్యంలో దుర్గాపురంలో ముగ్గులు, పలు ఆటల పోటీలు నిర్వహించారు.

అన్నవరం,బలుసుపాడు(జగ్గయ్యపేట(గ్రామీణం),న్యూస్‌టుడే: మండలంలోని బలుసుపాడు గ్రామంలో శనివారం ఎంపీడీవో ప్రసాద్ అధ్యక్షతన జన్మభూమి సభ నిర్వహించారు. గ్రామంలో అర్హులకు ప్రభుత్వ పథకాలు అదడం లేదని ఎంపీటీసీ సభ్యురాలు కళావతి విమర్శించారు. గ్రామం వెంట పాలేరు పారుతోందని, రాష్ట్రం విడిపోయిన అనంతరం నీరు రాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని స్థానిక నాయకుడు దుర్గంపూడి రాంబాబు ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయానికి పగటి పూట తొమ్మిది గంటల విద్యుత్తు సరఫరా చేయాలని కోరారు. బలుసుపాడు నుంచి అన్నవరం గ్రామానికి వచ్చే రహదారిని సగం వరకే నిర్మించారని, దానిని పూర్తి చేయాలని చెప్పారు. దీనిపై ఎమ్మెల్యే తాతయ్య మాట్లాడుతూ మైనింగ్ నిధులతో గ్రామాన్ని అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. పాలేరు రిజర్వాయర్ నుంచి నీరు విడుదల చేయడానికి అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన చేశారు. గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. డ్వాక్రా సంఘాలకు రూ.30 లక్షల రుణాలు, రేషన్ కార్డులు పంపిణీ చేశారు. అనంతరం చెంబుకి పాడె కట్టి ఊరేగించారు. గ్రామ శివారులోని బహిర్భూమిలో ఖననం చేశారు. బలుసుపాడులో నిర్వహించిన సభలో మరుగుదొడ్లు, ఇళ్లకు నిధులు మంజూరు కావడం లేదని పలువురు ఫిర్యాదు చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పనులు నిర్వహించి నెలలు గడుస్తున్నా వేతనాలు రాలేదని కూలీలు సభ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై ప్రత్యేక అధికారి సత్యనారాయణ స్పందిస్తూ సమస్యలను వారం రోజుల్లో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం రేషన్‌కార్డులు, రుణాలు పంపిణీ చేశారు.

లింగగూడెం,సుబ్బాయిగూడెం(పెనుగంచిప్రోలు),న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రత్యేకాధికారి ఈశ్వరరావు సూచించారు. మండలంలోని లింగగూడెం, సుబ్బాయిగూడెం గ్రామాల్లో శనివారం జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. గ్రామ రెవెన్యూ అధికారి హుస్సేన్ సొంత నిధులతో 30 మంది విద్యార్థులకు పాదరక్షలు అందచేశారు.



దుర్గాపురంలో ముగ్గులు పరిశీలిస్తున్న కౌన్సిలర్ హైమావతి తదితరులు

పోలంపల్లిలో గందరగోళం

పోలంపల్లి(వత్సవాయి),న్యూస్‌టుడే: పోలంపల్లి గ్రామంలో శనివారం జన్మభూమి గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమం ప్రారంభమైన కొద్దిసేపటికి గ్రామస్థులు సమస్యలపై అధికారులను నిలదీశారు. వృద్ధాప్య పింఛన్లు మంజూరు కావడం లేదని, జన్మభూమి గ్రామసభల్లో ఇళ్లు, రేషన్ కార్డుల కోసం అర్జీలు ఇచ్చినా ప్రయోజనం లేదని పలువురు వాపోయారు. ఒక్కసారిగా గొడవ చేయడంతో సభలో గందరగోళం నెలకొంది. గ్రామానికి చెందిన సీపీఎం మండల కార్యదర్శి మండేపూడి చంద్రశేఖర్, ఆ పార్టీ నాయకులు తమ్మినేని రాంబాబు తదితరులు గ్రామంలో 80కి పైగా డ్వాక్రా సంఘాలు ఉంటే, ఎవరికీ తెలియకుండా ఒక్క గ్రామ సమాఖ్య ఏమిటని ప్రశ్నించారు. దీనిపై ఎంపిడీవో జయచందర్ మాట్లాడుతూ ఈనెల 23న గ్రామానికి వచ్చి సమాఖ్య అధ్యక్షులను నియమిస్తామని తెలిపారు. సాధికారిక మిత్రలుగా పని చేయడానికి ఉత్సాహంగా ముందుకొస్తే వారిని కూడా నియమిస్తామన్నారు. రేషన్ దుకాణాలు, కార్డుల సమస్యలపై నిరసన వ్యక్తమైంది. సమస్యలు పరిష్కరిస్తామని తహసీల్దారు భోజరాజు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా కాటేపల్లి రామయ్య, అప్పయ్య ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా అర్హులై ఉండి, వృద్ధాప్య పింఛన్లు మంజూరు కాని 10 మంది వృద్ధులకు నెలకు రూ.500 చొప్పున అందజేయనున్నట్లు మాజీ సర్పంచి కాటేపల్లి పుల్లయ్య, సొసైటీ అధ్యక్షుడు రవికుమార్ ప్రకటించి అందజేశారు. పెంటేలవారిగూడెం సభలో వైకాపా నాయకులు వడ్డే పరమయ్య, పరమయ్య మాట్లాడుతూ గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో అవకతవకలు చోటుచేసుకున్నాయని ధ్వజమెత్తారు.



పోలంపల్లిలో సమస్యలపై అధికారులను నిలదీస్తున్న సీపీఎం నాయకులు



లింగాడెంలో చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ



సబ్బాయిగూడెంలో చిన్నారులపై భోగిపళ్లు పోస్తున్న అధికారులు



అన్నవరంలో చెంబు శవయాత్రలో ఎమ్మెల్యే తాతయ్య



బలుసుపాడులో సమస్యలపై నిలదీస్తున్న గ్రామస్థులు



బలుసుపాడులో రేషన్‌కార్డుల పంపిణీ

నేడు నీరు విడుదల

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: డీవీఆర్ బ్రాంచి కెనాల్‌కి ఆదివారం నీరు విడుదల చేయనున్నట్లు ఎన్నెస్పీ ఎస్ఈ వెంకటరమణ తెలిపారు. స్థానిక పులిచింతల అతిథి గృహంలో శనివారం రాత్రి ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఎస్ఈ మాట్లాడారు. తొలుత మిరప, మొక్కజొన్న పంటలకు నీరు వినియోగించుకోవాలని, అనంతరం ఇతర పంటలకు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈ శ్రీనివాస్, నీటి సంఘం నాయకులు వేగినేటి గోపాలకృష్ణ, నలజాల రాము, చింతల సీతారామయ్య, రావూరి శ్రీను, ఇంజం రామారావు, కె.రామకృష్ణ, ఎన్.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



కోర్టు ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న న్యాయమూర్తులు

11న కోర్టులో భవనం ప్రారంభం

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: స్థానిక న్యాయస్థానంలో నిర్మించిన అదనపు జూనియర్ సివిల్ జడ్జి భవనాన్ని ఈనెల 11న హైకోర్టులో కృష్ణా జిల్లా పోర్టుఫోలియో జడ్జి జస్టిస్ వి.రామసుబ్రమణ్యేశ్వరన్ ప్రారంభిస్తారని న్యాయమూర్తి అంజనీ ప్రియదర్శిని తెలిపారు. కోర్టు భవనాన్ని శనివారం జిల్లా అదనపు న్యాయమూర్తులు టి.వేణుగోపాలరావు (విజయవాడ), పాపిరెడ్డి (నందిగామ), సీహెచ్.అమరేశ్వరరావు (అవనిగడ్డ) పరిశీలించారు. అనంతరం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ డిజిటల్ స్క్రీన్ ద్వారా ప్రారంభించనున్నట్లు తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.వెంకట్రామయ్య, న్యాయవాదులు కాసరగడ్డ నాగేశ్వరరావు, జూనెబోయిన శ్రీనివాసరావు, బసవయ్య, టీఎల్.నరసింహారావు, కరణం నరసింహారావు, సత్యశ్రీనివాస్, మధు, విజయలతో న్యాయమూర్తులు సమీక్షించారు.

జగ్గయ్యపేట

గ్రంథాలయానికి పుస్తకాల బహూకరణ

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: పోటీ పరీక్షల కోసం గ్రంథాలయంలో సాధన చేస్తున్న అభ్యర్థులకు అవసరమైన పుస్తకాలను స్థానిక బీడీపీఎస్ అధినేతలు సముద్రాల రామారావు, వెంకటసత్యనారాయణ శనివారం బహూకరించారు. రూ.6 వేల విలువైన వివిధ రకాల పుస్తకాలను గ్రంథాలయ అధికారిణి రజనికి అందజేశారు.



జగ్గయ్యపేటలో చెంబుకు శవయాత్ర నిర్వహిస్తున్న విద్యార్థినులు



మాచినేనిపాలెంలో..



అన్నవరంలో..

చెంబుకు శవయాత్ర



పెనుగంచిప్రోలులో..



గంద్రాయిలో ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: ఆత్మగౌరవ దీక్షల్లో భాగంగా పట్టణంలోని అన్ని వార్డుల్లో శనివారం చెంబుకు శవయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు, స్థానికులతో కలిసి డప్పు కొడుతూ చెంబును ఊరేగింపుగా తీసుకెళ్లి శివార్లలో ఖననం చేశారు.

మాచినేనిపాలెం(వత్సవాయి), న్యూస్‌టుడే: మాచినేనిపాలెం గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు చెంబుకు శవయాత్ర నిర్వహించారు. శ్మశాన వాటికలో పూడ్చిపెట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచి వడ్డానపు ముత్తయ్య, ఎంపీటీసీ సభ్యురాలు మల్లెల పద్మ తదితరులు పాల్గొన్నారు.

గంద్రాయి, వేదాద్రి, జయంతిపురం(జగ్గయ్యపేట గ్రామీణం),న్యూస్‌టుడే: ప్రతీ ఇంట్లో మరుగుదొడ్డి నిర్మించి మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడాలని ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య సూచించారు. మండలంలోని అన్నవరం, గంద్రాయి, గౌరవరం, పోచంపల్లి, బండిపాలెం, వేదాద్రి, జయంతిపురం, చిల్లకల్లు, ముక్త్యాల, పోచంపల్లి గ్రామాల్లో ఆత్మగౌరవ దీక్షల్లో భాగంగా చెంబుకు శవయాత్ర నిర్వహించారు. గ్రామాల్లో ప్రతిజ్ఞలు, ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచులు కనపర్తి నాగమణి, ముల్లంగి రామకృష్ణారెడ్డి, వాడకొప్పుల మల్లికార్జునరావు, పసుమర్తి జగజ్జీవనరావు, యంద్రాతి కుసుమకుమారి, ఎంపీటీసీ సభ్యురాలు షాబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: పెనుగంచిప్రోలులో శనివారం చెంబుకు శవయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా బహిరంగ మల విసర్జన వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచి చింతల సీతారామయ్య, తిరుపతమ్మ ఆలయ కమిటీ ఛైర్మన్ కర్ల వెంకటనారాయణ, జన్మభూమి కమిటీ సభ్యుడు జిల్లేపల్లి సుధీర్, కాకాని హరిబాబు తదితరులు పాల్గొన్నారు.



స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా మైట్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రిన్సిపల్ వినయ్‌చౌదరి ఆధ్వర్యంలో శనివారం శ్రమదానం చేశారు. కళాశాల పరిసర రహదారులను శుభ్రం చేశారు.

-న్యూస్‌టుడే, జగ్గయ్యపేట

సమస్యలు పరిష్కరించాలని వినతి

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: స్థానిక నాలుగో వార్డులో శనివారం రాత్రి ఇంటింటికీ తెదేపా నిర్వహించారు. ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్యను స్థానికులు కలిసి సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆచంట సునీత, సిమ్మసత్తి వెంకటేశ్వర్లు, మేకా వెంకటేశ్వర్లు, మైనేని రాధ, దీవి ఈశ్వరరావు, కొరకూటి సైదులు, కటికల అనిల్, రాజశేఖర్, సతీష్, బాలకృష్ణ, గురుమూర్తి, సాంబ తదితరులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: స్థానిక మినీ బైపాస్ రోడ్డులోని ఇంటూరి సూరయ్య వీధిలో శనివారం సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీలను ఫౌండేషన్ మండల కన్వీనర్ పోలంపల్లి రాధ ప్రారంభించారు. హరిదాసు కీర్తనలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో అనపర్తి పద్మ, గోనెల పద్మ, ములుగు వాణిశ్రీ, అల్లి శివకుమారి, లలిత పాల్గొన్నారు. పోటీల్లో అమృతవర్షిణి, దొడ్డారపు వాణి, శ్రీదేవిల ముగ్గులు వరుస బహుమతులు సాధించాయి.

క్రీడల్లో రాణించాలి

చిల్లకల్లు(జగ్గయ్యపేట గ్రామీణం),న్యూస్‌టుడే: క్రీడల్లో రాణించాలని యువతకు ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య సూచించారు. మండలంలోని చిల్లకల్లు ఎస్సీ కాలనీ యూత్ ఆధ్వర్యంలో క్రిస్మస్ పండగ సందర్భంగా నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో విజేతలకు ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య, ఆయన సోదరుడు చినబాబు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రావూరి శ్రీను, నీటి సంఘం అధ్యక్షుడు శ్రీను, కారుపాటి డేవిడ్, దోగుపర్తి బాబు తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతి అందజేస్తున్న ఎమ్మెల్యే తాతయ్య

తెదేపా నిరసన

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: స్థానిక తొమ్మిదో వార్డులో శుక్రవారం ప్రారంభించిన కుళాయిలను తొలగించారని వార్డు కౌన్సిలర్ సైదులు ఆధ్వర్యంలో శనివారం తెదేపా నాయకులు నిరసన తెలిపారు. తొలుత కుళాయి వద్ద, అనంతరం విజయవాడ రోడ్డులోని కృష్ణుడి దేవాలయం వద్ద ఆందోళన చేపట్టగా పోలీసులు నిలువరించారు. మున్సిపల్ అధికారులు మాట్లాడుతూ అనధికార కుళాయిలను సాంకేతిక కారణాలతో తాత్కాలికంగా తొలగించినట్లు చెప్పారు.



నిరసన తెలుపుతున్న తెదేపా నాయకులు

జాతీయ పోటీలకు నమూనా ఎంపికపై అభినందనల వెల్లువ



విద్యార్థులు, ఉపాధ్యాయులను సత్కరిస్తున్న ఉన్నత పాఠశాల ప్రతినిధులు



విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్యే తాతయ్య

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో తొలిస్థానం సాధించి జాతీయ పోటీలకు ఎంపికైన నమూనాను రూపొందించిన స్థానిక బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులను శనివారం పలువురు అభినందించారు. తొమ్మిదో తరగతి విద్యార్థులు వి. మోహన్‌స్వరాజ్, పి. మోహనకృష్ణ ఉపాధ్యాయుడు జి. చంద్రశేఖర్ మార్గదర్శకత్వంలో రూపొందించిన నమూనాకు రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ మంచి ప్రశంసలు లభించడంతో డీఈవో రాజ్యలక్ష్మి, డీవైఈవో చంద్రకళ ఫోన్‌లో ఉపాధ్యాయులకు, విద్యార్థులను అభినందించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య పాఠశాలకు వెళ్లి విద్యార్థులను అభినందించారు. వారు సాధించిన ప్రతిభాపత్రాలను వారికి అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులతో పాటు ప్రదర్శనకు వెళ్లిన ఉపాధ్యాయుడు నాగరాజును సత్కరించారు. ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఎంఈవో రవీంద్రనాయక్, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు శెట్టి దుర్గాప్రసాద్, స్టాఫ్ కార్యదర్శి గంటా వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు బాదే నాగేశ్వరరావు, కంచేటి హనుమంతరావు, టి. వెంకటేశ్వరరావు, కె. శంకరరావు, సయ్యద్ మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

మైలవరం

నేడు పరుగు పోటీలు

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని పురస్కరించుకొని రెడ్డిగూడెం మండల పరిషత్తు కార్యాలయం వద్ద ఆదివారం 5కే పరుగు పోటీలు నిర్వహించనున్నట్లు ఈవోపీఆర్డీ డి.బాలవెంకటేశ్వరరావు తెలిపారు. యువకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.

పరస్పర ఫిర్యాదులు

జి.కొండూరు, న్యూస్‌టుడే: మండలంలోని దుగ్గిరాలపాడులో పాత గొడవల నేపథ్యంలో కొట్లాడుకొని ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఆసుపత్రి సమాచారం మేరకు జి.కొండూరు పోలీసులు శుక్రవారం కేసులు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. గతంలో గొడవల్ని పురస్కరించుకొని గ్రామానికి చెందిన శరణం వెంకటప్రదీప్ దుర్గను ఈ నెల నాలుగో తేదీన జెడా శివకృష్ణ, మరో ఏడుగురు కలిసి కర్రలతో, రాళ్లతో కొట్టారు. చుట్టుపక్కల వాళ్లు గమనించిన ప్రదీప్ దుర్గను మైలవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇదే రోజు రాత్రి జెడ శివకృష్ణను శరణం చంద్రమౌళి, మరో వ్యక్తి కలిసి కొట్టారు. శివకృష్ణను సైతం ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి వర్గాల సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

★ దుగ్గిరాలపాడులో ఇరువర్గాల వాగ్వాదంలో ఎనిమిదో తరగతి బాలిక గాయపడి మైలవరం ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. పోలీసుల సమాచారం మేరకు గతేడాది డిసెంబర్ 30న గ్రామానికి చెందిన ఉప్పు సురేష్‌తో, శరణం సుబ్బారావు, మరో ఇద్దరు వ్యక్తులు గొడవపడుతుండగా సురేష్ మేనకోడలు నవ్యశ్రీ అక్కడికి వెళ్లింది. ఎందుకొచ్చావంటూ సుబ్బారావు నవ్యశ్రీని కొట్టడంతో దెబ్బలు తగిలాయి. నొప్పులు తగ్గకపోవడంతో నవ్యశ్రీని ఈ నెల నాలుగో తేదీన మైలవరం ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆడుతూ.. పాడుతూ..అభ్యసన..!

గోడలపై రాతలు.. ట్యాబుల్లో పాటలు.. పని పుస్తకాలు... ఆడుతూ.. పాడుతూ.. ఒత్తిడిలేని చదువులు... ఆహా.. ఇలాంటి సౌకర్యాలున్న పాఠశాలలో చదివితే ఆ ఆనందమే వేరు. అటువంటి ఆహ్లాదకరమైన వాతావరణం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో అందుబాటులోకి తీసుకురావడానికి ఆనందలహరి (అల).. అనే అభ్యసన కార్యక్రమానికి విద్యాశాఖ శ్రీకారం చుట్టింది. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ విద్యార్థుల్లో అక్షర జ్ఞానం పెంపొందించడానికి ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. అక్షరాలు నేర్చుకోడానికి వచ్చిన విద్యార్థులకు ఆకర్షణీయ పద్ధతిలో పాఠాలు చెప్పడమే దీని లక్ష్యం.

★ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ఆనందలహరి
★ ఒకటో తరగతి నుంచే వినూత్న బోధన
★ అందుబాటులోకి వచ్చిన కొత్త విధానం

మైలవరం, న్యూస్‌టుడే

జిల్లా వ్యాప్తంగా 102 పాఠశాలలను పథకం కింద ఎంపిక చేశారు. అందులో మైలవరం మండలంలోని చంద్రగూడెం, తోలుకోడు ప్రాథమిక పాఠశాలలు కూడా ఉన్నాయి. తొలి దశ కింద ఎంపిక చేసిన పాఠశాలల్లో ఇప్పటికే అమలవుతుండగా... ఉపాధ్యాయులకు కూడా శిక్షణ పూర్తి చేశారు. బోధన కోసం ప్రత్యేకంగా ముస్తాబు చేసిన గదులను కూడా సిద్ధం చేశారు.


గోడ బోర్డుపై కూడికలు సాధన చేస్తున్న చిన్నారులు

చిన్నారులను నేరుగా ఒకటో తరగతిలో చేర్చుతారు. వారికి అక్షరాల నుంచి నేర్పాల్సి ఉన్నందున సగానికి పైగా విద్యార్థులు తరగతులు మారుతున్నా వారిలో సంగ్రహణశక్తి పెరగడం లేదు. దాంతో అక్షరాలు గుర్తింపునకే ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో 'ఆనంద లహరి అభ్యసన' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో భాగంగా తొలి దశ ఎంపిక చేసిన పాఠశాలలకు వివిధ సబ్జెక్టులకు సంబంధించి సులభంగా అర్థమయ్యే రీతిలో చిత్రాలతో కూడిన కథనాలతో ముద్రించిన గోడ ఛార్డులు, వాటిలో అంశాలను విడిగా ప్రదర్శించేందుకు ఛార్టులు, నేర్చుకున్న అంశాలను పిల్లలే రాయటానికి వీలుగా ట్యాబులు కూడా సరఫరా చేశారు.

నాలుగు దశలుగా...

★ ఈ విధానంలో నాలుగు దశల్లో పాఠాలు బోధించి పరిశీలన చేస్తారు.
★ తొలి దశలో 1, 2 తరగతుల విద్యార్థులను ప్రత్యేకంగా తయారు చేసిన తరగతి గదిలో కూర్చోబెట్టి ఛార్టుల ద్వారా బోధన చేస్తారు.
★ రెండో దశలో ఛార్టుల్లో అంశాలను ఉపాధ్యాయులు దగ్గరుండి వారి చేత నేర్పిస్తారు.చెప్పిస్తారు.
* మూడో దశలో వర్కుబుక్‌లు, ఛార్టుల ద్వారా అభ్యసనం చేయిస్తారు.
★ నాలుగో దశకు వచ్చిన పిల్లల్ని పూర్తి స్థాయిలో సంగ్రహణ శక్తి ఉన్న వారిగా గుర్తించి వారికి మరింత అదనపు అభ్యసనం, రాని వారికి నేర్పడం వంటివి చేస్తారు.
★ ఆయా దశల్లో చురుకుగా లేని పిల్లల్ని గుర్తించి తర్ఫీదు పొందిన ఉపాధ్యాయులు వారిపై మరింత శ్రద్ధ వహిస్తారు. పూర్తి స్థాయిలో అభ్యసనంపై అవగాహన పెంచుకున్న చిన్నారులతో వారి కోసం తరగతి గదిలోని గోడల చుట్టూ కింద తయారు చేయించిన బ్లాక్‌బోర్డులపై గణితం, ఇతర సబ్జెకుల అంశాలను సాధన చేయిస్తారు.

మారనున్న స్వరూపం

తాజాగా ప్రవేశపెట్టిన పథకం విజయవంతమైతే ప్రభుత్వ పాఠశాలల స్వరూపమే మారిపోతుందని ఉపాధ్యాయులు చెబుతున్నారు. ప్రైవేటు పాఠశాలల్లో సైతం లేని సౌకర్యాలు, బోధన పద్ధతులతో ఖచ్చితంగా విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని అంటున్నారు. విద్యార్థి దశకు కీలకంగా ఉన్న ప్రాథమిక విద్య బోధనలో 'అల' నిజంగానే ఆనందలహరేనని అభిప్రాయపడుతున్నారు.


పథకం అమలవుతున్న చంద్రగూడెం పాఠశాల


విద్యార్థుల కోసం పంపిణీ చేసిన ట్యాబులు

మైలవరంలో సినిమాలు

నారాయణ: **ఎంసీఏ**

సమాచార వాహిని

మార్గదర్శి గవర్నరుపేట శాఖలో చిట్ గ్రూపుల వివరాలివి

విజయవాడ : మార్గదర్శి చిట్‌ఫండ్, అమ్మన్న ఎస్టేట్స్, మ్యూజియం రోడ్డు, గవర్నర్‌పేట, విజయవాడ-2 శాఖలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న చిట్‌గ్రూపుల వివరాలు ఇలా ఉన్నాయి. అదనపు సమాచారం కొరకు K.కృష్ణమోహన్, సీనియర్ బ్రాంచి మేనేజర్‌ను సంప్రదించవచ్చు.

ఫోన్ నెంబర్లు : 0866-2433270, 2432870, 2435270, 2435280

సెల్ నెంబరు : 80082 23481

క్రమ సంఖ్య	నెలసరి వాయిదా	నెలలు	చిట్ విలువ
1.	1,00,000	50	50,00,000
2.	1,00,000	40	40,00,000
3.	1,00,000	30	30,00,000
4.	75,000	40	30,00,000
5.	50,000	50	25,00,000
6.	50,000	40	20,00,000
7.	20,000	50	10,00,000
8.	25,000	40	10,00,000
9.	40,000	25	10,00,000
10.	30,000	30	9,00,000
11.	15,000	40	6,00,000
12.	20,,000	25	5,00,000
13.	12,500	40	5,00,000
14.	10,000	50	5,00,000
15.	10,000	30	3,00,000
16.	6,000	50	3,00,000
17.	10,000	25	2,50,000
18.	5,000	40	2,00,000
19.	4,000	25	1,00,000
20.	2,500	40	1.00,000
21	1,250	40	50,000

వేకెంట్ చిట్‌లు కావలసినవారు బ్రాంచి మేనేజరును సంప్రదించగలరు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్ల నిత్యాన్నదాన పథకానికి గొల్లపూడికి చెందిన డి.ఎస్.ఆర్. ఆంజనేయ శర్మ రూ.1,01,116 విరాళాన్ని శనివారం అందజేశారు. దాత కుటుంబానికి దేవస్థానం అధికారులు ఆలయమర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం చేయించారు. వారికి ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసిన అనంతరం డీడీని దేవస్థానం అధికారులకు అందజేశారు. దేవస్థానం సిబ్బంది వారికి అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు.

కల్యాణ మండపాలు నిర్మించాలి

జి.కొండూరు, న్యూస్‌టుడే: మైలవరం నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో బీసీలకు కల్యాణ మండపాలను ప్రభుత్వం నిర్మించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి, మైలవరం ఇన్‌ఛార్జి డాక్టర్ ఎన్.మారేష్ అన్నారు. జి.కొండూరులో శుక్రవారం సంఘ నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ బీసీలకు ప్రత్యేక కల్యాణ మండపాలు లేక శుభకార్యాలు చేయడానికి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కల్యాణ మండపాల నిర్మాణానికి రెండెకరాల స్థలం కేటాయించి నిర్మించాలన్నారు. త్వరలోనే మంత్రి ఉమాకు వినతి పత్రం అందజేస్తామన్నారు. సంఘ రాష్ట్ర కార్యదర్శి కాగితాల అజయ్‌కుమార్, మండల శాఖ అధ్యక్షుడు కుక్కల శ్రీనివాసరావు, కార్యదర్శి వి.గోపాలరావు, మరీదు నరసింహారావు, జె.చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

కంపెనీ సెక్రటరీ కోర్సులతో ఉజ్వల భవిష్యత్తు

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు కంపెనీ సెక్రటరీ కోర్సులు చేయాలని ఇనిస్టిట్యూట్స్ ఆఫ్ కంపెనీ సెక్రటరీ సభ్యుడు ఐఆర్ మణికిరణ్ అన్నారు. స్థానిక జాకీర్‌హుస్సేన్ కళాశాల ఆవరణలో కంపెనీ సెక్రటరీ కోర్సులపై అవగాహన కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ యూనిట్ శనివారం నిర్వహించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం దేశవ్యాప్తంగా కంపెనీ సెక్రటరీ అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. ఈ కోర్సులు పూర్తి చేసి నైపుణ్యం సంపాదించిన వారికి సాఫ్ట్‌వేర్ నిపుణులతో సమానంగా వేతనాలు ఇవ్వడానికి కంపెనీలు ముందుకొస్తున్నాయని పేర్కొన్నారు. ఇంటర్, డిగ్రీ ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు ఈ కోర్సు చేయడానికి అర్హులన్నారు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీ ఆఫ్ ఇండియా దూరవిద్య ద్వారా ఈ కోర్సులు చేసే అవకాశం కల్పిస్తోందన్నారు. కళాశాల ప్రిన్సిపల్ మహాబాషా మాట్లాడుతూ అకడమిక్ విద్యతో పాటు భావవ్యక్తీకరణ, ఆంగ్ల భాషపై పూర్తి పట్టు సాధించగలిగిన వారికి చెప్పలేనన్ని అవకాశాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు మస్తాన్‌వలీ, సాధిక్ తదితరులు పాల్గొన్నారు


ప్రసంగిస్తున్న ఐసీఎస్ మెంబర్ ఐఆర్ మణికిరణ్

చెంబుకు శవయాత్ర

మూలపాడు (ఇబ్రహీంపట్నం గ్రామీణం), న్యూస్‌టుడే: ఆత్మ గౌరవ దీక్షల్లో భాగంగా మూలపాడు పంచాయతీ శనివారం చెంబు చచ్చింది - ఆత్మ గౌరవం నిలిచింది అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. చెంబుకు శవయాత్ర చేశారు. గ్రామ కార్యదర్శి కొత్తా శ్రీనివాసరావు, సర్పంచి బర్రె శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జి.కొండూరు, న్యూస్‌టుడే: ఆత్మ గౌరవ దీక్షలో భాగంగా శుక్రవారం ఆరు బయట మల విసర్జనను నిరసిస్తూ చెంబుకు అంత్యక్రియలు నిర్వహించారు. జి.కొండూరులో సర్పంచి పజ్జూరు అంజన, జన్మభూమి గ్రామ ప్రత్యేకాధికారి వి.రాంబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. వెల్లటూరులో సర్పంచి వేల్పూరి సుజానమ్మ, కార్యదర్శి బసవలింగేశ్వరరావు విద్యార్థులు చెంబుకు పాడె కట్టి అంత్యక్రియలు చేశారు. కవులూరు, కోడూరు, కుంటముక్కల, ఆత్కూరు తదితర గ్రామాల్లోనూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

మైలవరం

యూత్ కాంగ్రెస్ సభ్యత్వ నమోదు ప్రారంభం

మైలవరం: యువజన కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మైలవరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రారంభించినట్లు నియోజకవర్గ అధ్యక్షుడు దూరు రవికిరణ్ ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. ఫిబ్రవరి 28 వరకు సభ్యత్వ నమోదు జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యక్షుడు కఠారు ఉమామహేశ్వరరావు, నాయకులు రాంబాబు, రామకృష్ణ, రవికుమార్, గాళ్ల సాంబశివరావు, సీతయ్య, పాల్గొన్నారు.



బడుగుల సంక్షేమానికి పథకాలు

ఆత్కూరు(జి.కొండూరు), న్యూస్‌టుడే: బడుగుల సంక్షేమానికి ప్రభుత్వం పథకాలను అమలు చేస్తోందని, వాటిపై అవగాహన పెంచుకొని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ వేములకొండ తిరుపతిరావు అన్నారు. ఆత్కూరులో శనివారం జరిగిన జన్మభూమి మాఊరు గ్రామ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. వైద్యం ఖర్చుల కోసం చాలా మంది తమ స్తోమతకు మించి వెచ్చిస్తున్నారని, ప్రభుత్వ ఆయుర్వేద వైద్య శాలల్లో దీర్ఘకాలిక రోగాలకు సైతం అందుబాటులో ఉన్న ఔషధాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జడ్పీటీసీ సభ్యుడు కాజ బ్రహ్మయ్య మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం జన్మభూమి సభలు ఏర్పాటు చేస్తోందని, అధికారుల దృష్టికి సమస్యలను తీసుకువెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు. తొలుత మండల ప్రత్యేకాధికారి గ్రామ సభలో ఏర్పాటు చేసిన ఆయుర్వేద, అల్లోపతి, హోమియోపతి వైద్య శిబిరాలను సందర్శించి వివరాలు తెలుసుకొన్నారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సీతమ్మ కూడా శిబిరాలను పరిశీలించారు. అంగన్‌వాడీ చిన్నారులు ఆలపించిన గీతాలు అలరించాయి. స్వయం సహాయక సంఘాలకు రూ.44.8 లక్షల లింకేజీ రుణాలను అందజేశారు. సంక్రాంతి కానుకలు అందించి మహిళలు తీర్చిదిద్దిన రంగవల్లులను తిలకించారు. కార్యక్రమానికి సర్పంచి బద్దెర వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించగా ఎంపీడీవో బి.ఎం.లక్ష్మీకుమారి, తహసీల్దార్ కె.సుధారాణి, ఉప సర్పంచి గొల్లపూడి రాము, జన్మభూమి సభ్యులు మంగళంపాటి వెంకటేశ్వరరావు, నల్లమోతు రామారావు, తెదేపా నాయకులు ఉయ్యూరు నరసింహారావు, ఈమని మురళి, ఉమ్మడి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

హెచ్.ముత్యాలంపాడులో

హెచ్.ముత్యాలంపాడులో కూడా జన్మభూమి సభను నిర్వహించారు. వివిధ ప్రభుత్వ పథకాలను వివరించి చంద్రన్న కానుకలు అందజేశారు. మైలవరం నియోజకవర్గ ప్రత్యేకాధికారి, సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎం.రామారావు గ్రామ సభను సందర్శించారు. సర్పంచి సరిపల్లి చిన్నమ్మాయి, ఉప సర్పంచి పాపారావు, తెదేపా నాయకులు చల్లా ప్రభాకరరావు, సరిపల్లి నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ఆత్కూరులో రుణాల చెక్కును అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

జూపూడిలో....

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా తెదేపా ప్రభుత్వం పని చేస్తోందని జడ్పీటీసీ సభ్యురాలు రాధ పేర్కొన్నారు. జూపూడి, కొటికలపూడి గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ప్రకృతి వనరుల పరిరక్షణ, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నవ్యాంధ్రప్రదేశ్‌ను నిలపాలన్న సంకల్పంతోనే సీఎం పని చేస్తున్నారని, ప్రతి పల్లెను ప్రగతి పథంలో నడిపించే దిశగా అందరినీ భాగస్వాములను చేస్తున్నారన్నారు. జూపూడిలో వ్యవసాయ యాంత్రీకరణ కోసం రూ.3.84 కోట్లు, డ్వాక్రా రుణాలకు రూ.6.02కోట్లు, ఉపాధి హామీకి రూ.1.02 కోట్లు, వ్యక్తిగత మరుగుదొడ్లకు రూ.15.72 లక్షలు వెచ్చించినట్లు తెలిపారు. 17 మందికి రేషన్ కార్డులు, 41 మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను అధికారులు, ప్రజాప్రతినిధులు అందజేశారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు చెరుకూరి వెంకటకృష్ణ, సర్పంచి దుర్గారావు, తెదేపా నేతలు జంపాల సీతారామయ్య, రామినేని రాజా తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి మాఊరులో అధికారులు, ప్రజాప్రతినిధులు

కొటికలపూడిలో...

కొటికలపూడిలో నిర్వహించిన కార్యక్రమంలో 21 మందికి రేషన్ కార్డులు, 29 మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను అందజేశారు. ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ 20 డ్వాక్రా సంఘాలకు రూ.19 లక్షలు, వడ్డీ లేని రుణాల రూపంలో 56 సంఘాలకు రూ.2.5 లక్షలు అందజేశామన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు సీహెచ్ రాధ, సర్పంచి జోషిమేరీ, ఎంపీటీసీ నాగలక్ష్మి, రామకృష్ణ, శ్రీనివాసరావు, చిట్టిబాబు, నారాయణ, పిచ్చేశ్వరరావు పాల్గొన్నారు.



లబ్ధిదారునికి పురుగుల మందు పిచికారీ యంత్రం అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

సంక్షేమ పథకాలను వినియోగించుకోండి

కూనపరాజుపర్వ(రెడ్డిగూడెం), న్యూస్‌టుడే: సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రజాప్రతినిధులు, అధికారులు పేర్కొన్నారు. శనివారం కూనపరాజుపర్వ ఉన్నత పాఠశాల ఆవరణలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. 22 డ్వాక్రా సంఘాల మహిళలకు బ్యాంకు రుణాలు రూ.1.25 కోట్లు, 340 మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు రూ.4,08,000, వ్యవసాయ శాఖ యంత్ర పరికరాలు పంపిణీ చేశారు. గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేకాధికారి ఎం.రామారావు, మండల ప్రత్యేకాధికారి డి.ఆంజనేయరెడ్డి, తహసీల్దార్ జి.శివకుమార్, ఎంపీడీవో బి.వి.రామకృష్ణనాయక్, ఎంపీపీ తోటకూర నారాయణరావు, జడ్పీటీసీ సభ్యురాలు పాలంకి విజయలక్ష్మి, సర్పంచి గురిజాల లక్ష్మీనారాయణ, తెదేపా నాయకులు కె.విజయబాబు, ఎం.నాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి



మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి ప్రభాకరరావు

పొందుగల(మైలవరం), న్యూస్‌టుడే: గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించుకోడానికి కృషి చేయాలని మైలవరం మండల ప్రత్యేకాధికారి, సామాజిక అటవీ శాఖ జిల్లా అధికారి ప్రభాకరరావు పేర్కొన్నారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని శనివారం పొందుగలలో నిర్వహించారు. అభివృద్ధి పనుల గురించి ఎంపీపీ లక్ష్మి, జడ్పీటీసీ సభ్యుడు డి.రాము వివరించారు. గ్రామాల్లో పెద్ద ఎత్తున సీసీ రహదారుల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. గంగిరెద్దులాట, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. గ్రామ తెదేపా నాయకుడు బి.సుధాకర్ దంపతుల వితరణతో గర్భిణులకు సామూహిక సీమంతాలను నిర్వహించారు. ఉప్పు రాజగోపాల్ వితరణతో అంగన్‌వాడీ చిన్నారులకు అన్నపు పళ్లేలు, గ్లాసులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచి బి.రాజారావు, ఎంపీటీసీ సభ్యుడు ఎస్.గోపి, తహసీల్దార్ కేవీ శివయ్య, ఎంపీడీవో రవిశంకర్, నాయకులు సుధాకర్, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కోడూరు(జి.కొండూరు), న్యూస్‌టుడే: కోడూరు కరణం బజారులో శుక్రవారం సిమెంట్ రోడ్డు పనుల్ని సర్పంచి గుడిపూడి సాంబశివరావు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో సుమారు 600 మీటర్ల మేర సిమెంట్ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, కొత్త కండ్రికలో 65 మీటర్లు, ఎస్సీ వాడలో 105 మీటర్ల రోడ్డును పూర్తి చేశామన్నారు. ఇప్పటివరకు గ్రామంలో 20 అంతర్గత రహదారుల్ని సిమెంట్ రోడ్లుగా మార్చామని స్పష్టం చేశారు. మిగిలిన రోడ్లను కూడా పూర్తి చేస్తామని తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆట స్థలం అభివృద్ధి, వాకింగ్ ట్రాక్ పనులు చేపట్టినట్లు చెప్పారు. ఎస్సీవాడలో మురుగు కాల్వల తూములు, ఎస్టీ కాలనీలో కొళాయిలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎంపీటీసీ సభ్యుడు మన్నె కోటిబాబు, గుడిపూడి శివశంకర్, వంగూరి గోపాలరావు ఉన్నారు.

గంగినేని(జి.కొండూరు), న్యూస్‌టుడే: వేసవిలో నీటి ఎద్దడిని తగ్గించేందుకు గ్రామానికి కేటాయించిన మైనింగ్ నిధులతో గంగినేనిలో ఐదు చోట్ల బోర్లు ఏర్పాటు చేసేందుకు శుక్రవారం సర్పంచి మంగళంపాటి వెంకటేశ్వరరావు టెంకాయ కొట్టి పూజలు చేశారు. పశువుల నీటికి, గ్రామస్థుల అవసరాలకు, వడ్డెర శ్మశానవాటిక, వడ్డెర బజారు, ఎస్సీ శ్మశానవాటిక, కొత్త కాలనీతో పాటు పశువుల నీటి కోసం మందబయలు ప్రాంతంలో రూ.3 లక్షల నిధులతో బోర్లు వేస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు ఆలా నరసింహారావు, కొమ్మనబోయిన వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జి.కొండూరు, న్యూస్‌టుడే: స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జి.కొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు శ్రమదానం చేశారు. పాఠశాలకు సమీపంలోని సామాజిక భవనంలో పెరిగిన పిచ్చి చెట్లు తొలగించేందుకు నడుం బిగించారు. వారికి సంఘీభావంగా ఎంపీపీ వేములకొండ తిరుపతిరావు సైతం చీపురు చేతబట్టారు. సమష్టిగా పిచ్చి చెట్లను తొలగించి చెత్తను తరలించి శుభ్రం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వై.రాజశేఖర్, పీడీ సీజర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: ప్రతి నిరుపేద కుటుంబం ఆనందంగా పండుగ చేసుకోవాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరికని తెదేపా మండల అధ్యక్షుడు ముప్పిడి నాగేశ్వరరెడ్డి అన్నారు. రాఘవాపురం రేషన్ దుకాణంలో శనివారం చంద్రన్న సంక్రాంతి కానుకలను సర్పంచి ఉయ్యూరు అంజిరెడ్డితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ మండలంలో 15,422 కుటుంబాలకు చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేయనున్నట్లు తెలిపారు. నాయకులు పి.కిరణ్‌కుమార్‌రెడ్డి, వి.రమేష్ రెడ్డి, కె.వాణి తదితరులు పాల్గొన్నారు.

మద్దులపర్వ(రెడ్డిగూడెం),న్యూస్‌టుడే: నాటుసారా తయారు చేసినా, సరఫరా చేసిన కఠిన చర్యలు తీసుకొంటామని విస్సన్నపేట ఎక్సైజ్ సీఐ వి.టి.వి.వి.సత్యనారాయణ అన్నారు. శనివారం మద్దులపర్వలో నాటుసారా తాగడం వల్ల కలిగే అనర్థాల గురించి ఎక్సైజ్ సిబ్బంది అవగాహన ప్రదర్శన నిర్వహించారు. సంక్రాంతి సందర్భంగా నల్ల బెల్లం, ముడి సరకులు అమ్మినా చర్యలు తీసుకొంటామని సీఐ తెలిపారు.

సమాచార భద్రత చాలా కీలకం


మైలవరం, న్యూస్‌టుడే: సమాచార భద్రత అనేది నేటి సమాజంలో ప్రధాన అంశమని సైబర్ సెక్యూరిటీ నిపుణుడు, రిసోర్స్ పర్సన్ ఐఎల్ నరసింహారావు పేర్కొన్నారు. మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం ఇన్ఫర్మేషన్ సైబర్ సెక్యూరిటీ అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపాల్ అప్పారావు సైబర్ సెక్యూరిటీ ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో డీన్ చంద్రశేఖరం, విభాగాధిపతి నాగరాజు, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

✪ మండలంలోని పొందుగలలో శనివారం నిర్వహించిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో తమ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారని మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ కె.అప్పారావు శనివారం తెలిపారు. ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్ల వద్ద తమ విద్యార్థులకు ప్రజలకు అవగాహన కల్పించారని చెప్పారు. అక్కడి విద్యార్థులకు తాము వివిధ ఆటల పోటీలు నిర్వహించామని ప్రోగ్రాం అధికారి అశోక్‌రెడ్డి తెలిపారు.

✪ కళాశాలలో ఐదు రోజుల పాటు నిర్వహించిన అడ్వాన్స్ జేటీయూ కార్యశాల శనివారంతో ముగిసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.అప్పారావు తెలిపారు.

దాతలకు సన్మానం

గణపవరం(మైలవరం), న్యూస్‌టుడే: సరస్వతీ సేవా ఫౌండేషన్ నిర్వాహకుడు, వెల్వడానికి చెందిన కుడుముల తిమ్మారెడ్డి దంపతులను శనివారం గణపవరం ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో సన్మానించారు. తిమ్మారెడ్డి మనమరాలు ఆశ్రిత పుట్టినరోజును పురస్కరించుకుని గణపవరం పాఠశాలలో డిజిటల్ తరగతి గదికి గ్రీన్ కార్పెట్, స్వచ్ఛభారత్ డస్ట్ బిన్నులను బహూకరించారు. తోలుకోడు హరిజనవాడ పాఠశాలకు రూ.6 వేల విలువైన బీరువా అందజేశారు. విద్యార్థుల మధ్య ఆశ్రిత పుట్టిన రోజు వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పి.గోపాల్, ఉపాధ్యాయులు పూర్ణచంద్రరావు, ఉషారాణి, హుస్సేన్, శిరిషా, శ్రీనివాస్, ప్రభాకర్, శేషగిరి తదితరులు పాల్గొన్నారు.



నందిగామ

నేడు నందిగామలో జన్మభూమి పరుగు

నందిగామ, న్యూస్‌టుడే: జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ఆదివారం నందిగామలో పరుగు కార్యక్రమం నిర్వహించనున్నట్లు కమిషనర్ మల్లేశ్వరరావు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉదయం ఏడు గంటలకు స్థానిక చైతన్య కళాశాల వద్ద నుంచి గాంధీసెంటర్ వరకు పరుగు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దీనిలో విద్యార్థులు, యువత, ప్రజలు పాల్గొనాలని కోరారు.


అంబారుపేటలో చెంబుకు శవయాత్ర నిర్వహిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు


ఐతవరంలో గర్భిణులకు సీమంతం చేస్తున్న అధికారులు


నందిగామలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సౌమ్య

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

అంబారుపేట, ఐతవరం, పాతకంచల, (నందిగామగ్రామీణం), న్యూస్‌టుడే: అర్హులందరికీ సంక్షేమ పథకాలు మంజూరవుతాయని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. అంబారుపేటలో శనివారం నిర్వహించిన జన్మభూమి గ్రామసభకు ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సాధికార సర్వేలో నమోదై ఉండి పథకాల దరఖాస్తు చేసుకున్న వారందరికీ పథకాలు వర్తిస్తాయన్నారు. ప్రస్తుతం ఇచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి ఈనెల 11న నందిగామ కేవీఆర్ కళాశాలలో మంజూరు పత్రాలు అందజేస్తామన్నారు. గ్రామంలో ఎస్సీలకు శ్మశాన వాటిక లేక ఇబ్బంది పడుతున్నారని, ఈ సమస్యను పరిష్కరించాలని అధికారులను సీపీఎం నాయకులు సయ్యద్ ఖాసిం, కటారపు గోపాల్ కోరారు. జాతీయ రహదారి పక్కన కాలువలు నిర్మించాలని, పింఛన్లు మంజూరు చేయాలని గ్రామస్థులు కోరారు. ప్రతీ ఒక్కరు మరుగుదొడ్డి వినియోగించాలని సూచించారు. చెంబుకు అంతిమయాత్ర నిర్వహించి పూడ్చివేశారు. గర్భిణులకు సీమంతాలు చేసి చీరలు అందజేశారు. హోమియో, అల్లోపతి, ఆయుర్వేద వైద్య శిబిరాలను ఎమ్మెల్యే పరిశీలించారు. ఐతవరం పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన జన్మభూమి సభలో పింఛన్లు, పక్కాగృహాలు, రేషన్ కార్డులు మంజూరు చేయాలని పలువురు అర్జీలు అందజేశారు. గర్భిణులకు సీమంతాలు చేశారు. పాతకంచల గ్రామంలో సర్పంచి కొమ్ముకూరి మరియమ్మ అధ్యక్షతన నిర్వహించిన సభలో ఏఎంసీ ఛైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు మాట్లాడారు. సాధికార మిత్రలు ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయాలని కోరారు. గ్రామంలో 26 ఎకరాల భూములు మునేటి ఒడ్డున ఉన్నాయని, వాటికి రిజిస్ట్రేషన్లు నిలిచి ఇబ్బంది పడుతున్నామని రైతులు తహసీల్దారు శ్రీరామకృష్ణకు విజ్ఞప్తి చేశారు.


నందిగామలో పొంగలి వండుతున్న ఛైర్‌పర్సన్ పద్మావతి తదితరులు

నందిగామ, న్యూస్‌టుడే: మహిళల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. స్థానిక 10, 11, 12 వార్డుల్లో శనివారం జన్మభూమి సభలు నిర్వహించారు. 11వ వార్డులో నిర్వహించిన సభలో ఆర్డీవో హరీష్‌తో కలిసి ఆమె పాల్గొన్నారు. గర్భిణులకు సీమంతాలు చేశారు. రేషన్ కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. స్థానిక కాకతీయ పాఠశాల విద్యార్థిని శ్రీజ పాడిన పాట ఆకట్టుకుంది. అదే పాఠశాలకు చెందిన విద్యార్థినులు నృత్యాలు చేసి అలరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. మహిళల అభ్యున్నతికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు.

కొడవటికల్లు, పున్నవలి(చందర్లపాడు), న్యూస్‌టుడే: ప్రతి ఇంటికి కుళాయి ఏర్పాటు చేసి తాగునీరు సరఫరా చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. మండలంలోని కొడవటికల్లు, పున్నవల్లి గ్రామాల్లో శనివారం జన్మభూమి సభలు నిర్వహించారు. పున్నవల్లి సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఇంటికి తాగునీరు సరఫరా చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయని, రాష్ట్రంలో కృష్ణా జిల్లాను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేసి తాగునీరు అందించనున్నారన్నారు. రేషన్ కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు, ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. కొడవటికల్లులో నిర్వహించిన సభలో నియోజకవర్గ ప్రత్యేకాధికారి రామారావు మాట్లాడుతూ మరుగుదొడ్లు నిర్మించుకోవాలని సూచించారు.

మోగులూరు, మున్నలూరు(కంచికచర్ల గ్రామీణం)న్యూస్‌టుడే: అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని ఎంపీపీ వేల్పుల ప్రశాంతి, జడ్పీటీసీ సభ్యుడు కోగంటి బాబు అన్నారు. మండలంలోని మోగులూరు, మున్నలూరు గ్రామాల్లో శనివారం జన్మభూమి సభలు నిర్వహించారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు చేశారు. మోగులూరుకు చెందిన రైతు షేక్ షామీఉల్లాకు రైతురథం పథకం కింద ట్రాక్టర్‌ను అందజేశారు. రేషన్‌కార్డులు పంపిణీ చేశారు.

జుజ్జూరులో వైకాపా ఆందోళన

జుజ్జూరు, నరసింహారావుపాలెం(వీరులపాడు), న్యూస్‌టుడే: అర్హులకు రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేయకుండా జన్మభూమి కమిటీ సభ్యులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని జుజ్జూరు గ్రామసభలో వైకాపా నాయకులు శనివారం ఆందోళన చేశారు. సర్పంచి భిక్షాలి అధ్యక్షతన నిర్వహించిన సభలో జడ్పీటీసీ సభ్యురాలు షెహనాజ్‌బేగం, వైకాపా నాయకుడు పసుపులేటి పుల్లారావు అర్హులకు పింఛన్లు మంజూరు చేయాలని అధికారులను డిమాండ్ చేశారు. అర్హులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని గ్రామస్థులు కోరారు. లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు, రేషన్ కార్డులు ఎంపీపీ జయపాల్ అందజేశారు.


మోగులూరులో ట్రాక్టరు నడుపుతున్న జడ్పీటీసీ సభ్యుడు బాబు


పున్నవల్లిలో రేషన్ కార్డు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సౌమ్య


కొడవటికల్లులో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి రామారావు


జుజ్జూరులో నిరసన తెలుపుతున్న వైకాపా నాయకులు

ఓటరు నమోదుపై అవగాహన ప్రదర్శన

అంబారుపేట(నందిగామగ్రామీణం): మండలంలోని అంబారుపేట గ్రామంలో శనివారం ఓటరు నమోదుపై అవగాహన ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శనను ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రారంభించారు. 18 సంవత్సరాల వయస్సు నిండిన వారు ఓటర్లుగా నమోదు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నోడల్ అధికారి బి.రామారావు, ఏఎంసీ ఛైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు, తహసీల్దారు శ్రీరామకృష్ణ, ఎంపీడీవో సుమమాలిని, సర్పంచి ఐలపోగు భాగ్యలక్ష్మి, ఆర్ఐ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కోడి పందేలు నిర్వహిస్తే చర్యలు

వీరులపాడు, న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ సందర్భంగా కోడి పందేలు, జూదం నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నందిగామ గ్రామీణ సీఐ మూర్తి హెచ్చరించారు. జుజ్జూరు పోలీసు అవుట్‌పోస్ట్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కోడి పందేలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కంచికచర్ల-మధిర రోడ్డులో సీసీ కెమెరాలు ఏరాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పి.కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

మీరూ స్పందించండి

మీరు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై స్పందించండి. యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లేందుకు 'ఈనాడు' వేదికగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా సమస్యను ఫొటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా వివరించి వాట్సప్ ద్వారా మీ పేరుతో సహా పంపడమే

వాట్సప్ నంబర్లు: నందిగామ: 80085 74713
నందిగామ గ్రామీణం: 80085 74717
కంచికచర్ల: 98483 17399
కంచికచర్ల గ్రామీణం: 79933 00488
వీరులపాడు: 93944 50114

నందిగామలో
విజయా: ఒక్క క్షణం
మయూరి: ఎంసీఏ

కంచికచర్లలో: పీవీఆర్ సినీ ప్లెక్స్ స్క్రీన్ I: ఇన్సిడియస్, **స్క్రీన్ 2 :** దేవిశ్రీ ప్రసాద్, **శ్రీనివాస :** ఎంసీఏ

కూరగాయల ధరలు

నందిగామ: రైతుబజారులో (నిన్నటివి): వంకాయ రూ. 10, బెండకాయ రూ.20, బీరకాయ రూ.28, దొండకాయ రూ.20, టమాట 10, దోస రూ.18, కాకర రూ.20, గోరు చిక్కుళ్లు రూ.18, మిర్చి రూ.20, అరటి రూ 5, పొట్లకాయ రూ. 16, మునగకాయ రూ. మూడు, రూ. రెండు, క్యాబేజీ రూ.14, క్యారెట్ రూ 38, బీట్‌రూట్ రూ.18, బంగాళదుంప రూ.13, ఉల్లిపాయలు రూ.40, బీన్స్ రూ. 22, క్యాప్సికం రూ.40, కంద రూ.24, చామదుంపలు రూ. 32, కీరదోస రూ.12, ఆకుకూరలు కట్ట రూ.రెండు, వెల్లుల్లి రూ.46, అల్లం రూ.32, చింతపండు రూ.210, 200

కంచికచర్ల: రైతుబజారులో (నిన్నటివి) టమాట రూ.10, వంకాయ రూ.10 బెండ రూ.18, మిర్చి రూ.20, కాకర రూ.20, బీర రూ.26, క్యాలీఫ్లవర్ రూ. 10 క్యాబేజీ రూ. 14, క్యారెట్ రూ.40, దొండ రూ.20, బంగాళదుంప రూ. 14, ఉల్లిపాయలు రూ.40, గోరుచిక్కుళ్లు రూ.18, దోసకాయ రూ.18, సొరకాయ రూ.8, పొట్లకాయ రూ.13, అరటి రూ. 5, చిక్కుళ్లు రూ.32, చామదుంప రూ.33, మునగకాయ రూ.7 రూ.8, కంద రూ.25, బీట్‌రూట్ రూ.19, కీరదోస రూ.13, బీన్స్ రూ.23, చిలగడదుంప రూ.19, క్యాప్సికమ్ రూ.41, ఆకుకూరలు కట్ట రూ.2.5, కొత్తిమీర కట్ట రూ.3 రూ.5, పుదీనా కట్ట రూ.3, రూ.5

గ్యాస్ సమాచారం

తిరుమలగిరి గ్యాస్ ఏజెన్సీ, నందిగామ ✦ బుక్ చేసిన 48 గంటల్లో గ్యాస్ సరఫరా చేస్తున్నారు. ✦ కార్యాలయ ఫోన్ నెం: 275238 ✦ డీలర్ నెం: 9493152238
✦ పర్యవేక్షణాధికారి(పౌరసరఫరాల శాఖ, డిప్యూటీ తహసీల్దారు, నెం: 7730077866

చందర్లపాడు: ఈ నెల 2వ తేదీ లోపు బుక్ చేసుకున్న వారికి లోడ్ వచ్చిన వెంటనే సిలిండర్లు ఇస్తామని మణి ఇండేన్ గ్యాస్ డీలర్ శ్యామ్‌ప్రసాద్ తెలిపారు.
✦ డీలరు ఫోన్ నెంబరు: 9493681591 ✦ పర్యవేక్షణాధికారి ఫోన్ నెంబరు: 7730077866

నందిగామ

నేటి నుంచి పరిటాలలో సువార్త పండగలు

పరిటాల(కంచికచర్ల గ్రామీణం)న్యూస్‌టుడే: పరిటాల కీస్తు సంఘం ప్రార్థనా మందిరంలో ఆదివారం నుంచి మంగళవారం వరకు నూతన సంవత్సర సువార్త పండగలు నిర్వహించనున్నట్లు నియోజకవర్గ క్రీస్తు సంఘం ఫెలోషిప్ అధ్యక్షుడు ఎం.రాజేంద్రకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో పలువురు సువార్తకుల ప్రసంగాలతో పాటు ఆటల పోటీలు, బైబిల్ క్విజ్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలకు అడ్డుకట్ట


మాట్లాడుతున్న డీఎస్పీ రాధేష్‌మురళి

నందిగామ, న్యూస్‌టుడే: సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అదుపు చేయవచ్చని డీఎస్పీ రాధేష్‌మురళి తెలిపారు. స్థానిక కమ్మ కల్యాణ మండపం ఆవరణలో శనివారం రాత్రి పట్టణంలోని అపార్టుమెంట్లు, దేవాలయాలు, చర్చిలు, మసీదుల ప్రతినిధులకు సీసీ కెమెరాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాలు అడ్డుకోవడానికి, జరిగినా వెంటనే నిందితులను పట్టుకునేందుకు కెమెరాలు బాగా ఉపయోగపడతాయన్నారు. ప్రతి అపార్టుమెంట్‌లో, దేవాలయాలు, చర్చిలు, మసీదులు, అన్ని దుకాణాల వద్ద వటిని ఏర్పాటు చేయాలని కోరారు. ఇటీవల కంచికచర్లల్లో మహిళ హత్య కేసులో నిందితుడ్ని సీసీ కెమెరాల్లో నిక్షిప్తమైన దృశ్యాల ఆధారంగా పట్టుకున్నామన్నారు. పోలీసుల సంఖ్య తక్కువగా ఉందని, నేరాలను అడ్డుకునేంత మంది లేరని చెప్పారు. విలువైన వస్తువులను బ్యాంక్ లాకర్లల్లో భద్రపరుచుకోవాలని సూచించారు. వచ్చే నెలాఖరులో పోలీసు స్టేషన్ భవనం ప్రారంభిస్తామన్నారు. ఊరికి వెళ్లినప్పుడు ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్ ద్వారా సమాచారమిస్తే సీసీ కెమెరాలు అమర్చి నిఘా ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఐ పి.వి.రమణ, ఎస్సైలు ఏసోబు, సురేష్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు నకిరికంటి విశ్వేశ్వరరావు, సాయిఅయ్యప్ప దేవాలయం ఛైర్మన్ శాఖమూరు వంశీధర్, మసీదు ప్రతినిధులు కరీముల్లా, ఖాజా, బంగారు దుకాణాల సంఘం అధ్యక్షుడు గొల్లపూడి వెంకట కృష్ణారావు, చైతన్య కళాశాల ఛైర్మన్ అమరనేని రమేష్‌బాబు, కాకతీయ పాఠశాల అధినేత కాపా రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.



స్థానిక డీవీఆర్ కాలనీలోని 18వ వార్డులో శనివారం చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. నగర పంచాయతీ వైస్‌ఛైర్‌పర్సన్ వడ్డెల్లి అశోకకుమారి, తెలుగు యువత జిల్లా నాయకుడు వడ్డెల్లి శ్రీనివాసరావు వాటిని అందజేశారు.

-న్యూస్‌టుడే, నందిగామ

విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షునిగా వీరాచారి

చందర్లపాడు, న్యూస్‌టుడే: గాయత్రి విశ్వబ్రాహ్మణ్య సంఘం అధ్యక్షునిగా ములుగు వీరాచారిని నియమించారు. చందర్లపాడులో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో కార్యదర్శిగా రొంపిచర్ల శ్రీకాంత్, కోశాధికారిగా కూరపాటి గిరిబాబు, ఉపాధ్యక్షునిగా పడకండ్ల వీరబ్రహ్మాచారి, సహాయ కార్యదర్శిగా ఆయంచ ప్రసాద్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బాణాల భాగేశ్వరరావు, రొంపిచర్ల ధర్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.

ఆటల పోటీల్లో బాలికల ప్రతిభ


విజేతలతో ఉపాధ్యాయులు

కంచికచర్ల, న్యూస్‌టుడే: జగ్గయ్యపేట బాలుర ఉన్నత పాఠశాలలో ఇటీవల నిర్వహించిన 81వ గ్రిగ్ మెమోరియల్ డివిజన్ ఆటల పోటీల్లో కంచికచర్ల జడ్పీ ఉన్నత పాఠశాల బాలికలు పలు విభాగాల్లో ప్రతిభ కనబర్చారని ప్రధానోపాధ్యాయుడు కె.వెంకటేశ్వర్లు తెలిపారు. అండర్-17 సీనియర్స్ విభాగంలో త్రోబాల్ విన్నర్స్, టెన్నికాయిట్‌లో రన్నర్స్, అండర్-14 జూనియర్స్ విభాగంలో త్రోబాల్, వాలీబాల్, టెన్నికాయిట్‌లలో విన్నర్స్ గానూ నిలిచారు. విజేతలను కార్యదర్శి జి. విజయ్‌పాల్, పీడీ సీహెచ్.పార్వతి, పీఈటీలు ఎస్. రాజు, కె.వీరవనిత తదితరులు అభినందించారు.

ఘనంగా అయ్యప్ప పడి పూజ

నందిగామగ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక రైతుపేటలో శుక్రవారం రాత్రి మన్నెం శ్రీరామ్మూర్తి 18వ అయ్యప్ప మాల ధారణను పురస్కరించుకుని పడి పూజ (నారికేళపూజ)ను ఘనంగా నిర్వహించారు. జగ్గయ్యపేటకు చెందిన గురుస్వామి మురుగన్ పడి పూజ, కలశ పూజలు చేశారు. మౌళి గురుస్వామి భక్తి గీతాలు ఆలపించారు. సమీప గ్రామాల నుంచి వచ్చిన దీక్షాధారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మహంకాళి వెంకన్న గురుస్వామి, సుబ్రహ్మణ్య గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు బియ్యం పంపిణీ

నందిగామగ్రామీణం: స్థానిక సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద శనివారం లయన్స్ క్లబ్, సత్య దివ్యాంగుల సేవాసంస్థల ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ చేశారు. 50 మంది దివ్యాంగులకు ఒక్కొక్కరికి 10 కిలోల బియ్యం అందజేశారు. పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు తొర్లికొండ సీతారామయ్య, కార్యదర్శి కె.లక్ష్మీకాంత్, జల్లా రవి, కోటిసూర్యం, నటరాజ్, వెంకటనర్సయ్య, చల్లా గాంధీ, ఎంవీ సత్యనారాయణ, రామారావు పాల్గొన్నారు.

చెంబుకు ఖననం


పల్లగిరిలో చెంబుకు అంతిమయాత్ర నిర్వహిస్తున్న విద్యార్థులు


తుర్లపాడులో..

పల్లగిరి, మాగల్లు, (నందిగామగ్రామీణం), కంచికచర్ల, తుర్లపాడు(చందర్లపాడు),న్యూస్‌టుడే: మండలంలోని పల్లగిరి ఎంపీయూపీ, మాగల్లు జడ్పీ ఉన్నత పాఠశాలల విద్యార్థులు శనివారం చెంబుకు అంతిమయాత్ర నిర్వహించారు. దానిని ఖననం చేశారు. ప్రతీ ఒక్కరు మరుగుదొడ్లు వినియోగించాలని, బహిరంగ మల మూత్ర విసర్జన మానాలని నినాదాలు చేశారు. చందర్లపాడు మండలం తుర్లపాడు ఉన్నత పాఠశాల విద్యార్థులు చెంబుకు పాడె కట్టారు. చెంబు చచ్చింది.. ఆత్మ గౌరవం బతికిందని నినాదాలు చేస్తూ గ్రామంలో ప్రదర్శనగా వెళ్లారు. అనంతరం ఖననం చేశారు. కంచికచర్ల గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చెంబును వీధుల్లో, జాతీయ రహదారిపై ఊరేగించి శవయాత్ర నిర్వహించారు. పాఠశాల విద్యార్థులతో కలిసి ప్రదర్శనగా వెళ్లారు.


కంచికచర్లలో అవగాహన కల్పిస్తున్న ఎంపీపీ ప్రశాంతి

జాతీయ స్థాయి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

పరిటాల(కంచికచర్ల గ్రామీణం)న్యూస్‌టుడే: విజయవాడ గ్రామీణ మండలం ఎనికేపాడులోని ఎస్ఆర్‌కే ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన ప్రాజెక్టు ఎక్స్‌పోలో అమ్రితసాయి కళాశాల విద్యార్థులు బహుమతులు సాధించారని సీఈవో సాయిమనోజ్ తెలిపారు. ఈఈఈ విద్యార్థులు వి.నాగరాజు, కుమార్, వి.గోపీనాథ్, ముస్తఫా ఆటోమేటిక్ ఫేజ్ సెలక్టర్ ప్రాజెక్టును ప్రదర్శించి ప్రథమ బహుమతి సాధించారన్నారు. సివిల్ విద్యార్థులు కూడా పలు అంశాల్లో ప్రథమ బహుమతి సాధించారని చెప్పారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రిన్సిపల్ ఎం.శశిదర్, పి.చిరంజీవి, అధ్యాపకులు అభినందించారు.

విద్యార్థులు లక్ష్యంతో చదవాలి

నందిగామగ్రామీణం: విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పరచుకుని ఆత్మవిశ్వాసంతో చదవాలని హైదరాబాద్‌లోని ప్రపంచ మేధావుల విజ్ఞాన కేంద్రానికి చెందిన వ్యక్తిత్వ వికాస నిపుణుడు చలసాని శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక కేవీఆర్ కళాశాలలో శనివారం ఇంటర్ విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులు సాంకేతికతపై అవగాహన పెంచుకుని రాణించాలని సూచించారు. బీకాం విద్యార్థులకు అతిథి అధ్యాపకులు సీఎస్ఆర్ మణికిరణ్ వాణిజ్యశాస్త్రంపై అవగాహన కల్పించారు.

చంద్రన్న బీమా పరిహారం అందజేత


గొల్లమూడిలో పరిహారం అందజేస్తున్న తెదేపా జిల్లా అధికార ప్రతినిధి రవి

గొల్లమూడి(నందిగామ), న్యూస్‌టుడే: మండలంలోని గొల్లమూడి గ్రామంలో కటారపు కొండయ్య మృతి చెందడంతో చంద్రన్న బీమా పథకంలో ఆయన కుటుంబానికి రూ.రెండు లక్షలు మంజూరయ్యాయి. ముందుగా మట్టి ఖర్చుల కింద ఆయన భార్య మహాలక్ష్మికి రూ.ఐదు వేలు తెదేపా జిల్లా అధికార ప్రతినిధి బత్తిన రవి, సర్పంచి మోర్ల తిరుపతయ్య, సొసైటీ అధ్యక్షుడు గాదెల బాబు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల ప్రధాన కార్యదర్శి అమరేసు కోటేశ్వరరావు, బీమా మిత్ర పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

చింతలపాడు(చందర్లపాడు), న్యూస్‌టుడే: మండలంలోని చింతలపాడులో లబ్ధిదారులకు చంద్రన్న బీమాను జడ్పీటీసీ సభ్యుడు వాసిరెడ్డి ప్రసాద్ శనివారం అందజేశారు. ఇటీవల మరణించిన షేక్ సుభానీ, గోపిశెట్టి గంగేశ్వరరావు కుటుంబ సభ్యులకు రూ. ఐదు వేలు చొప్పున నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి తుంగం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ముస్లింల మౌన ప్రదర్శన


తహసీల్దారు కార్యాలయ ఉద్యోగికి వినతిపత్రం అందజేస్తున్న ముస్లింలు

నందిగామగ్రామీణం, న్యూస్‌టుడే: తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో మసీదు మౌజన్ షేక్ ఫారఖ్‌ను హత్య చేయడాన్ని నిరసిస్తూ శనివారం ముస్లింలు మౌన ప్రదర్శన నిర్వహించారు. నియోజకవర్గంలోని ముస్లిం నాయకులు ప్రదర్శనగా తహసీల్దారు కార్యాలయానికి చేరుకున్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని కార్యాలయ ఉద్యోగికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పెద్ద మసీదు ముతవల్లి ఎండీ రాజమహేంద్రవరంలో చోటుచేసుకున్న ఘటనను ఖండించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు షేక్ కరీముల్లా, రషీద్, న్యాయవాది అమీన్, అబ్దుల్ రవూఫ్, గులాం, జాని, రహీం, మహమూద్, షేక్ కరీముల్లా, బాబు, మసీదుల ముర్షద్‌లు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు పుస్తకాల వితరణ

నందిగామగ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలకు శనివారం దాత చల్లా వెంకటనర్సయ్య దంపతులు పుస్తకాలు వితరణగా అందజేశారు. గ్రంథాలయంలో చదువుకునేందుకు రూ.2 వేల విలువైన పుస్తకాలను ప్రధానోపాధ్యాయుడు ఆర్.రాంబాబుకు అందజేశారు.



ద్వారక - జ్యూ మంజి, **తిరుమల** - ఎంసీఏ, **సత్యనారాయణ** - అడ్వెంచర్, **మినీ సత్యనారాయణ** - ఒక్క క్షణం,

గ్యాస్ సమాచారం

లక్ష్మి, వైష్ణవి గ్యాస్ ఏజెన్సీలో ఈనెల 5వ తేదీ వరకు నమోదు చేసుకున్న వినియోగదారులకు ఈ నెల 8న గ్యాస్ అందజేస్తారు.

నూజివీడు



ఉల్లి-40, వంగ-10, బెండ-20, దొండ -22, టమాటా-10, సొర -8, దోస -20, బంగాళదుంప-14, మిర్చి -21, కాకర-22, బీర-30, క్యాబేజి -15, క్యారెట్ -44, చిక్కుడు-30, గోరు చిక్కుళ్లు-20, పొట్ల-13, అరటి-6, బీట్‌రూట్-22, కంద-26, చామ-36, బీన్స్-24, ములగ 10, క్యాప్సికమ్-42, కీర-14, గుడ్డు-4.20, కొత్తిమీర-6/3, పుదీనా-6, నిమ్మ-12/10 (నిన్నటివి).

పోలవరం.. రైతులకు వరం

✦ ఏపీ అంటే.. అమరావతి పోలవరం ✦ ఎంపీ మాగంటి బాబు





పాత రావిచర్ల సభకు హాజరైన గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న ఎంపీ, అధికారులు

పాత రావిచర్ల, రావిచర్ల, బోర్వంచ, (నూజివీడు రూరల్), న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పోలవరంను 2019 నాటికి పూర్తి చేస్తారని, ఇది రైతులకు ఓ వరమని ఏలూరు ఎంపీ మాగంటి వెంకటేశ్వరరావు(బాబు) తెలిపారు. ఏపీ అంటే అమరావతి, పోలవరం అనే స్లోగన్‌ను గుర్తించుకోవాలని సూచించారు. తన హయాంలో ఈ ప్రాజెక్టు పూర్తవడం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. శనివారం మండలంలోని పాత రావిచర్ల, రావిచర్ల జన్మభూమి మన ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండల ప్రత్యేకాధికారి డీఎఫ్‌వో బెనర్జీ, ఎంపీడీవో పానెం అనూరాధ పర్యవేక్షించారు. ఎంపీ మాట్లాడుతూ.. చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తయితే మెట్ట సస్యశ్యామలం అవుతుందని చెప్పారు. రైతులు, ప్రజాప్రతినిధులు పోలవరం సందర్శించాలని సూచించారు. విద్యార్థుల చదువుల కోసం చంద్రబాబు రూ.లక్షల కోట్లు వెచ్చిస్తున్నారని చెప్పారు. అధికారులు చిత్తశుద్ధితో పథకాలను అమలు చేయాలని సూచించారు. కేవలం పింఛన్ల రూపంలోనే రూ.కోట్లు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. రైతులకు రుణమాఫీ, రైతు రథం, స్వయం సహాయక సంఘాలకు చేయూత ఇస్తున్నట్లు తెలిపారు. రావిచర్ల, పాతరావిచర్ల రెవెన్యూ గ్రామాల సమస్య త్వరలోనే పరిష్కారం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గ తెదేపా నాయకుడు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు.. మాట్లాడుతూ ఇంటింటికీ తెదేపాలో వచ్చిన సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారని చెప్పారు. ఆర్థిక, ఆర్థికేతర సమస్యలపై దృష్టిపెట్టినట్లు పేర్కొన్నారు. అనంతరం గర్భిణుల సీమంత కార్యక్రమంలో పాల్గొన్నారు. తహసీల్దారు విక్టర్‌బాబు, ఎంపీపీ టి.శ్రీనివాసరావు, తెదేపా రైతు కమిటీ జిల్లా అధ్యక్షుడు చిట్నేని శివరామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు అట్లూరి రమేష్, ఆయా గ్రామాల సర్పంచులు తులిమెల్లి సంజీవరావు, కాపా శ్రీనివాసరావు, ఎంపీటీసీ వెనిగెళ్ల సాంబశివరావు, మాజీ సర్పంచి నగేష్, తెదేపా నాయకులు నూతక్కి వేణుగోపాలరావు, తెదేపా మండల అధ్యక్షుడు పొట్లూరి సత్యనారాయణ, ఆబీద్, లావు ప్రసాద్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు. బోర్వంచ సభలో పంచాయతీలకు విద్యుత్తును తొలగించడం పైన జడ్పీటీసీ రాజు విద్యుత్తు అధికారులను నిలదీశారు. ఎంపీపీ శ్రీనివాసరావు విద్యుత్తును ఎందుకు తొలగించాల్సి వస్తోందో వివరించారు. సర్పంచి బాధ్యత తీసుకుని విద్యుత్తు, తాగునీరు, రహదారుల సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. పాల కేంద్రం అధ్యక్షుడు ఇబ్రహీం, సర్పంచి సయ్యద్ కుతుబుద్దీన్ ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.

'జన్మభూమి'లో సమస్యల వెల్లువ

నూజివీడు, న్యూస్‌టుడే : పట్టణంలోని 12, 13, 14వ వార్డుల్లో శనివారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు తమ సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. ఇళ్ల స్థలాలు, రేషను కార్డులు, పింఛన్లు ప్రధాన సమస్యలుగా నిలిచాయి. వాటిని పరిష్కరిస్తానని ఆర్డీవో, పట్టణ నోడల్ అధికారి చెరుకూరి రంగయ్య హామీ ఇచ్చారు. ప్రజలతో పాటు వార్డు కౌన్సిలరు సురేష్‌బాబు, తెదేపా, సీపీఎం నాయకులు కృష్ణంరాజు, జి.రాజులు సమస్యలను ఆయనకు విరించారు. ఎన్టీఆర్ కాలనీ లోతట్టు ప్రాంతమని వర్షాకాలంలో ముంపునకు గురవుతోందని చెప్పారు. 10నెంబరు రేషను దుకాణం రద్దు కావడం వల్ల దూరం వెళ్లాల్సి వస్తోందని, డీలర్లు తిప్పుతున్నారని వాపోయారు. రద్దయిన దుకాణానికి ఇన్‌ఛార్జిని ఏర్పాటు చేస్తామని, మరో దుకాణం ఏర్పాటుకు కృషి చేస్తానని ఆర్డీవో చెప్పారు. బహిరంగ మల విసర్జనపై అధికారులు అవగాహన కల్పించారు. లబ్ధిదారులకు రేషను కార్డులు, చంద్రన్న కానుకలను అందజేశారు. 12వ వార్డులో ప్రదర్శనగా వెళ్లి చెంబును పాతిపెట్టే కార్యక్రమం నిర్వహించారు. కమిషనర్ మల్లికార్జునరావు, డీఈఈ పి.పోలీస్, ఆర్ఐ నరసింహారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్, సీనియర్ అసిస్టెంట్ సూర్యనారాయణ, మున్సిపల్ ప్రతిపక్షనేత చెరుకూరి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.





సభకు హాజరైన ప్రజలు, ఆర్డీవోకు సమస్యలు వివరిస్తున్న 14వ వార్డు వాసులు

వేదిక విషయమై నిరసన

చీపురుగూడెం, (చాట్రాయి): ప్రజల సమస్యలను పరిష్కారం చేయాలనే లక్ష్యంతో ఏర్పాటు చేస్తున్న జన్మభూమి గ్రామ సభ వేదికను సొంత స్థలాల్లో ఏర్పాటు చేయడంపై ఎంపీటీసీ సభ్యుడు రామచంద్రరావు నిరసన వ్యక్తం చేశారు. చీపురుగూడెంలో శనివారం పంచాయతీ కార్యాలయం వద్ద కాకుండా వేరే స్థలంలో జన్మభూమి సభ ఏర్పాటు చేశారు. విపక్షాలకు చెందిన ప్రజాప్రతినిధి సభకు రాకుండా చూడాలనే ఆలోచనతోనే ఇలా చేశారని రామచంద్రరావు ఆరోపించారు. దీనిపై కార్యకర్తలతో కలిసి పంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తున్నామని పేర్కొన్నారు. దీనిపై తహసీల్దారు బాలకృష్ణారెడ్డిని వివరణ కోరగా.. స్థలాభావంతోనే అనువుగా ఉన్న స్థలంలో ఏర్పాటు చేశామని తెలిపారు. పంచాయతీ కార్యాలయాలు రహదారి పక్కనే ఉన్నాయన్నారు. రాకపోకలకు ఇబ్బందిగా ఉంటుందని, ప్రజలకు అవగాహన కల్పించాలనే నిర్ణయంతో సభా వేదికను మార్చినట్లు వెల్లడించారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం



వట్టిగుడిపాడులో మాట్లాడుతున్న ఏలూరు ఎంపీ మాగంటిబాబు

వట్టిగుడిపాడు, ఈదులగూడెం, కలటూరు(ఆగిరిపల్లి), న్యూస్‌టుడే : మండల పరిధిలోని వట్టిగుడిపాడు, ఈదులగూడెం, కలటూరు గ్రామాల్లో శనివారం జన్మభూమి-మాఊరు గ్రామ సభలు నిర్వహించారు. ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయంగా పనిచేస్తున్నారని ఏలూరు ఎంపీ మాగంటి బాబు అన్నారు. వట్టిగుడిపాడులో సభలో ఆయన మాట్లాడుతూ.. అన్నివర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉన్నారని, ప్రతి కుటుంబానికి నెలకు రూ.10వేలు ఆదాయం వచ్చేలా ప్రణాళిక చేస్తున్నారని చెప్పారు. అధికారులందరూ కష్టపడి పని చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచి చిమట లక్ష్మీతిరపతమ్మ, ఎంపీటీసీ సింహాద్రి రంగారావు, తెదేపా నియోజకవర్గ నాయకులు నూతక్కివేణు గోపాలరావు, తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు అట్లూరి రమేష్, మండల నాయకులు పల్లగాని వెంకటేశ్వరావు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

❖ బడుగు వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా సీఎం చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారని నియోజకవర్గ తెదేపా నాయకుడు ముద్దరబోయిన వెంకటేశ్వరావు అన్నారు. ఈదులగూడెం గ్రామ సభలో మాట్లాడుతూ.. కుటుంబ వికాసం, మహిళా సాధికార కమిటీలు తదితర కార్యక్రమాల ద్వారా సంక్షేమ ఫలాలు అందరికీ అందేలా కృషి చేస్తున్నారని తెలిపారు. వైద్యశిబిరంలో ఆయన పరీక్షలు చేయించుకున్నారు. కలటూరులో గ్రామసభలో తహసీల్దారు సి.హెచ్.ఉమామహేశ్వరావు ప్రసంగించారు. ఎంపీడీవో గౌసియా బేగం, ఎంఈవో పి.రత్నకుమార్, అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, సర్పంచులు ఈలప్రోలు మల్లీశ్వరి, కె.రాజ్యలక్ష్మి, ఎంపీటీసీలు, తెదేపా రైతు జిల్లా అధ్యక్షుడు చిట్నేని శివరామకృష్ణ, తెదేపా మండలాధ్యక్షులు కొండా మంగయ్య, తెదేపా నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు మడుపల్లి గోపాల్, తదితరులు పాల్గొన్నారు. జన్మభూమి కార్యక్రమం సందర్భంగా అట్లూరి వెంకట రవీంద్ర శనివారం విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. తొలి మూడు స్థానాల్లో నిలిచిన వారికి బహుమతులు అందజేశారు.



ఈదులగూడెం సభలో మాట్లాడుతున్న ముద్దరబోయిన

ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే లక్ష్యం



లబ్ధిదారుడికి చంద్రన్న బాండ్ అందజేస్తున్న అధికారులు



కోటపాడు జన్మభూమి సభకు హాజరైన మహిళలు

కోటపాడు, చీపురుగూడెం (చాట్రాయి): ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే జన్మభూమి లక్ష్యమని మండల ప్రత్యేకాధికారి బి.ప్రసాద్ తెలిపారు. కోటపాడు, చీపురుగూడెం గ్రామాల్లో శనివారం జన్మభూమి గ్రామ సభలు నిర్వహించారు. సర్పంచులు పరసా జ్యోతి, ఘంటశాల మన్మథరావు అధ్యక్షత వహించారు. ప్రత్యేకాధికారి మాట్లాడుతూ.. పథకాలపై ప్రజలకు అవగాహన పెంచి, సద్వినియోగం చేసుకునేలా చేస్తున్నట్లు చెప్పారు. తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పారదర్శకంగా పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ పథకంలో అమలు చేస్తున్న కార్యక్రమాలను ఏపీవో మున్ని తెలిపారు. ఎన్టీఆర్ జలసిరి, భూగర్భ జలాల పెంపుదల తదితర కార్యక్రమాలు వివరించారు. ఎంపీటీసీ సభ్యురాలు బూబత్తుల మాధవి, తహసీల్దారు బాలకృష్ణారెడ్డి, ఎంపీడీవో వెంకటరమణ, ఈవోఆర్డీ ప్రభాకరరావు, ఏపీఎం సాంబశివరావు, ఏఈ కృష్ణ, ఎస్సై కన్నప్పరాజు, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేశ్వరరావు, నాయకులు పూర్ణచంద్రరావు, విజయచౌదరి, చెన్నారావు, బెనర్జీ, జగదీష్ పాల్గొన్నారు.

నూజివీడు

చదువుకు ఆటంకం లేకుండా ప్రోత్సాహం

చాట్రాయి: విద్యార్థుల ఉన్నత చదువులకు ఆటంకం లేకుండా తెదేపా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తోందని తెదేపా కార్యనిర్వాహక జిల్లా కార్యదర్శి మందపాటి బసవారెడ్డి తెలిపారు. చాట్రాయి పంచాయతీ కార్యాలయంలో శనివారం ఉపకార వేతనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచి కోట జోషితో కలిసి లబ్ధిదారులకు పత్రాలు అందజేశారు. కార్యదర్శి సురేష్, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



ఆత్మగౌరవం కాపాడుకుంటాం

చెంబుకు శవయాత్రలు..



దేవరగుంటలో చెంబు శవయాత్ర నిర్వహిస్తున్న విద్యార్థులు



ముసునూరులో..

దేవరుగుంట, గొల్లపల్లి, తుక్కులూరు, మీర్జాపురం,(నూజివీడు రూరల్), న్యూస్‌టుడే : మండలంలోని పలు గ్రామాలలో ఆత్మగౌరవదీక్షల్లో భాగంగా ఆయా గ్రామాల అధికారులు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. చెంబుకు శవయాత్రలు నిర్వహించి ఆలోచింప చేశారు. శనివారం మండలంలోని దేవరగుంటలో ఎంపీడీవో కార్యాలయ సూపరిటెండెంట్ బాలశంకరరావు, గొల్లపల్లిలో అన్నే రామకృష్ణయ్య జడ్పీ పాఠశాల ఉపాధ్యాయ బృందం, తుక్కులూరులో సర్పంచి ఎస్‌కే. నాగూర్‌బీ, మీర్జాపురంలో ఉపాధ్యాయలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్‌ఎం, ఆశ కార్యకర్తలు ఈ కార్యక్రాల్లో పాల్గొన్నారు. దేవరగుంటలో చెంబును ఓ కర్రకు కట్టి ఊరేగించారు. మరుగుదొడ్లు వినియోగించండి అంటూ నినాదాలు చేశారు. గొల్లపల్లిలో కార్యదర్శి కీర్తిరాజు, ఉపాధ్యాయులు స్టాన్లీ ప్రభాకర్, వ్యాయామోపాధ్యాయుడు రవీంద్ర తదితరులు పాల్గొన్నారు. తుక్కులూరులో కార్యదర్శి శ్రీనివాస్, మీర్జాపురంలో వీఆర్వో మేరి తదితరులు పాల్గొన్నారు.

చనుబండ, (చాట్రాయి) : ఆత్మగౌరవ దీక్ష కార్యక్రమంలో భాగంగా శనివారం చనుబండలో విద్యార్థులు చెంబు చచ్చింది ఆత్మ గౌరవం బతికింది కార్యక్రమం నిర్వహించారు. పాడె కట్టి ఊరేగించారు. ప్రధానోపాధ్యాయుడు రత్తయ్య పాల్గొన్నారు.

బలివే, యల్లాపురం (ముసునూరు): ఆత్మగౌరవ దీక్షలో భాగంగా మండల కేంద్రమైన ముసునూరులో శనివారం ఎంపీడీవో కె. పార్థసారథి, తహసీల్దారు కె. బి. సీతారాం ఆధ్వర్యంలో అట్టహాసంగా చెంబు శవ యాత్ర నిర్వహించారు. చెంబును పాతి పెట్టి తమ ఆత్మ గౌరవం నిలుపుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ప్రదర్శనగా తీసుకువెళ్లి ఊరి వెలుపల పాతి పెట్టారు. ఈవోపీఆర్డీ శంకరరావు ఇతర అధికారుల పాల్గొన్నారు. జన్మభూమి- మాఊరులో భాగంగా శనివారం యల్లాపురం, బలివే గ్రామాల్లో జన్మభూమి సభలు నిర్వహించారు. ప్రత్యేక అధికారి వెంకటేష్ మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం పలు పథకాలు అమలు చేస్తోందన్నారు. వాటిని వినియోగించుకోవాలని సూచించారు. ఇళ్లు, ఇళ్ల స్థలాలు లేక రహదారి మార్జిన్లలో నివాసముంటున్న తమకు ఇళ్ల స్థలాలు, రుణాలు ఇప్పించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ మల్లిపెద్ది విజయ, మధుసూదనరావు, జడ్పీటీసీ సభ్యుడు చిలుకూరి వెంకటేశ్వరరావు, ఎంపీడీవో పార్థసారథి, ఇతర అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



చనుబండలో

ఓటు విలువ తెలుసుకోండి

నూజివీడు : ఓటు హక్కు గలవారు, హక్కు పొందబోయే వారు విధిగా దాని విలువ తెలుసుకోవాలని ఆర్డీవో చెరుకూరి రంగయ్య అన్నారు. శనివారం స్థానిక చినగాంధీబొమ్మ కూడలిలో స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటు హక్కు వినియోగంపై ఎస్‌ఆర్‌ఆర్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులతో అవగాహన ప్రదర్శన, మానవ హారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఓటు వినియోగంలో ప్రలోభాలకు గురి కాకూడదన్నారు. మంచి వ్యక్తికి ఓటు వేయాలని సూచించారు. కార్యక్రమంలో డీవైఈవో రవిసాగర్, ఎన్నికల డీటీ జగన్నాథరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రకటన

మా క్లయింటు తమిళనాడ్ మర్కంటైల్ బ్యాంకు లిమిటెడ్, విజయవాడ-1 తరపున బ్రాంచి మేనేజర్ గారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా- కృష్ణాజిల్లా, ఆగిరిపల్లి మండలం, నెక్కలంగొల్లగూడెం గ్రామ కాపురస్థులు కూరాకుల రామారావుగారి కుమారుడు గంగాధరరావుగారు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిలో గృహనిర్మాణ నిమిత్తం మా క్లయింటు బ్యాంకుకు లోను కొరకు దరఖాస్తు చేసుకొని సదరు లోనుకు గాను ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని మా క్లయింటు బ్యాంకుకు తనఖా చేయుటకు ఏర్పాటు చేసుకొనియున్నారు. ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి సదరు గంగాధరరావుగార్కి ది. 23-10-2017న వారి తండ్రిగారైన కూరాకుల రామారావుగారి వద్ద నుంచి గన్నవరం సబ్‌రిజిస్ట్రారువారి ఆఫీసులో రిజిస్టర్ కాబడిన దఖలు దస్తావేజు నెం. 6967/2017 ద్వారా సంక్రమించినదనిన్ని మరియు సదరు కూరాకుల రామారావుగార్కి వారి తాతగారైన బొల్లిగర్ల వెంకయ్యగారు ది. 23-8-1990న వ్రాయించి గన్నవరం సబ్‌రిజిస్ట్రారువారి ఆఫీసులో దస్తావేజు నెం. 56/90గా రిజిస్టర్ కాబడిన వీలునామా ద్వారా సంక్రమించినదనిన్ని తెలియజేయుచున్నారు. కావున ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవరికైననూ ఎట్టి అభ్యంతరములు, క్లయిములు, హక్కులు, తనఖా, కోర్టు జప్తులు, భాగలబ్ధ తగాయిదాలు మరిఏవిధమైన లావాదేవీలు ఉన్నయెడల ఈ ప్రకటన వెలువడిన 7 రోజులలోగా తగిన ఆధారములతో, లిఖితపూర్వకముగా రిజిస్టర్ పోస్టు ద్వారా ఈ దిగువ అడ్రస్‌కు తెలియపర్చగలరు. గడువులోపు ఎట్టి అభ్యంతరములు రానియెడల ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని నిష్పేచి ఆస్తిగా భావించి మా క్లయింటు బ్యాంకు తనఖా చేసుకొని సదరు గంగాధరరావుగార్కి లోను మంజూరు చేయుదురు. గడువు దరిమిలా వచ్చు ఎట్టి అభ్యంతరములు మా క్లయింటు బ్యాంకును బైండు చేయజాలవు.

షెడ్యూలు: కృష్ణాజిల్లా, గన్నవరం సబ్‌రిజిస్ట్రారువారి యిలాకా ఆగిరిపల్లి మండలం, నెక్కలంగొల్లగూడెం గ్రామ ఆర్.ఎస్. నెం. 174/1 దాఖలా చ.గ. 193.6లు నివేశ్న స్థలముకు హద్దులు:- **తూర్పు:** ఉల్లం సరస్వతిగారి ఆస్తి, **దక్షిణం:** చిమట రావుగారి ఆస్తి, **పడమర:** ఉల్లం సుబ్బారావుగారి ఆస్తి, **ఉత్తరం:** జాయింటు దారి మరియు కూరాకుల రామారావుగారి మిగిలిన ఆస్తి.

Ketineni Venkateswara Rao, B.A; B.L;
Ketineni Bharathi, B.Com; B.L;
Advocates, # 29-19-67A, Dornakal Road,
Suryaraopet, **Vijayawada-520 002**
Ph: (O): 2441199, Cell: 98491 41199, 94922 41199

కోడి పందేలు నిర్వహిస్తే చర్యలు

ముసునూరు, న్యూస్‌టుడే : మండలంలో కోడిపందేలు, జూదం నిషిద్ధమని, దీనికి వ్యతిరేకంగా ఎవరైనా నిర్వహిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దారు కె. బి. సీతారాం హెచ్చరించారు. శనివారం సాయంత్రం ఆయన తన కార్యాలయంలో పోలీస్, ఇతర అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జూదం, కోడి పందేలు నిర్వహించిన వారికి ఆరు నెలల జైలు శిక్ష ఉంటుందని హెచ్చరించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ఎస్సై శివన్నారాయణ, ఎంపీడీవో కె. పార్థసారథి, ఈవోపీఆర్డీ శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

కోటపాడు (చాట్రాయి) : సంప్రదాయాల పేరుతో కోడి పందేలు నిర్వహించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోంటామని ఎస్ఐ కన్నప్పరాజు తెలిపారు. కోటపాడు గ్రామంలో ఆయన ప్రజలతో మాట్లాడారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా క్రీడలు నిర్వహించుకోవాలని సూచించారు. యువత వ్యసనాలకు లోనుకావద్దని చెప్పారు. తహసీల్దారు బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు.

ట్రాక్టర్ ఢీకొని యువకుడి దుర్మరణం

నెక్కలంగొల్లగూడెం(ఆగిరిపల్లి), న్యూస్‌టుడే : మండల పరిధిలోని నెక్కలంగొల్లగూడెంలో శనివారం బుర్రి రితీష్ కుమార్ (23) ట్రాక్టర్ ఢీకొని చనిపోయాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కనసానపల్లి గ్రామానికి చెందిన బుర్రి. వెంకటేశ్వరావు (వెంకన్న) కుమారుడు రితీష్ కుమార్ తండ్రిని నెక్కలం అడ్డరోడ్ దగ్గర దింపాడు. ద్విచక్రవాహనంపై తిరిగి కనసానపల్లి వస్తుండగా వడ్లబస్తాలతో కనసానపల్లి నుంచి నెక్కలంగొల్లగూడెం వైపు వెళుతున్న ట్రాక్టర్ అతిని ఢీకొట్టింది. దీంతో ఆ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదానికి కారణమైన నిందితుడిని అదుపులోకి తీసుకున్నామని ఎస్సై ఎం. లక్ష్మణ్ తెలిపారు. బుర్రి వెంకటేశ్వరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

నేడు సంక్రాంతి సంబరాలు

నూజివీడు: స్థానిక పీజీ కేంద్రంలో ఆదివారం ఉదయం 9 నుంచి సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నారు. ముగ్గుల పోటీలు, పనికిరాని వస్తువుల నుంచి ఉపయోగకర వస్తువుల తయారీ ప్రదర్శన, పండ్లు కూరగాయలతో బొమ్మలు తయారు చేయడం, వివిధ ఆటల పోటీలు, వెల్‌బేబీ షో, వాలు జడ-పూల జడ పోటీలు ఉంటాయని నిర్వాహకులు వివరించారు.

మహిళలకు ముగ్గుల పోటీలు

ఆగిరిపల్లి: సంక్రాంతి పండుగ పురస్కరించుకుని శోభనాపురం రోడ్డులో శ్రీ శోభనాచల రామకృష్ణ భజన మందిరం(రామాలయం)లో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సతీష్ తెలిపారు. ఆసక్తి గల మహిళలు, యువతులు పాల్గొనాలని కోరారు.

సంక్షిప్త సమాచారం

నూజివీడు, న్యూస్‌టుడే: భాజపా మజ్దూర్ మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశం ఈ నెల 7న జిల్లా అధ్యక్షుడు ఎం. రాజశేఖర్ అధ్యక్షతన మచిలీపట్నంలో నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి షేక్ అలీషా తెలిపారు. కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు కె. వెంకట సుబ్బారావు, భాజపా జిల్లా అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. నాగేశ్వరరావు, ఇతర ప్రధాన నాయకులు హాజరవుతారని తెలిపారు.

నూజివీడు: స్థానిక ఆర్టీసీ డిపోలో శనివారం స్వచ్ఛభారత్‌లో భాగంగా శనివారం గ్యారేజి ఆవరణ మొత్తం చెత్తను తొలగించి శుభ్రపరచారు. జిల్లాలోని అన్ని డిపోల సెక్యూరిటీ గార్డులు ఆవరణ మొత్తం చెత్తను తొలగించి, డంపింగ్ యార్డుకు తరలించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్(విజిలెన్స్) ఎంఎస్‌సి బోసు సారథ్యంలో సెక్యూరిటీ అధికారి ఎల్. మధుసూదనరావు, సీఎస్ఐ బి. దేవుళ్లు, ఇతర అధికారులు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నూజివీడు : స్థానిక సిద్ధార్థ కళాశాలలో శనివారం దసరా సంబరాలు నిర్వహించారు. పీజీ కేంద్ర ప్రత్యేక అధికారి ఆచార్య ఎంవీ బసవేశ్వరరావు హాజరయ్యారు. ఒలింపిక్స్ యోగా పోటీల్లో బంగారు పతకం సాధించిన టి. సాయి ప్రసన్న లక్ష్మిని సన్మానించారు. ఎస్. టి. హైరమత్ అవార్డు అందుకున్న బసవేశ్వరరావును సిద్ధార్థ విద్యా సంస్థల డైరెక్టర్ గొల్లపూడి రవిబాబు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎండీ ఇద్రిస్ సన్మానించారు.

చట్టాలపైన అవగాహన అవసరం



మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి బి.పద్మ

సిద్ధార్థనగర్ (నూజివీడురూరల్), న్యూస్‌టుడే : విద్యార్థులు చట్టాలపైన అవగాహన పెంపొందించుకోవాలని నూజివీడు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బి. పద్మ తెలిపారు. శనివారం మండలంలోని సిద్ధార్థనగర్ పాఠశాలలో విద్యార్థులకు న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాలబాలికలు విధిగా చదుకోవాలని సూచించారు. బాలకార్మికులుగా మారవద్దని హితవు పలికారు. విద్యార్థులకు అవసరమైన పలు చట్టాల గురించి వివరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. విక్రమ్‌కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగేంద్రరావు పాల్గొన్నారు.

మెట్ట ప్రాంతానికి నాణ్యమైన విద్యుత్తు

చీపురుగూడెం, (చాట్రాయి) న్యూస్‌టుడే : మెట్ట ప్రాంతంలో రైతులకు నాణ్యమైన వ్యవసాయ విద్యుత్తు అందించాలనే లక్ష్యంతో ఉప కేంద్రాలను నిర్మిస్తున్నామని ట్రాన్స్‌కో ఎస్ఈ ఎన్. వెంకటేశ్వరరావు తెలిపారు. చీపురుగూడెంలో రూ. 1.50 కోట్ల వ్యయంతో నిర్మించిన 33 కె.వి. విద్యుత్తు ఉప కేంద్రంలో విద్యుత్తు సరఫరాను శనివారం ఆయన ప్రయోగాత్మకంగా ప్రారంభించారు. అనంతరం రైతులతో మాట్లాడారు. నాణ్యమైన విద్యుత్తు అందించాలనే లక్ష్యంతో ఎనిమిదో విద్యుత్తు ఉప కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. డీఈ పి. రవీంద్రబాబు, ఏడీఏ పి. శ్రీనివాసులు, డీఈ వసంతరావు, సుధాకరరావు, సర్పంచి ఘంటశాల మన్మథరావు, తెదేపా నాయకులు బొట్టు విజయచౌదరి, బి. లక్ష్మణరావు, పాపోతు రాంబాబు, తెలుగు యువత జిల్లా కార్యదర్శి మందలపు జగదీష్ తదితరులు పాల్గొన్నారు. చాట్రాయి ఏఈ సంజయ్ మాట్లాడుతూ.. చీపురుగూడెం ఉప కేంద్రం ద్వారా మంకొల్లు, చీపురుగూడెం, పోతనపల్లి పరిధిలో 1800 వ్యవసాయ సర్వీసులకు సరఫరా చేస్తామని తెలిపారు.



నేడు గరికపర్రులో ఉచిత వైద్య శిబిరం

గరికపర్రు (తోట్లవల్లూరు), న్యూస్‌టుడే: మండలంలోని గరికపర్రు షిర్డీసాయిబాబా కల్యాణ మండపంలో లయన్స్ క్లబ్ ఆఫ్ గరికపర్రు ఆధ్వర్యంలో ఆదివారం విజయవాడ లయన్స్ క్లబ్ ఆఫ్ డైమండ్, ఆంధ్రా ఆస్పత్రి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గూడపాటి సీతారామాంజనేయులు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో అన్ని వ్యాధులకు వైద్యులు పరీక్షలు నిర్వహిస్తారని పేర్కొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

పామర్రు, న్యూస్‌టుడే: స్థానిక జమ్మిచెట్టు నుంచి ఫైర్‌స్టేషన్ వరకు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టామని 18వ వార్డు సభ్యుడు తాడిశెట్టి సాంబశివరావు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.6లక్షలతో ఈ రహదారి నిర్మాణం చేపట్టామన్నారు. ఫైర్‌స్టేషన్ ముందు నుంచి రాళ్లబండివారి చెరువు వరకు రూ.2లక్షల పంచాయతీ సాధారణ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

పోలవరం పూర్తి చేసి చరిత్ర సృష్టిస్తాం

మంత్రి ఉమామహేశ్వరరావు



వేదికపై ప్రసంగిస్తున్న మంత్రి ఉమామహేశ్వరరావు

కొండిపర్రు (గ్రామీణ పామర్రు), న్యూస్‌టుడే: గోదావరి నీటిని పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా కృష్ణాకు తరలించి డెల్టాను సస్యశ్యామలం చేశామని, 2019 నాటికి పోలవరం పూర్తి చేసి చరిత్ర సృష్టిస్తామని రాష్ట్ర నీటిపారుదల శాఖామంత్రి ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం పామర్రు మండలం కొండిపర్రులో నిర్వహించిన జన్మభూమి మా ఊరుకు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మూడేళ్ల క్రితం పంటల నుంచి రూ.2,500 కోట్లు ఆదాయం రాగా, గతేడాది రూ.2,500 కోట్లు వచ్చాయన్నారు. ప్రస్తుతం రూ.10 వేల కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. ఈ ఘనతంతా ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందని పేర్కొన్నారు. 2018లో పోలవరం నుంచి గ్రావిటీ ద్వారా నీటిని డెల్టాకు తీసుకురానున్నామని, జూన్ నాటికే సాగు నీరు అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. ప్రస్తుతం ఆరుతడి పంటలకు రైతులు నీరు అందించాలని కోరుతున్నారని తెలిపారు. ఆరుతడి పంటలతో పాటు, తాగునీటికి కూడా నీరు అందించనున్నామన్నారు. ప్రతిపక్షం అధికార కాంక్షతో పట్టిసీమపై తప్పుడు ప్రచారం చేస్తోందని, దాన్ని మానుకోవాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడులతో కలిసి లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. అర్హులైన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు. గ్రామంలోని 24 డ్వాక్రా గ్రూపులకు లింకేజీ రుణాలుగా రూ.1,06,88,000 గ్రామైక్య సంఘాల సభ్యులకు అందించారు. గ్రామ సీనియర్ తెదేపా నాయకుడు మార్తి కృష్ణమూర్తి మంత్రిని సన్మానించారు. గ్రామ సర్పంచి గుజవర్తి ఉదయభాస్కరరెడ్డి, ఎంపీపీ దగ్గుపాటి ఉష, కనకదుర్గమ్మ ఆలయ ట్రస్టుబోర్డు సభ్యుడు పామర్తి విజయశేఖర్, మండల తెదేపా అధ్యక్షుడు కుదువరల్లి ప్రవీణ్‌చంద్ర తదితరులు పాల్గొన్నారు.

పేదరికంలేని సమాజానికి కృషి

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే: పేదరికం లేని సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పామర్రు ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన పేర్కొన్నారు. మండలంలోని బొడ్డపాడు, చినపులిపాక, రొయ్యూరు గ్రామాల్లో శనివారం 'జన్మభూమి- మా ఊరు' గ్రామసభలు సర్పంచుల అధ్యక్షతన నిర్వహించారు. బొడ్డపాడులో ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజల సంక్షేమం కోసం 24 గంటలు నిరంతరం కష్టపడి పనిచేస్తున్నారని తెలిపారు. ఉద్యోగులు ప్రజల సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. రొయ్యూరులో జరిగిన సభలో మినుము పంటకు నష్ట పరిహారం, ఇసుక తవ్వకాలకు అనుమతి, పేదలకు ఇళ్ల స్థలాలు తదితర సమస్యలపై సభ ప్రారంభంలో గ్రామస్థులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు సభ వద్దకు దూసుకురావటంతో ఎస్సై ప్రసాద్, సిబ్బంది అడ్డుకున్నారు. వేదికపై ఉన్న ప్రజాప్రతినిధులు, అధికారులు వారిని వారించి అన్ని అంశాలు సభలో చర్చిస్తామన్నారు. అనంతరం మినుము పంట నష్టపరిహారం ఎంత మంది రైతులకు రాశారు, వారి పేర్లు, విస్తీర్ణం సభలో చదివి వినిపించని పేర్కొన్నారు. దీనిపై ఏవో శివప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలపై మినుము పంట ఉన్న 31 మంది రైతుల పొలాలను జియో ట్యాగింగ్ చేసి నష్టపరిహారం కోసం అందజేసినట్లు తెలిపారు. గతేడాది రైతులు అందరూ మినుమ పంట నష్టపోయినా కొంత మందికే పరిహారం రావడంపై రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయా సభలో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డుల పంపిణీ, గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు భోగిపండ్లను ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు, అధికారులు పోశారు. విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.



చినముత్తేవిలో సామూహిక సీమంతాలలో ఎంపీపీ మంగమ్మ తదితరులు

జమీదింటకుర్రు (పెదపారుపూడి), న్యూస్‌టుడే: గ్రామంలో ప్రధాన సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు నిధులు మంజూరు చేయాలని జమీదింటకుర్రు గ్రామస్థులు అధికారులకు వినతిపత్రమిచ్చారు.

జమీదింటకుర్రు (పెదపారుపూడి), న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం జన్మభూమి- మా ఊరు గ్రామ సభలను నిర్వహిస్తోందని ఎంపీపీ కాజా విజయలక్ష్మీ పేర్కొన్నారు. శనివారం కొర్నిపాడు, జమీదింటకుర్రు గ్రామంలో అధికారులు గ్రామసభలు నిర్వహించారు. ముందుగా సంక్రాంతి, భోగి మంటలు, రంగవల్లుల పోటీలను పర్యవేక్షించారు.

ఉపాధి పనులు ఎక్కడ చేశారో చూపాలి

బల్లిపర్రు (గ్రామీణ పామర్రు), న్యూస్‌టుడే: తమ గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పంటబోదెల తవ్వకం పనులు చేయకుండా చేశారని చెబుతున్నారని, అసలు ఎక్కడెక్కడ చేశారో చూపించాలని గ్రామస్థులు పలువురు అధికారులను నిలదీశారు. శనివారం మండలంలోని బల్లిపర్రులో జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు మాట్లాడుతూ గత ఏడెనిమిదేళ్లుగా తమకు జాబ్ కార్డులు ఉన్నాయని, ఉపాధి పనులు కల్పించడం లేదని పేర్కొన్నారు.



బొడ్డపాడు సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కల్పన

పెదముత్తేవి (కూచిపూడి), న్యూస్‌టుడే: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పాలన చేస్తున్నారని పామర్రు ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన అన్నారు. మొవ్వ మండలం పెదముత్తేవిలో జన్మభూమి - మా ఊరు గ్రామ సభను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలుశాఖల అధికారులు ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. సామూహిక సీమంతాలు జరిపారు. గ్రామంలో 12డ్వాక్రా గ్రూప్‌లకు రూ.37.74లక్షల బ్యాంకు లింకేజి రుణాల చెక్కును అందించారు. అలాగే చంద్రన్న బీమా పథకం కింద 68 మంది విద్యార్థులకు రూ.81,600 ఉపకార వేతనాలను అందించారు. ఎంపీపీ మంగమ్మ, వైస్ ఎంపీపీ వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

చినముత్తేవిలో...

మొవ్వ మండలం చినముత్తేవిలో జరిగిన జన్మభూమిలో సర్పంచి మునిపల్లి కోటయ్య, ఎంపీటీసీ రాజులపాటి నాగశ్రీలక్ష్మీ, ఎంపీపీ మంగమ్మ, ఎంపీవో రామమోహనరావు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. సామూహిక సీమంతాలు జరిపారు. 26డ్వాక్రా గ్రూప్‌లకు రూ.90.29లక్షల లింకేజి రుణాలు, 71 మంది విద్యార్థులకు రూ.85,200లు ఉపకార వేతనాలను అందించారు.

యద్దనపూడిలో...


యద్దనపూడి సర్పంచి యద్దనపూడి రాఘశేఖర్, ఎంపీపీ కిలారపు మంగమ్మ, వైస్ ఎంపీపీ నన్నపనేని వీరేంద్ర, ప్రత్యేకాధికారి ఎం.శ్రీనివాసరావు, పలుశాఖల అధికారులు, ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు. గ్రామంలో 11డ్వాక్రా గ్రూప్‌లకు రూ.48లక్షల బ్యాంకు లింకేజి రుణాలను, 30మంది విద్యార్థులకు రూ.36వేల ఉపకార వేతనాలను అందించారు.

భారత యువజన సంఘం ఆటల పోటీలు

పెనమకూరు (తోట్లవల్లూరు), న్యూస్‌టుడే: సంక్రాంతి పండగను పురస్కరించుకుని పెనమకూరులో భారత యువజన సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 13, 14, 15 తేదీల్లో వివిధ ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు మరీదు తిమోతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 13న బ్యాడ్మింటన్ పోటీలు, చిన్నారులకు పరుగు పందెం, స్లో సైకిల్, 14న మరీదు వారి మహిశమ్మ ఆలయం వద్ద మహిళలకు ముగ్గుల పోటీలు, 15న వివిధ ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రదానం ఉంటుందని పేర్కొన్నారు.

ఆకట్టుకున్న కళాజాత ప్రదర్శన

ఫతేలంక (పమిడిముక్కల) న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు శనివారం ఫతేలంకలో, ఐనంపూడిలలో జరిగిన కళాజాత ప్రదర్శన ఆకట్టుకుంది. గుడివాడకు చెందిన శ్రీనివాసరావు కళాబృందం పాల్గొంది.



పామర్రు, న్యూస్‌టుడే: టమోటా 10, వంగ: 12, బెండ: 20, మిర్చి 20, కాకర 20, బీర 28 క్యాలీఫ్లవర్ 14, క్యాబేజి 14, క్యారెట్ 40, దొండ 21, బంగాళదుంప 14, ఉల్లిపాయలు 41, గోరుచిక్కుడు 20, దోస 18, సొర 8, పొట్ల 10, అరటి 06, చామదుంప 32, మునగ 08, ఆకుకూరలు కట్ట రూ.02, కంద 24, బీట్‌రూట్ 20, కీర దోస 14, క్యాప్సికం 40, చిలగడదుంప 20, నిమ్మడజను 12, కొత్తిమీర కట్ట 06, పుదీనా కట్ట 06, ముల్లంగి 06, మామిడి 08, గుడ్డు 4.15, అల్లం 32, వెల్లుల్లి 45గా ఉన్నాయి.

చెంబుకి స్వస్తి చెబుదాం... ఆత్మగౌరవం నిలబెడదాం

కనుమూరు (గ్రామీణ పామర్రు), న్యూస్‌టుడే: మండలంలోని కనుమూరు జడ్పీ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో ఆత్మగౌరవ దీక్ష నిర్వహించారు. గ్రామ పురవీధులలో బహిరంగ మలవిసర్జన చేయవద్దని, మరుగుదొడ్లను వినియోగించుకోవాలంటూ చెంబుతో బహిర్భూమికి స్వస్తి పలకాలంటూ నినాదాలు చేసుకుంటూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఊరిబయట నీళ్ల చెంబు పాతిపెట్టారు. గుడివాడ జోన్ వ్యాయామోపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు వి.వి.ఎస్.ప్రసాద్, జన్మభూమి కోఆర్డినేటర్ యానాదయ్య, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయిని లలిత, నాగినిదేవి, సుజాత, నీరజ, ఆశాలత తదితరులు పాల్గొన్నారు.

★ జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని నెమ్మలూరులో మహిళలకు, విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచి రమాదేవి, ఉపాధ్యాయులు రమణ పాల్గొన్నారు.

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే: స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆత్మగౌరవ దీక్షా కార్యక్రమంలో భాగంగా సోమవారం 'చెంబు చచ్చింది - ఆత్మగౌరవం బతికింది' కార్యక్రమం సర్పంచి చిరుమామిళ్ల ఉమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి 'చెంబు'కు పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డి నిర్మించుకుని బహిరంగ మలవిసర్జనకు స్వస్తి పలకాలన్నారు. గ్రామంలో ఇంకా మరుగుదొడ్డి నిర్మించుకోని వారు ఉంటే, పంచాయతీకి వచ్చి తమ పేర్లు నమోదు చేయించుకుని వెంటనే మరుగుదొడ్డి నిర్మించుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాణి, సిబ్బంది సాంబశివరావు, నాయకులు తోట సాయిబాబు, వీరంకి నారాయణ తదితరులు పాల్గొన్నారు.



పెదముత్తేవిలో విద్యార్థులు, అధికారులు ర్యాలీగా..

కొనసాగుతున్న ఆత్మగౌరవ దీక్షలు

పామర్రు, న్యూస్‌టుడే: ప్రభుత్వం చేపట్టిన ఆత్మగౌరవ దీక్ష కొనసాగుతోంది. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద శనివారం ఏర్పాటు చేసిన సమావేశానికి సర్పంచి దేవరకొండ రోహిణి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో కల్పించాల్సిన మౌలిక సదుపాయాల గురించి వివరించారు. ఉపాధి హామీ నిధులతో చేపట్టే పనులు, డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లాజరస్, వార్డు సభ్యులు బావురపల్లి పద్మజ, మల్లెల బాబూరావు, తాడిశెట్టి సాంబశివరావు, ఎంపీటీసీలు చిన్నం సుబ్రహ్మణ్యేశ్వరమ్మ, శీలం శివపార్వతి, సురేంద్ర, రమేష్, పవిత్ర, తదితరులు పాల్గొన్నారు.

యద్దనపూడి (కూచిపూడి), న్యూస్‌టుడే: మొవ్వ మండలంలో గత 19 రోజులుగా జరుగుతున్న ఆత్మగౌరవ దీక్షలలో భాగంగా చెంబుయాత్రలు నిర్వహించారు. యద్దనపూడిలో చెంబును అందరూ అలంకరించి గ్రామంలో ఊరేగించారు. గ్రామ శివారులో చెంబును పాతిపెట్టారు. గ్రామ సర్పంచి యద్దనపూడి రాఘశేఖర్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, వీఆర్వో శ్యామ్‌సుందర్‌రావు, అంగన్‌వాడీ, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు. విద్యార్థులతో ర్యాలీ చేశారు. వాలీబాల్ పోటీలు నిర్వహించారు. పెదముత్తేవిలో శ్రీలక్ష్మీపతి విద్యావిహార్ సంస్కృతోన్నత పాఠశాల విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

పమిడిముక్కల, న్యూస్‌టుడే: పమిడిముక్కల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు 'చెంబు చచ్చింది.. ఆత్మగౌరవం పెరిగింది' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మరుగుదొడ్లు నిర్మించుకుందాం.. ఆత్మగౌరవం పెంచుకుందాం అంటూ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు.

పామర్రు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కనుమూరు (గ్రామీణపామర్రు), న్యూస్‌టుడే: విజయవాడ-మచిలీపట్నం జాతీయ రహదారిపై మండలంలోని కనుమూరు సమీపంలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణం పాలయ్యాడు. మధ్యప్రదేశ్‌కి చెందిన సూరజ్ శివాజీకోర్ పమిడిముక్కల మండలం గోపువానిపాలెం నుంచి అటుగా వస్తున్న మోటారుసైకిల్‌ని ఆపి వెనుకసీటులో కూర్చుని ప్రయాణిస్తున్నాడు. ఈ క్రమంలో రోడ్డుపై ఆగివున్న లారీని ఢీకొట్టారు. దీంతో శివాజీకోర్ తీవ్రగాయాల పాలయ్యాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రుడిని ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందితూ శనివారం మరణించాడని ఎస్సై రాంబాబు తెలిపారు.



పాఠశాలలకు ఉపాధ్యాయుల సర్దుబాటు

'ఈనాడు' కథనానికి స్పందించిన విద్యాశాఖ

గ్రామీణపామర్రు, న్యూస్‌టుడే: ఈ నెల 2 నుంచి నిర్వహిస్తున్న జన్మభూమి- మా ఊరు సభలకు ఏకోపాధ్యాయ పాఠశాలల ఉపాధ్యాయులను నోడల్ అధికారులుగా నియమించడంతో పాఠశాలలకు తాళాలు వేశారు. దీంతో విద్యార్థులు విద్యాబోధనకు దూరమయ్యారు. ఈ విషయాన్ని 'న్యూస్‌టుడే' శనివారం మాస్టారు జన్మభూమికి... పిల్లలు ఇంటికి.. శీర్షికన ప్రచురితమైన కథనంపై విద్యాశాఖ స్పందించింది. శనివారం ఉపాధ్యాయులు లేని పాఠశాలలకు ఇతర పాఠశాలల్లో పని చేస్తున్నవారితో సర్దుబాటు చేశారు. దగ్గరగా ఉన్న పాఠశాలల విద్యార్థులను ఒకేచోటకి తీసుకొచ్చి విద్యాబోధన చేశారు. దీంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.


సర్దుబాటు అనంతరం విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధిస్తున్న ఉపాధ్యాయుడు



అంకమ్మగుంటలో తెరుచుకున్న ప్రాథమిక పాఠశాల


డిప్యూటేషన్‌పై వచ్చి విద్యార్థులకు పాఠాలు చెబుతున్న ఉపాధ్యాయుడు

పురుగు మందుల దుకాణాల ఆకస్మిక తనిఖీ


పురుగు మందుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న విజిలెన్స్ అధికారి ఇందిరాదేవి

పామర్రు, న్యూస్‌టుడే: స్థానిక పురుగుమందుల దుకాణాలపై శనివారం విజయవాడ విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో విజిలెన్స్ తహసీల్దారు వి.ఎం.ఇందిరాదేవి, విజిలెన్స్ జియాలజిస్టు ఎం.బాలాజీనాయక్ రెండు బృందాలుగా విడిపోయి పురుగు మందులు అమ్మే దుకాణాల్లో తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాదేవి అన్ని విధాలైన లైసెన్సు సర్టిఫికెట్లు లేకపోతే ఆయా డీలర్లపై వ్యవసాయశాఖవారు చర్యలు తీసుకుంటారని తెలిపారు.

వెంటనే మినుముల కొనుగోలు ప్రారంభించాలి


మాట్లాడుతున్న వైకాపా నియోజకవర్గ అధ్యక్షుడు అనిల్‌కుమార్

పామర్రు, న్యూస్‌టుడే: ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా వెంటనే రైతుల వద్ద ఉన్న మినుమును కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని వైకాపా నియోజకవర్గ అధ్యక్షుడు కైలే అనిల్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం స్థానిక వైకాపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మార్క్‌ఫెడ్ ద్వారా మినుములు కొనుగోలు చేస్తామని చెప్పి నామమాత్రంగా కొద్దిరోజులు మాత్రమే కొనుగోలు చేసి మూసివేయడం దారుణమన్నారు. నియోజకవర్గంలో అంతర్గత రహదారుల పరిస్థితి అధ్వానంగా ఉందన్నారు. ఎస్సీ కాలనీల్లో పరిస్థితులు మరీ అధ్వానంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు నియోజకవర్గంలో ఎంత ఖర్చు చేశారో తెలియజేయాలన్నారు. జన్మభూమి కార్యక్రమాల్లో సమస్యలు పరిష్కారం చేయకుండా నామమాత్రంగా నిర్వహిస్తున్నారన్నారు.

క్రమశిక్షణకు మారుపేరు మొవ్వ ప్రభుత్వ జూనియర్ కళాశాల

☛ *ఘనంగా కళాశాల 37వ వార్షికోత్సవాలు*

మొవ్వ(కూచిపూడి): క్రమ శిక్షణకు మారుపేరుగా నిలిచిన ఇక్కడి విద్యార్థులు ఫలితాల సాధనలోనూ ముందు వరుసలో ఉండేలా అధ్యాపకుల కృషి ప్రశంసనీయమని కృష్ణా జిల్లా పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షుడు మండవ జానకిరామయ్య ప్రశంసించారు. మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల 37వ వార్షిక వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ బీఎస్ఆర్వీ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ వార్షికోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జానకిరామయ్య మాట్లాడారు. రాష్ట్రంలోనే ఇది ఉత్తమ కళాశాలగా గుర్తింపు పొందిందని, దీని అభివృద్ధికి తనవంతు సాయం అందిస్తున్నట్లు వివరించారు. ఈ వేడుకల్లో ఇంటర్మీడియెట్ బోర్డు జిల్లా విశ్రాంత వృత్తివిద్యాధికారి వేదాంతం గోపాలాచార్యులు, విశ్రాంత ప్రాంతీయ తనిఖీ అధికారి కోడే జనార్ధనరావు, సీనియర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ, పామర్రు డిగ్రీ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ జె.కృష్ణకుమారి, కైకలూరు విశ్రాంత ప్రిన్సిపల్ ఎం.సంపూర్ణరావు, విశ్రాంత వ్యాయామోపాధ్యాయులు కటికల క్రిస్టోఫర్, మొవ్వ పీహెచ్‌సీ డాక్టర్ ఎస్.శివరామకృష్ణారావు, కళాశాల విద్యా కుటుంబం పాల్గొంది. ఈ సందర్భంగా విద్యార్థులు సినిమా పాటలకు నృత్యాలు చేసి సందడి చేశారు.


మొవ్వ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాట్లాడుతున్న కృష్ణా జిల్లా పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షుడు జానకిరామయ్య

ఘనంగా 'యూకో బ్యాంక్' ప్లాటినమ్ వేడుకలు


వేడుకల్లో కేకు కోస్తున్న మేనేజర్ ఉదన్‌కుమార్, సిబ్బంది

తోట్లవల్లూరు,న్యూస్‌టుడే: 'యూకో బ్యాంక్' స్థాపించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా తోట్లవల్లూరులో బ్యాంకు మేనేజర్, సిబ్బంది ప్లాటినమ్ వేడుకలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ పి.ఉదన్‌కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు, ఖాతాదారులకు మెరుగైన సేవలే లక్ష్యంగా 'యూకో బ్యాంక్' పనిచేస్తుందని తెలిపారు. సహాయ మేనేజర్ సి. హెచ్.శ్రీవల్లి, బ్యాంక్ ఏఎఫ్‌వో హరిశ్చంద్రప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాక్టరు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలు

పమిడిముక్కల, న్యూస్‌టుడే: చెరకుగడలతో శుక్రవారం రాత్రి వీరంకి నుంచి వెళ్తున్న ట్రాక్టరు ఒక విద్యుత్ స్తంభానికి తగిలింది. దీంతో స్తంభం విరిగి ట్రాక్టరు వెనుక మోటారుసైకిల్‌పై వస్తున్న వారిలో ఒకరికి గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన భరకత్‌వున్నీసాను విజయవాడ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆత్మవిశ్వాసంతో మహిళలకు ఉపాధి

పూర్తయిన కుట్టు శిక్షణ

పెదపూడి (కూచిపూడి), న్యూస్‌టుడే: కూచిపూడి నాట్యానికి అవసరమైన దుస్తులు తయారు చేయటం కూడా నేర్చుకుని మరింత ఆత్మవిశ్వాసంతో ఇతోదికంగా సంపాదించుకోవాలని కూచిపూడి నాట్యారామం చైర్మన్ కూచిబొట్ల ఆనంద్ సూచించారు. మొవ్వ మండలం పెదపూడిలో సాయికోమల్ చారిటబుల్ ట్రస్ట్, స్వర్ణభారతిట్రస్ట్(ఆత్కూరు)ల సంయుక్త ఆధ్వర్యంలో 30 మంది మహిళలు 45 రోజుల పాటు డ్రస్ డిజైనింగ్‌లో శిక్షణ పొందారు. ఈ సందర్భంగా ముగింపు సభను ట్రస్ట్ చైర్మన్ పోతినేని మహాలక్ష్మీ అధ్యక్షతన శనివారం పెదపూడిలో నిర్వహించారు. పెదపూడి ఆంధ్రా బ్యాంకు అందించిన రుణంతో ఉష కుట్టుమిషన్‌లను శిక్షణ పొందిన మహిళలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్వర్ణభారతి ట్రస్ట్ డైరెక్టర్ పి.శివకుమార్, ఆంధ్రా బ్యాంక్ మేనేజర్ జి.నాగేశ్వరరావు, ఆంధ్రా బ్యాంక్ విశ్రాంత చీఫ్ మేనేజర్ యేలేశ్వరపు హనుమరామకృష్ణ, పీఆర్వోలు వెంకటరత్నం, కృష్ణప్రసాద్‌లు, శిక్షణ పొందిన మహిళలు, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.


శిక్షణ పొందిన 30 మంది మహిళలకు కుట్టుమిషన్‌లు అందిస్తున్న ఆనంద్, మహాలక్ష్మీ, స్వర్ణభారతి ట్రస్ట్ డైరెక్టర్ పి.శివకుమార్

మానసిక వికాసంపై విద్యార్థులకు అవగాహన


వ్యక్తిత్వ వికాసంపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఉస్మానియా విశ్వవిద్యాలయ మానసిక శాస్త్ర అధ్యాపకుడు రాధాకృష్ణ

పామర్రు, న్యూస్‌టుడే: మనిషిలో ఆలోచనలు పెరిగిన కొద్దీ బాధ్యతలు పెరుగుతాయని ఉస్మానియా విశ్వవిద్యాలయ మానసిక శాస్త్ర అధ్యాపకుడు ఎం.రాధాకృష్ణ పేర్కొన్నారు. శనివారం స్థానిక చైతన్య డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు మానసిక వికాసంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రతి బిడ్డకు మొదటి గురువు తల్లే అన్నారు. వయసుకి మించిన ఆలోచనలతో సమస్యలు ఎక్కువవుతాయన్నారు. విద్యార్థులకు తరగతి గది తరగని విజ్ఞాన గని పేర్కొన్నారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం చెప్పారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వై.ఎస్.ఎన్.ప్రసాద్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీ వైద్యులు గ్రామీణ ప్రాంతాల్లో సేవలందించాలి

పామర్రు, న్యూస్‌టుడే: ఆర్ఎంపీ వైద్యులు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు వైద్యసేవల్లో భాగంగా ప్రథమ చికిత్స అందించాలని జిల్లా డీఎంఅండ్‌హెచ్‌వో పద్మజారాణి పేర్కొన్నారు. శనివారం గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం వారు ముద్రించిన కాలమానిని మచిలీపట్నంలో ప్రారంభించి మాట్లాడారు. అనంతరం పామర్రులో ఏర్పాటు చేసిన సంఘ సర్వసభ్య సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాగపోగు కోటేశ్వరరావు మాట్లాడుతూ త్వరలో ఆర్ఎంపీలందరికి ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. ఇప్పటివరకు శిక్షణ పొందని ఆర్ఎంపీలకు శిక్షణ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు కె.కార్తికేయ, పామర్రు ఏరియా అధ్యక్షుడు టి.వి.రామారావు, కార్యదర్శి చౌడయ్య, అఖిల్, కె.నరసింహారావు, అప్పలాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.


ఆర్ఎంపీ వైద్యుల కాలమానిని ఆవిష్కరిస్తున్న డీఎంఅండ్‌హెచ్‌వో పద్మజారాణి

పెనమలూరు

జూదరుల అరెస్టు

గొడవర్రు (కంకిపాడు గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని గొడవర్రు గ్రామంలో పేకాడుతున్న సమాచారంతో స్థానిక పోలీసులు దాడిచేశారు. పేకాడుతున్న ఇద్దరు వ్యక్తులు పోలీసులకు పట్టుబడగా మిగిలినవారు పరారయ్యారు. పట్టుబడిన వారినుంచి రూ.1720నగదును స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

నేడు గరికపర్రులో ఉచిత వైద్య శిబిరం

గరికపర్రు (తోట్లవల్లూరు), న్యూస్‌టుడే: మండలంలోని గరికపర్రు షిర్డిసాయిబాబా కల్యాణ మండపంలో లయన్స్ క్లబ్ ఆఫ్ గరికపర్రు ఆధ్వర్యంలో ఆదివారం విజయవాడ లయన్స్ క్లబ్ ఆఫ్ డైమండ్, ఆంధ్రా ఆస్పత్రి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గూడపాటి సీతారామాంజనేయులు తెలిపారు.

వ్యక్తిపై బైండోవర్ కేసు

కుందేరు (కంకిపాడు గ్రామీణం): మండంలోని కుందేరుకు చెందిన ఓవ్యక్తిపై పోలీసులు బైండోవరు కేసునమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కోడూరి రాధాకృష్ణ కోడిపందేలు నిర్వహిస్తుంటారు. సంక్రాంతి పండుగ సందర్భంగా రాధాకృష్ణ కోడిపందేలు నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నారనే సమాచారంతో పోలీసులు అతనిపై బైండోవర్ కేసు నమోదుచేసినట్లు చెప్పారు.

చోడవరంలో మహిళ అదృశ్యం

చోడవరం (పెనమలూరు): చోడవరంలో మహిళ అదృశ్యంపై పెనమలూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఇంటికి అతడి బావమరిది కుమార్తె వచ్చింది. గత నెల 23వ తేదీన ఇంటికి రాగా ఈనెల 2న ఎవరికీ చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లి పోయింది. అనంతరం ఈమె ఫోన్ చేసి తన కోసం వెతకవద్దంటూ తెలిపారు. ఆ తర్వాత ఆమె నుంచి సమాచారం లేకపోవడం, ఆచూకీ తెలియకపోవడంతో కుటుంబీకులు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కోడలిపై దాడి: అత్తమామలు, బంధువులపై కేసు

పెనమలూరు: కోడలిపై దాడిచేసి కొట్టిన అత్తమామలు, ఆడపడచు, ఆడపడుచు భర్తపై పెనమలూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెనమలూరు గ్రామానికి చెందిన కొడాలిరాణిభాయి, లింగాల గోపీకృష్ణలకు కొన్నేళ్ల కిందట ప్రేమవివాహం జరిగింది. కొంతకాలం నుంచి రాణిబాయి తన తండ్రి ఇంటి వద్ద భర్తతో కలిసి ఉంటున్నారు. శుక్రవారం సాయంత్రం రాణిభాయి మామ లింగాల లింగయ్య వచ్చి ఈమె తండ్రిని అసభ్యంగా తిట్టడం మొదలుపెట్టాడు. దీనిపై రాణిబాయి అభ్యంతరం తెలిపారు. ఆగ్రహం చెందిన మామ లింగయ్య, అత్త కనకతార, ఆడపడుచు హేమలత, ఈమె భర్త శేఖర్ రాణిబాయిపై దాడిచేసి కొట్టారు. బాధితురాలు శనివారం ఫిర్యాదు చేయగాపై నలుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కోడిపందేల నిర్వాహకుడిపై..

పెనమలూరు: కోడిపందేల నిర్వాహకుడిపై పెనమలూరు పోలీసులు బైండోవర్ కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యనమలకుదురుకు చెందిన యార్లగడ్డ రాజేశ్వరరావు కోడిపందేలు నిర్వహిస్తుంటాడు. ఇతను యనమలకుదురులో పందేల నిర్వాహణకు ప్రయత్నిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందటంతో అదుపులోకి తీసుకొని శనివారం బైండోవర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గ్రామాల్లో పోలీసుల ప్రచారం

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: సంక్రాంతి సందర్భంగా గ్రామాల్లో ఎక్కడా కోడిపందేలు, పేకాట, తదితర జూదక్రీడలను నిర్వహించకూడదని కంకిపాడు పోలీసులు మైకు ద్వారా గ్రామాల్లో ప్రచారం చేపట్టారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం సంక్రాంతి పండుగ సంప్రదాయం పేరిట నిబంధనలు పాటించకపోతే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.

ఎస్టీయూ నూతన కార్యవర్గం ఎన్నిక

కంకిపాడు, న్యూస్‌టుడే: రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) మండల శాఖ నూతన కార్యవర్గ ఎన్నిక శనివారం కంకిపాడులో ఏకగ్రీవంగా జరిగినట్లు ఆ సంఘం ప్రతినిధులు తెలిపారు. గౌరవాధ్యక్షుడిగా ఏసుదాసు (కోలవెన్ను), అధ్యక్షుడిగా పచ్చిగళ్ల సురేష్‌బాబు (పునాదిపాడు), ప్రధాన కార్యదర్శిగా పి.డి.ప్రసాదరావు (క్రిస్టియన్‌పేట), జిల్లా కౌన్సిలర్లుగా మండవ వెంకట శ్రీనివాస్, ఎ.విజయకుమార్, అక్కినేని సత్యవంతు, ఎ.శ్రీనివాసమూర్తి, పీకా సుగుణాకర్ ఎన్నికయ్యారు. 12న జిల్లా కార్యవర్గ ఎన్నిక, 22, 23వ తేదీల్లో తిరుపతిలో రాష్ట్ర కార్యవర్గ ఎన్నిక జరుగుతుందన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని, బకాయిలు చెల్లించాలని కోరుతూ తీర్మానం చేసినట్లు తెలిపారు.



పచ్చిగళ్ల సురేష్‌బాబు

బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాకు కృషి

కలెక్టర్ లక్ష్మీకాంతం

ఈడ్పుగల్లు (కంకిపాడు గ్రామీణం), న్యూస్‌టుడే: బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాగా కృష్ణా జిల్లాను రాష్ట్రంలోనే మొదటిగా నిలబెడతామని కలెక్టరు లక్ష్మీకాంతం అన్నారు. ఆత్మగౌరవ దీక్షలో భాగంగా ఈడ్పుగల్లు గ్రామంలో శనివారం చెంబుకు అంతిమ సంస్కారాలు నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకూ 1.85 లక్షల మరుగుదొడ్లలను కట్టించామన్నారు. బహిరంగ మలవిసర్జన చేయటం నిషేధించినట్లు తెలిపారు. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రిల పిలుపుమేరకు పరిశుభ్రమైన ఆరోగ్యకరదేశంగా మార్చేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు కృషిచేస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే జిల్లాలో ఆత్మగౌరవదీక్ష చేపట్టినట్లు తెలిపారు. భావి తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే ఇప్పటినుంచే మరుగుదొడ్డిని వాడాలన్నారు. 21 రోజులపాటు జరిగిన ఈ దీక్షలో ఉత్సాహంగా పాల్గొన్న వారిని గుర్తించి అభినందిస్తామన్నారు. ఎమ్మెల్యే బోడేప్రసాద్ మాట్లాడుతూ మరుగుదొడ్డిని ప్రభుత్వమే కట్టించుతోందని ఈఅవకాశాన్ని ప్రతిఒక్కరూ వినియోగించుకుని దాన్ని వాడుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ దేవినేని రాజా, జడ్పీటీసీ సభ్యుడు గొంది శివరామకృష్ణ, సర్పంచి షేక్‌మాబూ సుభాని, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ శ్రీనివాసరావు, జిల్లా విద్యాశాఖాధికారి, మండలప్రత్యేకాధికారి వెంకటరమణారెడ్డి, ఎంపీడీవో కృష్ణమోహన్, తహసీల్దారు ఎల్లారావు, మండలస్థాయి, గ్రామస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



చెంబులను ఖననం చేస్తున్న కలెక్టరు లక్ష్మీకాంతం, ఎమ్మెల్యే బోడేప్రసాద్



ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు

యాత్రలో ప్రత్యేకతలు..

ఆత్మగౌరవదీక్షలో భాగంగా ఈడ్పుగల్లులో నిర్వహించిన చెంబుశవయాత్ర గ్రామంలో ఆకర్షణగా నిలించింది. ఎంపీపీ దేవినేని రాజా ఇంటివద్ద నుంచి విద్యార్థులు, అధికారులు చెంబులకు దండలువేసి చెంబు ఫోటోతో శ్రద్ధాంజలి బ్యానర్‌ను వాహనానికి కట్టి వాహనంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన బల్లపై చెంబులను పెట్టారు. కలెక్టరు, ఎమ్మెల్యే ఇతర ప్రజాప్రతినిధులు నిలబడి కొద్దిదూరం వెళ్లారు. పాడెపై చెంబులను పెట్టిన శవయాత్రలో కలెక్టరు, ఎమ్మెల్యే, ఎంపీపీ, జడ్పీటీసీ తదితరులు పాల్గొన్నారు.

అందరికీ సంక్షేమ పథకాలు

ఉయ్యూరు, న్యూస్‌టుడే: తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రతి కుటుంబం ప్రభుత్వపరంగా ఏదో ఒక పథకం ద్వారా ప్రయోజనం పొందిందని ఉయ్యూరు నగర పంచాయతీ ఛైర్మన్ జె.పూర్ణచంద్రరావు అన్నారు. స్థానిక కాపుల కల్యాణ మండపంలో శనివారం నగర పంచాయతీ 7, 9వ వార్డుల జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ ఉయ్యూరులోని అన్ని వార్డుల్లోనూ రూ.కోట్లు వెచ్చించి సిమెంటు రోడ్ల నిర్మాణంతోపాటు ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమాన్ని ప్రత్యేకాధికారి శరత్‌బాబు పర్యవేక్షించారు. కార్యక్రమంలో కమిషనరు శేఖరరావు, వైస్‌ఛైర్మన్ శ్రీనివాసబాబు, 7వ వార్డు కౌన్సిలరు టి.పద్మ, స్థానిక నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పింఛన్లు, రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందించారు. ఆత్మగౌరవ దీక్ష కార్యక్రమంలో భాగంగా ఛైర్మన్ పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు.



రేషన్ కార్డు అందిస్తున్న ఛైర్మన్ పూర్ణచంద్రరావు



పీవీపీ ప్రిన్సిపల్ కె.శివాజీబాబుకు రూ.24వేలు అందిస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

విద్యార్థికి ఆర్థిక సహాయం

కానూరు, న్యూస్‌టుడే : సహ విద్యార్థి అనారోగ్యానికి గురికావడంతో పీవీపీఎస్ఐటి ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తమ వంతుగా రూ.24 వేలు ఆర్థిక సాయంగా అందించారు. కళాశాలలో చదువుతున్న గోవర్ధన్ బ్రేయిన్ ట్యూమర్‌తో బాధపడుతుండగా ఎన్ఎస్ఎస్ విద్యార్థులంతా తమవంతుగా రూ.24వేలు పోగుచేసి ప్రధానాచార్యులు శివాజీబాబుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ బాధ్యుడు శ్యామ్, ఇతరులు పాల్గొన్నారు.

నిఘా బృందాల పరిశీలన

ఉయ్యూరు, న్యూస్‌టుడే: ఉయ్యూరు మండలంలో కోడిపందేలు, జూదం నిర్వహించే అనుమానస్పద ప్రాంతాల్ని పరిశీలన బృందం శనివారం పరిశీలించింది. కాటూరు గ్రామ పరిధిలోని పొలాలు, అనుమానస్పద కేంద్రాలపై నిఘా ఉంచారు. శనివారం ఉయ్యూరు తహసీల్దారు రోహిణిదేవి, ఎంపీడీవో ఝాన్సీరాణి, ఉయ్యూరు గ్రామీణ ఎస్.ఐ రామారావు ఇతర బృందం సభ్యులు ఆయా ప్రాంతాలను నిశితంగా తనిఖీ చేశారు. కోడిపందేలు నిర్వహించి అనుమానస్పద ప్రాంతాల్లో 144 సెక్షన్‌ను అమలు చేస్తున్నట్లు ఉయ్యూరు సీఐ సత్యనారాయణ ప్రకటించారు. ఎక్కడైనా కోడి పందాలు, జూదం నిర్వహిస్తుంటే వెంటనే సమాచారం ఇవ్వాలని ఆయా గ్రామాల కార్యదర్శులు, వీఆర్వోలకు రాతపూర్వక సమాచారమిచ్చామన్నారు. గతంలో కోడిపందేలు నిర్వహించిన పొలాలు, స్థలాల యాజమానులకు కూడా నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. కోడిపందేలు నేరమని, చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మైకుల ద్వారా విస్తృతస్థాయిలో వాడవాడల ప్రచారం చేయిస్తున్నట్లు సీఐ సత్యనారాయణ తెలిపారు.



అనుమానస్పద ప్రాంతాల్ని పరిశీలిస్తున్న నిఘా బృందం

దాళ్వా వరినాట్లు ప్రారంభం

పెనమలూరు: మండలంలో దాళ్వావరినాట్లు ప్రారంభమయ్యాయి. రెండు రోజులుగా సాగు ఏర్పాట్లలో రైతులు నిమగ్నమవగా ఈ ఏడాది రికార్డు స్థాయి విస్తీర్ణంలో సాగును రైతులు చేపడుతున్నారు. వరినారు ఇప్పటికే సిద్ధం కాగా దాదాపు 2 వేల ఎకరాల్లో దాళ్వా వరిసాగు ఈ ఏడాది సాగుచేస్తున్నారు. స్థానికంగా కూలీల కొరత ఉండటంతో తెలంగాణ రాష్ట్రంలోని నల్గొండ, ఖమ్మం పరిసర ప్రాంతాల నుంచి వ్యవసాయ కూలీలు ఈ ప్రాంతంలోని గ్రామాలకు చేరుకొంటున్నారు. వీరికి రైతులు వసతి ఏర్పాట్లు చేస్తున్నారు. పోరంకి, వణుకూరు, పెనమలూరు,చోడవరం ప్రాంతాల్లో శుక్ర,శనివారాల్లో నాట్లు ప్రారంభమయ్యాయి.

సమాచార వాహిని

మార్గదర్శి గవర్నరుపేట శాఖలో చిట్ గ్రూపుల వివరాలివి

విజయవాడ : మార్గదర్శి చిట్‌ఫండ్, అమ్మన్న ఎస్టేట్స్, మ్యూజియం రోడ్డు, గవర్నర్‌పేట, విజయవాడ-2 శాఖలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న చిట్‌గ్రూపుల వివరాలు ఇలా ఉన్నాయి. అదనపు సమాచారం కొరకు K.కృష్ణమోహన్, సీనియర్ బ్రాంచి మేనేజర్‌ను సంప్రదించవచ్చు.

ఫోన్ నెంబర్లు : 0866-2433270, 2432870, 2435270, 2435280

సెల్ నెంబరు : 80082 23481

క్రమ సంఖ్య	నెలసరి వాయిదా	నెలలు	చిట్ విలువ
1.	1,00,000	50	50,00,000
2.	1,00,000	40	40,00,000
3.	1,00,000	30	30,00,000
4.	75,000	40	30,00,000
5.	50,000	50	25,00,000
6.	50,000	40	20,00,000
7.	20,000	50	10,00,000
8.	25,000	40	10,00,000
9.	40,000	25	10,00,000
10.	30,000	30	9,00,000
11.	15,000	40	6,00,000
12.	20,,000	25	5,00,000
13.	12,500	40	5,00,000
14.	10,000	50	5,00,000
15.	10,000	30	3,00,000
16.	6,000	50	3,00,000
17.	10,000	25	2,50,000
18.	5,000	40	2,00,000
19.	4,000	25	1,00,000
20.	2,500	40	1.00,000
21	1,250	40	50,000

వేకెంట్ చిట్‌లు కావలసినవారు బ్రాంచి మేనేజరును సంప్రదించగలరు.

పెనమలూరు

ప్రజాసమస్యల పరిష్కారానికే జన్మభూమి - మాఊరు

చలివేంద్రపాలెం (కంకిపాడు), న్యూస్‌టుడే: ప్రజాసమస్యల పరిష్కారానికే జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని ఎంపీడీవో కృష్ణమోహన్ పేర్కొన్నారు. శనివారం చలివేంద్రపాలెంలో పథకాలను సమీక్షించి, అవగాహన కల్పించి దరఖాస్తులు స్వీకరించారు. కొత్త రేషన్ కార్డులు, సామాజిక పింఛన్ల లబ్ధిదారుల పేర్ల జాబితాను ప్రకటించారు. సర్పంచి గుగులోతు శ్రీను, ఎమ్మెల్యే బోడే ప్రసాద్, ఎంపీటీసీ సభ్యుడు చలసాని బోసు, తదితరులు పాల్గొన్నారు.




పెదపులిపాకలో భోగిపళ్లు పోస్తున్న ఎంపీపీ కనకదుర్గ, మహిళా సంక్షేమశాఖ పీడీ కృష్ణకుమారి


యనమలకుదురులో ఇళ్లస్థలాలు కావాలంటూ ఎమ్మెల్యే ఎదుట నినాదాలు చేస్తున్న పేదలు


కాటూరు: తెదేపా, వైకాపా నాయకుల మధ్య వాగ్వాదం

త్వరలో యనమలకుదురు వంతెన నిర్మాణం పనులు

జన్మభూమి సభలో శాసన సభ్యుడు బోడే ప్రసాద్

యనమలకుదురు (పెనమలూరు), న్యూస్‌టుడే: మండలంలో జన్మభూమి గ్రామసభలు శనివారంతో ముగిశాయి. చివరి రోజున యనమలకుదురు, పెదపులిపాక గ్రామాల్లో జరగ్గా యనమలకుదురు గ్రామంలో జరిగిన సభకు ఎమ్మెల్యే బోడేప్రసాద్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన యనమలకుదురు గ్రామంలో గత మూడేళ్లగా జరిపిన అభివృద్ధి పనులపై గ్రామస్థులకు పనులవారీగా వివరించారు. గతంలో ఎన్నడూ లేనంత భారీస్థాయిలో అభివృద్ధి పనులను గ్రామంలో నిర్వహించినట్లు ఆయన తెలిపారు. యనమలకుదురు వంతెన నిర్మాణాన్ని త్వరలో చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామంలోని అభివృద్ధి పనులను కాంట్రాక్టరు సక్రమంగా చేయడం లేదంటూ స్థానికులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేయగా ఆయన సర్పంచి మోడేసుభద్రతో పాటు అధికారులపైనా ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని పనులు ఒకే గుత్తేదారుకి కట్టబెట్టడం మంచిపద్ధతి కాదన్నారు. గ్రామస్థులు ఇళ్లస్థలాలు కావాలంటూ అధిక సంఖ్యలో వేదిక వద్దకు చేరుకోవడంతో ఆయన స్థల కొరత గురించి వివరించారు. ప్రభుత్వం త్వరలో గృహసముదాయాన్ని నిర్మించనున్నట్లు వివరిస్తూ వాటిల్లో కేటాయించేలా ప్రయత్నం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అస్తవ్యస్తంగా ఉండే యనమలకుదురు గ్రామాన్ని ఓ పద్ధతి ప్రకారం అభివృద్ధి చేసినట్లు తెలిపారు. సీపీఎం నాయకులు షేక్‌ఖాసింతో పాటు నాయకులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు.

పెదపులిపాకలో - పెదపులిపాక లో శనివారం జరిగిన గ్రామసభల్లో గ్రామకార్యదర్శి పనితీరుపై గ్రామస్తులు అధికారులకు ఫిర్యాదు చేశారు. కార్యదర్శి ఏ సమస్య తెలిపినా పట్టించుకోవడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. వీధిలైట్లు కూడా మార్చడం లేదని నిరసన వ్యక్తం చేసారు. యనమలకుదురు లాకుల సెంటర్‌లో మందుబాబుల ఆగడాలతో పెదపులిపాకకు వచ్చే ప్రయాణికులు ఇబ్బందుల పాలవుతున్నట్లు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో మహిళాసాధికార కమిటీ ఛైర్మన్ పంచుమర్తి అనూరాధ, ఎంపీపీ బొర్రాకనకదుర్గ, మండల ఉపాధ్యక్షుడు కోయఆనంద్, సర్పంచులు మోడేసుభద్ర, పులిపాకఇర్మియా, ఎంపీటీసీ సభ్యులు బిచ్చాలి, వెలగపూడి సబిత, చాముండేశ్వరి, తహసీల్దారు మురళీకృష్ణ, ప్రత్యేకాధికారి కృష్ణకుమారి, ఎంపీడీవో రామచంద్రరావు, తెదేపా నాయకులు వెలగపూడి శంకరబాబు, బొర్రాకృష్ణ, ముసునూరిశ్రీధర్, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా జన్మభూమి

కాటూరు(ఉయ్యూరు), న్యూస్‌టుడే: జన్మభూమి కార్యక్రమం రాజకీయ సభ కాదని, దీనిని స్ఫూర్తినిచ్చే విధంగా ఉంచాలని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అన్నారు. శనివారం మండలం కాటూరులో సర్పంచి మెర్సిబాయమ్మ అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే దీని లక్ష్యమన్నారు. రూ.కోటి డ్వాక్రా రుణాల్ని, రేషన్ కార్డుల్ని ఆయన అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు మోహనరాజు, ఎంపీపీ గంగారత్నం, ఎంపీటీసీ సభ్యులు చిలకా విమలా బాయమ్మ, విజయలక్ష్మి, ఏఎంసీ మాజీ ఛైర్మన్ వల్లభనేని సత్యనారాయణ(నాని), ప్రత్యేకాధికారి అచ్యూతకుమారి, తహసీల్దారు రోహిణి దేవి, ఎంపీడీవో ఝాన్సీరాణి, సీఐ సత్యనారాయణలు ప్రసంగించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

వైకాపా, తెదేపా నాయకుల మధ్య వివాదం

కాటూరు గ్రామ సభలో తెదేపా, వైకాపా నాయకులు మధ్య వివాదం నెలకొనడంతో సభలో కాసేపు ఘర్షణ పూరిత వాతావరణం ఏర్పడింది. వైకాపా నాయకుడు కె.పోతురాజుతోపాటు పలువురు సమస్య పరిష్కారంపై అధికారుల్ని నిలదీశారు. తూతూ మంత్రంగా సభ నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. స్పందించిన మండల తెదేపా అధ్యక్షులు వేమూరి శ్రీనివాసరావు, గ్రామ తెదేపా అధ్యక్షులు వెంకటనారాయణలు ఎదురుదాడికి దిగారు. దీంతో ఇరువర్గాల నాయకుల మధ్య ఘర్షణ పెరిగింది. పోలీసులు రంగప్రవేశంతో సద్దుమణిగింది. ఎమ్మెల్యే వచ్చి సభను రాజకీయం చేయవద్దని సూచించారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

నెప్పల్లి (కంకిపాడు), న్యూస్‌టుడే: పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఎంపీపీ దేవినేని రాజా, జడ్పీటీసీ సభ్యుడు గొంది శివరామ కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. నెప్పల్లిలో నిర్వహించిన గ్రామసభకు స్పందన లభించింది. వారు మాట్లాడుతూ మండలాన్ని ఓడీఎఫ్‌గా ప్రకటించినా నెప్పల్లి గ్రామంలో ఇంకా బహిరంగ మల విసర్జన జరుగుతోందని, దీన్ని నివారించాలని కోరారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా వివిధ పోటీలు నిర్వహించి ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. వివిధ పథకాల కింద లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన తెలుగు వెలుగు, జన్మభూమి నృత్య రూపకాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సర్పంచి కొణతం గిరిధర్, ఎంపీడీవో కృష్ణమోహన్, ప్రత్యేకాధికారి వెంకటరమణారెడ్డి, తహసీల్దారు ఎల్లారావు, ఎంపీటీసీ సభ్యుడు చలసాని బోసు, ఉపసర్పంచి ప్రత్తిపాటి జోత్స్న, వైద్యాధికారి డాక్టరు సృజన, ఏవో శ్యామల, గృహ నిర్మాణ శాఖ డీఈఈ రవికాంత్, ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు శ్యాంలత, తెదేపా నాయకులు బత్తుల కామేశ్వరరావు, కోలవెన్ను శివరామకృష్ణ, అన్నే ధనయ్య, కొండవీటి శివయ్య తదితరులు పాల్గొన్నారు. ఉచిత వైద్య శిబిరం, ఉచిత పశువైద్య శిబిరాలు నిర్వహించారు. ఆయుర్వేద వైద్య శిబిరంలో వివిధ పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు.


నెప్పల్లి : మాట్లాడుతున్న ఎంపీపీ రాజా


నెప్పల్లి : తెలుగు వెలుగు నృత్య రూపకం

కారు ఢీకొని విద్యార్థినికి గాయాలు

పెనమలూరు, న్యూస్‌టుడే: కారు ఢీ కొట్టిన సంఘటనలో ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థినులకు గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...గుణదల ప్రాంతానికి చెందిన యర్రంశెట్టి నాగలక్ష్మి కానూరు పీవీపీ ఇంజినీరింగ్ కళాశాలలో ఎంటెక్ చదువుతున్నారు. శనివారం ఉదయం తన సహవిద్యార్థిని బంగారు వాసవీలక్ష్మితో కలిసి కళాశాల రహదారిలో నడిచి వస్తుండగా ఎదురుగా వేగంగా వస్తున్న ఓ కారు వీరిని ఢీ కొట్టింది. ఈ సంఘటనలో వీరిద్దరూ గాయాలపాలయ్యారు. పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పంట బోదెలో ప్లాస్టిక్ వస్తువుల దహనంపై కేసు

పెనమలూరు, న్యూస్‌టుడే: గోసాలలో పంట బోదెలో ప్లాస్టిక్ వస్తువుల దహనంపై పెనమలూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గోసాలలోని మందుల కంపెనీ సమీపంలో ఉన్న పంట కాల్వలో శనివారం గుర్తు తెలియని వ్యక్తులు ప్లాస్టిక్ వస్తువులను కాల్చారు. దీంతో కాలువ స్వరూపం మారిపోయింది. స్థానికులు దీనిపై గ్రామ రెవెన్యూ అధికారి ఏసుపాదం శనివారం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శీతలపానీయాల దుకాణంలో చోరీ

గంగూరు (పెనమలూరు), న్యూస్‌టుడే: గంగూరులోని ఓ శీతల పానీయాల దుకాణంలో గుర్తు తెలియని వ్యక్తులు నగదు, సిగరెట్ పెట్టెలు అపహరించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పోరంకి గ్రామానికి చెందిన లింగమనేని సతీష్‌కుమార్ గంగూరులో శీతలపానియాల దుకాణాన్ని నిర్వహిస్తున్నారు. ఇతను ఈనెల 4వ తేదీన దుకాణం మూసి ఇంటికి వెళ్లారు. అయిదో తేదీన వచ్చిచూడగా దుకాణంలో చోరీ జరిగింది. రూ.7 వేల నగదు, సిగరెట్ పెట్టెలు అపహరించినట్లు గుర్తించి శనివారం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గ్యాస్ సమాచారం

జనవరి 07 వతేదీన గ్యాస్ సరఫరా వివరాలు

ఉయ్యూరు

శ్రీమహాలక్ష్మి గ్యాస్	జనవరి 05
శివకృష్ణ గ్యాస్	జనవరి 04
అరుణ్ గ్యాస్	జనవరి 04
వీరమ్మతల్లి గ్యాస్	జనవరి 05

కంకిపాడు

రత్న (హెచ్‌పీ)	- జనవరి 5
ఉషాకిరణ్ (భారత్)	- జనవరి 5
విజయదీప్ (హెచ్‌పీ)	- జనవరి 5

ఉయ్యూరులో సినిమాలు

సాయిమహల్ : ఒక్క క్షణం, **శాంతి:** 2 కంట్రీస్
శ్రీనివాస : ఎంసీఎ..మిడిల్ క్లాస్ అబ్బాయ్
దీపక్ : హలో

రైతుబజారులో కూరగాయల ధరలు

ఉయ్యూరుగ్రామీణం: వంకాయలు 10, బెండ 20, బీర 28, దొండ 20, టమోటా 11, దోస 18, కాకర 20, పచ్చిమిర్చి 20, సొర 7, 8, అరటి 5, 4, క్యాబేజి 14, పొట్ల 10, 8, బంగాళా దుంపలు 13, క్యారెట్ 39, బీన్స్ 23, బీట్‌రూట్ 19, చామదుంప 32, కంద 24, ఉల్లిపాయలు 41, కీరదోస 13, ములగ 8, 7, అల్లం 32, క్యాప్సికమ్ 41, నిమ్మకాయలు 12, 10, కొత్తిమీర కట్ట 3, 5, వెల్లుల్లి 44, నాటు చిక్కుళ్లు 36,20, గోరు చిక్కుళ్లు 18, క్యాలీఫ్లవర్ 8,10, (నిన్నటివి)

ఖోఖోలో తృతీయ స్థానం

గంగూరు (పెనమలూరు), న్యూస్‌టుడే: కృష్ణా విశ్వవిద్యాలయం అంతర కళాశాలల ఆటల పోటీల్లో ఖోఖో విభాగంలో గంగూరు మహిత కళాశాల జట్టు తృతీయ స్థానం సాధించింది. ఈనెల 4,5 తేదీల్లో మచిలీపట్నంలో జరిగిన ఈ పోటీల్లో పాల్గొన్న జట్టు సభ్యులు అక్బర్‌బాషా, జి.దేవా మైసూరులో జరిగే జాతీయ స్థాయి పోటీలకు కృష్ణా విశ్వవిద్యాలయం జట్టుకు ఎంపికైనట్లు ప్రధానాచార్యులు కె.వి.శాస్త్రి శనివారం తెలిపారు. మహితా కళాశాల జట్టుకు ఐఎమ్ఐ మొబైల్స్ సంస్థ స్పాన్సర్లు వ్యవహరించినట్లు ఆయన వివరించగా జట్టు సభ్యులను కళాశాల ఛైర్మన్ ఎ.వి.సీతామహాలక్ష్మి, అధ్యాపకులు, శిక్షకుడు సాయిమణికంఠ అభినందించారు.


ఖోఖో పోటీల్లో తృతీయస్థానం సాధించిన మహితకళాశాల జట్టు

విజయవాడ మధ్య

పిల్లలు, మహిళల సంక్షేమానికి ప్రాధాన్యం

సత్యనారాయణపురం, న్యూస్‌టుడే: మహిళలు, పిల్లల అభివృద్ధి, సంక్షేమానికి తెలుగుదేశం ప్రభుత్వం



గర్భిణులకు సీమంత కార్యక్రమంలో ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తదితరులు

అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని శాసనసభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. 43వ డివిజన్‌లో శనివారం జరిగిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రజకులు అధికసంఖ్యలో ఉన్న దుర్గాపురం, బావాజీపేట ప్రాంతాల్లో వారికి అవసరమైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తామన్నారు. ఇప్పటివరకూ తెల్లకార్డులు, పింఛన్లు లేని వారు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. 20మంది గర్భిణులకు సీమంతం చేయించారు. కార్యక్రమంలో జన్మభూమి ప్రత్యేక అధికారి సునీత, నోడల్ అధికారి శ్రీనివాసరావు, స్థానిక డివిజన్ తెలుగుదేశం అధ్యక్షులు బొప్పన గాంధీ, ప్రధాన కార్యదర్శి వెంకన్న నాయకులు కొండపల్లి సత్యం, అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

20వ డివిజన్‌లో జన్మభూమి - మా ఊరు కార్యక్రమం

సీతారాంపురం, న్యూస్‌టుడే: 20వ డివిజన్‌లోని ఏపీజే అబ్దుల్ కలాం వీఎంసీ ఉర్దూ హైస్కూల్‌లో శనివారం సాయంత్రం స్థానిక కార్పొరేటర్ కోసూరు శైలజ ఆధ్వర్యంలో జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా అయిదో విడత జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు కొత్తగా మంజూరైన 105 తెల్ల రేషన్ కార్డులు, 50 మందికి పింఛన్లు, 500 మందికి చంద్రన్న బీమా బాండ్లను పంపిణీ చేశారు. 20 మంది గర్భిణులకు ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తన సొంత నిధులతో సీమంతం నిర్వహించారు. డివిజన్ అధ్యక్షుడు కె.వి.ఎస్. సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి నరసింహారావు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

స్వరసుధలు పంచిన కచేరీలు



చిట్టా కార్తిక్ వీణ కచేరీ

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: కర్ణాటక సంగీతానికి జవసత్త్వాలు చేకూర్చిన సద్గురు త్యాగరాజస్వామి సంస్మరణ పూర్వకంగా సంగీత సన్మండలి ఆధ్వర్యంలో దుర్గాపురంలోని ఘంటసాల వేంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాలలో నిర్వహిస్తున్న త్యాగరాజ ఆరాధనోత్సవాలు ప్రేక్షకశ్రోతలకు స్వరసుధలు పంచుతున్నాయి. శనివారం ఉదయం త్యాగరాజు, ఆంజనేయస్వామి, సీతారామ లక్ష్మణుల ఉత్సవమూర్తులతో ఊరేగింపు నిర్వహించారు. కళాకారులంతా త్యాగరాజ కృతులు గానం చేస్తూ ఊరేగింపులో పాల్గొన్నారు. సంగీత కళాశాల ప్రాంగణం నుంచి ప్రారంభమైన ఊరేగింపు, బీఆర్టీఎస్ రహదారి మీదుగా సత్యనారాయణపురంలోని ప్రధానవీధుల మీదుగా సాగి, తిరిగి సంగీత కళాశాలకు చేరుకుంది. అనంతరం జరిగిన కచేరీల్లో వారణాసి బాలశ్రీవాణి, గజ్జెల సోమదత్త, జి.ఎల్.హర్షిత, జి.అనుపమ (గుడివాడ), డాక్టర్ వి.సూరి (హైదరాబాదు), ఎస్.కల్యాణి (మచిలీపట్నం), కె.ఎల్.పద్మశ్రీ (హైదరాబాదు), వేమూరి వేంకట విశ్వనాథ్, డాక్టర్ కె.సరస్వతీ విద్యార్థి (విశాఖపట్నం), డాక్టర్ కె.లహరి (హైదరాబాదు) తమ గాత్ర విన్యాసాలతో త్యాగబ్రహ్మకు స్వరపుష్పార్చన చేశారు. హైదరాబాదుకు చెందిన యువ గాయకుడు రాణి శ్రీనివాసశర్మ రాణి శ్రీనివాసశర్మ తెలియలేదు రామ (ధేనుక), నగుమోముగనలేని (అభేరి) కృతులు గానం చేసి, సభను రాగమయం చేశారు. సంగీత కళాశాల ప్రాచార్యుడు కె.ఎస్.గోవిందరాజన్, చిట్టా కార్తిక్ తమ వీణ కచేరీల్లో గానమూర్తే (గానమూర్తి), స్వరరాగ సుధ(శంకరాభరణం), నీదు చరణములే (కీరవాణి), బంటురీతి కొలువు (హంసనాద) తదితర కృతులు వీణపై పలికించారు. ఆయా కళాకారులకు హేమాద్రి చంద్రకాంత్, కె.సుబ్రహ్మణ్యరాజు, చావలి శ్రీనివాస్ తదితరులు వాయులీనంతో; డాక్టర్ కందుల అనిల్ కుమార్, ఎన్.ఎస్.కల్యాణరామన్, బి.వి.ఎస్.ప్రసాద్, ఎస్.ప్రసాద్, పారుపల్లి బాలసుబ్రహ్మణ్యం, కొత్తపల్లి మహేష్, మల్లాది అరవింద్ తదితరులు మృదంగంతో సహకరించారు. ఆదివారం ఉదయం గం.9లకు త్యాగరాజ పంచరత్నకృతుల బృందగానం ఉంటుందని కార్యక్రమ సమన్వయకర్త మోదుమూడి సుధాకర్ తెలిపారు.

బహిరంగ మలమూత్ర విసర్జనతో ప్రజారోగ్యానికి విఘాతం

✧ ఆయుర్వేద వైద్యవిద్యార్థుల అవగాహనా ప్రదర్శన

గవర్నర్‌పేట (విజయవాడ), న్యూస్‌టుడే: బహిరంగ మలమూత్ర విసర్జనతో ప్రజారోగ్యానికి తీవ్ర విఘాతం కలుగుతుందని డాక్టర్ నోరి రామశాస్త్రి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యకళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ కె.ఎం.వి.డి.ప్రసాద్ పేర్కొన్నారు. కాలువగట్లు, బహిరంగ ప్రదేశాల్లో మలమూత్ర విసర్జన చేస్తే నీరు, వాతావరణం కలుషితమవుతుందన్నారు. ఆయుర్వేద వైద్యకళాశాల ఎన్.ఎస్.ఎస్. విభాగం ఆధ్వర్యంలో శనివారం బహిరంగ మలమూత్ర విసర్జన నిర్మూలనపై అవగాహనా ప్రదర్శన నిర్వహించారు. మహాత్మాగాంధీ రోడ్డులోని కళాశాల నుంచి ప్రారంభమైన ఈ ప్రదర్శన బందరులాకులు మీదుగా రాఘవయ్యపార్కు వరకు సాగింది. కార్యక్రమంలో కళాశాల ఎన్.ఎస్.ఎస్. విభాగాధికారి డాక్టర్ కె.మధుసూదనరావు, వైస్ ప్రిన్సిపల్ వైద్యులు సాయిసుధాకర్, టి.బుల్లయ్య, సుగుణ జ్యోతి, కోలా విజయకుమారి, అనిల్‌కుమార్, కేశవరావు తదితరులు పాల్గొన్నారు.



ప్రదర్శనగా బయలుదేరిన ఆయుర్వేద వైద్య విద్యార్థులు, ఆయుర్వేద వైద్యులు

కాల్వల్లో పూడిక తీసే విషయమై ఘర్షణ



ఎస్సైకి సమస్యను వివరిస్తున్న కార్మికులు

పాయకాపురం: కాలువలో పూడిక తీసే అంశంపై వివాదం చెలరేగి స్థానికులు, పారిశుధ్య కార్మికుల మధ్య ఘర్షణకు దారితీసింది. సేకరించిన సమాచారం మేరకు.. ఇంటి ముందు కాల్వలో పూడిక తీయాలంటూ పాయకాపురం కండ్రిక ప్రాంతానికి చెందిన శామ్యూల్, విజయమేరీ పారిశుద్ధ్య కార్మికులను పలుమార్లు కోరగా మేం వేరే పనిలో ఉన్నాం. మీరు శానిటరీ కార్యాలయానికి వెళ్లి ఇన్‌స్పెక్టర్‌కు చెబితే మరొకరిని పంపుతారని చెప్పారు. దీంతో ఇద్దరూ కార్యాలయం వద్దకు వెళ్లి కాల్వల్లో పూడిక తీయించాలని కోరారు. అక్కడే ఉన్న మేస్త్రీ, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌లు దురుసుగా సమాధానం చెప్పారు. శామ్యూల్, విజయమేరీలు వారిద్దరి మాటలకు మనస్తాపానికి గురై ఘర్షణకు దిగారు. ఈ పెనుగులాటలో అక్కడే ఉన్న మువ్వా తిరుపతమ్మ, బి.సూరమ్మ, మువ్వా రమణ అనే కార్మికులతో పాటు మేస్త్రీ కగ్గా వెంకటేశ్వరరావుకు గాయాలయ్యాయి. తోపులాటలో శామ్యూల్, విజయమేరీలపై కూడా ఎదురుదాడి చేశారు. విషయం కాస్తా నున్న పోలీస్‌స్టేషన్‌కు చేరింది. కార్మికులంతా విధులు బహిష్కరించి పోలీస్‌స్టేషన్ వద్ద ఆందోళన చేశారు. వీరికి సీపీఎం, సీపీఐ, వైకాపా నాయకులు అండగా నిలిచారు. ఎస్సై శివప్రసాద్ దాడులకు పాల్పడ్డారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న సామ్యూల్, విజయమేరీలను అదుపులోకి తీసుకున్నారు.. కార్మికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసేందుకు రంగం సిద్ధం చేశారు మాజీ వైకాపా నాయకులు పూనూరు గౌతంరెడ్డి మాత్రం సామ్యూల్ మంచి వ్యక్తి అని ఈ వ్యవహారంపై పోలీసులు సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. .

12న 'బొప్పన' కుటుంబాల సమావేశం

విజయవాడ సాంస్కృతికం: ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలతో పాటు దక్షిణాది రాష్ట్రాల్లోని 'బొప్పన' కుటుంబీకుల ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నట్లు కార్యక్రమ సమన్వయకర్త బొప్పన వేంకట సూర్యారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు సమీపంలోని జానంపేట, విజయగార్డెన్స్‌లో 12న సమావేశం జరుగుతుందని పేర్కొన్నారు.

ఫిబ్రవరి 25న సహస్రకవి సమ్మేళనం

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: తెలుగు భాష, కవిత్వం, సంస్కృతుల వైభవాన్ని అంతర్జాతీయ స్థాయిలో ప్రకటించాలనే సంకల్పంతో కృష్ణా జిల్లా అవనిగడ్డలో ఫిబ్రవరి 25, 26, 27 తేదీల్లో అంతర్జాతీయ సహస్ర కవి సమ్మేళనం ఏర్పాటు చేసినట్లు తెలుగు లోగిలి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు పి.ఎస్.రావు చెప్పారు. శనివారం సంస్థ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రచయిత కలిమిశ్రీ, సాహిత్య విమర్శకుడు బిక్కి కృష్ణ ఆధ్వర్యంలో కవి సమ్మేళనం జరుగుతుందన్నారు. ఆహ్వాన సంఘం సమన్వయకర్త కలిమిశ్రీ మాట్లాడుతూ కవి సమ్మేళనంలో పాల్గొనేందుకు ఆసక్తిగల కవులు తమ వివరాలను 83329 03156 నంబరులో నమోదుచేయించుకోవాలని, ఇది పూర్తిగా ఉచితమేనని చెప్పారు. సచిత్ర ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు సచిత్ర గోడపత్రికలు విడుదల చేశారు. సిహెచ్.రాఘవేంద్రశేఖర్, చిత్రాడ కిషోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇస్త్రీ బండి అందజేత

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక 42వ డివిజన్‌లో వీరాంజనేయులు అనే వ్యక్తికి రూ.20వేల సొంత వ్యయంతో శాసనసభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు ఇస్త్రీబండీని అందజేశారు. కార్పొరేటర్ ముప్పా వెంకటేశ్వరరావు, డివిజన్ అధ్యక్షుడు బోను సందరయ్య, ప్రసాద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

'మత్స్యకారులకు సీఎం క్షమాపణ చెప్పాలి'

గాంధీనగర్: ఇటీవల విశాఖపట్నంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మత్స్యకారుల పట్ల అవమానకరంగా మాట్లాడడం సరికదాని వెంటనే క్షమాపణలు చెప్పాలని మత్స్యకారుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు సైకం రాజశేఖర్ డిమాండ్ చేశారు. శనివారం ప్రెస్ క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గడిచిన నాలుగేళ్లుగా మత్స్యకారులకు ప్రభుత్వం ఏమీ చేయలేదన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రభుత్వానికి తగిన విధంగా గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. సమావేశంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సర్వీసును క్రమబద్ధీకరించాలి

గాంధీనగర్ (విజయవాడ): ఎస్బీఐ ప్యానల్ ఉద్యోగుల సర్వీసు క్రమబద్ధీకరించి కోర్టు తీర్పును అమలు చేయాలని ఎస్‌బీఐ ప్యానల్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు అజ్మీర్ డిమాండ్ చేశారు. శనివారం అలంకార్ వద్ద జరిగిన దీక్షలో ఆయన మాట్లాడారు. సంస్థలో పొరుగు సేవల విధానాన్ని తొలగించి తమ సర్వీసును క్రమబద్ధీకరించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు వి.రాంబాబు, పి.ఆనంద్ పాల్గొన్నారు.

విజయవాడ మధ్య

కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : కోడిపందేలు నిర్వహించినా, రౌడీమూకల అల్లర్లు, ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అజిత్‌సింగ్‌నగర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ రామకృష్ణ పేర్కొన్నారు. శనివారం స్థానిక అజిత్ సింగ్‌నగర్ లూనాకూడలి, లెనిన్‌సెంటర్ ప్రాంతాల్లోనే కాక, నిర్మానుష ప్రదేశాలు, కోడిపందేలు నిర్వహించే ప్రాంతాలను పరిశీలించారు. అనుమానం వచ్చిన వారి వివరాలు సేకరించారు. ఈవ్‌టీజింగ్‌కు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం కోడిపందాలు నిర్వహిస్తే ఈ సారి కఠిన చర్యలు ఉంటాయని, ఎవ్వరినీ వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు.



యువకులను ప్రశ్నిస్తున్న పోలీసులు

సమస్యల పరిష్కారం కోరుతూ సంతకాల సేకరణ



రాధానగర్‌లో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టిన ఎస్ఎఫ్ఐ నాయకులు

పాయకాపురం, న్యూస్‌టుడే : పాయకాపురం రాధానగర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమస్యలపై పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. శనివారం చేపట్టిన ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర ఉపాధ్యక్షుడు టి.రాకేష్ మాట్లాడుతూ కళాశాల స్థానిక సమస్యలు పరిష్కరించాలని కోరారు. తరగతి గదులు సరిపోక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, అదనపు కోర్సులు తీసుకోవాలన్నా, కొరత తీవ్రంగా ఉందని అదనపు గదులు అత్యవసరమన్నారు. అధ్యాపకుల ఉద్యోగాలను భర్తీ చేయాలని, మధ్యాహ్న భోజన వసతి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై జన్మభూమి కార్యక్రమంలో శాసనసభ్యులకు సంతకాల సేకరణతో కూడిన వినతిపత్రాన్ని అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రఘు, వర్ధన్, లక్ష్మన్ పాల్గొన్నారు.

వేర్వేరు ఘటనల్లో ఇద్దరి ఆత్మహత్య

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : తమ భార్యలు కాపురానికి రావడం లేదని రెండు వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు వ్యక్తులు ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలపై నున్న పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పాయకాపురం కండ్రిక ప్రాంతానికి చెందిన గుడిసా దానియేలు(38) తాపీపని చేస్తూ ఉంటాడు. ఇతనికి జెస్సీ అనే అవనిగడ్డ సాలింపాలెంకు చెందిన యువతితో తొమ్మిదేళ్ల కిందట వివాహమైంది. వీరికి ఇద్దరు సంతానం. ఆరు నెలల కిందట ఇద్దరి మధ్య మనస్పర్థలు వచ్చాయి. దీంతో భార్య పుట్టింటికి వెళ్లిపోయింది. అప్పటి నుంచి దానియేలు తీవ్రమనస్తాపానికి గురై ఈ నెల 4వ తేదీ రాత్రి పురుగులు మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించాడు. ఆసుపత్రికి తరలించగా మరణ వాంగ్మూలం ఇచ్చిన తర్వాత మృతి చెందాడు. దీనిపై నున్న గ్రామీణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వాంబేకాలనీలో..: వాంబేకాలనీ ప్రాంతానికి చెందిన వేముల ప్రసాద్(25)కు అదే ప్రాంతానికి చెందిన తులసీతో ఆరేళ్ల కిందట వివాహమైంది ప్రసాద్ తాపీపని చేస్తు జీవనం సాగిస్తున్నాడు. వీరికి ఇద్దరు సంతానం. 15 రోజుల కిందట దంపతుల మధ్య మనస్పర్థలు రావడంతో భార్య పుట్టింటికి వెళ్లారు. మనస్తాపానికి గురైన ప్రసాద్ శనివారం సాయంత్రం 6గంటల సమయంలో ఇంట్లో ఫ్యాన్‌కు చున్నీతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేశారు.

చందన్న సంక్రాంతి కానుకలు పంపిణీ



సంక్రాంతి కానుకలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ బాలస్వామి

సూర్యారావుపేట, న్యూస్‌టుడే: సూర్యారావుపేటలోని 21వ డివిజన్ కార్పొరేటర్ కార్యాలయంలో శనివారం ఉదయం కార్పొరేటర్ నెల్లిబండ్ల బాలస్వామి చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. 21వ డివిజన్ చౌకధరల దుకాణాలకు చెందిన తెల్లరేషన్ కార్డు దారులకు సంక్రాంతి కానుకలను అందించారు. కార్యక్రమంలో చింతా దుర్గారావు, పులిబండ్ల కృష్ణ, దాకమర్రి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ తూర్పు

ఫిజియోథెరపీతో నొప్పుల నివారణ

బెంజిసర్కిల్(పటమట): మెడ, భుజం నొప్పులను ఫిజియోథెరపీతో నయం చేయవచ్చని ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ ఓలాస్ గోరా అన్నారు. వాసవ్య నర్సింగ్ హోమ్‌లో శనివారం నిర్వహించిన ఆరోగ్య సదస్సులో ఓలాస్ గోరా పాల్గొని మెడ, భుజం నొప్పులకు ఫిజియోథెరపీ అనే అంశంపై ప్రసంగించారు.

వాలీబాల్ పోటీలు ప్రారంభం

విజయవాడ క్రీడలు: సంక్రాంతి ఉత్సవాల సందర్భంగా విజయవాడ క్లబ్‌లో వాలీబాల్ పోటీలు శనివారం సిద్ధార్థ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శశాంక్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిలో పోటీలు జరుగుతున్నాయని క్లబ్ స్పోర్ట్స్ కన్వీనర్ జి.సత్యనారాయణ తెలిపారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు



రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న గద్దె రామ్మోహన్, జాస్తి సాంబశివరావు, చెన్నుపాటి గాంధీ తదితరులు

పటమట, న్యూస్‌టుడే: కుటుంబంలోని రెండో వ్యక్తికి కూడా పింఛన్లు ఇచ్చే విధానానికి సీఎం చంద్రబునాయుడు సన్నాహాలు చేస్తున్నారని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. ఎనిమిదో డివిజన్ పటమట ఫన్‌టైమ్స్‌లో జన్మభూమి కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఫించన్లు అందజేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. జన్మభూమిలో ప్రతి ఒక్కరూ పాల్గొని స్థానిక సమస్యలు, అభివృద్ధి ఏం చేస్తే బాగుంటుందనే విషయాలపై కూడా అధికారులకు సూచనలు చేయవచ్చన్నారు. ఈ సందర్భంగా డివిజన్‌లో 20 డ్వాక్రా గ్రూపులకు రూ.1.15 కోట్ల రుణాలను, పలువురికి రేషన్ కార్డులు, పింఛన్లు, సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. నోడల్ అధికారి కె.కోటేశ్వరరావు, కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు, ఏఎస్ఓ ఉదయ్‌భాస్కర్, కార్పొరేషన్ యూసీడీ సీడీఓ సుబ్బారెడ్డి, విద్యుత్తు శాఖ ఏఈ వీరయ్య చౌదరి, ఐసీడీఎస్ అధికారిణి నాగరాణి, డివిజన్ నాయకులు పాలడుగు దుర్గాప్రసాద్, కార్పొరేటర్లు చెన్నుపాటి గాంధీ, చెన్నుపాటి ఉషారాణి, పామర్తి కిషోర్, కొలసాని నాగమణి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు సారథ్యంలోనే పేదరికం లేని రాష్ట్రం

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: చంద్రబాబునాయుడు సారథ్యంలోనే ఆంధ్రప్రదేశ్ పేదరికం లేని రాష్ట్రంగా తయారవుతోందని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. రెండో డివిజన్ పరిధిలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం శనివారం స్థానిక శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ పరిటాల ఓంకార్ కల్యాణ మండపంలో జరిగింది. ఈ సందర్భంగా అర్హులైన వారికి పింఛన్లు అందజేశారు. గద్దె మాట్లాడుతూ చంద్రబాబు చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు మంచి ఫలితాలను ఇస్తున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం చంద్రబాబు ప్రతీ డివిజన్‌లో 30 కుటుంబాలకు ఒక సాధికారికత మిత్రను నియమించి.. రేషన్ కార్డులు, పింఛన్లు, ఇతర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అందేలా చూస్తారన్నారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని 53 స్వయం సహాయక సంఘాలకు రూ.2.14 కోట్లను మేయర్ శ్రీధర్‌తో కలసి అందజేశారు. గర్భిణులకు సీమంతం నిర్వహించి సారె అందించారు. కార్పొరేటర్ దేవినేని అపర్ణ, దుర్గగుడి పాలక మండలి ఛైర్మన్ యలమంచిలి గౌరంగబాబు, తెదేపా నాయకులు గల్లా సదాశివరావు, యలమందరావు, చెన్నుపాటి గాంధీ, ఉషారాణి, ఈఈ ఐజక్ ప్రభాకర్, నారాయణరావు, ఏఈ వీరయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.



గర్భిణులకు సారె అందజేస్తున్న మేయర్ శ్రీధర్, ఎమ్మెల్యే తదితరులు



చిన్నారులపై భోగిపండ్లు పోస్తున్న ఉపాధ్యాయులు



భోగిమంటల చుట్టూ చిన్నారులు, హరిదాసు

ఘనంగా సంక్రాంతి సంబరాలు

పటమట, న్యూస్‌టుడే: పల్లె వాతావరణాన్ని తలపించేలా పూరిళ్లు.. ఇంటి ముందు అందంగా తీర్చిదిద్దన రంగవల్లులు.. గొబ్బెమ్మలు.. భోగిమంటలు.. హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలతో నలందా విద్యానికేతన్ ప్రైమరీ విభాగంలో శనివారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు చిన్నారులపై భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు. చిన్నారులు ముగ్గులు వేసి, గొబ్బెమ్మలు పెట్టి, భోగి మంటల చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ సందడి చేశారు. గంగిరెద్దుల విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

రంగవల్లుల పోటీలు

భారతీనగర్ (కరెన్సీనగర్), న్యూస్‌టుడే: శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ పరిటాల ఓంకార్ కల్యాణమండపంలో శనివారం రాత్రి సంక్రాంతి పురస్కరించుకొని రంగవల్లుల పోటీలు నిర్వహించారు. కాలనీకు చెందిన మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో పోటీల్లో పాల్గొన్నారు. కాలనీ కమిటీ పెద్దలు పర్యవేక్షించారు



పోటీలను తిలకిస్తున్న కాలనీ మహిళలు

నిడమానూరు(విజయవాడ గ్రామీణం), న్యూస్‌టుడే : సంక్రాంతి నెలలో ఇంటి ముందు ముగ్గులు వేసి అందంగా అలంకరించడం భారతీయ సంప్రదాయమని ఢిల్లీ పబ్లిక్ పాఠశాల డీన్ యస్.బి.రావు అన్నారు. ఢిల్లీ పబ్లిక్ పాఠశాలలో శనివారం ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రాథమిక స్థాయి విద్యార్థుల తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. లక్ష్మీదేవి, డూడూ బసవన్న, చెరకులు, గాలిపటాలు వంటి పలురకాల రంగవల్లులు ఆకట్టుకున్నాయి.



భోగిపండ్ల ఉత్సవంలో విద్యార్థులు

వీపీ సిద్ధార్థ పబ్లిక్ పాఠశాలలో..

మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : వీపీ సిద్ధార్థ పబ్లిక్ పాఠశాలలో శనివారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు హరిదాసు, శ్రీకృష్ణుడు, సత్యభామ, గోపికల వేషధారణతో ఆకట్టుకున్నారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు భోగిపళ్లు పోశారు.



వివిధ వేషధారణలో విద్యార్థులు

బాల్యం నుంచే సేవాభావాన్ని అలవర్చుకోవాలి

పటమట, న్యూస్‌టుడే: సమాజంలోని ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకుని, తమ వంతుగా సమాజానికి సేవ చేయాలని అరుణాచల అన్నపూర్ణ ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శివానందలహరి అన్నారు. పటమటలోని గోవిందరాజు ధర్మ ఈనాం ట్రస్టు నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో అరుణాచల అన్నపూర్ణ ఆశ్రమం తరపున మధ్యాహ్న భోజనంలోకి ప్రతి శనివారం పెరుగు, ప్రతి నెలా మొదటి శనివారం స్వీటు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శివానందలహరి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి, విదేశాలకు వెళ్లాలన్న ఆలోచనను మానుకోవాలని, తమ మేధాశక్తిని మన దేశానికి ఉపయోగపడేలా చూడాలన్నారు. రానున్న రోజుల్లో పాఠశాలకు మరిన్ని కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావడానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు కృషి చేయాలని సూచించారు. నగర పాలక సంస్థ డీవైఈఓ దుర్గాప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీవీ రవి కుమార్, స్థానికులు నారాయణరావు, నారాయణస్వామి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేస్తున్న అరుణాచల అన్నపూర్ణ ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శివానందలహరి

విజయవాడ తూర్పు

యువ నాయకత్వం అవసరం

పటమట, న్యూస్‌టుడే: యువత నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని, ప్రస్తుత సమాజంలో యువ నాయకత్వం అవసరం ఎంతో ఉందని ఎమ్మెల్సీ డాక్టర్ ఏఎస్ రామకృష్ణ అన్నారు. మారిస్ స్టెల్లా కళాశాలలో రాజనీతిశాస్త్రం ఆధ్వర్యంలో శనివారం స్టూడెంట్స్ ఫెస్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ మాట్లాడుతూ దేశానికి నాయకత్వ లక్షణాలు కలిగిన యువత కావాలన్నారు. ఏపీ పబ్లిక్ రిలేషన్స్ జాయింట్ డైరెక్టర్ పి.కిరణ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు మంచి వ్యక్తిత్వం కలిగి ఉండాలని, సమసమాజ స్థాపనకోసం కృషి చేయాలని సూచించారు. పోస్టర్ ప్రజంటేషన్, క్విజ్, ఎక్స్‌టెంపర్ వంటి పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రేఖ, రాజనీతిశాస్త్ర విభాగాధిపతి విజయబాబు, జ్యోత్స్న వేలంటీనా, రాజేంద్ర ప్రసాద్, గీత, రత్నకుమారి, విద్యార్థినులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రామకృష్ణ

ఉత్తమ ఉపాధ్యాయినికి సత్కారం

పటమట, న్యూస్‌టుడే: ఇండియా ఇంటర్నేషనల్ ఫ్రెండ్‌షిప్ సొసైటీ, న్యూఢిల్లీ నుంచి జాతీయ ఉత్తమ క్రాఫ్ట్ టీచర్ అవార్డును అందుకున్న కరోది విజయలక్ష్మిని పీఆర్‌టీయూ కార్యాలయంలో శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా సంఘ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.శ్రీను, జీవీఎస్ పెరుమాళ్లు మాట్లాడుతూ వన్‌టౌన్‌లోని జయకిసాన్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో గత 30 ఏళ్లుగా క్రాఫ్ట్ టీచర్‌గా పనిచేస్తున్న ఆమె తయారు చేసిన అనేక వస్తువులు విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని చెప్పారు. ఇటువంటి ఉపాధ్యాయుల వల్ల విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుందని పేర్కొన్నారు. పీఆర్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ ఎ.సత్యనారాయణరెడ్డి, నగర శాఖ నాయకులు ఎ.శ్రీనివాసరావు, ఇ.వెంకటరెడ్డి, సునాథ్, వెంకటరావు, సతీష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విజయలక్ష్మి దంపతులను సత్కరిస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

నూతన ఆవిష్కరణలను అందిపుచ్చుకోండి

భారతీనగర్ (కరెన్సీనగర్), న్యూస్‌టుడే: ఆంధ్రా లయోల ఇంజినీరింగ్ కళాశాల సీఎస్ఈ విభాగం ఆధ్వర్యంలో జావా పరిజ్ఞానంలో 'డెవలప్‌మెంట్ యూజింగ్ స్ప్రింగ్ టూల్ సూట్' అంశంపై రెండు రోజుల కార్యశాల శనివారంతో ముగిసింది. గత రెండు రోజులుగా విద్యార్థులు నేర్చుకున్న పలు అంశాలను బెంగళూరుకు చెందిన సాంకేతిక నిపుణులు ఎ.వేణుగోపాల్ వివరించారు. నూతన ఆవిష్కరణలను అందిపుచ్చుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్‌ను సీఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ కె.ప్రశాంతి జాస్మిన్, ఆచార్యులు ఎ.శ్రీనివాసరావు సత్కరించారు.

సుందరీకరణ పనులు జాప్యమైతే సహించం

రామవరప్పాడు(విజయవాడ గ్రామీణం), న్యూస్‌టుడే : సుందరీకరణ పనుల్లో జాప్యం జరిగితే సహించేది లేదని అమరావతి అభివృద్ధి సంస్థ సీఎండీ డి.లక్ష్మీపార్థసారధి అధికారులను హెచ్చరించారు. రామవరప్పాడు రింగ్ నుంచి రమేష్ హాస్పిటల్ కూడలి వరకు 16వ నెంబరు జాతీయ రహదారికి ఇరువైపులా ఏడీసీ ఆధ్వర్యంలో చేపడుతున్న పచ్చదనం సుందరీకరణ పనులను శనివారం ఆమె పరిశీలించారు. ప్రముఖులు పర్యటించే రహదారిని ఆధునిక హంగులతో అభివృద్ధి చేయాలన్నారు.

విజయవాడ పశ్చిమ

పార్టీ బలోపేతానికి కృషి చేయండి

చిట్టినగర్, న్యూస్‌టుడే: పాత రాజరాజేశ్వరీపేటకు చెందిన వివిధ పార్టీలకు చెందిన యువకులు వైకాపాలో చేరినట్లు ఆ పార్టీ నగర అధ్యక్షుడు వెలంపల్లి శ్రీనివాసరావు తెలిపారు. పాత బస్తీలోని తన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.

కాళేశ్వరరావు మార్కెట్ : జన్మభూమి గ్రామ సభలు అధికార తెదేపా ప్రచార సభలుగా మారాయని వైకాపా నగర అధికార ప్రతినిధి మనోజ్ కోఠారి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ సీఎం సమక్షంలో ఎంపీ ప్రజా సమస్యలు చెప్పేందుకు ప్రయత్నించగా మైకు లాక్కోవడం సిగ్గుచేటన్నారు.

వచ్చే నెలాఖరులోగా ఇళ్ల పట్టాలు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జలీల్‌ఖాన్, వేదికపై కమిషనర్ నివాస్, తదితరులు



గర్భిణులకు సీమంతం నిర్వహిస్తున్న దృశ్యం

జన్మభూమి మా ఊరులో ఎమ్మెల్యే జలీల్‌ఖాన్

చిట్టినగర్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి ఫలాలను ప్రతి ఒక్కరూ అందుకోవాలని పశ్చిమ ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ ప్రజలకు సూచించారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని 32, 34వ డివిజన్లలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జలీల్‌ఖాన్ మాట్లాడుతూ కొన్ని దశాబ్దాల కాలంగా నివాసం ఉంటున్న వారికి ఇళ్లపట్టాలు ఇచ్చేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని అన్నారు. వచ్చే నెలాఖరులో ముఖ్యమంత్రి చేతుల మీదుగా పట్టాలు ఇప్పిస్తామని చెప్పారు. ఇళ్లు లేని వారికి ఏడాదిలో ఇళ్లు నిర్మించి ఇస్తామని చెప్పారు. ప్రజల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, ఆ ఫలాలను ప్రతి ఒక్కరూ అందుకోవాలని కోరారు. రూ.15 చెల్లించి చంద్రన్న బీమాలో చేరాలని సూచించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కష్టపడుతున్న చంద్రబాబుకు మళ్లీ పట్టం కట్టాలని ప్రజలను కోరారు. నగరపాలక సంస్థ కమిషనర్ నివాస్ మాట్లాడుతూ 'జన్మభూమి సభకు వచ్చాం.. పోయాం అని కాకుండా.. ఏం తీసుకున్నాం.. ఇక్కడ ఏం చెప్పారు... తదితర అంశాలపై అవగాహన పెంచుకొని పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.270 కోట్లు బ్యాంకు రుణాలు ఇస్తే.. విజయవాడ నగరంలో రూ.7.8 కోట్లకు పైగా బ్యాంకు రుణం అందించామని వివరించారు. ఎలాంటి ష్యూరిటీలు లేకుండా రాష్ట్రంలోనే తొలిసారిగా డ్వాక్రా గ్రూపులకు రూ.25 లక్షల రుణం ఇచ్చామని అన్నారు. పొదుపు సంఘాలకు రూ.124 కోట్లు రుణాలు ఇచ్చి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచామని చెప్పారు. ఇచ్చిన ప్రతి రూపాయిని వృద్ధి చేసుకొని ఎదగాలని, అదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. 32వ డివిజన్‌లో తాగునీటి రిజర్వాయరు నిర్మాణానికి 20 రోజుల్లో శంకుస్థాపన చేయిస్తామని అన్నారు. స్వచ్ఛాంధ్ర డైరెక్టర్ మురళీధరరెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని, వాటిని వినియోగించుకోడానికి ప్రజలు ముందుకు రావాలని సూచించారు. రాష్ట్రాన్ని స్వచ్ఛాంధ్రప్రదేశ్‌గా మార్చడానికి ప్రజలు సహకారం అందించాలని కోరారు. 32, 34 డివిజన్ల కార్పొరేటర్లు కొనికాని అనూరాధ, సుకాశి సరిత మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధికి కోట్ల రూపాయలు వెచ్చించామని చెప్పారు. ఇంకా 30 శాతం అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. అనంతరం డ్వాక్రా సంఘాలకు రుణాలు, ఉపకార వేతనాలు, రేషన్‌కార్డులు అందించారు. గర్భిణులకు సీమంతం చేశారు. నగర మేయర్ కోనేరు శ్రీధర్, ఉప మేయర్ గోగుల రమణారావు, అర్బన్ తహసీల్దార్ శివరాం, తెదేపా నాయకులు కాండ్రేకుల రవీంద్ర, రాంపిళ్ల శ్రీనివాసరావు, పేరాబత్తుల రమణ, మల్లేశ్వరరావు, మరుపిళ్ల తిరుమలేష్, ఉప్పాడి రాము, కిరణ్‌కుమార్, బూర కనకారావు, అధికారులు కోటేశ్వరరావు, రవికుమార్, సత్యనారాయణ, శ్యాంకుమార్, తదితరులు పాల్గొన్నారు.

'మాటలతో మభ్యపెడుతున్న ప్రభుత్వం'



మాట్లాడుతున్న వెలంపల్లి

చిట్టినగర్, : రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతను మోసపూరిత మాటలతో మభ్య పెడుతోందని వైకాపా నగర అధ్యక్షుడు వెలంపల్లి శ్రీనివాసరావు విమర్శించారు. పాత రాజరాజేశ్వరీపేటలో 49వ డివిజన్ వైకాపా అధ్యక్షుడు సయ్యద్ రబ్బానీ ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ముందుగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం పార్టీ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ ఎన్నికల హామీలో నిరుద్యోగ యువతకు భృతి కల్పిస్తామని చెప్పి మూడున్నరేళ్లు గడిచినా ఇంత వరకు వారి విషయం పట్టించుకోవడం లేదని అన్నారు. ఇళ్లు లేని వారికి ఇళ్లు ఇస్తామని చెబుతున్న ప్రభుత్వం ఇంతవరకు గజం స్థలం కూడా సేకరించలేదని, అలాంటప్పుడు ఇళ్లు ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. కార్పొరేటర్ బీజాన్‌బీ, నాయకులు బత్తుల పాండు, జంగం కోటి పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయినికి సత్కారం



విజయలక్ష్మి దంపతులను సత్కరిస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

పటమట, న్యూస్‌టుడే: ఇండియా ఇంటర్నేషనల్ ఫ్రెండ్‌షిప్ సొసైటీ, న్యూదిల్లీ నుంచి జాతీయ ఉత్తమ క్రాఫ్ట్ టీచర్ అవార్డును అందుకున్న కరోది విజయలక్ష్మిని పీఆర్‌టీయూ కార్యాలయంలో శనివారం సన్మానించారు. సంఘ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.శ్రీను, జీవీఎస్ పెరుమాళ్లు మాట్లాడుతూ వన్‌టౌన్‌లోని జయకిసాన్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో గత 30 ఏళ్లుగా క్రాఫ్ట్ టీచర్‌గా పనిచేస్తూ.. ఆమె తయారు చేసిన అనేక వస్తువులు విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని చెప్పారు. పీఆర్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ ఎ.సత్యనారాయణరెడ్డి, నగర శాఖ నాయకులు ఎ.శ్రీనివాసరావు, ఇ.వెంకటరెడ్డి, సునాథ్, వెంకటరావు పాల్గొన్నారు.

'ఆ బిల్లు రద్దు చేయాలి'



ధర్నా చేస్తున్న ఆటో కార్మికులు

చిట్టినగర్, న్యూస్‌టుడే: రవాణా రంగానికి ఇబ్బందికరంగా మారిన మోటారు వాహనాల చట్ట సవరణల బిల్లును రద్దు చేయాలని సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి దుర్గారావు డిమాండ్ చేశారు. కొత్తపేట నెహ్రూబొమ్మ సెంటర్‌లో సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవాణా రంగానికి ఎంవీ యాక్టు ఉరితాడులా మారే ప్రమాదం ఉందని అన్నారు. ఎంవీ యాక్టును పార్లమెంటులో వ్యతిరేకించాలని, 894 జీవో రద్దు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం రవాణా రంగం కార్మికులపై వివిధ రకాలుగా శిక్షలు పడే విధంగా చట్టం తీసుకువచ్చే ప్రయత్నం చేస్తోందని అన్నారు. ఆ ప్రయత్నాన్ని మానుకోవాలని కోరారు. ఆటో కార్మికులకు ఈఎస్ఐ సౌకర్యం, ఆటోలు కొనుగోలు చేసుకునేందుకు రుణాలు, చదువుతో నిమిత్తం లేకుండా లైసెన్స్‌లు, బ్యాడ్జీలు, ఇళ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. సీఐటీయు నాయకులు బోయి సత్యబాబు, జి. శ్రీనివాసరావు, సయ్యద్ కరీముల్లా, అప్పన్న, కృష్ణ, సర్దార్, తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ పశ్చిమ

నిత్యాన్నదాన పథకానికి విరాళం


ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల నిత్యాన్నదాన పథకానికి గొల్లపూడికి చెందిన డి.ఎస్.ఆర్. ఆంజనేయ శర్మ రూ. 1,01,116 విరాళాన్ని శనివారం అందజేశారు. దాత కుటుంబానికి దేవస్థానం అధికారులు ఆలయమర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం చేయించారు. వారికి ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసిన అనంతరం డీడీని దేవస్థానం అధికారులకు అందజేశారు. రపటం, ప్రసాదాలను అందజేశారు.




నూతన విధానాలతోనే ప్రగతి


విద్యార్థినికి ధ్రువపత్రం అందిస్తున్న అహ్మాద్

చిట్టినగర్, న్యూస్‌టుడే: జీఎస్టీ వంటి నూతన పన్ను విధానాన్ని ఆహ్వానించినప్పుడే ప్రగతి సాధ్యపడుతుందని యూజీసీ సహాయ కార్యదర్శి షకీలా అహ్మాద్ అన్నారు. కొత్తపేట కేబీఎన్ కళాశాలలో కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో 'జీఎస్టీ ప్రాక్టీస్ - ఎక్రాస్ కంట్రీ ఎక్స్‌పీరియన్స్' అనే అంశంపై నిర్వహించిన జాతీయ స్థాయి సదస్సు శనివారం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో పన్ను విధించడంలో వచ్చిన మార్పులను విశ్లేషించారు. మార్పును ఆహ్వానించకపోతే అభివృద్ధి సాధించలేమని పేర్కొన్నారు. ఏదైనా ఒక నూతన విధానాన్ని అవలంబించినప్పుడు అనేక అడ్డంకులు వస్తాయని అన్నారు. ఏ దేశంలోనైనా ఆర్థిక రంగానికి సంబంధించి సంస్కరణలు అమలు చేసేటప్పుడు లోటు పాట్లు సహజమే అన్నారు. వాటిని సవరించుకోవాల్సిన బాధ్యత పాలకులపై ఉందని అన్నారు. జీఎస్టీలో లోపాలు ఉన్న మాట వాస్తవమేనని, అంతమాత్రాన దాన్ని తప్పుపట్టలేమని పేర్కొన్నారు. నేటి అవసరాలు, మార్కెట్ పరిస్థితులు, ఆయా రంగాల స్థితిగతులను అనుసరించి జీఎస్టీలో మార్పులు తీసుకు రావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇగ్నో రీజనల్ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఇప్పటి వరకు ఒకే వస్తువుపై అనేక రకాల పన్నులు వసూళ్లు కొనసాగాయని, అలా కాకుండా దేశవ్యాప్తంగా ఒకే వస్తువుకు ఒకే పన్ను విధానం తీసుకురావడం అభినందనీయమని అన్నారు. ఇంత పెద్ద ఆర్థిక వ్యవస్థలో లోపాలు మామూలేనని, వాటిని సవరించుకొని ముందుకు సాగినప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు. జీఎస్టీపై అవగాహన కల్పించేందుకు ఇగ్నో కొన్ని కోర్సులు కూడా అందిస్తుందని చెప్పారు. మద్రాసు కేంద్రీయ విద్యాలయం ఆచార్యులు ఆయూబ్ ఖాన్ దావూద్ మాట్లాడుతూ జీఎస్టీ విధింపులో ఉన్న అసమానతలపై విమర్శలు ఉన్నాయని అన్నారు. అయితే అనుభవాల ద్వారా మార్పులు వస్తాయని పేర్కొన్నారు. జీఎస్టీ వల్ల దేశానికి మేలు జరుగుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు ధ్రువపత్రాలు అందించారు. కార్యక్రమంలో విద్యావేత్త దేవమైన్ దాస్, ఛార్టర్డ్ అకౌంటెంట్ ఎన్. గంగాధర్, కళాశాల కార్యదర్శి రజిత్‌కుమార్, ప్రిన్సిపల్ నారాయణరావు, కన్వీనర్ బెజవాడ రామయ్య, అధ్యాపకులు శ్రీనివాసులరెడ్డి, శాస్త్రి, తదితరులు పాల్గొన్నారు.







ఫిబ్రవరి 25న సహస్రకవి సమ్మేళనం

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: తెలుగు భాష, కవిత్వం, సంస్కృతుల వైభవాన్ని అంతర్జాతీయ స్థాయిలో ప్రకటించాలనే సంకల్పంతో కృష్ణా జిల్లా అవనిగడ్డలో ఫిబ్రవరి 25, 26, 27 తేదీల్లో అంతర్జాతీయ సహస్ర కవి సమ్మేళనం ఏర్పాటు చేసినట్లు తెలుగు లోగిలి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు పి.ఎస్.రావు చెప్పారు. శనివారం సంస్థ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రచయిత కలిమిశ్రీ, సాహిత్య విమర్శకుడు బిక్కి కృష్ణ ఆధ్వర్యంలో కవి సమ్మేళనం జరుగుతుందన్నారు. ఆహ్వాన సంఘం సమన్వయకర్త కలిమిశ్రీ మాట్లాడుతూ కవి సమ్మేళనంలో పాల్గొనేందుకు ఆసక్తిగల కవులు తమ వివరాలను 83329 03156 నంబరులో నమోదుచేయించుకోవాలని, ఇది పూర్తిగా ఉచితమేనని చెప్పారు. సచిత్ర ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు సచిత్ర గోడపత్రికలు విడుదల చేశారు. సిహెచ్. రాఘవేంద్రశేఖర్, చిత్రాడ కిషోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



